ఆదివారం
గత వారంరోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం : fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM , VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,
29-5-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 118, పేజీలు : 10+6 వెల : 6.50

కేంద్రమంత్రి షెకావత్‌తో సిఎం జగన్ భేటీ
టిడిపికి పూర్వ వైభవం ఖాయం: బాలకృష్ణ
2లో




ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన మహానాడులో నాగలిపట్టిన చంద్రబాబు, సభకు హాజరైన అశేష అభిమానులు

కురుక్షేత్ర యుద్ధం ప్రారంభం


రాజమహేంద్రవరం దద్దరిల్లే విధంగా మహానాడు ప్రభంజనం

భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో మేనిఫెస్టో: చంద్రబాబు

ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులు

## రాజకీయ రౌడీలు ఖబడ్దార్

**రాజమహేంద్రవరం బ్యూరో, మే28,(ప్రభాతవార్త):** రాజకీయ రౌడీలు ఖబడ్దార్...మీ ఆటలు సాగవు... కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమైంది అంటూ తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగ, ఎన్టీఆర్ శత జయంతి వేడుకలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు సమర శంఖం పూరించారు. తూర్పుగోదావరి జిల్లా వేమగిరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశానికి జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎన్టీఆర్ తనయుడు సినీ నటుడు నందమూరి బాలకృష్ణ, నందమూరి రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు రోజులుగా సుమారు 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత ఉన్నా లెక్కచేయకుండా సాయంత్రం హోరుగాలి వర్షంలో సైతం పట్టించుకో కుండా తెలుగుజాతి గర్వపడే విధంగా యుగ పురుషుని శత జయంతి ≫2



కొత్త పార్లమెంటులోకి రాజదండాన్ని తీసుకొస్తున్న ప్రధాని మోడీ

వచ్చే పాతికేళ్లు అమృతకాలం

# పార్లమెంటు చరిత్రలో నవశకం

● కొత్త ప్రజాసామ్య సౌధం జాతికి అంకితం ● రాజదండాన్ని స్పీకర్ ఆసనంవద్ద ప్రతిష్ఠించిన ప్రధాని మోడీ ● కొత్త పార్లమెంటు తీసుకునే నిర్ణయాలు భవిష్యత్ భారతావనికి దోహదం: పిఎం

**న్యూఢిల్లీ, మే 28:** కొత్తపార్లమెంటుభవనం నవీనభారతావని ఆకాంక్షలకు అనుగుణంగా పూర్తిచేసుకుందని, ప్రతి భారతీయుడు ఈభవనం ప్రారంభోత్సవంతో గర్వంగా భావిస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ప్రధానిమోడీ ఆదివారం కొత్త పార్లమెంటు భవనం ప్రారంభించిన రాజదండాన్ని లోక్‌సభ స్పీకర్ ఆసనం పక్కనే ప్రతిష్ఠింపచేసారు. అనంతరం కొత్తపార్లమెంటు భవనంలో హాజరయిన ప్రముఖులనుద్దేశించి ఆయన మాట్లాడారు. కొత్తపార్లమెంటుభవనం ముందు ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ప్రారంభించి అధికారికంగా భవనాన్ని ప్రారంబించినట్లుప్రకటించారు. భారత్ ప్రజాస్వామ్య దేశం మాత్రమే కాకుండాప్రజాస్వామ్యానికి తల్లివంటిదని ఆయన అన్నారు. కొత్త భవనం ఆత్మనిర్భర్‌భారత్‌కు ప్రతీకగా నిలిచిందన్నారు. ఈ కొత్తభవనంలో తీసుకున్న నిర్ణయాలు ఇపుడు భవిష్యత్ భారతావని అభివృద్ధికి దోహదంచేస్తాయన్నారు. భారత్ అభివృద్ధి ఇకపై ఇతర దేశాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. నెమలితరహాలో రూపొందించిన పార్లమెంటు లోక్‌సభ హాలులో హాజరయిన ప్రముఖులనుద్దేశించి మోడీ మాట్లాడారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో దేశం కొన్ని అడ్డంకులు ఎదుర్కొందని, ఈరోజువాటన్నింటినీ అధిగమించి ముందుకు పోతున్నామన్నారు. దేశంలోని 140 కోట్ల ఆకాంక్షలకు ప్రతీకగా కొత్త పార్లమెంటు 13



రాష్ట్ర విభజన సమస్యలను

# వెంటనే పరిష్కరించండి



ఆదివారం న్యూఢిల్లీలో కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ దృశ్యం

కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో సిఎం జగన్ భేటీ

రూ. 10 వేల కోట్లుపైగా నిధుల విడుదలపై ధన్యవాదాలు తెలిపిన సిఎం

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర విభజన సమస్యలను తక్షణం పరిష్కరించాలని, కేంద్రం చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు విజ్ఞప్తి చేసారు. రాష్ట్రానికి రూ.10వేల కోట్లుకుపైగా రెవెన్యూలోటు నిధులను విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గత మూడు రోజులుగా ఢిల్లీలో పర్యటిస్తున్న సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రానికి తిరిగి బయలుదేరడానికి ముందు ఆదివారం రాత్రి తొమ్మిదిన్నర గంటల సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలుసుకున్నారు. అమిత్‌షాను సిఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రం తరుపున సత్కరించారు.జ్ఞాపికను అందించారు. అమిత్‌షాతో భేటీ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై సిఎం జగన్ కీలకంగా ప్రస్తావించారు. సౌత్‌జోనల్ కమిటీ సమావేశంలో భాగంగా ప్రస్తావించిన విభజన ≫2



ఈ ఉదయం నింగికి దూసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్న జిఎస్ఎల్‌వి ఎఫ్12 రాకెట్

## జిఎస్ఎల్‌వి ఎఫ్12 ప్రయోగం నేడే

విజయవంతంగా కౌంట్‌డౌన్

**శ్రీహరికోట (తడ), మే 28 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జిఎస్ఎల్‌వి రాకెట్‌ను గురితప్పకుండా ప్రయోగించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. సోమవారం ఉదయం 10.42 గంటలకు జిఎస్ఎల్‌వి ఎఫ్12 పేరుతో నిర్మితమైన రాకెట్‌ను శాస్త్రవేత్తలు ప్రయోగించనున్నారు. >13



ఆదివారం కొత్త పార్లమెంటు ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్. చిత్రంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తదితరులు

## కొత్త పార్లమెంటులో జగన్

ప్రారంభ వేడుకల్లో పాల్గొన్న సిఎం

**విజయవాడ,మే28, ప్రభాతవార్త ప్రతినిధి:**భారత దేశ చరిత్రలో నూతన పార్లమెంటు భవన నిర్మాణం సువర్ణాక్షర లిఖితమవుతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ అద్భుత భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం ఎంతో సంతోషదాయకమన్నారు. నూతనంగా నిర్మించిన పార్లమెంటు భవనాన్ని ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించి,జాతికి అంకిత మిచ్చారు. ఎంపీలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రుల కలిసి ఆయన నూతన పార్లమెంటు భవనానికి చేరుకున్నారు.వివిధ మతాల పెద్దలు సిఎం జగన్‌ను ఈ సందర్భంలో కలుసుకుని ఆశీస్సులు అందించారు. పార్లమెంటు భవనం ప్రారంభ కార్యక్రమంలో ఆయన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆహ్వానితులకు కేటాయించిన సీట్లో కూర్చు న్నారు. ప్రధాని పార్లమెంటు భవనాన్ని ప్రారంభించి,జాతికి అంకితమిస్తూ ప్రసంగిస్తున్న సందర్భం ఉద్విగ్నతకు గురిచేసిందని సిఎం జగన్ వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఈ భవన ప్రారంభానికి ముందు సీఎం జగన్ నూతన పార్లమెంటు భవన నిర్మాణాన్ని రికార్డు కాలంలో నిర్మించేందుకు ఎంతో కృషి చేసిన ప్రధాని నరేంద్రమోడీకి సిఎం జగన్ అభినందనలు తెలిపారు.పార్లమెంట్ అనేది ప్రజాస్వామ్య దేవాలయం, అది మన దేశం యొక్క ఆత్మను ప్రతిబింబిస్తుందన్నారు.

నిజమైన ప్రజాస్వామిక స్ఫూర్తితో ఈ చారిత్రాత్మక కార్యక్రమానికి విచ్చేసినట్లు ప్రకటించారు.మన దేశీయ పరిజ్ఞానంతో 75 ఏళ్ల స్వాతంత్ర భారతంలో నూతనపార్లమెంటు నిర్మాణం >13

పెట్రోలు ట్యాంకులో పడి

## ముగ్గురు మృతి

రిస్క్ టీమ్ ప్రయత్నించినా దక్కని ఫలితం

**రాయచోటి, మే 28ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం జాతీయ రహదారిలో ఉన్న బషీర్ ఖాన్ పెట్రోల్ పంపులో పెట్రోల్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ముగ్గురు పడి మృతి చెందారు. హిందుస్థాన్ పెట్రోలియం లిమిటెడ్ కంపెనీ యాజమాన్యం పెట్రోల్ ట్యాంక్ క్లీన్ చేయడానికి కడప నుంచి ముగ్గురిని ఇక్కడికి పంపడం జరిగింది. ఈ క్రమంలో ఒక వ్యక్తి కిందికి దిగి క్లీన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ట్యాంక్‌లో పడిపోవడం జరిగింది. అనంతరం అతన్ని కాపాడే క్రమంలో మిగతా ఇద్దరు పడిపోయారు. అగ్నిమాపక దళం, పోలీసులు శ్రమించి ఒకరిని పైకి లాటి హుటాహుటిన ఆస్పత్రికి పంపడం జరిగింది.అతను కూడా ఆస ్పత్రిలో చికిత్స పందుతూ మృతి చెందడం జరిగింది. రెస్క్యూ టీమ్, పోలీసులు శ్రమించి మిగతా ఇద్దరిని బయటకు తీసినా వారు కూడా మృతి చెందడం జరిగింది. ఈ సంఘటనపై బషీర్ ఖాన్ పెట్రోల్ బంక్ యాజమాన్యం తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



## రామవరం వద్ద రోడ్డు ప్రమాదం

ముగ్గురు మృతి, ఒకరి పరిస్థితి విషమం

**విజయనగరం, మే 28 ప్రభాతవార్త :** మండలంలోని కరకవలస పప్పుల మిల్లు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లోకవరపు గ్రీష్మ (10), దుర్గాసి నాగరాజు (45), లోకవరపు సత్యారావు (40) మృతి చెందిన సంఘటన చోటుచేసు ≫2

# కృష్ణపై మూడు ఆనకట్టలు

నది నీరు సముద్రంలో కలిసిపోకుండా ఒడిసి పట్టేందుకే ఈ చర్యలు: సిఎం జగన్

**విజయవాడ,మే28 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఎం జగన్ ఆదేశించారు. ఇప్పటికే ఆ దిశలో కార్యచరణను అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ దిశలో నిర్దిష్ట వ్యవధిలో ఆయా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందులో భాగంగానే ప్రతిపాదిత సాగునీటి పథకాలన్నింటిని సకాలంలోపూర్తిచేయాలని ఆదేశించారు. ఉత్తరాంధ్ర,రాయలసీమ ప్రాంతాలను సస్యశ్యామలంచేసేదిశలో సాగునీటి పథకాలను ప్రకటించామన్నారు.సాగునీటి పథకాలు సత్వరం నిర్మాణం పూర్తి చేసుకునే దిశలో చర్యలుండాలన్నారు. సాగునీటి ప్రయోజనాలను అనుసరించి కొత్త చేపట్టిన ప్రాజెక్టులు నిర్మాణ దశకు చేరుకోవాలన్నారు. కృష్ణా నదిపై 1,323 కి.మీ వద్ద అంటే ప్రకాశం బ్యారేజికి 12 కి.మీ.ల దిగువన 2.70 టిఎంసిల సామర్థ్యంతో బ్యారేజీని నిర్మించనున్నామన్నారు. బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన సర్వే, ఇన్వెస్టిగేషన్ పనులు, భూసేకరణ కోసం రూ.102.17 కోట్లను ఇప్పటికే ప్రభుత్వం మంజూరు చేసింది.

సముద్రంలో కలుస్తున్న కృష్ణా వరద జలాలను ఒడిసి పట్టేందుకు ప్రకాశం బ్యారేజి ఎగువన.. పులిచింతలకు దిగువన పది టిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజి నిర్మించేందుకు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్)ను రూపొందించాలని జలవనరుల శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ప్రకాశం బ్యారేజికి దిగువన చోడవరం – రామచంద్రాపురం మధ్య రూ.1,215 కోట్లతో, బండి కొల్లంక – రావి అనంత వరం మధ్య రూ.1,350 కోట్లతో బ్యారేజీల నిర్మాణానికి ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. కృష్ణా నదిపై 1,373 కి.మీ వద్ద అంటే ప్రకాశం బ్యారేజికి 62 కి.మీ దిగువన 3.25 టిఎంసిల సామర్థ్యంతో మరో బ్యారేజి నిర్మించనున్నారు. సర్వే, ఇన్వెస్టిగేషన్ తదితర పనులు, భూసేకరణ కోసం రూ.102.20 కోట్లను ఇప్పటికే సర్కార్ మంజూరు చేసింది. కృష్ణానదిపై మూడు బ్యారేజీల నిర్మాణం అంతర్గత జలరవాణా, ఉపరితల రవాణాలకు ఊతం ఇస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ప్రకాశం బ్యారేజి ఎగువన, ≫13




ఆదివారం మహానాడు సభలో మేనిఫెస్టో అంశాలు విడుదల చేస్తున్న చంద్రబాబు. చిత్రంలో బాలకృష్ణ, లోకేష్ తదితరులు

# రాజకీయ రౌడీలు ఖబడ్దార్

≫ వేడుకలకు లక్షలాదిగా తరలి రావడం రాజమహేంద్రవరం దద్దరిల్లే విధంగా మహానాడు, యుగపురుషుడు శత జయంతి వేడుకల ప్రభంజనమని చంద్రబాబు అన్నారు. నాడు క్రీస్తు పూర్వం, క్రీస్తు శకం అని చెప్పుకునే వారని, నేడు ఎన్టీఆర్ పుట్టక ముందు.. ఎన్టీఆర్ పుట్టిన తర్వాత అని చెప్పుకునే విధంగా సినీ జీవితంలో ఆయన చేసిన నటన వేషాలు ఎవరికీ సాధ్యం కాకుండా ఉన్నాయని, అదేవిధంగా తక్కువ కాలంలో రాజకీయంలో చరిత్ర సృష్టించారని నేడు గల్లి నుండి ప్రపంచ దేశాలలో సుమారు వందకు పైగా దేశాలలో ఆయన శత జయంతి వేడుకలు నిర్వహించారంటే ఏ విధంగా గుర్తింపు తెచ్చుకున్నారో అర్థం చేసుకోవాలన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలు, మహిళలు, రైతులు, యువతకు సముచిత స్థానం కల్పిస్తూ పాలన చేయడం జరుగుతుందన్నారు. జగన్ నాలుగేళ్ల పాలనలో ఆర్థికంగా, రాజకీయంగా మానసికంగా ఇబ్బంది పెట్టారన్నారు. తెలుగుదేశం పార్టీని దెబ్బ తీద్దామనుకున్న వాళ్లు కాలగర్భంలో కలిసి పోయారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.

రాజకీయ రౌడీలు ఖబడ్దార్ మీరు నాలుగేళ్లలో దోచుకున్న దాచుకున్న సొమ్మును తప్పనిసరిగా కట్టిస్తాను.. మీరు ఎక్కడ దాక్కున్నా ఊరుకునేది సహించేది లేదు అంటూ చంద్రబాబు జగన్ ప్రభుత్వాన్ని పరోక్షంగా హెచ్చరించారు. ఎంతో పండుగ వాతావరణంలో మహానాడు ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు పండుగ నిర్వహించుకుంటూ ఉంటే అడ్డంకులు తగులుకుంటూ ఇబ్బందులు పెడతారా ఇటువంటి తప్పుడు రాజకీయాలు పనికిమాలిన రాజకీయాలు చూస్తూ ఊరుకునేది లేదంటూ సైకిల్ స్పీడుతో తొక్కించుకుపోతాం అంటూ హెచ్చరించారు. ప్రతీ ఒక్కరిని ఆదుకునేది కాపాడేది తెలుగుదేశం ప్రభుత్వమేనంటూ ముద్దులకు డబ్బులకు మరోసారి మోసపోయి తప్పు చేయవద్దు అంటూ చంద్రబాబు సూచించారు. అనంతరం భవిష్యత్తుకు గ్యారంటీ అంటూ మేనిఫెస్టో విడుదల చేశారు. మహిళలకు ఆడబిడ్డ నిధి 18 నుండి 59 సంవత్సరాల వరకు ప్రతి నెల ఆడబిడ్డ అకౌంట్లో 1500 రూపాయలు చెల్లిస్తానన్నారు. తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న ప్రతి పిల్లవాడికి ఇంటిలో ఎంతమంది ఉంటే అంతమందికి సంవత్సరానికి రూ.15వేల రూపాయలు చెల్లిస్తామన్నారు. పిల్లలు ఎంతమంది ఉన్నా స్థానిక సంస్థలలో పోటీచేసే అర్హత కల్పిస్తామన్నారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందజేస్తామన్నారు. ఆడపిల్లలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. యువగళం పేరుతో యువతకు ఐదేళ్లలో 25లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఉద్యోగం రాని పక్షంలో ప్రతినెల రూ.3వేల రూపాయలు నిరుద్యోగ భృతి కల్పిస్తామన్నారు. రైతులు ఆత్మగౌరవంతో బతికే విధంగా చేస్తామని అన్నదాతకు ఏడాదికి రూ.20వేల రూపాయలు అందజేస్తామన్నారు. ఇంటింటికి మంచి నీరు పథకం పేరుతో కుళాయి కనెక్షన్ ఇప్పిస్తామన్నారు. పూర్..రిచ్.. పథకం ద్వారా పేదవారిని ధనికులు చేయడమే సంకల్పంతో పని చేస్తామన్నారు.

2029కి రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలలోనే అగ్రగామిగా చేయాలనుకునే సంకల్పంతో నాడు పాలన చేస్తుంటే మీరు ముద్దులకు మోసపోయి ఒక్కసారి అంటూ అవకాశం కల్పించి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే విధంగా చేశారన్నారు. నమ్మకంతో సమర్థమైన పాలన అందిస్తామని.. ఇది ప్రారంభం మాత్రమేనని.. భవిష్యత్తులో మరిన్ని రూపకల్పన చేసి ఆర్థిక అసమానతలను తొలగిస్తామని.. కురుక్షేత్ర యుద్ధం మొదలైందంటూ చంద్రబాబు సమర శంఖం పూరించారు. దీంతో సభా ప్రాంగణంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు లేచి నిలుచుని కరతాళ ధ్వనులతో బాణా సంచాల మధ్య తమ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:28/05/23

DAY - SINGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 561362
2nd Prize Rs.7000/- 31081
3rd Prize Rs.3500/-
02632 23176 25141 28936 34522
52319 61635 80629 86389 93449
4th Prize Rs.200/-
0118 0617 0784 1874 3548 5181 5440
6355 8354 8870
5th Prize Rs.100/-
0028 1458 1572 2919 2944 2984 4600
6785 7612 9257
6th Prize Rs.50/-
0315 1576 2551 3748 4917 7239 8857
0424 1580 2578 3910 4951 7357 8886
0493 1732 2741 3965 5033 7488 8937
0524 1757 2841 4034 5454 7626 8995
0577 1768 2893 4070 5537 7959 9052
0584 1845 2929 4206 5763 8055 9055
0655 1883 3007 4340 5935 8195 9363
0812 1921 3271 4351 5990 8421 9375
0994 2052 3293 4368 6021 8439 9829
1015 2064 3319 4436 6196 8443 9960
1044 2159 3431 4446 6334 8497
1229 2190 3448 4500 6476 8578
1288 2368 3497 4549 7009 8720
1328 2432 3505 4574 7075 8765
1516 2460 3533 4621 7235 8787

DAY - KUIL SERIES Dr No:188
1st Prize Rs.100000/- 489248
2nd Prize Rs.7000/- 80631
3rd Prize Rs.3500/-
09398 19852 21607 55415 59759
60098 65544 76430 78222 97281
4th Prize Rs.200/-
0057 0379 1824 1902 2893 5591 6806
7583 7596 9499
5th Prize Rs.100/-
0346 1347 1970 2506 6881 6944 7423
7911 8856 9342
6th Prize Rs.50/-
0014 1606 3431 4765 6302 7602 8698
0055 1756 3487 4839 6463 7615 8749
0251 1781 3495 4877 6578 7620 8894
0264 1836 3592 5073 6679 7630 9079
0439 2160 3709 5084 6704 7793 9133
0444 2376 3721 5132 6865 8014 9177
0669 2422 4049 5376 7005 8088 9244
0702 2598 4097 5479 7016 8097 9539
0756 2617 4238 5690 7123 8137 9775
0913 2722 4262 5699 7205 8149 9876
0939 2732 4278 5812 7262 8192
1164 3254 4291 5934 7360 8237
1289 3307 4328 6083 7462 8567
1440 3378 4606 6126 7549 8659
1498 3418 4693 6147 7553 8682

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:28/05/23

DAY - ROSA SERIES Dr No:188
1st Prize Rs.100000/- 998183
2nd Prize Rs.7000/- 89906
3rd Prize Rs.3500/-
09463 24409 41150 44307 46541
50913 58116 58517 60674 74755
4th Prize Rs.200/-
0038 0434 2878 3646 4851 7441 8231
8387 9059 9814
5th Prize Rs.100/-
0874 0930 1804 2952 5135 5529 5597
6039 6656 9534
6th Prize Rs.50/-
0125 1631 2695 4547 6275 7967 9160
0140 1639 3053 4806 6300 8174 9181
0307 1707 3363 4952 6351 8259 9185
0444 1782 3416 5081 6424 8437 9348
0600 1794 3444 5131 6436 8478 9391
0862 1940 3469 5153 6524 8557 9443
0872 1950 3560 5198 6653 8574 9460
1060 2036 3583 5242 6765 8631 9613
1119 2153 3848 5461 6826 8771 9712
1137 2256 3854 5558 6857 8789 9796
1214 2286 3901 5665 6872 8826
1351 2335 3905 5707 7147 8898
1395 2581 3968 5840 7185 8923
1480 2611 4202 5968 7280 9040
1615 2636 4523 5986 7701 9042

DAY - DEAR SERIES Dr No:188
1st Prize Rs.100000/- 639627
2nd Prize Rs.7000/- 93979
3rd Prize Rs.3500/-
05108 30425 31229 36814 37999
46009 68787 83846 88182 98720
4th Prize Rs.200/-
3612 4446 5134 5524 5905 6115 7775
8483 9080 9594
5th Prize Rs.100/-
0074 0819 1300 2948 4518 8735 9096
9368 9426 9936
6th Prize Rs.50/-
0066 1825 2753 4106 5987 7554 9115
0231 1886 2772 4322 6025 7853 9222
0241 1962 2815 4355 6038 8006 9223
0471 1998 2879 4783 6148 8091 9333
0522 1999 2981 4961 6268 8113 9442
0595 2059 3031 4980 6380 8199 9514
0924 2067 3079 5002 6907 8452 9536
1108 2097 3086 5074 6993 8456 9565
1260 2156 3221 5137 7052 8517 9797
1331 2364 3404 5172 7083 8613 9941
1333 2443 3424 5268 7120 8667
1554 2467 3539 5432 7164 8793
1646 2483 3680 5466 7333 8806
1712 2564 3714 5479 7464 8825
1737 2748 3905 5543 7544 8958

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:28/05/23

DAY - THANGAM SERIES Dr No:188
1st Prize Rs.100000/- 233954
2nd Prize Rs.7000/- 12303
3rd Prize Rs.3500/-
03349 16684 21110 22623 24841
61195 66437 69245 69458 95398
4th Prize Rs.200/-
1135 3901 4350 4594 5456 6403 6652
9234 9803 9897
5th Prize Rs.100/-
0220 0902 3634 4222 4494 6268 6714
7115 8425 9618
6th Prize Rs.50/-
0006 1420 2877 4593 6433 7852 8835
0062 1436 2939 4730 6439 7882 9001
0070 1642 3011 4762 6658 7996 9148
0094 1684 3264 4914 6845 8020 9167
0132 1819 3432 5135 6920 8062 9370
0806 1822 3546 5380 6966 8121 9390
0868 1918 3597 5469 7137 8213 9542
0869 2004 3700 5541 7166 8219 9609
0897 2069 3831 5762 7290 8351 9694
1027 2092 3878 6078 7314 8368 9938
1079 2169 3955 6080 7462 8414
1121 2355 4060 6169 7476 8442
1321 2363 4359 6217 7630 8468
1347 2632 4475 6240 7637 8650
1409 2833 4553 6281 7657 8780

DAY - VAIRAM SERIES Dr No:47
1st Prize Rs.50000/- 512489
2nd Prize Rs.7000/- 03255
3rd Prize Rs.3500/-
11229 15392 17283 31430 35544
36275 44900 70710 87530 97765
4th Prize Rs.200/-
0490 0656 0942 2944 4124 5990 8240
8989 9488 9752
5th Prize Rs.100/-
0020 1182 1546 1910 2806 8060 8476
9509 9619 9872
6th Prize Rs.50/-
0117 1794 3923 5531 6623 7776 9310
0209 2007 3945 5702 6648 8065 9576
0212 2106 3954 5765 6668 8098 9625
0476 2329 3989 5856 6850 8211 9665
0765 2454 4098 5970 6931 8285 9712
0831 2699 4222 6003 6969 8308 9726
0849 2739 4257 6011 6977 8417 9784
1151 2753 4466 6039 7247 8468 9809
1197 2763 4628 6161 7250 8578 9879
1205 3025 4754 6277 7270 8673 9903
1275 3107 4781 6278 7469 8896
1410 3134 4930 6357 7513 8943
1499 3438 5026 6429 7540 9089
1643 3694 5293 6480 7561 9093
1747 3886 5363 6486 7643 9161

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:28/05/23

DAY - NALLANERAM SERIES Dr No:188
1st Prize Rs.50000/- 717547
2nd Prize Rs.7000/- 81895
3rd Prize Rs.3500/-
05007 10501 13815 22864 51411
53378 64488 66968 78516 85468
4th Prize Rs.200/-
0437 0997 1914 4524 5127 5217 5687
7023 7893 8979
5th Prize Rs.100/-
0312 1762 2666 4367 4474 4595 4739
7674 8758 9983
6th Prize Rs.50/-
0003 1775 3511 5050 6672 8065 9190
0282 2029 3516 5149 6777 8149 9298
0564 2176 3620 5165 7081 8182 9422
0689 2257 3912 5581 7094 8259 9430
0809 2365 3934 5664 7110 8469 9535
1024 2404 4182 5724 7160 8487 9538
1177 2538 4211 5860 7321 8524 9564
1216 2604 4385 5949 7338 8535 9636
1368 2736 4429 6260 7401 8645 9853
1415 2771 4479 6420 7600 8748 9989
1481 2810 4533 6434 7664 8801
1496 2950 4586 6614 7848 8827
1506 3164 4740 6621 7897 8844
1588 3240 4931 6660 7981 8861
1615 3351 4987 6662 7993 9128

DAY - MANI SERIES Dr No:47
1st Prize Rs.50000/- 943723
2nd Prize Rs.7000/- 59682
3rd Prize Rs.3500/-
24566 28301 33604 39366 40870
47569 52694 67730 67883 93255
4th Prize Rs.200/-
0387 1350 1374 2810 2916 4549 4727
5377 6565 7206
5th Prize Rs.100/-
0090 0436 2579 3334 3409 3537 4642
5732 7414 7537
6th Prize Rs.50/-
0188 1885 2971 4544 6315 7571 8908
0373 1920 3034 4579 6360 7579 8919
0388 1987 3049 4745 6568 7628 9161
0491 2061 3143 4897 6575 7646 9170
0665 2102 3224 4900 6586 7678 9217
0804 2178 3240 4902 6602 7704 9504
1119 2208 3306 4923 6619 7940 9518
1213 2297 3624 5013 6698 8009 9532
1229 2323 3732 5187 6849 8400 9562
1247 2470 3784 5194 6865 8496 9736
1356 2548 3982 5437 7062 8498
1589 2682 4143 5569 7136 8504
1639 2775 4144 5616 7194 8775
1654 2931 4514 5914 7390 8799
1663 2948 4528 6040 7505 8809

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:28/05/23

DAY - KUMARAN SERIES Dr No:188
1st Prize Rs.50000/- 553370
2nd Prize Rs.7000/- 38902
3rd Prize Rs.3500/-
09042 26158 26799 34771 38017
45500 48554 68201 83513 97867
4th Prize Rs.200/-
0852 1245 4047 5127 5331 5379 5768
6782 7958 9715
5th Prize Rs.100/-
0407 0835 2315 3162 3441 3974 5901
8180 8776 9135
6th Prize Rs.50/-
0080 1705 3308 4720 5771 7192 8980
0178 1708 3320 4948 5866 7260 9102
0290 1761 3410 5073 5884 7294 9150
0403 1816 3424 5084 6022 7319 9195
0520 2171 3496 5102 6128 7388 9262
0541 2231 3673 5230 6233 7424 9294
0759 2286 3701 5318 6290 7456 9408
0761 2411 3769 5319 6296 7534 9433
0782 2463 3853 5342 6404 7726 9465
0851 2472 3916 5449 6435 7814 9709
0875 2501 3938 5534 6446 7950
0978 2881 4018 5604 6662 8569
1151 2912 4071 5632 7086 8654
1193 3149 4345 5741 7095 8660
1257 3230 4366 5770 7105 8700

DAY - VISHNU SERIES Dr No:188
1st Prize Rs.50000/- 138681
2nd Prize Rs.7000/- 52321
3rd Prize Rs.3500/-
11859 12937 22514 23401 36022
49740 84903 88293 94251 99035
4th Prize Rs.200/-
3197 4319 4343 5528 5616 6238 6786
7099 8921 9711
5th Prize Rs.100/-
0501 2807 3214 4008 4712 5091 5248
5546 8503 8924
6th Prize Rs.50/-
0045 1393 3131 5003 5920 7438 9222
0080 1443 3170 5066 5932 7489 9390
0347 1452 3266 5086 5981 7563 9447
0400 1477 3364 5253 6115 7571 9533
0497 1669 3438 5356 6265 7685 9630
0770 2316 3453 5406 6291 7690 9650
0854 2399 3748 5541 6448 7826 9695
0903 2424 4110 5544 6851 8136 9765
0922 2549 4140 5558 6894 8186 9773
0966 2603 4324 5631 7093 8387 9931
1028 2633 4447 5639 7187 8478
1125 2849 4451 5641 7258 8758
1279 2872 4701 5677 7322 8765
1305 3025 4777 5838 7323 8774
1367 3094 4781 5918 7404 9098

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:28/05/23

SWARNALAXMI SERIES Dr No:188
1st Prize Rs.50000/- 672128
2nd Prize Rs.7000/- 83436
3rd Prize Rs.3500/-
15226 26105 26644 37378 48965
59430 61424 72841 83721 94393
4th Prize Rs.200/-
2798 3638 3955 6424 7248 7758 7948
8087 9144 9914
5th Prize Rs.100/-
0694 0819 0847 1878 5982 6185 6320
6698 7706 8371
6th Prize Rs.50/-
0018 1125 3036 4271 5379 6585 8694
0162 1396 3253 4272 5438 6956 8836
0243 1582 3524 4516 5446 6974 8969
0295 2129 3584 4527 5647 6994 9042
0312 2187 3614 4812 5783 7052 9213
0402 2194 3631 4833 5999 7066 9512
0483 2246 3775 4841 6011 7194 9631
0497 2310 3853 4852 6178 7249 9652
0576 2429 3890 5129 6260 7694 9732
0657 2492 3911 5130 6284 7792 9781
0722 2688 3931 5158 6418 7993
0751 2761 4084 5212 6426 8042
0776 2896 4131 5287 6427 8140
0843 2941 4179 5338 6465 8414
1038 3006 4205 5345 6472 8563

DAY - LION SERIES Dr No:47
1st Prize Rs.50000/- 214854
2nd Prize Rs.7000/- 47353
3rd Prize Rs.3500/-
14478 25745 36497 47934 58110
58682 69612 71872 82418 93401
4th Prize Rs.200/-
0318 1289 1549 2697 3033 4701 7183
7507 7843 8548
5th Prize Rs.100/-
0526 2843 4290 5136 5480 5822 5905
6350 9252 9379
6th Prize Rs.50/-
0085 2137 3532 5139 6001 7811 9161
0258 2146 3656 5150 6078 7911 9351
0739 2305 3810 5162 6492 8010 9373
0741 2376 3872 5164 6578 8099 9382
0853 2679 4086 5237 6695 8124 9465
0912 2769 4227 5240 6856 8366 9798
1195 2841 4229 5314 7073 8382 9802
1283 2933 4234 5461 7086 8407 9807
1339 3012 4473 5482 7092 8511 9890
1473 3036 4477 5572 7185 8653 9961
1649 3074 4616 5717 7535 8732
1760 3216 4849 5730 7581 8752
1857 3303 4885 5765 7621 9003
1952 3433 4985 5808 7773 9034
2087 3444 5039 5892 7783 9112

# సైకో పాలనను సాగనంపుదాం

## కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన ఎవ్వరినీ వదిలేది లేదు: మహానాడు సభలో నారా లోకేష్



**రాజమహేంద్రవరం బ్యూరో, మే28,(ప్రభాతవార్త):** గడిచిన నాలుగేళ్లుగా అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్న రాష్ట్రంలో సైకో పాలనను సాగనంపుదామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం వేమగిరిలోని మహానాడు సభలో ఆయన ప్రసంగించారు. చంద్రన్న అభివృద్ధి, సంక్షేమం చేస్తే.. జగన్ అవినీతి చేస్తున్నాడని, చంద్రన్న నిలబెడితే జగన్ పగలగొడుతున్నాడని, చంద్రన్న హీరో అయితే జగన్ జీరో అని లోకేష్ పేర్కొన్నారు. ప్రతి పక్షంలోఉండగా పార్టీ జెండా పట్టుకుని ఎన్ని ఇబ్బందులు ఎదురైనా మొక్కవోని దీక్షతో పనిచేస్తున్న పసుపు సైన్యం కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటానని లోకేష్ ప్రకటించారు.కార్యకర్తలను వేధింపులకు గురిచేసిన వాళ్ళు అమెరికా నుంచి అమలాపురంలో ఎక్కడ ఉన్నా సరే, వదిలేది లేదని ఆయన అన్నారు. తన పాదయాత్రను అడ్డు కోవడానికి రాజారెడ్డి రాజ్యాంగం ద్వారా జీఓ తెచ్చారని ఆయన విమర్శించారు. సాగనిస్తే పాదయాత్ర, అడ్డుకుంటే దండయాత్ర అని చెప్పానని, ఎవరూ అడ్డుకోలేక పోయారని లోకేష్ గుర్తు చేశారు. అంబేడ్కర్ రాజ్యాంగం ప్రకారం ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు. "ప్లూటు జింక ముందు ఊదు... సింహం ముందు కాదు... ఎన్ని అడ్డంకులు కల్పించినా తగ్గేదేలా" యాత్ర సాగిస్తున్నానని లోకేష్ అన్నారు. ఈ పాదయాత్రలో ప్రజలు కష్టాలు, కన్నీళ్లు తెలుసుకుంటున్నానని అన్నారు. జగన్ పాలనలో అన్ని ధరలు పెంచేసి, చెత్తమీద కూడా పన్ను వేశారని ఆయన పేర్కొంటూ రేపొద్దున మనం పీల్చే గాలిమీద కూడా పన్ను వేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని వ్యాఖ్యానించారు. పేదలను దోచుకుంటున్న జగన్ సైకో ..ఈ సైకో పాలన పోయి, 2024లో చంద్రన్న పాలన వస్తుందని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదం

≫ కుంది. గంట్యాడ ఎస్.ఐ కిరణ్‌కుమార్ నాయుడు అందించిన వివరాల ప్రకారం విజయ నగరం నుంచి గంట్యాడ వైపు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీకొనడటంతో గ్రీష్మ, దుర్గాసి నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా స్థానికులు అందించిన సమాచారం మేరకు 108 వాహనంలో లోకవరపు సత్యారావు, సూరమ్మలను చికిత్స నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో విశాఖ కెజి హెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లోకవరపు సత్యారావు మృతి చెందాడు. కేసు నమోదుచేసి పంచనామా అనం తరం పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వసాది గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ముగ్గురు మృతి

≫ **ప్రాణాన్ని లెక్కచేయకుండా మృతదేహాలను బయటకు తీసిన మీసాల ఆనంద్ :**

పెట్రోల్ ట్యాంక్‌లో మరణించిన మృతదేహాలను సంబేపల్లి మండల దుద్యాల గ్రామం కొండ కింద హరిజనవాడకు చెందిన మీసాల ఆనంద్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పెట్రోల్ ట్యాంకర్‌లోకి దిగి శవాలను బయటికి తెచ్చారు. లోపలికి వెళ్లిన ఆనంద్ ఊపిరాడినప్పుడు బయటకు వచ్చి ఆక్సిజన్ పెట్టుకొని మళ్లీ ట్యాంకర్లోకిదిగి సాహస వీరుడుగా ప్రజల మన్ననలు పొందారు.

# టిడిపికి పూర్వవైభవం ఖాయం

## మహానాడు సభలో బాలకృష్ణ



**రాజమహేంద్రవరం బ్యూరో, మే28, (ప్రభాత వార్త):** అన్ని వర్గాల ప్రజలను అవస్థలపాలు చేసి, అన్ని వ్యవస్థలను నాశనం చేసిన ప్రస్తుత పాలన పోయి, తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం వేమగిరిలోని మహానాడు సభలో ఆయన ప్రసంగించారు. ఆనాడు ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి అధికారంలోకి వచ్చాక ఎన్నో సంస్కరణలు తెచ్చారని, పేదవాడి ఆకలి తీర్చారని, అందరిలో రాజకీయ చైతన్యం తెచ్చారని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చారని ఆయన వివరించారు. అందుకే ఆయన మహానుభావుడు అయ్యాడని, మహాను భావుడు అవ్వాలంటే మహోన్నత వ్యక్తిత్వం, ఆదర్శం వంటి మంచి లక్షణాలు ఉండాలన్నారు. మళ్లీ తెలుగుదేశం పూర్వవైభవం సంతరించు కుని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని బాలకృష్ణ చెబుతూ అందుకు కార్యకర్తలు కృషిచేయాలని పిలుపునిచ్చారు.

# కేంద్రమంత్రి షేకావత్‌తో సిఎం జగన్ భేటీ



కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షేకావత్‌కు జ్ఞాపికను అందజేస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలను అనుసరించి నిధులు కేటాయింపు అంశంపై కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ షేకావత్‌తో ఏపీ సీఎం జగన్ బేటీ అయ్యారు.గత మూడు రోజులుగా సీఎం జగన్ ఢిల్లీ పర్యటనల్లో ఉన్నారు.కేంద్రఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తొలిరోజు బేటీ అయ్యారు.నిన్న నీతిఆయోగ్ పాలకమండలి సమావేశంలో పాల్గొన్నారు.నేడు పార్లమెంటు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు,అంతకు ముందు ఆయన కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షేకావత్‌ను కలుసుకున్నారు.పోలవరం ప్రాజెక్టు సత్వరం పూర్తి కావడానికి సహక రించాలని అభ్యర్థించారు.సాంకేతిక నిపుణుల సలహాలు,సూచనల అనంతరం ధయాఫ్రంవాల్‌దెబ్బతిన్న చోట్ల పునర్‌నిర్మాణం చేసుకుంటూ పనులు చేపట్టామన్నారు.ఇందుకు నిధులు కేటాయించడంతో పాటు, ప్రాజెక్ట్ అత్యంత వేగవంతంగా నిర్మించడానికి రూ.10వేలకోట్లు నిధులు కేటాయించాలని ఆయన మంత్రికి విజ్ఞప్తి చేసారు. ప్రాజెక్టు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తాను సొంతంగా సొంత ఖజానా నుంచి రూ.2600.74 కోట్ల ఖర్చు చేసిందన్నారు.ఇందుకు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాల్సిందిగా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.పోలవరం ప్రాజెక్టు అంచనాలను టెక్నికల్ అడ్వయిజరీ కమిటీ రూ.55,548 కోట్లుగా నిర్ధారించిందన్నారు. వెంటనే దీనికి ఆమోదం తెలపాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు..మంచి నీటి సరఫరా అంశాన్ని కుడా పోలవరం ప్రాజెక్టులో భాగంగా చూడాలన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో కాంపొనెంట్ వారిగా నిబంధనలను సడలించాలని విజ్ఞప్తిచేసారు.

# వెంటనే పరిష్కరించండి

≫ సమస్యలు, వాటి పరిష్కారం ప్రక్రియపై అమిత్‌షా, సిఎం జగన్ నడుమ చర్చ జరిగింది. రాష్ట్ర విభజన జరిగి 9 ఏళ్లు పూర్తయిన ఇప్పటికి ఆస్తుల పంపకం సహా విభజన సమస్యలన్ని కుడా పెండింగ్‌లో ఉన్నాయని,వాటిని తక్షణమే పరిష్కరించాలని సిఎం జగన్ కేంద్రమంత్రి అమిత్‌షాను కోరారు.రాష్ట్ర భవిష్యత్తును ఉజ్వలంగా మార్చగల వైద్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణం తదితర రంగాల్లో వివిధ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనా ప్రాజెక్టులు కుంటుపడకుండా గట్టిగా అమలు చేశామని సిఎం జగన్ అమిత్‌షాకు తెలిపారు. ఆర్థికంగా సంక్షోభ సమయలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఆదుకునేందుకు తన శక్తిమేరా ప్రయత్నం చేసింది. ఎన్ని అడ్డంకులు ఉన్నా, ఎన్ని ఇబ్బందులున్నా తన వంతు కృషి చేసిందన్నారు.రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాల గురించి సిఎం జగన్ అమిత్‌షాకు వివరించారు.పోలీసు వ్యవస్థను పటిష్టంగా అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకున్న పరిస్థితులపై సిఎం జగన్ అమిత్‌షా వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. రాష్ట్రంలో చోటు చేసుకున్న ఆయా సంఘటన సందర్భంలో పోలీసు చురుగ్గా వ్యవహరించిందని తెలిపారు.మరింత పటిష్టంగా స్త్రీలకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలను నియంత్రించేందుకు వీలుగా దిశ యాక్ట్‌కు చట్టబద్ధత కల్పించేందుకు సహకరించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని అమిత్‌షాను సిఎం జగన్మోహనరెడ్డి కోరారు.నూతన విద్యాసంవత్సరం నుంచి విద్యావిధానంలో పూర్తి స్థాయి మార్పులు తీసుకుని వస్తున్నట్లు తెలిపారు.దీని వలన పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యార్థుల్లో సామాజిక విజ్ఞాన అవగాహన కలుగుతుందని వివరించారు.ఆరు కేటగిరిల్లో ఈ విద్యా విధానం ఉంటుందని తెలిపారు,ఉన్నత విద్యా వ్యవస్థలోను మార్పులు తీసుకుని వచ్చినట్లు తెలిపారు.ఉద్యోగ,ఉపాధి కల్పన దృష్టిలోఉందని తెలిపారు.పోలవంం ప్రాజెక్ట్‌తో సహా ఇతర సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సహకరించాలని అమిత్‌షాకు సీఎం జగన్ విజ్ఞప్తి చేసారు.బాలికలు,మహిళలపై జరుగుతున్న దాడులు,అత్యాచారాల నియంత్రణకు నిర్దేశించిన దిశ యాక్ట్ చట్టబద్ధతకు సహకరించాలని కోరారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఏపిజెన్‌కో విద్యుత్‌ను సరఫరా చేసింది. జూన్ 2, 2014 నుంచి జూన్ 10, 2017 వరకు విద్యుత్‌ను అందించింది. కేంద్ర ప్రభుత్వ నిర్ధిష్ట ఆదేశాల మేరకు ఆ విద్యుత్ పంపిణీ జరిగింది. దీనికోసం రూ.6,284 కోట్లను చెల్లించాల్సి ఉంది. ఈ విషయాన్ని తెలంగాణ డిస్కంలు గుర్తించాయి. కాని ఇప్పటి వరకు ఎలాంటి చెల్లింపులు చేయలేదు. ఇదే సమయంలో తమ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి ఏపి విద్యుత్ సంస్థలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయంలో కేంద్రం నిర్దిష్ట ఆదేశాలను ఇచ్చినా తెలంగాణ స్పందించలేదన్నారు.కేంద్రం ఈ విషయాన్ని పరిష్కరించాలన్నారు. దీనివల్ల ఏపి విద్యుత్ సంస్థలు బలపడతాయి. బిల్లుల చెల్లింపులకు ఆ డబ్బులు ఉపయోగపడతాయి.అని సీఎం జగన్‌కు అమిత్‌షాకు వివరించారు.ఇదే సమావేశంలో రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపైన సీఎం జగన్‌ను అమిత్‌షాను ఆరా తీసారు.తాము చాలా స్పష్టంగా ప్రభుత్వం పరంగా పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని సీఎం వైఎస్ జగన్ అమిత్‌షాకు వివరించారంటునా న్నరు.తాము ఎన్నికల్లోకి చేసిన పనులు చేప్పే ప్రజల్లోకి వెళ్తామన్నారు.రాజకీయ సైద్ధాంతికంశాలు ఎలా ఉన్న తాము కేంద్రంతో మైత్రిబంధంతో ఉంటామని సీఎం జగన్ అమిత్‌షాకు చెప్పినట్లు సమాచారం.సీఎం జగన్ చేసిన అనేక వినతులకు సంబంధించి అమిత్‌షా సానుకూలరీతిలోనే స్పందించారంటున్నారు.సీఎం జగన్ రేపు ఉదయం ప్రత్యేక విమానంలో ఢిల్లీ పర్యటనను ముగించుకుని ఏపీ తిరిగి వస్తారన్నది ఇప్పటి సమాచారం.

## వారం - వర్జ్యం

**29-5-2023 సోమవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
జ్యేష్ఠ మాసం, శుక్ల పక్షం, కార్తి రోహిణి
నవమి ఉ.08-34; ఉత్తర రా.01-53
వర్జ్యం ఉ.07-38 ల 09-22
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**వృషభం:** పనులు పూర్తి చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** చర్చలు వాయిదా పడతాయి. ఉద్యోగులకు అధికారుల వత్తిడి ఉంటుంది.

**కర్కాటకం:** స్త్రీలకు శుభ యోగం. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. సమస్యలు తీరి ఊరట లభిస్తుంది.

**కన్య:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**తుల:** సంతోషంగా గడుస్తుంది. శారీరక, మానసిక అలసటకు లోనవుతారు.

**వృశ్చికం:** ధర్మ రక్షణకై పాటు పడతారు. క్రయ-విక్రయాలు యథాతథం.

**ధనుస్సు:** రుణాలు చేస్తారు. అనుకోని సంఘటనలు జరిగే అవకాశం.

**మకరం:** విద్యార్థులకు పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది. చర్చలు వాయిదా.

**కుంభం:** వృథా ఖర్చులు చేస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** చిరు వ్యాపారులకు యథాతథం. పెట్టుబడులను వాయిదా వేయడం మంచిది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## సింహవాహనంపై అనంత తేజోమూర్తి దర్శనం

**తిరుపతి,మే 28 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుపతినగరంలోని శ్రీగోవిందరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాల్లో ఆదివారం ఉదయం గోవింద రాజులు ఎంతో పరాక్రమవంతమైన సింహాన్ని వాహనంగా చేసుకుని భక్తులకు దర్శనమిచ్చారు. మృగాల్లో రారాజు సింహం, గాంభీర్యానికి చిహ్నం సింహం. యోగశాస్త్రంలో సింహం వాహన శక్తికి, శీఘ్రగమ నానికి ఆదర్శం. ఉదయం స్వామివారి వాహన సేవ ఆలయ మాఢవీధుల్లో ఊరేగగా భక్తుల గోవింద నామస్మరణలతో కర్పూర నీరాజనం పట్టారు. గజ రాజులు ముందు నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ వైభవంగా జరిగింది.

వాహనసేవ అనంతరం ఆలయంలోపల శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజస్వామివారి ఉత్సవర్లకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చర ణలతో స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి, కంకణ భట్టార్ ఏపి శ్రీనివాస దీక్షితులు,ఆలయ డిప్యూటీ ఇఒ శాంతి, ఎఇఒ రవికుమార్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ పాల్గొన్నారు.

## తిరుపతిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**తిరుపతి,మే 28 ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, విశ్వవిఖ్యాత సినీనటుడు స్వర్గీయ ఎన్టీరామారావు శతజయంతివేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతిలో వైభ వంగా నిర్వహించారు. తెలుగుయువత నాయకులు, టిడిపి పార్టీ నేతలు కలసి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలతో, పూలమా లలతో అలంకరించారు. ఈ సందర్భంగా ఇక్కడ కేక్‌ను కట్‌చేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకు న్నారు. శతజయంతి ఉత్సవాల్లో మహానాడులో భాగంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు నిర్వహించు కోవడం సంతోషకరమని టిడిపి రాయలసీమ మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్‌వర్మ తెలిపారు.



## భోగ శ్రీనివాసునికి ప్రత్యేక సహస్రకలశాభిషేకం

**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆల యంలో ఆనందనిలయంలోని సన్నిధిలో కొలువైన భోగశ్రీనివాసమూర్తికి ఆదివారం ఉదయం వేదో క్తంగా ప్రత్యేక సహస్రకలశాభిషేకం నిర్వహించారు. పల్లవరాణి సామవై కౌతుకమూర్తి మనవాళ పెరుమాళ్ (భోగశ్రీనివాసమూర్తి)ను ప్రతిష్ఠించిన రోజు పురస్కరించుకుని ఆలయంలోపల అర్చకులు గరుడాళ్వార్ సన్నిధిలో జరిపించారు. శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి, భోగశ్రీనివాసమూర్తి, విశ్వక్సేనులవారిని వేంచేపుచేసి, వేంకటేశ్వరుని మూలమూర్తికి ముందు గరుడాళ్వార్ సన్నిధిలో భోగ శ్రీనివాసమూర్తిని, ఆయనకు అభిముఖంగా విశ్వక్సేనులవారిని ఉంచారు. అనంతరం శ్రీవారి మూలమూర్తిని భోగశ్రీనివాసమూర్తికి కలుపుతూ దారం కట్టి అనుసంధానం చేశారు. భోగశ్రీనివాస మూర్తికి నిర్వహించే అభిషేకాది క్రతువులు మూల మూర్తికి నిర్వహించినట్లవుతుంది. అనంతరం వేదపండితులు వేదపారాయణం చేయగా, అర్చక స్వాములు ప్రత్యేక సహస్రకలశాభిషేకం వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మా రెడ్డి దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పార్‌పత్తేదార్ ఉమామహేశ్వరరెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు ఎన్టీఆర్



ఆదివారం రాజమహేంద్రవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు, బాలకృష్ణ తదితరులు

### ఘనంగా శతజయంతి ఉత్సవాలు

### ఎన్టీఆర్‌కి చంద్రబాబు, బాలయ్య నివాళి

**రాజమహేంద్రవరం బ్యూరో, మే28, (ప్రభాత వార్త):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత మాజీ సిఎం నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలను రాజ మహేంద్రవరంలో ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, సినీనటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇద్దరు సంయుక్తంగా ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనడంతో టిడిపి శ్రేణులు ఉత్సాహంతో జై చంద్రబాబు, జై బాలయ్య, జైజై బాలయ్య అంటూ నినదించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుగపురు షుడు నందమూరి తారక రామారావు అని కొని యాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కులం, మతం, ప్రాంతం బేధాభిప్రాయాలు లేకుండా ప్రతీ ఒక్కరి అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. నేడు ఆ మహనీయుని శత జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఆయన ఆశయాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ మంత్రులు బండారు సత్యనారాయణ మూర్తి, చిక్కాల రామచంద్రరావులు ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రుద్రరాజు పద్మ రాజు, మత్సేటి శివ సత్యప్రసాద్, నిమ్మలపూడి గోవింద్, ఆళ్ల ఆనందరావు, మజ్జి పద్మ, సూరపనేని రంగారావు తదితరులు పాల్గొన్నారు.

**జేబుదొంగలు హల్‌చల్...**

ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్క రించుకుని రాజమహేంద్రవరం కోటిపల్లి బస్టాండ్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించేందుకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హాజరు కావడంతో టిడిపి శ్రేణులు, బాలయ్య అభిమానులు పోటాపోటీగా తమ నేతలను కలవా లని, సెల్ఫీలు దిగాలని ప్రయత్నించడంతో రద్దీ పెరిగింది. ఇదే అదునుగా చూసిన జేబు దొంగలు పలువురు జేబులకు పనిచెప్పారు. అదేవిధంగా ఒక పాత్రికేయుని చేతికి ఉన్న బ్రాస్ లెట్ కాజేశారు. దీంతో తమ నేతలతో సెల్ఫీలు ఎలా ఉన్నా తమ జేబులు గుల్లయ్యాయని లబోదిబోమంటూ వాపోయారు.

## భోళాశంకరుని దర్శనం కోసం జనం తహతహ!



### రెప్పపాటు దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షణ

**శ్రీకాళహస్తి,మే 28 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయా నికి రెండు రోజులుగా భక్తులు కడలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. ఓ వైపు ఎండ మాడు పగల గొడుతున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.ఓ వైపు వారాంతపు రద్దీ మరో వైపు గురుగ్రహం రాశిమారిన సందర్భంగా గురుదక్షిణామూర్తిపూజల కోసం తమిళనాడు,కర్నాటకల నుంచి తండోపతండాలుగా కదలి వచ్చారు.ఆదివారం 30వేలకుపైగా భక్తులు దర్శనం చేసుకున్నారని, ఐదువేలకు పైగా రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారని దేవస్థానం ప్రకటించింది.

శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్దలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఒ వికెసాగర్‌బాబు వచ్చిన భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీ లించుకున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగు తుంది. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**శుక బ్రహ్మాశ్రమం వరకు బారులు తీరిన కార్లు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. శనివారం ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం. ఆలయం నుంచిసుమారు రెండు కిలో మీటర్ల దూరంలోని శుకబ్రహ్మాశ్రమం వరకు కార్లుబారులు తీరాయి.

## ఎన్టీఆర్‌కు నమ్మకం ద్రోహం చేసిన వారే పొగుడుతున్నారు

### ఎపి చలనచిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్, నటుడు పోసాని



**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ పేరు ఉచ్చరించడానికి అర్హత లేని నమ్మద్రోహులు ఆయనను పొడుగుతుంటే ఆశ్చర్యం కలుగుతుందని ఎపి చలనచిత్రాభివృద్ధి సంస్థ చైర్మన్, నటుడు పోసాని కృష్ణమురళి వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవం ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు, దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ స్మారక లలిత కళా పురస్కారాన్ని ఈ కార్యక్ర మంలో ఎన్టీఆర్ విజ్ఞాన్ ట్రస్టు, దేవినేని నెహ్రూ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు నందమూరి లక్ష్మీ పార్వతి, దేవినేని అవినాష్‌లు పోసానికి అంద జేసారు. ఈ సందర్భంగా పోసాని అత్యంత ఉద్వేగంతో మాట్లాడుతూ విపక్షనేత చంద్రబాబుపై తీవ్రస్థాయి విమర్శలుచేసారు. ఎన్టీఆర్ లక్ష్మీ పార్వ తిని తనకు తాను ఇష్టపడి,కుటుంబ సభ్యులతో వివరించి చేసుకున్నారన్నారు. వారు ఆస్తుల ఎక్కడ లక్ష్మీపార్వతికి దక్కుతాయోనని భయపడి, ఎన్టీ ఆర్‌తో ఆమె పెళ్లిని వ్యతిరేకించారన్నారు. లక్ష్మీ పార్వతి ఎన్టీఆర్ ఆస్తులకు ఆశపడలేదన్నారు. లక్ష్మీ పార్వతిని సాకుగా చూపి, ఎన్టీఆర్ కుటుంబ సభ్యు లను నమ్మించి ఆయనను చంద్రబాబు దారుణంగా దెబ్బతీసాడన్నారు.మహనీయుడు ఎన్టీఆర్ గురించి తెలియని వారుండరన్నారు. లక్ష్మీపార్వతి ఏటా ఎన్టీఆర్‌పేరిట అవార్డులు ఇస్తుందన్నారు.ఈ అవార్డ తనకు రావడం సంతోషంగా ఉందన్నారు.

చంద్రబాబు పరోక్షంగా చంపేసిన మహనీయుడు ఎన్టీరామారావు అన్నారు. వైఎస్సార్సీపీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జీ దేవినేని అవినాష్ మాట్లా డుతూ జాతి గర్వించదగిన మహానేత ఎన్టీఆర్ అన్నారు. ఆయన తెలుగువారి పౌరుషం విశ్వవ్యా ప్తంగా చూపించారన్నారు. ఆడపడుచులకు ఆస్తి హక్కు, పేదలకు సంక్షేమం అందించిన మహానేత అన్నారు. ఎన్టీఆర్ మద్యనిషేధం తీసుకుని వస్తే, ఆయనను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తిరిగి అమలులోకి తెచ్చార న్నారు. కిలో బియ్యం రూ.రెండు ధరను రూ.అయి దుకు పెంచారన్నారు.తిరిగి దివంగత రాజశేఖరరెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రూ.రెండు పథకం అమలులోకి వచ్చిందన్నారు.ఇప్పుడు సిఎం జగన్ రూపాయికే కిలో బియ్యం సక్రమంగా అందరికి అందిస్తున్నారన్నారు.

మాజీ మంత్రులు పేర్నినాని,వెల్లంపల్లి శ్రీనివాస్, చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలను ఆయన అభి మానులు ఘనంగా నిర్వహించారు. అన్నదానాలు, అవసరతలో ఉన్నవారికి ఆర్థిక చేయూత, రక్తదాన శిబిరాలు నిర్వహించారు.

టిడిపి రాజమం డ్రి మహానాడులోను, విజయవాడ సమీపంలోని టిడిపి రాష్ట్ర కార్యాలయంలోను ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరి గాయి. ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లాలో పలు చోట్లు ఎన్టీఆర్ శతజయంతిని నిర్వహించారు. విశాఖ, శ్రీకాకుళం, గుంటూరు,ప్రకాశం,పల్నాడు,ఎన్టీఆర్,ఏలూరు.పశ్చి మగోదావరి తదితర జిల్లాల్లో టిడిపి ఆధ్వర్యం లోను, పలుచోట్ల వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్టీఆర్ అభిమానుల ఆధ్వర్యంలోను ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరిగాయి.

## 23 ఎర్రచందనం దుంగలు స్వాధీనం



### 16 మంది అరెస్టు

**మైదుకూరు, రాజంపేట అర్బన్, మే 28 ప్రభాతవార్త :** కడప జిల్లాలోని మైదుకూరు, అన్నమయ్య జిల్లా తుమ్మలబైలు ప్రాంతంలో 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకొని 16మందిని టాస్క్ ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. డిఐజి సెంథిల్ కుమార్ ఆదేశాల మేరకు డిఎస్పీలు మురళీధర్, చెంచుబాబు పర్యవేక్షణలో రెండు టీమ్‌లు శని వారం రాత్రి నుంచి కూంబింగ్ చేపట్టారు. డిఎస్పీలు మురళీధర్, చెంచుబాబు మాట్లాడుతూ ఆర్.ఐ. చిరంజీవికి చెందిన ఆర్ఎస్ఐ నరేష్ బృందం కడప సబ్ కంట్రోల్ నుంచి సిఎల్ బావి బేస్ క్యాంపు చేరుకుని అగ్నిగుండాల మీదుగా తిప్పిరెడ్డిపల్లి చేరుకున్నారని తెలిపారు. అక్కడ నుంచి జోరగొడ్ల ప్రాంతానికి ఉదయం 6 గంటల సమయానికి చేరుకొగా కొందరు ఎర్ర చందనం దుంగలను మోసుకొని వస్తూ కనిపిం చారు. వారిని చుట్టుముట్టి 14 మందిని అరెస్టు చేశారు. వారి నుంచి 17 ఎర్రచందనం దుంగలు, ఒక లగేజీ ఆటో, రెండు మోటారు సైకిళ్లు, 13 పిడిలేని ఇనుప గొడ్డళ్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారిలో అనంతపురం జిల్లా కదిరికి చెందిన మేకల నాగ మల్లప్ప నాయుడు (47), కడప జిల్లా ఖాజీపేటకు చెందిన ఇడగొట్టు నగేస్ (54), మైదుకూరుకు చెందిన ఇడగొట్టు నాగేశ్వర రావు (32), ఇడగొట్టు శ్రీనివాసులు (57), బ్రహ్మం గారి మఠానికిచెందిన దేవల్ల సుబ్బరాయుడు (39), చాపాడుకు చెందిన తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య (34) శ్రీపతి ప్రీదిపాల్ (21), రామరాజశేఖర్ (34), శ్రీరామ జాస్వా (25), ప్రొద్దుటూరు టౌన్‌కు చెందిన మామిళ్ల నాగేంద్ర (25), ఇల్లూరు వినోద్ (20), కడప టౌన్‌కు చెందిన మల్లెలబోయిన వెంకటేశు (46), అనంతపురం జిల్లా కుంట మండ లానికి చెందిన దండి సూరి (32), సత్యసాయి జిల్లా గాలంపేటకు చెందిన మొలకల శేషాద్రి (37) ఉన్నారు.

అదే విధంగా ఆర్.ఐ. సురేష్ కుమార్ రెడ్డి టీమ్‌కు చెందిన లింగాధ్ సానిపాయి బేస్ క్యాంపు నుంచి పొంతరేవల మీదుగా కూంబింగ్ చేస్తుండగా, అన్నమయ్య జిల్లా రాజంపేట రేంజిలోని తుమ్మలబైలు చేరుకొని చిప్పగొందిదోన వద్దకు రాగా, అక్కడ కొందరు ఎర్రచందనం దుంగలు మోసుకొని వస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా, కొందరు పారిపోగా, ఇద్దరిని పట్టుకున్నారు. వీరి నుంచి 6 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. వీరిని తమిళ నాడు తిరువన్నామలై జిల్లా జమునా మత్తూరుకు చెందిన శివరాజ (30), శివమణి (45)గా గుర్తించారు. మొత్తం 23 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోగా, వీటి విలువ రూ. 40 లక్షలు ఉంటుందని డిఎస్పీలు తెలిపారు. ఈ కేసులను బాలకృష్ణ, సి.ఐ., మోహన్ నాయక్ ఎస్.ఐ.లు దర్యాప్తు చేస్తున్నారు.



## 31 నుంచి కురుక్షేత్రలో వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

**తిరుమల, మే 28 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయానికి అనుబంధంగా హర్యానా రాష్ట్రం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కురుక్షేత్రలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 31నుండి ప్రారంభమవుతాయి. జూన్ 8వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు సిద్ధమయ్యారు. బ్రహ్మోత్సవాలకు 30వతేదీ మంగళవారం సాయంత్రం 6గంటలకు అంకురార్పణ నిర్వహి స్తారు.

బ్రహ్మోత్సవాల్లో వాహనసేవలు ఉదయం 8గంటల నుంచి 9వరకు,రాత్రి 7.30గంటల నుండి 8.30గంటల వరకు జరుగుతాయి. జూన్ 4వతేదీ సాయంత్రం 5గంటల నుంచి 7వరకు స్వామివారి కల్యాణోత్సవం, చివరగా జూన్ 9వతేదీ శుక్రవారం సాయంత్రం 5గంటల నుండి రాత్రి 8వరకు పుష్పయాగం నిర్వహిస్తారు. 31వతేదీ సాయంత్రం ధ్వజారోహణం,రాత్రి పెద్దశేషవాహన సేవ, జూన్ 1వతేదీ గురువారం ఉదయం చిన్నశేషవాహనం, రాత్రి హంసవాహనం, జూన్ 2వతేదీ శుక్రవారం ఉదయం సింహవాహనం, రాత్రి ముత్యపుపందిరివాహనం, 3వతేదీ ఉదయం కల్పవృక్షవాహనం, రాత్రి సర్వభూపాలవాహనం, 4న ఉదయం మోహినీఅవతారం, సాయంత్రం కల్యాణోత్సవం, రాత్రి గరుడవాహనం, 5వతేదీ ఉదయం హనుమంతవాహనం, రాత్రి గజవా హనం, 6వతేదీ ఉదయం సూర్యప్రభవాహనం, రాత్రి చంద్రప్రభవాహనం, జూన్ 7వతేదీ ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వవాహనం, 8వతేదీఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణం జరుగుతుంది.

## పురుగుల మందు సేవించి భార్య మృతి

### ఆ విషాదం భరించలేక రైలు కింద పడి భర్త ఆత్మహత్య

**దేవనకొండ,మే 28,ప్రభాతవార్త:** కడుపునొప్పి తాళలేక వివాహిత మహిళ పురుగుల మందు సేవించడంతో చికిత్స పొందుతూ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో కోలుకోలేక మృతిచెందింది. భార్య మృతిని జీర్ణించుకోలేని భర్త కర్నూలు సమీపంలోని దూపాడు రైల్వేస్టేషన్ దగ్గర రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. దేవనకొండ మండలంలోని గుడిమిరాళ్ల గ్రామానికి చెందిన బోయ మునలి రాముడు కుమారుడైన రంగనాయ కులు పత్తికొండ మండలం చిన్నహుల్తి గ్రామానికి చెందిన లతతో గత 18నెలల క్రితం వివాహమైంది. అయితే శనివారం కడుపునొప్పి తాళలేక లత(22) పురుగుల మందు సేవించింది. విషయం తెలుసు కున్న భర్త,కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం అర్ధరాత్రి సమయంలో మృతిచెందింది.

భార్య మృతిని జీర్ణించుకోలేని మృతురాలి భర్త రంగనాయకులు(28) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతులకి 10నెలల పసిబాలుడు ఉన్నాడు. పసితనంలో ఏమీ తెలియని ఆ చిన్నారి తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాథ అయ్యాడు. ఇరువురు మృతితో కుటుంబ సభ్యులలో విషాద చాయలు అలముకున్నాయి. ఇరు కుటుంబాల సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని స్థానిక పోలీసులు తెలిపారు.

## నందమూరి కుటుంబంలో ఒకే ఒక్క మగాడు జూ. ఎన్టీఆర్

### - రాంగోపాల్ వర్మ



**విజయవాడ,మే28,ప్రభాతవార్త ప్రతినిధి:** నందమూరి తారక రామారావు పట్ల ఆయన కుటుంబ సభ్యుల్లో నిజమైన గౌరవం ఉన్న వ్యక్తి జూనియర్ ఎన్టీఆర్ అని ప్రముఖ చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ వ్యాఖ్యానించారు. ఆయన విజయవాడలో ఆదివారం ఎన్టీఆర్ శత జయంతి సభలో మాట్లాడుతూ రామరావుగారి కుటుంబంలో ఒకే ఒక్క మగాడు కాబట్టే జూ. ఎన్టీఆర్‌మీద గౌరవంతో ఆయన కుటుంబ సభ్యులు నిర్వహించిన శత జయంతి సభకు హాజరు కాలేదన్నారు.ఎన్టీఆర్‌ను చంపిన వారే ఇప్పుడు రక్త ం తుడుచుకుని వచ్చి,అభిషేకాలు చేస్తుంటే అంతకన్నా పెద్ద జోక్ మరొకటి లేదన్నారు.మీకు ఒక సీరియస్ జోక్ చెబుతాను,ఎవ్వరు నవ్వలేని జోక్ ఇప్పుడు రాజమండ్రిలో జరుగుతుందన్నారు. ఇది ఎంత పెద్ద జోక్ అంటే స్వర్గంలో ఉన్న ఎన్టీ రామారావు నవ్వాలో, ఏడవాలో తెలియనిదన్నారు. అల్లుడైన వ్యక్తి ఎన్టీఆర్‌ను దారుణంగా టార్చర్ చేసి, ఏడిపించి చంపారన్నారు. మళ్లీ ఇప్పుడు ఆయనే దండలు వేయడం జోక్ అని ఆరోపించారు. ఎన్టీఆర్ చివరి రోజుల్లో లక్ష్మీపార్వతి ఆయనకు సేవలు చేసారన్నారు.ఆమెను ఎన్టీఆర్ ఇష్టపడి పెళ్లి చేసుకున్నారన్నారు. ఇది ఆయన బహిరంగంగానే ప్రకటించి,జనం మధ్య చేసుకున్న పెళ్లి అన్నారు. ఎన్టీఆర్, లక్ష్మీపార్వతి మాయలో పడ్డారని చాలా మంది అంటున్నారు.అంటే ఆయనకు అవగాహన లేదా? అలాంటప్పుడు ఆయనకు ఎందుకు దండలు వేస్తున్నారని ప్రశ్నించారు.

లక్ష్మీపార్వతిని పలు వేధింపులకు చంద్రబాబు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు గురిచేసారన్నారు. రజనీకాంత్ కుడా చంద్రబాబు పక్కన కూర్చుని ఆయనను పొడిగారన్నారు. ఆ రకంగా ఆయనకుడా ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి నట్లేనన్నారు. ఎన్టీ ఆర్‌ను అడ్డుపెట్టుకుని చంద్రబాబు జనం మధ్యకు వెళ్లాలనుకుంటున్నారన్నారు. ఎన్టీఆర్ జాతి గర్వించ దగిన మహానటుడన్నారు.

## ఎన్టీఆర్‌కు వారసులు వారు కాదు..

### - నందమూరి లక్ష్మీ పార్వతి



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రక్త సంబంధాన్ని మరిచి ఎన్టీఆర్ అధికారాన్ని బలవం తంగా లాక్కొన్న వారెవ్వరు ఆయనకు వారసులు కాలేరని ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షురాలు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు భార్య నందమూరి లక్ష్మీపార్వతి కీలక వ్యాఖ్యలు చేసారు.దేవినేని నెహ్రై,ఎన్టీ విజ్ఞాన్ ట్రస్టు నిర్వహించిన శతజయంతి ఉత్సవ సభలో ఆమె మాట్లాడుతూ సొంత మనుషులే వెన్నుపోటు పొవడంతో ఎన్టీఆర్ మానసిక క్షోభకు గురయ్యార న్నారు.వారు ఎన్టీఆర్ వారసులు కారన్నారు.లోకేష్ అసలే కాడన్నారు.ఎన్టీఆర్‌కు తుది వరకు అండగా నిలిచింది దేవినేని నెహ్రూ అన్నారు.ఆయనే ఎన్టీ ఆర్‌కు వారసుడున్నారు.ఒక సామాజిక వివక్ష నుంచి కాపాడి నా గౌరవాన్ని,వ్యక్తిత్వాన్ని నిలబెట్టిన వ్యక్తి వైఎస్ జగన్ అన్నారు. ఒక దశలో ఆమెను చంద్ర బాబు, ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు చులకన చేసి తీరును గుర్తుకు తెచ్చుకుని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తన వాస్తవ జీవితాన్ని చూపించిన చలనచిత్ర దర్శకుడు ఆర్జీవీకి ఆమె సభాముఖంగా ధన్యవాదాలు తెలిపారు.తనకు అన్యాయం జరిగి నప్పుడు మీడియా తనను పట్టించుకోలేదన్నారు. అప్పట్లో నా గొంతు విన్పించకుండా మీడియా అడ్డుకుంది.జగన్ వల్ల నా గొంతు అనేక మంది వింటున్నారన్నారు.ఈ శతాబ్ది ఎన్టీఆర్‌దన్నారు.

వార్త

మార్పు లేకుండా ఉండడం ప్రకృతికి, జీవితానికి విరుద్ధం.

-ఆల్డస్ హక్స్‌లీ

# సంక్షోభం అంచున బైడెన్ పయనం!

ప్రపంచదేశాలకు దిశా నిర్దేశం చేసే అగ్రరాజ్యం ఇపుడు అప్పుల ఊబిలో కూరుకుపోతోంది. రుణభారం పెరుగుతోంది. వ్యయం పెరగడంతో అవసరమైన ప్రభుత్వ వ్యయాలకు నిధులు నిండుకుండటంతో అమెరికా ఇపుడు రుణ పరపతిని పెంచుకునే స్థితికి చేరింది. అమెరికా ఆర్థికశాఖ వివరాల ప్రకారం చూస్తే ఈ వారంలోనే నగదు నిల్వలు 38.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2017నుంచి చూస్తే అత్యంత తక్కువగా ఉన్నట్లు లెక్క. అంతకు ముందు రోజు 49.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అదే ఈనెల 12వ తేదీతో ముగిసిన వారంలో చూస్తే 140 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ట్రెజరీ ఖాతా ఇప్పటికీ విపరీతమైన ఒత్తిడిలో కొనసాగుతోంది. 31.4 లక్షలకోట్ల రుణపరపతి సీలింగ్‌ను పెంచుకోని పక్షంలో ఆర్థిక సంక్షోభం, మాంద్యం దిశగా వెళ్లిపోతుందని ఆర్థిక మంత్రి మాజీ ఫెడ్‌రిజర్వు ఛైర్‌పర్సన్ జానెట్ ఎల్లెన్ హెచ్చరించారు కూడా. ఇప్పటికీ ఈ రుణపరపతి సీలింగ్‌ను పెంచుకునేందుకు సెనేట్‌లో ఆమోదం పొందినప్పటికీ ప్రతినిధుల సభలోనే చిక్కులు వచ్చిపడుతున్నాయి. వ్యయంలో కోత విధించాలని, ఇతర దేశాలకు ఆర్థికసాయంలో మరింతగా ఆచితూచి వ్యవహరించాలని, అలా ఎందుకు చేయడం లేదని ప్రతినిధుల సభలోని రిపబ్లికన్లు వాదిస్తూ వస్తున్నారు. రానున్న అధ్యక్ష ఎన్నికల్లో ఈ అస్త్రం తమకు ఉపకరిస్తుందన్న లక్ష్యంతో రిపబ్లికన్లు రుణపరపతి సీలింగ్‌ను ఎత్తివేసేందుకు మద్దతు ఇవ్వడాన్ని కావాలనే తాత్సారంచేస్తున్నారు. రుణపరపతి పరిధులు ఎప్పుడో దాటిపోవడంతో ఇపుడు ఆర్థిక మంత్రి తనకున్న విచక్షణాధికారాలను ఉపయోగించక తప్పదు. 67 బిలియన్ డాలర్ల ప్రత్యేక తక్షణావసర వ్యయం కింద చేపట్టేందుకు ఆర్థికమంత్రికి విచక్షణాధికారాలున్నాయి. రిపబ్లికన్లు మరీ మొండిపట్టుతో కొనసాగితే ఇపుడు అదే చర్యలకు ఉపక్రమించేందుకు డెమొక్రాట్ల ప్రభుత్వం నిర్ణయించింది. ఇదేవిధానం నిరంతరం కొనసాగడం కష్టమని రుణపరపతి సీలింగ్ పరిమితిని పొడిగింపు జూన్‌లోపే పరిష్కరించుకోని పక్షంలో ఆర్థిక మాంద్యంలోకి వెళ్లకతప్పదని అమెరికా ఆర్థికమంత్రి చేస్తున్న హెచ్చరికలు ఇపుడు బైడెన్ ప్రభుత్వంపై మరింత ఒత్తిడిని పెంచుతున్నాయి. నెలాఖరులోపు బైడెన్ ప్రభుత్వం రిపబ్లికన్లతో ఒక డీల్‌కు వచ్చి పరిష్కరించుకోని పక్షంలో అమెరికా రేటింగ్స్ పరంగా కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికే ట్రెజరీ బాండ్ల రాబడులు ఆరుశాతం కంటే దిగువకు పడిపోయాయి. విక్రయించుకోడానికే ఇన్వెస్టర్లు మొగ్గుచూపిస్తే ఆర్థికశాఖ ఈ చెల్లింపుల్లో బకాయిదారుగా నిలిచిపోక తప్పదు. రిపబ్లికన్ల వైపునుంచే ఎన్నికైన స్పీకర్ కెవిన్ మెక్‌కార్తీ నిర్ణయాలపైనే ఇపుడు డెమొక్రాట్ల భవిష్యత్తు ఆధారపడింది. డీల్ కుదిరేందుకు సానుకూల వాతావరణం కనిపిస్తోందని ఇప్పటికే స్పీకర్ ప్రకటించినా ఇంతవరకూ ఎటూతేలలేదు. జనవరి మధ్యస్తంనాటికి అమెరికా ఫెడ్ ప్రభుత్వం రుణ పరపతి 31 లక్షలకోట్ల డాలర్లకంటే అధిగమించి వెళ్లింది. పరిమి తులు పొడిగించకుండా ఇక ముందుకు వెళ్లడానికి అవకాశమే లేకుండాపోయింది. జూన్ 15 నాటికి ట్రెజరీ శాఖ నిధులు 100 బిలియన్ డాలర్ల కొరతతో ఉంది. పన్ను రాబడులు ప్రభుత్వ వ్యయం కంటే అత్యంత తక్కువ మొత్తంలో ఉన్నాయి. దీనివల్లనే ఇపుడు బైడెన్ ప్రభుత్వం అత్యవసరంగా రుణసీలింగ్‌ను పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది. రానున్న అధ్యక్ష ఎన్నికలకు రిపబ్లికన్లు ఈ అస్త్రాన్ని ప్రయోగించి విస్తృత ప్రచారం చేసుకోడానికే అన్నట్లు ఇప్పటికీ సీలింగ్‌ను పొడిగించే అంశంపై ఎటూ తేల్చకుండా నాన్చుతున్నారు. ఇపుడున్న పరిస్థితులు అధిగమించాలంటే ఆర్థికశాఖ ఆధ్వర్యంలో ప్లాటినమ్ కాయిన్ జారీ చేయాల్సిన అవసరం ఉందని, 1997 నాటి కరెన్సీ చట్టంప్రకారం ఏకారణం అయినా చూపించి ఎంత పెద్ద విలువతో అయినా ప్లాటినమ్ కాయిన్ ముద్రించుకోడానికి ఆర్థికమంత్రికి అధికారం ఉంది. ఇపుడు ఈ విచక్షణాధికారాలతోనే బైడెన్ భవిష్యత్తులో గండం నుంచి గట్టెక్కాలని చూస్తున్నారు. అంతే కాని రిపబ్లికన్లకు తలొగ్గితే భవిష్యత్తులో డెమొక్రాట్లు ప్రజల్లోకి వెళ్లడమే కష్టం అవుతుందన్న భావన కూడా ఆపార్టీ ఎంపిల్లో నెలకొని ఉంది. ఇపుడు రాజకీయాలను పక్కనపెడితే అమెరికాకు అత్యవసర బిల్లుల చెల్లింపుల కోసం అయినాసరే నిధులు అవశ్యకత ఎంతో ఉంది. గతంలో 2011లో బరాక్ ఒబామా హయాంలో కూడా ఈ ట్రిలియన్ డాలర్ నాణెం ముద్రణ అంశం చర్చకు వచ్చింది. అయితే ఆచరణకు రాలేదు. ఇపుడు ఈ ట్రిలియన్ డాలర్ నాణెం అంశం పక్కనెడితే జూన్ 1లోపు రిపబ్లికన్లతో డీల్‌కు రాకపోతే బైడెన్ సర్కారుకు చెల్లింపులు చేయలేనంతగా ఆర్థిక సంక్షోభం ఎదురవుతుంది. ఫలితంగా దేశానికి వచ్చే పెట్టుబడులు తగ్గుతాయి. అంతర్జాతీయ రేటింగ్ తగ్గుతుంది. విదేశీ చెల్లింపులు సైతం వాయిదా వేసుకోవాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. బైడెన్ సర్కారు మీనమేషాలకు పోకుండా, భేషజాలను పక్కన పెట్టి ముందు రుణపరపతి సీలింగ్‌ను ఎత్తివేయించుకోకుంటే అమెరికా ఆర్థిక భవిష్యత్తు అంధకారమే అవుతుందనడంలో ఎలాంటి అనుమానం లేదు. గత ప్రభుత్వాల్లో కూడా ఇదేపరిస్థితి వచ్చింది. ఒబామా హయాంలో అయితే అమెరికా షట్‌డౌన్‌కు గురయింది. అత్యవసర చెల్లింపులు మినహా మరే ఇతర చెల్లింపులు చేసే పరిస్థితి లేదు. క్రమేపీ ఆరోజు గండాన్ని ఒబామా గట్టెక్కగలిగారు. అక్కడినుంచి ట్రంప్ సర్కారులో కూడా ఆర్థిక మూలాలు కొంతవరకూ దెబ్బతిన్నాయి. అదే పరిస్థితి ఇపుడు బైడెన్ సర్కారు సైతం ఎదుర్కొంటున్నది. సత్వరమే పరిష్కారం లభించని పక్షంలో అమెరికా ఆర్థికమాంద్యంవైపుదూసుకు పోగలదనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు.కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవటం, బాధలలో క్రుంగిపోవడం తగదు.




సోక్రటీస్

మనిషి విలువ అతని మాటలనుబట్టి, చేతలను బట్టికాక, అతను జీవితంలో ఎలా మారుతున్నాడనే దాని మీదనే ఆధారపడి ఉంటుంది.



అరవింద ఘోష్

## ప్రజావాక్కు



### బలహీనస్థితిలో న్యాయవ్యవస్థ!

జార్ఖండ్ రాష్ట్ర హైకోర్టు భవనాన్ని ప్రారంభిస్తూ న్యాయస్థానాల తీర్పులు అమలు కావడం లేదని భారత రాష్ట్రపతి ఆవేదన వెలిబుచ్చారు.నిజానికి ఇది మన ప్రజాస్వామ్యవ్యవస్థకు ప్రమాద సూచిక! మనరాష్ట్రంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కోర్టు తీర్పుల ఉల్లంఘన కేసులు ఇప్పటికే నాలుగువేల పైచిలుకు ఉన్నాయి. అసలు తీర్పులు రావడానికే చాలా కాలం పడుతుంది.ఇక వచ్చిన తీర్పులు కూడా అమలు కావడం లేదు. మరల తీర్పు అమలుకు బాధితులు కోర్టులనే ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది.ఈ విపరిణామం పాలకులకు న్యాయవ్యవస్థ పట్లఏమాత్రం గౌరవం లేకపోవడమే! తీర్పులకు వక్రభాష్యాలుచెప్పడం,జడ్జీలకు ఉద్దేశాలుఆపాదించడం,చట్టసభల్లో తీర్పులపై వెలికివ్యాఖ్యలు చేయడంచూస్తున్నాం. మరో బాధాకరమైన అంశం.ఈ వికృతాలపై ఏ మేధావీ నోరు విప్పడు. చట్టాలపై గౌరవం లేని వారికి అధికారం ఇస్తే ఇలాంటి పరిణామాలే చోటుచేసుకుంటాయి. అంతిమంగా ప్రజల్లోనే మార్పు రావాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వాలి

ఎన్టీఆర్ సినిమా రంగానికి చెందిన వారే కానీ దేశనాయకుడు కూడా. ఆయన స్వాతంత్ర్య పోరాటాల్లో పాల్గొనలేదు. ఆయన దేశానికి సేవ చేసింది కూడా చాలా తక్కువ. అయితే తెలుగు భాషాభివృద్ధికి ఆయన ఎంతోకృషి చేశారు.దేశవిదేశాల్లో ఆంధ్రప్రదేశ్‌కి పేరుప్రఖ్యాతులను గుర్తింపును తీసుకొచ్చారు. నేషనల్ ఫ్రంట్‌తో జాతీయరాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఈ కారణాలతో ఎన్టీఆర్‌కి భారత రత్న ఇవ్వవచ్చునా! సినిమా రంగానికి చెందిన వారికి భారతరత్న వంటి అత్యున్నత పురస్కారం ఇవ్వరని తెలిసికూడా ఎన్టీఆర్‌కి భారతరత్న ఇవ్వాల్సిందేనంటూ పట్టుబట్టడం ఎందుకు? ఇంతకన్నా దాదా సాహెబ్ ఫాల్కే రఘుపతి వెంకయ్య వంటి అవార్డుల కోసం ప్రయత్నాలు చేయడం సముచితంగా ఉంటుంది.

-మిథునం, హైదరాబాద్

### పటిష్ట కార్యాచరణ అవసరం

విద్యారంగంలో అభ్యసనా సంక్షోభం దేశాభివృద్ధికి విఘాతం కలిగిస్తుందని పాలకులు గుర్తించాలి. చిన్నారుల విద్యాప్రమాణాల పెంపుదలకు ప్రణాళికాబద్ధమైన కార్యాచరణను తక్షణం పట్టాలెక్కించాలి.పాఠశాల విద్యావ్యవస్థను గాడిన పెడితేనే ఈ బృహత్కార్యం సాధ్యమవుతుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి తగిన బోధన సిబ్బందిని,మౌలిక వసతులను ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించుటకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేయాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### ప్లాస్టిక్ ముప్పు

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌ను నియంత్రించాలని నిరంతరం ప్రభుత్వం కృషిచేస్తున్నా కిందిస్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా రోజురోజుకు ప్లాస్టిక్‌వాడకం పెరిగిపోతున్నది. ప్లాస్టిక్ కవర్లు వాడవద్దని అధికారులు వ్యాపార వర్గాల్లో నిత్యం అవగాహన కల్పిస్తున్నా వారిలో ఎటువంటి మార్పు రావడం లేదు. దీంతో రోజురోజుకు ప్లాస్టిక్ వాడకం పెరిగిపోతున్నది. రోడ్లపై ప్రజలు చెత్త,ప్లాస్టిక్ వ్యర్థాలను పారేస్తుండడంతో మినీడంపింగ్ యార్డులా మారుతున్నది. వాటిని మూగజీవాలు చిందరవందర చేస్తూ రోడ్లపైకి ఈడ్చుకువస్తున్నాయి. దీంతో రోడ్లన్నీ చెత్తాచెదారంతో నిండిపోతున్నాయి.ఎక్కడపడితే అక్కడప్లాస్టిక్ కవర్లు పారవేయడంతో దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతోంది. అంతేగాకుండా పర్యావరణానికి ఇబ్బంది కలుగుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులునిఘా పెట్టి,ప్లాస్టిక్ కవర్లు వాడకుండా చర్యలు తీసుకోవాలనిపలువురుకోరుతున్నారు.ప్రభుత్వపరంగాప్లాస్టిక్ ప్రత్యామ్నాయవస్తువులకు పెట్టుబడులు పెంచి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వాలి.చేనేతరంగానికిఊతంఇస్తే ప్లాస్టిక్‌వాడకం తగ్గించవచ్చు.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

### నిండా మునిగిన రైతులు!

రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. మే మాసం ముగుస్తున్నా రైతుభరోసాఊసేలేదు.గతమార్చి,ఏప్రిల్ మాసాల్లో కురిసిన అకాల వర్షాలకు రైతులు పూర్తిగా నష్టపోయారు. రైతులను పరామర్శించింది లేదు. అనుకున్నది లేదు. ఇంత వరకు పంట నష్టం అంచనాలు పూర్తి చేయని దౌర్భాగ్యస్థితి. మరోవైపు వివిధ పథకాలకు తీసుకున్న భూములకు పరిహారం ఇవ్వకుండా రైతులను పలు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అడిగితే పోలీసులుజులుం. ఎదురు కేసులు! రైతులను ఇలా ఏడిపిస్తున్న పాలకులకు రైతుల ఉసురు తప్పకుండా తగులుతుంది.

-ఉప్పలపాటిరాజా, గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

### వైద్యసదుపాయాలు కల్పించాలి

మన తెలంగాణ రాష్ట్రంలో బాసర, యాదగిరిగుట్ట, ధర్మపురి, వేములవాడ, కాళేశ్వరం,ఆలంపురం భద్రాచలం,బీచ్‌పల్లి కొండగట్టు, మద్దిమడుగు,ఉమామహేశ్వరం ఇలా అనేక పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. ఈ పుణ్యక్షేత్రాలకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తుంటారు. అందువలన భక్తులకు జబ్బు చేస్తే ఇబ్బందులు రాకుండా పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలి. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పుణ్యక్షేత్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలి.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# నాన్-షెడ్యూల్డ్ ఆదివాసీలకు దిక్కెవరు?

*5వ షెడ్యూల్డు ప్రాంతంలో ప్రధానంగ భూమిసమస్య షెడ్యూల్డు ఏరియాలో అమలయ్యే1/70 వంటి చట్టాలున్నప్పటికీ ఈ ప్రాంతాలలో 7.50లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమై ఉన్నది. షెడ్యూల్డు హోదాలేని ప్రాంతాలలో ఆదివాసీ భూముల పరిస్థితి అగమ్యగోచరం. ఈ చట్టం అమలులో లేనందున ఆదివాసీలు నష్టపోతున్నారు. కొన్నివేల ఎకరాల భూములు భూస్వాముల చేతులలోకి వెళ్లాయి. భూ వివాదాలు సివిల్ కోర్టు పరిధిలోకి వస్తున్నందున భూస్వాములు, ధనికులు, గిరిజనే తరులు అమాయక ఆదివాసీలను కోర్టులచుట్టూ తిప్పుతూ ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారు. అధికరణలు 330, 332,334 ప్రకారం పార్లమెంటు నుండి కిందిస్థాయి వార్డుసభ్యుల వరకు షెడ్యూల్డు ఏరియాలో ఆదివాసీలకే చెందుతాయి. కానీ నాన్- షెడ్యూల్డు ఏరియాలోని వీరు పరుల పాలనలో మగ్గుతున్నారు.*

**గుమ్మడి లక్ష్మీనారాయణ**

వజ్రోత్సవ భారతావనిలో సమస్త ప్రజానీకం అభివృద్ధి పేరుతో ముందుకు సాగుతుంటే రాజ్యాంగ రక్షణలు ఉండి అమలుకు నోచుకోని ఆదివాసీలు మరోపక్క అటవీ ఫలసాయంపై నిర్బంధాన్ని ఎదుర్కొంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. స్వాతంత్ర్య ఫలాలకు సుదూరంలో 5వ షెడ్యూల్డు హోదా పొందని ఆదివాసీ గూడెలు ఉమ్మడి రాష్ట్రంలో 805 దాకా ఉన్నాయి. అసలు వీరి జీవనానికి భరోసా ఏది? వీరికి కనీస హక్కులేమిటి? వీరిపై పాలకుల వైఖరేమిటి? ప్రజాస్వామిక పాలనలో వీరికి ఏపాటి న్యాయం జరుగుతోంది? అనేవి సమాధానం లేని ప్రశ్నలు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 59,18,073 మంది గిరిజనులు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 6.6 శాతం. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో నివసించే తెగలు 30. మైదాన ప్రాంతాలలో నివసించే తెగలు 5 కలిపి మొత్తంగా 35 ఉన్నాయి. గిరిజనులలో 70 శాతం మంది షెడ్యూల్డ్‌ఏరియా ప్రాంతంలో నివసిస్తుండగా, మరో 30శాతం మైదాన ప్రాంతాలలో నివసిస్తున్నారు. రాష్ట్రంలోని షెడ్యూల్డు ప్రాంతం 31,485 చ.కి.మీ. పరిధిలోని ఆదిలాబాద్, విజయనగరం, వరంగల్, ఖమ్మం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, విశాఖపట్నం, శ్రీకాకుళం, మహబూబ్‌నగర్ (9) జిల్లాలోని 107 మండలాల్లో విస్తరించి ఉన్నది. వాటిలో 46 మండలాల్లో పూర్తిగాను, 61 మండలాల్లో పాక్షికంగానూ ఆదివాసీలు నివసిస్తున్నారు. ఇందులో 5,948 గ్రామాలు రాష్ట్రపతి గెజిట్‌లో గుర్తించబడినవి. ఇంకా నాన్ -షెడ్యూల్డు గ్రామాలుగా మిగిలినవి 805. వీటికి షెడ్యూల్డ్ గుర్తింపు లేదు. 1950 రాజ్యాంగ గెజిట్లో షెడ్యూల్డు గ్రామాలను గుర్తించే ప్రభుత్వ అధికారులు దట్టమైన అటవీ ప్రాంతాలలోకి వెళ్లేమార్గం లేక గుర్తించలేదు. అది ఒక కారణమైతే సాంకేతిక లోపంగా భావించిన ప్రభుత్వం 1980దశకంలో అప్పటి ప్రభుత్వ గిరిజన జిల్లాల్లో సర్వే చేయించింది. ఈ 805 గ్రామాలను 5వ షెడ్యూల్డులో చేర్చమని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఫైలు పంపించినప్పటికీ ఆమోదం పొందలేదు. ఇలా 72 ఏళ్ల నిరీక్షణలో రాష్ట్రంలో 78.24 శాతం గ్రామాలకు నేటికీ కరెంటు సౌకర్యం లేదు. 68.8 శాతం గిరిజన విద్యార్థులు ప్రాథమిక విద్యలోను, ఉన్నత విద్యలోను వెనుబడి ఉన్నారు. షెడ్యూల్డు ఏరియా విద్యార్థుల అక్షరాస్యత శాతం పురుషులది 17 శాతం, మహిళలది 8.68 శాతంగా ఉంది. నేటికీ 90శాతం గిరిజనులు కనీస వసతి సౌకర్యాలు లేక జీవిస్తున్నారు. 49 శాతం గిరిజనులు పౌష్టికాహార లోపంతో జీవిస్తున్నారు. 65 శాతం గిరిజనులు దారిద్ర్యపు రేఖకు దిగువన జీవిస్తున్నారు.ఆదివాసీ మహిళలలో ప్రతి వెయ్యి మందికి 80 మంది ప్రసవ సమయంలో బిడ్డతోసహా తల్లి కూడా మృత్యువాతపడుతున్నారు. రాష్ట్రంలో ప్రసవ సమయంలో చనిపోయే మహిళల సగటు 3.65 శాతంగా ఉంది. శిశుమరణాల రేటు రాష్ట్రంలో 53 శాతంగా ఉండగా, ఒక్క ఆదిలాబాద్ ఏజెన్సీలలోనే 63శాతంగా ఉంది. రాష్ట్రంలో 90శాతం మంది ఆదివాసీ గిరిజనులు రక్తహీనతతో బాధపడుతున్నారు. రాష్ట్రంలో 9జిల్లాల్లో ఆదివాసీల అభివృద్ధికై సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటిడిఏ)లు పనిచేస్తున్నా నేటికీ నాన్-షెడ్యూల్డు గూడెలకు ఐటిడిఏల నుండి ఆర్థిక ఫలాలు అందక సతమతమవుతున్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో దేశంలోని ఆదివాసీ సామాజిక పరిస్థితిని మెరుగుపరచుటకు ప్రత్యేక పరిపాలన విధానాన్ని ఏర్పాటుచేశారు. రాజ్యాంగ నిర్మాణంలో గిరిజనుల కోసం నిర్దేశించిన 5వ షెడ్యూల్డ్‌లో ప్రత్యేక విధివిధానాలు, షెడ్యూల్డు ప్రాంతాల పరిపాలన విధానం రాజ్యాంగంలో షెడ్యూల్డు కింద పేర్కొనబడిన రాజ్యాంగ అధికరణం244 వివరిస్తుంది. గిరిజన సంక్షేమ, అభివృద్ధి విషయాలపై సలహాలు ఇచ్చేందుకు గిరిజన శాసన సభ్యులతో కూడిన సలహా మండలి



ఏర్పాటు జరుగుతుంది. పార్లమెంటు లేదా శాసనసభ్యులు చేసే చట్టాలు ఏజెన్సీ ప్రాంతాలలో అమలు చేసే విషయంలో రాష్ట్ర గవర్నర్‌కు అధికారం ఉంటుంది.గవర్నర్ ఆమోదించిన నిబంధనలు రాష్ట్రపతి ఆమోదంపై అమలులోకి వస్తాయి. గవర్నరును సంప్రదించిన తరువాత ఏ ప్రాంతాన్ని అయినా షెడ్యూల్డు ప్రాంతాలుగా ప్రకటించవచ్చు.అలా ప్రకటించకపోవడం వలన సుమారుగా రెండు లక్షల మంది ఆదివాసీలు విద్య, ఉద్యోగ, రాజకీయ,సంక్షేమ అభివృద్ధి ఫలాలను పొందలేకపోతున్నారు. 1939 సంవత్సరాల ముందు షెడ్యూల్డు ప్రాంత ఆదివాసీ గిరిజనులు ఎలాంటి పరిస్థితుల్లో ఉండే వారో స్వాతంత్ర్యం వచ్చి 75ఏళ్లకు కూడా నాన్-షెడ్యూల్డు ఆదివాసీలు అదే స్థితిలో ఉన్నారు. నాన్ షెడ్యూల్డు ఆదివాసీ గిరిజనులకు స్వాతంత్ర్యం ఇంకా రాలేదేమో? వారికి రాజ్యాంగం ఇంకా అమలు కావలసిఉంది. షెడ్యూల్డు ఏరియాలలో గత 31 సంవత్సరాలుగా 805 గ్రామాలలో రెండు లక్షల మంది ఆదివాసీలు తమ హక్కుల గురించి పాలకుల దృష్టికి తెచ్చినా ఫలించడం లేదు. 2005లో ప్రభుత్వం నియమించిన కోనేరు రంగారావు కమిటీ సూచనలు (74) ఆమోదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.నెం 1049సైతం నాన్-షెడ్యూల్డు గ్రామాలను షెడ్యూల్డు ప్రాంతంలో కలపాలనే చూపుతున్నాయి. ఇన్నాళ్లుగా 5వ షెడ్యూల్డు సాధన కమిటి,వామపక్ష ఇతర రాజకీయ పార్టీలు, సంస్థలు ఒత్తిడి తేగా కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మేల్కొంది. 2001 జనాభా వివరాలు రాష్ట్ర కేబినెట్ ఆమోదం కోసం ఫైలును తిరిగి రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖకు పంపింది. ఈలోగా ఎన్నో సార్లు మంత్రి మండలి సమావేశాలు జరిగాయి.కానీ ఆ ప్రతిపాదన మాత్రం కేబినెట్ మంత్రి మండలి ఆమోదానికి పెట్టడం లేదు. ఎందుకంటే 5వ షెడ్యూల్డులోని నాన్-షెడ్యూల్డు గూడెంలలో అపారమైన ఖనిజ సంపద, బొగ్గు నిక్షేపాలు, అల్యూమినియం బాక్సైట్, సున్నపురాయి గ్రానైట్స్, ఇసుక మొదలగు ఖనిజ సంపదతో నిండి ఉన్నాయి. అందువలన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఆదివాసీ గూడెలను షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించినట్లయితే 5వ షెడ్యూల్డు ఏరియాలోని ఆదివాసులకు సర్వహక్కులు ఉంటాయి. కనుక అక్కడి ఖనిజ సంపదను వెలికి తీయాలంటే పెసా చట్టం ప్రకారం ఆదివాసీలతో గ్రామసభ నిర్వహించి ఆ సభల తీర్మానం పొందిన తరువాతనే ఖనిజాలను వెలికి తీసే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ఈ రాజ్యం నాన్ షెడ్యూల్డు ప్రాంతాలను షెడ్యూల్డు ప్రాంతంగా గుర్తించడం లేదని అనుకోవచ్చు. ఆదివాసీల సంక్షేమం కోసం పాటుపడవలసిన ఈ రాజ్యం ఆదివాసీల మనుగడను పూర్తిగా అంతం చేసే విధంగా వ్యవహరిస్తుంది.అంటే ఆదివాసీ ప్రజానీకం ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగం కాదా?వారిపట్ల ఈ రాజ్యాంగానికి ఇంత నిర్లక్ష్య వైఖరి ఎందుకు? 5వ షెడ్యూల్డు ప్రాంతంలో ప్రధానంగ భూమిసమస్య షెడ్యూల్డు ఏరియాలో అమలయ్యే1/70 వంటి చట్టాలున్నప్పటికీ ఈ ప్రాంతాలలో 7.50 లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతమై ఉన్నది.షెడ్యూల్డు హోదాలేని ప్రాంతాలలో ఆదివాసీ భూముల పరిస్థితి అగమ్యగోచరం.ఈ చట్టం అమలులో లేనందున ఆదివాసీలు నష్టపోతున్నారు. కొన్నివేల ఎకరాల భూములు భూస్వాముల చేతులలోకి వెళ్లాయి.భూ వివాదాలు సివిల్ కోర్టు పరిధిలోకి వస్తున్నందున భూస్వాములు, ధనికులు, గిరిజనేతరులు అమాయక ఆదివాసీలను కోర్టులచుట్టూ తిప్పుతూ ఆర్థికంగా దివాలా తీయిస్తున్నారు. అధికరణలు 330, 332,334 ప్రకారం పార్లమెంటు నుండి కిందిస్థాయి వార్డుసభ్యుల వరకు షెడ్యూల్డు ఏరియాలో ఆదివాసీలకే చెందుతాయి. కానీ నాన్-షెడ్యూల్డు ఏరియాలోని వీరు పరులపాలనలోమగ్గుతున్నారు. వీరు ప్రత్యేకమైన సంస్కృతి, ఆచార, సంప్రదాయాలు, జీవన విధానం కలిగి ఉంటారు. స్థానికేతరుల పాలనలోదోపిడికీ గురవుతున్నారు. కేవలం అటవీ ఫలసాయం,పరస్పర వస్తుమార్పిడితో సహజీవనం సాగించే ఆదివాసీలు నేటికీ నాన్-షెడ్యూల్డు ఏరియాలలోఉండడం సవరించిన చట్టాలవల్ల అటవీ అధికారుల దౌర్జన్యాలు పెరుగుతున్నాయి. ఆదివాసీలు షెడ్యూల్డు ఏరియా హక్కులకు నోచుకొనేది ఎప్పుడు?కనీసం ప్రజాసమస్యలపై పోరాడేప్రజాసంఘాలు, మానవ హక్కుల, పౌరహక్కుల సంఘాలు,ప్రధాన ప్రతిపక్ష, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు దీనిని గురించి మాట్లాడే పరిస్థితి లేదు. షెడ్యూల్డు హోదా కోసం నాన్ షెడ్యూల్డు ఏరియా గ్రామాల ఆదివాసీలు సంఘటితమై మరో చారిత్రక పోరాటానికి సన్నద్ధం కాకపోతే ఆదివాసీల మనుగడ ప్రశ్నార్థకమే! ●

# మానవత్వాన్ని మంటగలుపుతున్న మూఢనమ్మకాలు!

**పూసాల సత్యనారాయణ**

మూఢనమ్మకాల వలన మానవీయ విలువలు మానవత్వం మంట కలుస్తున్నాయి. ఇది అక్షరాలా నిజం. దయ్యాలు, భూతాలు క్షుద్రపూజలు అతీతశక్తుల గురించి టీవీ సిరియల్స్, ఇతర వినోద కార్యక్రమాల్లో ప్రసారం చేయడం వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అబద్ధాలని నిజమని ప్రచారం చేయడం కూడా సాంఘిక నేరమే అవుతుంది. చదువు అజ్ఞాన అంధకారాన్ని తరిమి కొడుతుందా లేదాదగ్గరకు చేస్తుందా తెలుస్తూనే ఉంది. పండితులు, మేధావులు పట్టాలు పుచ్చుకున్న వారు, పిహెచ్‌డి చేసిన ఉద్దండులు కూడా గుడ్డిగా నమ్మడం వారి అజా నానికి అద్దంపడుతుంది. అసలే భారత దేశం మూఢనమ్మకాలకు పుట్టినిల్లు. దానికితోడు బాబాలు, మాఠాధిపతులు, స్వామీజీలు, ఆధ్యాత్మికవేత్తలు అగ్నికి ఆజ్యం పోసినట్లు అశాస్త్రీయమైనవి, సనాతన సంప్రదాయం పేరిట ప్రవచనాలు చేసి ప్రజలను పక్కదారులు పట్టిస్తున్నారు. విజ్ఞాన స్పృహ లేని పాలకులు వారికే ఎర్రతివాచీలు పరచి స్వాగతం పలికి సాష్టాంగ నమస్కారాలు చేస్తున్నారు. దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. దేశం ఎటువైపు ప్రయాణం చేస్తుందో ప్రజలు గమనించవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మూఢనమ్మకాలు మనిషిని శాసించే స్థాయికి ఎదిగిపోయాయి అంటే మనమే దాన్ని పెంచి పోషించి తలపై పెట్టుకొని ఊరేగుతున్నాం. 'నీ ఆలోచన రూపమే నీవు' అన్న పరమార్థం తెలియక తాను కూర్చున్న కొమ్మనే గొడ్డలితో నరుకుతున్నాడు. ఇది మూర్ఖత్వం కాకుండా మరేమీ అవుతుంది. రుజువుగాని అతీతశక్తుల కొరకు ఆరాటపడి అసలే చిన్నదైన అమూల్య జీవితాలను మరింత చిన్నదిగా చేసుకొంటున్నారు. ఆకును నలిపినప్పుడే అసలు వాసన బయటపడుతుంది. విషయాన్ని హేతువాదం అన్న పాదరసంతో కడిగితే అసలు రంగు తెలుస్తుంది. ప్రశ్నించే తత్వంలేని మనిషి వాస్తవాన్ని తెలుసుకోలేడు. ఈ సూత్రం ఆధారంగానే నికోలస్ కోపర్నికస్ సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని రూపొందించాడు. దానిని రుజువు చేసింది గెలీలియో భౌతిక శాస్త్రవేత్త. ప్రశ్నించే తత్వంతోనే సర్ఐజాక న్యూటన్ ఖగోళ శాస్త్రవేత్త గురుత్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. విశ్వరహస్యాలు చేధించారు. విజయ సంకేతం ఎగురవేశారు. ముందు తరానికి వెలుగుబాట చూపారు. వైజ్ఞానిక స్పృహతో వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రసారమాధ్యమాలు సమాజంలో ఉన్న కుళ్లను ఎండగట్టాలి.కానీ వాటిని బలోపేతం చేయడం సరైనది కాదు. సినీ, టివి రచయితలకు ప్రజలకు మంచి సందేశం ఇచ్చే ఇతివృత్తం దొరకడం లేదా? క్షుద్రపూజలు, చేతబడులు, పిశాచాలు తప్ప. వీటి విషయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికీ ఏమి ప్రయోజనం లేదు. మతాలు,సంస్కృతి సంప్రదాయాల ముసుగులోప్రాణాలు కోల్పోతున్నారు.ఒక చోట కోయదొర చెప్పాడని భార్య ఆరోగ్యం కోసం పసికందును నరబలి ఇచ్చాడో భర్త.మరోచోట మంత్రాలు, బాణామతి నెపంతో స్త్రీని నగ్నంగా ఊరేగించి చెట్టుకు కట్టేసి రాళ్లతో కొట్టి చంపారు. ఇది మనిషి చేసే పనేనా? మానవత్వం ఉందా? ఎంత ఘోరం, పౌరహక్కులకు భంగం కలుగుతుంది.హేతుబద్ధమైన నమ్మకం వలన సదాచారాలు పుడుతాయి. అర్థంలేని ఆచారాల వలన సతీసహగమనం బాణామతి,అంటరానితనంపుట్టింది. పాతుకొనిపోయిన మూఢనమ్మకాలను రూపుమాపుటకు నడుం బిగించిన వారిలో కందుకూరి వీరేశలింగం,ఈశ్వరచంద్ర, విద్యాసాగర్, డాక్టర్ అంబేద్కర్,జోత్యీరావుపూలే, రాజా రామ్మోహన్ రాయ్, మొదలైన సంఘసంస్కర్తలు ఉన్నారు. బ్రిటిష్ వారితో పోరాటం చేసి చట్టాలు తీసుకొచ్చారు. వారి జీవితాలను త్యాగం చేసి సమాజంలో మార్పును తీసుకొచ్చారు. నేటి విద్యావంతులు వాటిని పట్టుకొని వేళ్లాడుతున్నారు.ఆలోచనా విధానం మారాలి. మానవీయ విలువలు కాపాడాలి.ప్రసార మాధ్యమాలు, వ్యాపార కేంద్రాలుగా మారవద్దు. రాజకీయాలకు అతీతంగా శాస్త్రీయ దృక్పథంతో నిజాయితీగా పనిచేసినప్పుడే సమాజంలో పెనవేసుకొనిపోయిన మూఢనమ్మకాలను కూకటివేళ్లతో పెకిలించవచ్చు. అందరు నిర్మాతలు,రచయితలు ఆ దిశగా అడుగులువేయాలి.●

# వివాదాలలో చిక్కుతున్న విశ్వవిద్యాలయాలు

**జి.వి.ఆర్**

సమాజానికి దిక్సూచిగా నిలవాల్సిన తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాలు ప్రస్తుతం వివాదాలకు కేంద్ర బిందువుగా మారుతున్నాయి. రాష్ట్రంలోని పలు ప్రభుత్వ వర్సిటీల ఉపకులపతులు (వీసీ) ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు తావిస్తోంది. కొందరు ప్రభుత్వ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తాజాగా తెలంగాణ వర్సిటీ వ్యవహారం ముదిరి రోడ్డున పడి, ఉపకులపతి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ ఢీ అంటే ఢీ అంటున్నారు. ఒకరు నియమించిన రిజిస్ట్రార్‌ని మరొకరు తొలగించి కొత్త వారిని నియమిస్తూ ఉత్తర్వులు ఇస్తుండటంతో ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. తెలంగాణ వర్సిటీలో అనధికార పదోన్నతులు, అక్రమ నియామకాలు, నిధుల దుర్వినియోగం తదితర అంశాల్లో వీసీపై విజిలెన్స్, ఎసిబికి ఫిర్యాదు చేయాలని విశ్వవిద్యాలయం పాలక మండలి సమావేశంలో తీర్మానించడం గమనార్హం. దీంతోపాటు పలు ఇతర వర్సిటీల్లోనూ పాలన గాడి తప్పింది. గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రస్తుత ఉపకులపతులు అందరూ పలువురు ఆరోపణలు, విమర్శలు ఎదుర్కొంటున్నారు.దీనికి ప్రధాన కారణం అలసత్వం,అసమర్థత, అనుభవం లేకపోవడం. రాష్ట్ర యూనివర్సిటీల నేటి ఉపకులపతులు 2021 సంవత్సర మధ్యకాలంలో పదవీ బాధ్యతలు తీసుకున్నారు. దాదాపు రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఇంతవరకు యూనివర్సిటీల ప్రధాన సమస్యలైన అధ్యాపకుల కొరత, నిధులలేమి, అంతర్జాతీయ, జాతీయస్థాయిల్లో యూనివర్సిటీ గుర్తింపుకి కావలసిన పనితనం, విద్యార్థుల ఉపాధి, నైపుణ్యాలను మెరుగుపరచడం లాంటి ప్రధాన సమస్యలను వదిలేసి ఇష్టం వచ్చినట్లు అక్రమ నియామకాలు, పదోన్నతులు, కక్ష్య సాధింపులు, సరైన నిర్ణయాలు తీసుకోకపోవడం లాంటి అంశాల వల్ల ప్రస్తుత ఉపకులపతులు అసమర్థంగా ఉంటూ ప్రధాన సమస్యలను ఫోకస్ చేయకుండా, యూనివర్సిటీలను అభివృద్ధి చేయాలనే భావనను కోల్పోతున్నట్లు తెలుస్తున్నది. విశ్వవిద్యాలయాల వీసీలపై తరచూ ఆరోపణలు వస్తుండటం ప్రభుత్వానికి తలనొప్పిగా మారుతోంది. వారి నియామకాల సమయంలో ఉదాసీనంగా వ్యవహరించడమే ఇందుకు కారణమని విద్యావేత్తలు, విద్యార్థి నాయకుల అభిప్రాయం. ఉపకులపతుల నియామకం కోసం 2021లో జరిగిన సెర్చ్ కమిటీల సమావేశాల సమయంలోనే పలువురి పేర్లపై ఆరోపణలు వచ్చాయి. విద్యార్థుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలతో మూడేళ్లపాటు ఓ ఆచార్యుడి గైడ్ షిప్ విశ్వవిద్యాలయం రద్దు చేసింది. ఆ విషయం సర్కారు దృష్టికి వెళ్లినా ఆయన్ను ఒక వర్సిటీకి ఉపకులపతిగా నియమించారు.ఇప్పుడు ఆయనే ప్రభుత్వానికి తలనొప్పిగా మారారు. మరికొందరు రాజకీయ నాయకుల సిఫార్సుతో వీసీలుగా నియమితులయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ప్రొఫెసర్‌గా పదేళ్ల అనుభవం లేని వారిని, గతంలో అవినీతి ఆరోపణలు ఉన్న వారికి, నిబంధనల ప్రకారం ఎక్కువ వయస్సు ఉన్నవారికి, మొదటి దఫాలో పెద్దగా పనిచేయకున్నా మళ్లీ రెండోసారి ఇవ్వడం లాంటి అంశాలే వారి నియామక ప్రక్రియ ఎలా జరిగిందో అర్థమవుతుంది. రాష్ట్రంలో రెండో అతిపెద్దదయిన కాకతీయ విశ్వవిద్యాలయంలో పదవీ విరమణ పొందిన ఆచార్యుడుని రిజిస్ట్రార్ కొనసాగిస్తుండడం విమర్శలకు తావిచ్చింది. ఆయన పదవీకాలాన్ని మరో యేడాది పొడిగిస్తూ సర్కారు జీవో ఇవ్వడం విడ్డూరం. ఇంతకుముందు ఎప్పుడూ రెండు తెలుగు రాష్ట్రాల్లో విశ్రాంత ఆచార్యుడిని రిజిస్ట్రార్‌గా నియమించిన దాఖలాలు లేవు. కాకతీయ యూనివర్సిటీలో అధ్యాపకుల మీద కక్ష్యసాధింపు చర్యలు జరుగుతున్నాయని స్వయంగా అధ్యాపకుల సంఘం వినతులు ఇవ్వడం విచారకరం. తమ అనుమతి లేకుండా ఏ ఒక్క ఉద్యోగినీ నియమించరాదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా, కొద్ది రోజుల క్రితం జెఎన్టీయూహెచ్‌లో పొరుగు సేవలకింద పలువురిని నియమించడం చర్చనీయాంశంగా మారింది. ఓవైపు కళాశాలలు స్వయంప్రతిపత్తి దిశగా అభివృద్ధి చెందాలని యూజీసీ చెబుతుండగా, ఈ వర్సిటీలో ఓ విభాగానికి అటానమస్ హోదా రద్దు చేసి ఇంజినీరింగ్ కళాశాలలో విలీనం చేయాలన్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. వర్సిటీ పరిధిలో డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లను పదవీకాలం ముగియకముందే మారుస్తూ ఉన్నారన్న రిజిస్ట్రార్ పదవీకాలాన్ని తరచూ పొడిగిస్తుండడం గమనార్హం. వర్సిటీలో పలు నిర్ణయాల అమలులో పర్యవేక్షణ కొరవడిందన్న విమర్శలు ఉన్నాయి. బాసర ఆర్జీయూకేటీలో భోజనం బాగుండటం లేదని, మెస్ గుత్తేదారును మార్చాలని తొమ్మిది నెలల క్రితం విద్యార్థులు ఆందోళన చేశారు. వారం రోజుల్లో కాంట్రాక్టు రద్దుచేస్తామని అప్పట్లో వీసీ ప్రకటించారు.తర్వాత ఐటిమంత్రి సైతం ఆరా తీశారు. అయినా ఇప్పటికీ పాత కాంట్రాక్టరే కొనసాగుతున్నారు. ఇటీవలి వరకు డైరెక్టరు రూ.5 లక్షల వరకు చెక్ పవర్ ఉండేది. కొన్ని రోజుల క్రితం దాన్ని తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఇక ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డి ఫీజును రూ.2,500 నుంచి ఏకంగా ఇప్పుడు రూ.25వేలు పెంచడం విమర్శలకు తావిచ్చింది. పరిశోధన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఫెలోషిప్‌లు ఇవ్వడానికిబదులు, పేద విద్యార్థులు పరిశోధనకు దూరం చేసేలా అధిక ఫీజులు పెంచడం సరికాదని విద్యార్థుల అభిప్రాయం. శాతవాహన వర్సిటీ ఉపకులపతి రాగానే 12-బి స్టేటస్ తీసుకురావడంలో కృషి చేసినా అక్కడ కూడా క్రీడా విభాగంలో ఒక అధ్యాపకుని ఆధ్వర్యంలో నిధులు దుర్వినియోగం జరిగిందని, ఆయనను తొలగించాలని విద్యార్థి సంఘాలు ఆయనను తొలగించాలని విన్నవించినా ప్రయోజనం లేదు. ఆయన పదవీ విరమణ పొందినా ఇప్పటికీ ఆయన పెత్తనమే నడుస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూనివర్సిటీలను అభివృద్ధి చేయమని పలు వివాదాలు ఉన్నప్పటికీ వారి పనితనంతో యూనివర్సిటీలు అభివృద్ధి చేస్తారని ప్రభుత్వం నియమిస్తే ఇష్టం వచ్చినట్లు ఉపకులపతులు ప్రవర్తిస్తున్న తీరు విద్యార్థులకు, అధ్యాపకులకు నచ్చటం లేదు.వారి గుణాత్మక నిర్ణయాలు, పరిపాలన అనుభవం, మాత్రమే యూనివర్సిటీకి దోహదపడతాయి. రెండు సంవత్సరాలు పూర్తి అయిన రెగ్యులర్ అధ్యాపకుల నియామకాలను ఉపకులపతులు కృషి చేయట్లేదు. కొత్త కోర్సుల ప్రస్తావన లేదు. ఉన్న కొన్ని కోర్సుల నిర్వహణ కూడా సరిగా లేదు. సకాలంలో పిహెచ్‌డి ప్రవేశాలు కూడా చేయట్లేదు. పిజి.పిహెచ్‌డి శాస్త్రీయ బద్ధంగా లేకుండా, ఫీజులను అధికంగా పెంచారు. ఇలా చాలా వివాదాల్లో ప్రస్తుత ఉపకులపతులు సమయాన్ని వెళ్లదీస్తున్నారు. ఇప్పటికైనా ఉపకులపతులు అందరు యూనివర్సిటీల అభివృద్ధికై, అంతర్జాతీయ గుర్తింపులకై, విద్యార్థులు ఉపాధి, నైపుణ్యాల పెంపుకై కృషి చేయాలి. కనీసం మిగిలిన యేడాది పదవీకాలంలో అయినా వర్సిటీలలో వివాదాలకు తావులేకుండా పనిచేస్తారని ఆశిద్దాం. ●

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం, 29 మే, 2023


# చంద్రబాబు చేతుల మీదుగా సత్కరించబడటం చాలా సంతోషంగా వుంది

## ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా

విశాఖపట్నం మే 28, ప్రభాతవార్త





రాజమహేంద్రవారం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి, వెండి తెర రాముడు, కృష్ణుడు, రాజకీయాల రారాజు, పేద ప్రజల కష్టాలను తీర్చిన సదా స్మరణీయుడు క్రమశిక్షణ ఆకుంఠిత దీక్ష దక్షతలతో తెలుగు నేలను సుసంపన్నం చేసిన మహనీయుడు అన్న పద్మశ్రీ నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా మెమెంటోను భావితరాల భవిష్యత్తుకు రేపటి సమాజానికి ఏం కావాలో ఒక తరం ముందే ఆలోచించగల దార్శనికుడు 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ఆంధ్ర రాష్ట్రానికి ప్రపంచ గుర్తింపు తెచ్చిన మహానేత నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకోవడం చాలా గర్వంగా సంతోషంగా ఉంది, ఇది నా జీవితంలో మర్చిపోలేని రోజు అని ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు గుర్తు చేసుకున్నారు.

# నూతన పార్లమెంట్ భవనం ప్రజాస్వామ్యంపై భారతదేశ విశ్వాసానికి చిహ్నం

## ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



నూతన పార్లమెంటు భవనం ప్రజాస్వామ్య ఆదర్శాలపై భారతదేశ ప్రజల విశ్వాసానికి చిహ్నమని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీలో ఆదివారం నూతన పార్లమెంటు భవనం ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి పాల్గొన్న అనంతరం సోషల్ మీడియా వేదికగా ప్రజలతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. భారతదేశ చరిత్రలో 2023, మే 26, ఆదివారం సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని అన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభావంతమైన బలమైన ప్రజాస్వామ్యం దేశమని అన్నారు దేశంలోనే అతిపెద్ద ప్రజాప్రతినిధుల సభ పార్లమెంటుకు కొత్త భవనం సిద్ధం కావడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. దేశంలోనే అతిపెద్ద ప్రజాప్రతినిధుల సభ పార్లమెంటుకు కొత్త భవనం సిద్ధం కావడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు. ఇది భారతీయుల విజయమని కొనియాడారు. భారతదేశం ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మాత్రమే కాక 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన దేశమని అలాగే ప్రపంచ సూపర్ పవర్‌గా ఎదుగుతున్న దేశమని విజయసాయిరెడ్డి అన్నారు.

# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో రెండవ రోజు మహానాడు కార్యక్రమం





విశాఖపట్నం, మే 28. ప్రభాతవార్త

రాజమహేంద్రవరం ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు (మహానాడు) కార్యక్రమంలో ముందుగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకు అధ్యక్షులు యుగపురుషులు, మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావుకి 100 జయంతి సందర్భంగా బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వీనర్ మల్ల సురేంద్ర నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయి అని అలాగే ఈరోజు సమాజంలో బీసీలు బడుగు బలహీన వర్గాల వారు అధికారంలో భాగస్వామ్యులు అవుతున్నారంటే దానికి కారణం అన్న నందమూరి తారకరామారావు ఆరోజు తీసుకొని వచ్చిన సంస్కరణమే కారణమని తెలిపారు. ఆయన పరిపాలనలో కూడా ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చారని కిలో రెండు రూపాయలకి బియ్యం కరెంటు హార్స్‌పవర్ 50 రూపాయలు జనతా వస్త్రాలు ఇలాంటి ఎన్నో వినూత్న సంక్షేమ కార్యక్రమాలకి అజ్ఞులు నందమూరి తారకరామారావు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేగి కృష్ణ మల్ల సూరిబాబు, తిప్పనా అప్పారావు, పెంటకోట శ్రీను, కర్రీ మహాలక్ష్మీనాయుడు, జొన్నాడ సురేష్, భానుచంద్ర తదితరలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ఉక్కుపాదం

- ఓ.ఎల్.ఎక్స్ పేరిట నేరాల నియంత్రణపై దృష్టి - ఢిల్లీ, హార్యానా, రాజస్థాన్‌లకు ప్రత్యేక బృందం - సైబర్ ముఠాలో ఇద్దరు అరెస్ట్


7లో



# ఈ 'మాయా'ఫెస్టోలో ఎవరు పడతారు?

## ట్విట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి



విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

ట్విట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరతమ బేధాలు లేకుండా ఏన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలతో ముందుకువెళ్లేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రజల ముందుకు నవరత్న పథకాలు, మేనిఫెస్టోతో వెళ్లడమే కాకుండా వాటిని తూచ తప్పకుండా అమలు చేసి ప్రజల మన్ననలు పొందారు. అమలు చేయమంటారేమోనని అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో మేనిఫెస్టోనే మాయం చేసినవారు.. ఇప్పుడు అల్ ఫ్రీ హామీలతో మేనిఫెస్టో ప్రకటించారు. ఈ 'మాయా'ఫెస్టోలో ఎవరు పడతారు అని ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి అన్నారు.



విశాఖపట్నం బీచ్‌లో ఒడ్డుకు కొట్టుకొచ్చిన చేపలు ఇలాంటి విషయాలు చాలా అరుదుగా జరుగుతుంటాయి. సముద్రంలో ఏమి జరిగిందో తెలియదు కానీ అధిక సంఖ్యలో చేపలు ఒడ్డుకు కొట్టుకొచ్చాయి. ఇది దేనికి సంకేతం తెలియరావడం లేదు. విశాఖ నగర వాసులు చేపలు పట్టుకోవడంలో నిమగ్నం అయ్యారు. (విశాఖపట్నం, ప్రభాతవార్త)

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలకు నాందిగా ఉక్కునగరంలో సైకిల్ ర్యాలీ నిర్వహణ

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని (జూన్ 5) రినిల్ ఆదివారం రినిల్ తృష్ణగ్రౌండ్స్ లో సైకిల్ ర్యాలీని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ ఎస్‌సి పాండే తృష్ణ మైదానంలో సైకిల్ నుజెండా ఊపి ప్రారంభించారు ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి తమ దైనందిన జీవితంలో సాధ్యమయ్యే అన్ని మార్పులను చేసుకోవాలని పర్యావరణ అనకూలమైన అలవాటు యొక్క ప్రాముఖ్యత గురించి వారి కుటుంబం స్నేహితులు మరియు ఇతరులను నిరంతరం చైతన్య పరచడానికి కట్టుబడి ఉండాలని అని సైకిల్ ర్యాలీలో పాల్గొన్న వారందరి చేత ఆయన లైఫ్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం (జూన్ 5)లో భాగంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్న రినిల్ పర్యావరణ నిర్వమణ విభాగాన్ని రినిల్ డైరెక్టర్ (పర్సనల్) డాక్టర్ ఎస్‌సి పాండే అభినందించారు. సహజ వనరులు పర్యావరణం, ప్రతి ఒక్కరి స్వంత ఆరోగ్యాన్ని కాపాడండి అనే సందేశాన్ని హైలైట్ చేసూత సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తృష్ణగ్రౌండ్స్ నుంచి ప్రారంభమయిన ఉక్కునగరం టౌన్‌షిప్ లోని వివిధ సెక్టార్‌ల మీదుగా 5 కిలోమీటర్లు మేర సాగిన సైకిల్ ర్యాలీలో పిల్లలు, యువకులు, పర్యావరణ నిర్వహణ విభాగం సీనియర్ అధికారులు రినిల్ ఇతర ఉద్యోగులు ఉత్సహంగా పాల్గొన్నారు. సైకిల్ ర్యాలీ ముగిసిన అనంతరం ర్యాలీలో పాల్గొన్న వారందరికీ ప్రశంసాపత్రాలను జీఎం (పర్యావరణ నిర్వహణ విభాగం) ఇంచార్జి విభాగాధిపతి జి ఫణి కుమార్ అందించారు.

# మాడుగులలో సారేల సందడి


7లో

# విశాఖలో ఫ్లెక్సీల రగడ



విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు అతని కుమార్డు నారా లోకేష్‌ను రధంపై ఉంచి లాగుతున్నట్టుగా ఫ్లెక్సీను వేసిన వైసీపీ. పవన్‌కళ్యాణ్ మరికొంతమంది రధాన్ని లాగుతున్నట్టు ఫ్లెక్సీలు దర్శనం ఇచ్చాయి. ఆందోళనకు జనసేన పార్టీ కార్యకర్తలు దిగారు. భారీగా విశాఖ పోలీసులు మోహరించారు. నగరంలోని సత్యం జంక్షన్ వద్ద పరిస్థితి ఉద్రక్తత వుంది.

# యండపల్లివలసలో ఘనంగా శ్రీగంగమ్మ తల్లి అమ్మవారి మహోత్సవాలు

## అరకులోయ పురవీధుల్లో అమ్మవారి ఘటాల ఊరేగింపు


8లో



మోద కొండమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తులు

వార్త 6లో

# మాజీ ఎమ్మెల్యే చెంగల ఎక్కడ...

- హడావడీగా రీఎంట్రీఇచ్చారు - హఠాత్తుగా మాయమైపోయారు - ప్రశ్నార్థకంగా మారిన చెంగల భవిష్యత్ - కేసులు కొట్టేసినప్పటికీ ప్రస్తుత పరిస్థితుల్లో టికెట్ ఇచ్చే అవకాశాలు ఎంతవరకూ సాధ్యం

పాయకరావుపేట, మే 28 ప్రభాతవార్త



పాయకరావుపేట మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావు సినీస్టైలులో ఇచ్చిన రీఎంట్రీతో ఆయన అభిమాని ంచే కొంతమంది వ్యక్తుల్లో ఉత్సాహం ఉరకలు వేసింది. డైరెక్టుగా జిల్లాపరిషత్ గెస్టుహౌస్‌లోనే తిష్టవేసిన చెంగలకు అధిష్టానం అండదండలు ఉన్నాయని అందరూ పూర్తిగా భావించారు. చెంగల రీఎంట్రీ ఇచ్చే సమయానికి ఇటునక్కపల్లి అటు ఎస్‌రాయవరం, కోటవురట్ల మండలాలలో ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు అసమ్మతి సెగలు బగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో చెంగల వెంకట్రావు రీఎంట్రీ అధిష్టానం సపోర్టుతోనే జరిగిందని ఊహాగానాలు వెలువడ్డాయి. మాజీ ఎమ్మెల్యే చెంగల వెంకట్రావుకు మర్డర్‌కేసులో బెయిల్‌పై బైటకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఈ కేసు ఉన్న సమయంలో ఆయనకు టికెట్ ఇవ్వరు. కాగావైసీపీ అధిష్టానం అండదండలతో కేసునుండి బైటపడి పోటీచేసే ఆలోచన చెంగల పెట్టుకున్నట్లు భోగట్టా. ఈ తతంగం అంతా ఎలక్షన్ టైంకి జరగొచ్చు,, జరగకపోవచ్చు. అధిష్టానం మిగతా 7లో

# డొంకరాయి గడ్డ అక్రమ మద్యానికి అడ్డా


7లో

# వాల్టా చట్టం ఉల్టా



నక్కపల్లి పారిశ్రామికం, మే 28, ప్రభాతవార్త

నీరు, భూమి, చెట్టు సంరక్షణకు ఏర్పాటుచేసిన ఏపీ వాల్టాచట్టానికి అధికార యంత్రాంగం తూట్లు పొడుస్తోంది. పర్యావరణ పరిరక్షణకోసం ఉన్నత ఆశయంతో అమలుచేయవలసిన ఈ చట్టం ఆచరణలో అభాసుపాలవుతోంది. భూమి, నీరు, పరిరక్షణ కోసం 2002వ సంవత్సరంలో ఈ చట్టాన్ని అమలు లోకి తీసుకువచ్చారు. అప్పటికే విచ్చలవిడిగా నీటివినియోగంతో అనేక సందర్భాల్లో భూగర్భజలాలు అడుగంటుతున్నాయని వీటిని సంరక్షించుకోవలన్న నివేదికలు ప్రభుత్వంలో కదలిక తీసుకువచ్చాయి. పెద్దఎత్తున చెట్ల నరికివేత వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటకపోవడం వల్ల రాబోయే కాలంలో జరిగే అనర్థాలను నివేదికలో వివరించారు. దీంతో రాష్ట్రంలో నీరు, చెట్టు సంరక్షణకు ఉద్యమంలా ప్రారంభమయింది. వాల్టా చట్టంపై జనంలో చైతన్యం తీసుకురావడానికి ర్యాలీలు, అవగాహనా సదస్సులను కూడా ఏర్పాటుచేశారు. వాల్టాచట్టాని ప్రభుత్వంప్రభుత్వం చట్టబద్దత కల్పించింది. ఈ చట్టం అమలులో మాత్రం ప్రభుత్వాలు విఫలమవుతున్నాయన్నది జగమెరిగిన సత్యం. చెట్లు నాటే కార్యక్రమాలను ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించాయి. ముఖ్య పర్వదినాలు, ప్రముఖుల జన్మదినాలు, వర్ధంతిల సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాలను తూతూమంత్రంగా జరిపించేస్తున్నారు. నాటిన మొక్కలకు నీరుపోసే నాధులే కరువవుతున్నారు. ఇక ఈ చట్టంలో భూగర్భజలాల పరిరక్షణకు ఎంతో ప్రాధాన్యత నిచ్చారు. ముఖ్యంగా వ్యవసాయంతో పాటు పరిశ్రమల్లో నీటి వినియోగంపై కొన్ని మార్గదర్శకాలను నిర్దేశించారు. నిబంధనలు అతిక్రిమించినవారిపై చర్యలు తీసుకునేందుకు జిల్లాకమిటీలను కూడా ఏర్పాటుచేశారు. ప్రస్తుతం ఈ వాల్టాచట్టం గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. వాల్టా చట్టం ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఇష్టారాజ్యంగా వ్యవసాయబోర్లు...**

వాల్టాచట్టం ప్రకారం వ్యవసాయ బోర్ల ఏర్పాటులో బోరుకు బోరుకు మధ్య 150 మీటర్ల కనీస దూరం పాటించవలసి ఉంది. అయితే ప్రస్తుతం కేవలం 20 నుంచి 50 మీటర్ల దూరంలో కూడా విచ్చలవిడిగా వ్యవసాయ బోర్లను ఏర్పాటుచేస్తున్నారన్న ఆందోళన వ్యక్తమవుతోంది. దీంతో అప్పటికే వ్యవసాయ బోరుద్వారా సాగుచేసుకుంటున్న రైతులకు పక్కపక్కనే బోర్ల ఏర్పాటుతో నీటి సామర్థ్యం తగ్గి ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి వ్యవసాయ బోరును ఏర్పాటుచేసుకోవడానికి ముందుగా లైసెన్స్‌డ్ జియాలజిస్టుచే సర్వే చేరయించుకోవలసింది. జియాలజిస్టు రిపోర్టు ఆధారంగా భూముల రికార్డులను 1బి, అడంగల్, పట్టాదారు పాసుపుస్తకం, జియాలజిస్టురిపోర్టులతో మీసేవా, గ్రామసచివాలయాల్లో ఫారం 3కి దరఖాస్తు చేసుకోవలసిఉంది. ఈమేరకు రెవిన్యూ అధికార్లు సంబంధింత వ్యవసాయభూమిలో జియాలజిస్టునిర్ణయించిన స్థలాన్ని స్వయంగా పరిశీలించవలసి ఉంది. ఆ స్థలంలో బోరు ఏర్పాటువల్ల చుట్టుపక్కల ఉన్న బోర్లకు ఎటువంటి నష్టం జరగదని నిర్ధారణకు వచ్చిన తర్వాత ఫారం 3కి అనుమతులు ఇవ్వవలసి ఉంది. అయితే ప్రస్తుతం రెవిన్యూ శాఖ అధికారులు మాత్రం ఈ నిబంధనలు గాలిలో కలిపేసారన్న విమర్శలు నిపిపిస్తున్నాయి. మీసేవలు, గ్రామ సచివాలయాలనుంచి వస్తున్న ఫారం 3 దరఖాస్తులను ఎటువంటి విచారణ లేకుండానే అమోదిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణ దరఖాస్తులకు మక్కికి మక్కి వివరాలు సేకరిస్తున్న రెవిన్యూ యంత్రాంగం ఫారం 3 ఆమోదంలో చూసీచూడనట్టు వ్యవస్తున్నారన్న వ్యాఖ్యానాలు ఉన్నాయి. ఫారం 3కి సంబంధించి రు.3 నుంచి రు.5వేల వరకు మామూళ్లు ఉండడంతో రైతులకు రెరండు మూడు రోజుల్లోనే అనుమతులు వస్తున్నాయన్న విమర్శలున్నాయి. ఇటీవల వ్యవసాయ బోర్లు ఎక్కువగా ఏర్పాటుచేస్తుండడంతో వాల్టా చట్టం తెరపైకి వస్తోంది. నక్కపల్లి మండలం, ఉపమాక గ్రామ రెవిన్యూ పరిధిల్లో వ్యవసాయ బోర్ల ఏర్పాటు వివాదాస్పదమయింది. వ్యవసాయ బోర్ల ఏర్పాటులో నిబంధలు పాటించడంలేదని పలువురు రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నిబంధనలకు వ్యవసాయ బోర్లకు అనుమతులు ఇస్తున్నారంటూ రెవిన్యూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఉపమాక గ్రామ రెవిన్యూ పరిధిల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ బోర్లకు అనుమతులు ఇస్తున్నారంటూ మనబాల తాతారావు, శ్రీపాద ప్రణవరామ్‌లు ఇప్పటికే నక్కపల్లి తహశీల్దార్‌కు ఫిర్యాదుచేసినప్పటికీ ఎటువంటి స్పందనలేదని విమర్శిస్తున్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి

నక్కపల్లి, మే 28 ప్రభాతవార్త



కమ్యూనిస్టునేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య38వ వర్ధంతి సందర్భంగా నక్కపల్లి మండలం

రాజయ్యపేట గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఎపిరైతుసంఘం జిల్లాప్రధానకార్యదర్శి ఎంఅప్పలరాజు, ప్రజానాట్యమండలిజిల్లాఅధ్యక్షులు ఎంరాజేష్‌లు మాట్లాడుతూ కామ్రేడ్ సుందరయ్యజీవితం ఎంతో ఆదర్శవంతమైనదని ఆయన జీవితం మొత్తం పేదలకే అంకితం చేసారని చెప్పారు. అంటరానితనం నిర్మూలనకు వ్యతిరేకంగానూ సమాజంలో అసమానతలు రూపుమాపాలని పోరాటం చేసిన ఆదర్శవంతుడని తెలిపారు. యువకులు సుందరయ్యజీవితం ఎంతో ఆదర్శమని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు భరణికుమార్, యాదగిరిసన్, మామిడిసనాజీ, మైలపల్లిమహేష్, పిక్కిరమణ, గోసలస్వామి, మైలపల్లిజాను సోమేష్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# చదవడం మాకిష్టం

నక్కపల్లి, మే 28 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయంలో ఆదివారం వేసవివిజ్ఞానశిక్షణశిబిరం కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయ అధికారి కెజనార్ధన్ ఆధ్వర్యంలో చదవడం మాకిష్టం కార్యక్రమంతో పాటుగా నీతికథల పుస్తకాలు పఠనంచేసి నీతినిగ్రహించాలని విద్యార్థులకు సూచించారు. వలువురు విద్యార్థులతో చూడకుండా సొంతంగా కథలు చెప్పించారు. విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీషు, జనరల్‌నాలెడ్జ్ పోటీపరీక్షలు పుస్తకాలు చదువుకోవాలని జనార్ధన్ కోరారు. ఈకార్యక్రమంలో గ్రంథాలయాభివృద్ధికమిటీచైర్మన్ అప్పలరాజు, రిసోర్సుపర్సన్లు అప్పారావు, సిబ్బంది రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నావినోదం పోటీలు

పాయకరావుపేట, మే 28 ప్రభాతవార్త



పాయకరావుపేట శాఖాగ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిక్షణశిబిరం కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రంథాలయ ఇంచార్జి వామాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో చిన్నారుల కోరికమేరకు ప్రశ్నావినోదం (క్విజ్) పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు ఎస్‌వివిఎస్ ఆచార్యులు ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు. విశ్రాంత ఉద్యోగి వైజయ్యంతరావు భగవద్గీత శ్లోకాలు, రామాయణంలో జీవిత విలువలు గురించి తెలియజేశారు. చిన్నారులకు ఆటు విజ్ఞానంతో పాటు మధ్యలో వినోదాన్ని అందించి ఉత్సాహాన్ని కలిగించాలనే ఉద్దేశ్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్న గ్రంథాలయ ఇంచార్జి వామాల లక్ష్మణరావును ఉపాధ్యాయులు ఆచార్యులు అభినందించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులతో పాటు ప్రతిరోజూ ఈ వేసవిశిబిరంలో పాల్గొంటున్న చిన్నారులకు మునిపు రోజున ప్రశంసాపత్రాలు బహుమతులను అందచేస్తామని వామాల లక్ష్మణరావు తెలియజేశారు.

# వేంపాడులో ఎన్టీఆర్ శతజయంతోత్సవాలు

నక్కపల్లి, మే 28 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం వేంపాడుగ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతోత్సవాలు వేంపాడు తెలుగుదేశంపార్టీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు పల్లారాంబాబు, కమ్మిలశివరామకృష్ణరాజు, ఉపసర్పంచ్ అయినంపూడిఅప్పలరాజు, ఎంపిటిసి కుంచేపుడల ఆధ్వర్యంలో ఘనంగా ఆదివారం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్‌కట్‌చేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎంపిటిసి కుంచేపుడల మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమకార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ కార్యకర్త కొల్లేపల్లిరాము, కల్లేపల్లివెంకటపతిరాజు, కల్లేపల్లి వరహాలరాజు, సూరిబాబురాజు, అయినంపూడి రవి, కల్లేపల్లి అప్పలరాజు, పిట్టాశ్రీను, పల్లానాగరాజు, కమిడివెంకటరమణ, గుడాలవాదీదు, ఇసరపుపాపారావు, యాదగిరిసుకరాజు, పిట్లానాగేశ్వరరావు, కరకశివ, వందనాకొండయ్య, దారబాలఅప్పలరాజు, కమిడిమంగ, అల్లునత్యవతి, దారాబల బంగారయ్య, అధికసంఖ్యలో తెలుగుదేశంపార్టీకార్యకర్తలు, మహిళాసంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా కలపకోస్తే సామిల్లుల లైసెన్సులు రద్దు

**అటవీశాఖఅధికారి రాజారావు హెచ్చరిక -సామిల్లులపై జిల్లాఫారెస్టుఅధికారులు దాడులు**

**రికార్డులు మెయింటినెన్సుచేయని సామిల్లులకు రూ1లక్షా10వేల జరిమానా**

పాయకరావుపేట, మే 28 ప్రభాతవార్త



పాయకరావుపేటలో సామిల్లులు టింబర్‌డిపోలపై అనకాపల్లిజిల్లా ఫారెస్టుఅధికారి బిరాజారావు దాడులు నిర్వహించి మిల్లులో ఉన్న కలపను తనిఖీచేసారు. ఈతనిఖీల్లోభాగంగా కలపకు సంభందించిన రికార్డులను సక్రమంగా మెయింటినెన్సు చేయనిసామిల్లులకు రూ1లక్షా10వేల జరిమానా విదించారు. ఈనెల 25వతేదీన ప్రభాతవార్తలో ఫారెస్టుఅధికారులు కనుసైగల్లో అక్రమకలప వ్యాపారం అన్న శీర్షికన వార్తప్రచురితమైన సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో



ఒక్కొక్క అధికారి వరుసగా సామిల్లులపై దాడులు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం జిల్లాఅటవీశాఖ అధికారి బిరాజారావు తన సిబ్బందితో పాటు వచ్చి పాయకరావుపేటలో సామిల్లులపై దాడులు నిర్వహించారు. నిల్వఉన్న కలపను ఒక్కొక్కటిగా చెక్‌చేసారు. సామిల్లులలో ఎక్కువగా వేప నేరేడు ఉన్నాయి. ఇవన్నీ తెలంగాణా ప్రాంతంనుండి తీసుకువచ్చినట్లు కొన్నిమిల్లుల యజమానులు తెలిపారు. జిల్లాఫారెస్టుఅధికారి తెలంగాణా ప్రాంతంలోని సంభందిత అధికారులతో మాట్లాడి ఆప్రాంతంనుంచి తెచ్చిన కలపకు పర్మిషన్ ఉందో లేదో అడిగితెలుసుకున్నారు. పర్మిషన్ ఉన్నట్లు తెలుసుకుని అలాంటి కలపపై ఎటువంటి కేసులు నమోదుచేయలేదు. ఈసందర్భంగా అటవీశాఖఅధికారి రాజారావు మాట్లాడుతూ ఫారెస్టుఅధికారులు పర్మిషన్ లేకుండా అక్రమంగా కలపకోస్తే అటువంటి సామిల్లుల లైసెన్సులను రద్దుచేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం సామిల్లులో ఉన్న సరుకు ఫారెస్టు లెక్కలకు అనుగుణంగా ఉందని ఇకపై ప్రతిసారి ఎప్పటికప్పుడు సామిల్లులకు వచ్చే కలప లెక్కలు చూడాలని అధికారులకు ఆదేశించారు. ఇతర ప్రాంతాలనుంచి సామిల్లుల యజమానులు అక్రమంగా కలపతీసుకువచ్చిన సరుకుకోత కోసిన అటువంటి మిల్లులపై కఠినచర్యలు తీసుకోవాలని స్థానిక ఫారెస్టుఅధికారులకు ఆదేశించారు. ఇకపనుంచి ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి అక్రమకలపనిల్వదారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక ఫారెస్టుఅధికారులకు ఆదేశించారు. కలప వ్యాపారులతో ఫారెస్టుఅధికారులు కుమ్మక్కైనట్లు వచ్చిన వార్తలను ఖండిస్తున్నట్లు జిల్లాఫారెస్టుఅధికారి రాజారావు చెప్పారు. అదేవిధంగా సామిల్లులో పర్మిషన్ లేకుండా కలప కోతలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు కల్పితాలని అన్నారు. ఇకనుంచి పాయకరావుపేట సామిల్లులపై ప్రత్యేకదృష్టిసారించి ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో అపనకాపల్లి జిల్లాపరిధిలో ఫారెస్టుసెక్షన్అధికారులు పాల్గొన్నారు.

# రెండోరోజు మహానాడుకు బయల్దేరిన టిడిపి నాయకులు

పాయకరావుపేట, మే 28 ప్రభాతవార్త



టిడిపి పట్టణశాఖ అధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను ఆధ్వర్యంలో రాజమండ్రిలో జరుగుతున్న మహానాడు మహాసభకు కార్యకర్తలు ఆదివారం తరలివెళ్ళారు. ముందుగా వైజంక్షన్‌లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం రాజమండ్రి బయలుదేరారు. ఈ సంధర్భంగా పెదిరెడ్డిశ్రీను మాట్లాడుతూ అనిత న్యాయ్యంకత్వంలో పాయకరావుపేటలో టిడిపి గెలుపొందడం ఖాయమని అదేవిధంగా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జూరెడ్డిప్రసాద్, విలియంకేరి, చింతకాయల రాంబాబు. లెక్కలగోవిందు, సూరా సుబ్రహ్మణ్యం, గొడవర్తి సూర్యభాస్కరచౌదరి, వేములపూడి అప్పారావు, గుల్లనాగరాజు, బోడపాటిశ్రీను, గిరిధర్, గంపలచినరాజు, పెన్నింటిసూరిబాబు, చిరుకూరిపేర్రాజు, నాగంబుల్లిదొర, ముంజులూరి దుర్గాప్రసాద్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# తారక రామారావు జయంతి జరుపుకోవడం తెలుగువారి అదృష్టం

**- కుసర్లపూడి**




మాకవరపాలెం, మే 28 ప్రభాతవార్త

దివంగత నేత నందమూరి తారక రామారావు శతజయింతి ఉత్సవాలు జరుపుఏకోవడం తెలుగువారిగా తమకు ఎంతో గర్వకారణమని కుసర్లపూడి టిడిపి అధ్యక్షులు గొర్లి కన్నబాబు అన్నారు. ఈమేరకు అదివారం రోలుగుంట మండలం కుసర్లపూడిలో మాజీ సర్పంచ్ గండి తాతాజీ అద్వర్యంలో జరిగిన ఎన్టీఅర్ ఉత్సవాల్లో భాగంగా నందమూరి తారక రామారావు నిలువెత్తు విగ్రహానికి పూలమాళలు వేసి ఘణనివాళి అర్పించారు. ఈ సందర్బంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కన్నబాబు ఈ సందర్బంగా గ్రామ తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు గొర్లి కన్నబాబు మాట్లాడుతూ దివంతగ నేత ఎన్టీఅర్ట్ తెలుగు ప్రజలకుయ ఎన్నో సంక్షేమ పధకాలు ప్రవేశపెట్టిన ఘణత వారికే చెల్లుతుందన్నారు. నటుడుగా నాయకుడుగా ప్రజలు గుండెల్లో చెరగని ముద్రవేసిన నందమూరి తారక రామారావు జన్మించి నేటికి వందేళ్ల పూర్తినట్లు తెలిపారు. మూడువందలకు పైగా చిత్రాలు నటించిన ఎన్టీఅర్ 1982లో తెలుగుదేశం పార్టీ స్థాపించారని కన్నబాబు తెలిపారు. 9 నెలల్లో ముఖ్యమ ంత్రి అయిన ఘన త అయనకే చెల్లిందన్నారు. ముఖ్యమ ంత్రి అయిన వెంటనే సంచలనాత్మక నిర్ణయాలు తీసుకుంటూ మునబు, కరణం వ్యవస్థ రద్దు చేయడం, పక్కాగృహాలు మంజూరు, పేదవానికి జనతా వస్త్రాలు అందజేయడం, సామాజిక ఫింఛన్లు మంజూరు, రెండు రూపాయిలకే కిలో బియ్యం మహిళలకు ఆస్తి హక్కులాంటి విప్లవాత్మక సంస్కరణలు చేసిన ఘనత రామారావుది అన్నారు. అదే బాటలో ప్రస్తుత టిడిపి జాతీయ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సంక్షేమ పధకాలు అమలు చేస్తూ నేటి నిరుద్యోగ యువతకు అవకాసాలు కల్పించే దృకృధందో రాష్ట్రాన్ని ఇన్‌ఫర్మేషన్‌టెక్నాలజిగా(ఐటిహబ్‌గా)మార్చిన ఘణత చంధ్రబాబుదన్నారు. కార్యక్రమంలో కుసర్లపూడి చెరువు అధ్యక్షులు కేతిరెడ్డి రాజబాబు టిడిపి సీనియర్ నాయకులు గొల్లు చినబాబు అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెలసరి రుతుక్రమం సమస్యలపై

**మహిళల్లో అవగాహన పెరగాలి**



ఎలమంచిలి, మే 28 ప్రభాతవార్త

మహిళల్లో రుతుక్రమం సమయంలో ఉండే ఇబ్బందులు సమస్యలు ఎవరికీ చెప్పుకోలేకపోతున్నామని ఈయొక్క నిశబ్ధాన్ని చేదించేందుకు ప్రతిసంవత్సరం మే 28వతేదీన అంతర్జాతీయ రుతుక్రమ పరిశుభ్రత రోజుగా నిర్వహిస్తున్నారని తెలియచేసారు. ఈనినాదంతో మెప్మా ఆధ్వర్యంలో ఆదివారం మెప్మాకార్యాలయంవద్ద అంతర్జాతీయ రుతుక్రమ పరిశుభ్రవారోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా మున్సిఫల్‌చైర్‌పర్సన్ రమాకుమారి, మున్సిఫల్ కమీషనర్ కృష్ణవేణి, డిగౌరి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అలాగే అపోహలు, ఆరోగ్యసమస్యలు పరిష్కారం కావాలంటే మహిళల్లో అవగాహన పెరగాలని సూచించారు. ఎస్‌హెచ్‌జి సభ్యులంతా సమావేశాల్లో ఈవిషయంపై అజెండా అంశంగా భావించి ప్రతిసమావేశంలోనూ చర్చించుకుని అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మెప్మా సిఎంఎం పద్మావతి, రమాదేవి, సత్య, కృష్ణవేణి, ఆర్‌పిలు ఒబిలు, ఎస్‌హెచ్‌జిసభ్యులు, ఏఎన్‌ఎం, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ముద్దుబిడ్డ ఎన్టీఆర్



పాయకరావుపేట, మే 28 ప్రభాతవార్త

తెలుగువారి దశదిశ మార్చిన యుగపురుషుడు నందమూరి తారకరామారావుగా అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మాజీమండల ఉపాధ్యక్షులు గొర్రెల రాజబాబు అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు గొర్రెల రాజబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనసమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనాయకులు గొల్లపల్లి నాగు, పాండురంగస్వామి దేవస్థానం మాజీడైరెక్టర్ కోడూరు నూకరాజు, పడాలకోటి, ముత్తిజగదీష్, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

# యుగపురుషుడు అందరి ఆరాధ్య దైవం-ఎన్టీఆర్

మాకవరపాలెం మే 28 ప్రభాతవార్త



యుగపురుడు ఆర్యాధ్యధైవం నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలు జరుపుకోవడం మన అదృష్టంగా భావించాలని మండల టిడిపి సీనియర్ నాయకులు పిఎసిఎస్ అధ ్యక్షులు మాజీ అధ్యక్షులు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు అన్నారు. ఈమేరకు ఆదివారం మండలంలో ఎన్టీఅర్ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి రెండుకళ్లుగా భావించిన ఎన్టీఆర్ ఆశయసాధకుల సాధనను ముందుకు నడుస్తున్న నారా చంద్రబాబునాయుడు హయాంలోనే మనరాష్ట్ర అభివృద్ధి సాదించిన విషయం ప్రతీ తెలుగువాడికి తెలియని కాదన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర సర్వనాశం అయ్యిందని మరోసారి చంద్రబాబును ముఖ్యమ ంత్రి చేస్తేనే రాష్ట్రం అభివృద్ధివైపు పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి కార ్యదర్శి వబ్బులరెడ్డి వెంకటరమణ (గోవింద) ఉపాధ్యక్షులు కేతిరెడ్డి చిరంజీవి తెలుగు యువత ఆర్గనైజింగ్ సె క్రటరీ హరహరకుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న పాకలపాడు రామానంద స్వామీజి

పాడేరు, మే 28,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని పాకలపాడు రామానంధ స్వామీజీ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి గర్భ గుడి లో స్వామీజీ పేరిట ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యంశర్మ ప్రత్యేక అభిషేకాలను నిర్వహించి తీర్థప్రసాదాన్ని అందజేశారు.



అమ్మవారిని దర్శించుకున్న పాకలపాడు స్వామీజీకి ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాకలపాడు శిష్య బృంధ సభ్యులు మత్స్యరాజు, లకే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మోదకొండమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తజనం

పాడేరు, మే 28,ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత, మన్య ప్రజల ఇలవేల్పుపాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించుకోవడానికి వివిద ప్రాంతాల నుంచి భక్తులు తరలి రావడంతో అమ్మవారి ఆలయం లోపట, బయట భక్తు లతో కిటకిటలాడింది. ఆదివారం కావడంతో అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు



అధిక సంఖ్య ఆలయం వద్ద బారులు తీరారు. అమ్మవారికి మొక్కులు తీర్చుకోవడానికి భక్తులు ఘటాలతో డప్పువాయిద్యాలతో ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి మ్రొక్కులను తీర్చుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ప్రసాద దాతలు వంతాల శేషగిరినాయుడు, వెంకటలక్ష్మి, మధు, ప్రియ, కల్పన భక్తులకు ప్రసాదాన్ని అందజేసారు. అలాగే అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు కొట్టగుల్లి రామారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసారు.

# పాడేరులో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి

**ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించిన నేతలు**

పాడేరు, మే 28,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాడేరు స్టేట్ బ్యాంకు సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి, అలాగే వరుణ్ షో రూం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మాజీ జిల్లా చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, టిడిపి రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బొర్రా విజయరాణి తదితరులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండులు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అమరహే ఎన్టీఆర్ అంటూ..జై తెలుగుదేశం. జై చంద్రబాబునాయుడు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మణికుమారి మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి నేటి వరకూ పేద ప్రజలు, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ, బడుగుబలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ టిడిపి అన్నారు. మన్యం అభివృద్ధి చెందిందంటే టిడిపి హాయాంలోనే జరిగిందన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ పాడేరులో ఎన్టీఆర్ హాయాంలో పాడేరులో ప్రభుత్వం పాలిటెక్నికల్ కళాశాల, పాడేరు ఆర్టీసి డిపో, కాంప్లెక్సు ఏర్పాటు చేసారని పాడేరు, అరకు ప్రాంతాల్లో ఆస్పత్రులు ఏర్పాటు, అరకులోయలో ఐటిఐ అలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు గిరిజనుల కోసం చేపట్టినఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. గిరిజనులంటే ఎంతో ప్రేమానురాగాలను చూపిస్తూ గిరిజనులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పిస్తూ పదవ తరగతి విద్యర్హత ఉన్న వారికి ఉపాధ్యాయులు నియామకాలు చేపట్టారని అలాగే స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ జిఒ 3 అమలు చేసి ఎంతో మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహానాయకులు, యుగపురుషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు అంటూ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు కొనియాడారు. ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన వారిలో మాజీ సర్పంచ్‌రేగం కొండబాబు, ఆర్‌కె టైలర్, జి. ప్రసాద్, మురళి పాల్గొన్నారు.

# రూ.4 లక్షలతో నిర్మించిన తాగునీటి బోరు ప్రారంభం



రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం గడుఒకుర్తి పంచాయతీ అదే గ్రామంలో రూ. 4లక్షలు సిసిడిపి నిధులుతో నిర్మించిన మోటార్‌తో బాటు త్రాగునీటి బోరును ఆదివారం సర్పంచ్ సవిరాల చంద్రుడు ప్రారంబించారు. ఇప్పటికే ఈగ్రామంలో వీధికొళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, మాజీ వార్డుమెంబరు పొత్తూరి అబ్బాయిలు తెలిపారు. నూతనంగా నిర్మించిన బోరు కనెక్షన్లను కొళాయిలకు కలుపడం జరిగిందని సర్పంచ్ అన్నారు. త్రాగునీటి పధకంపై ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, జిల్లాకలెక్టర్, పిఒవారికి అర్జీని ఇవ్వడం జరిగిందని సర్పంచ్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పొత్తూరి రమాదేవి, మాజీ వార్డుమెంబరు పొత్తూరి అబ్బాయి, స్థానికులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలను నడిపితే చర్యలు : ఎస్ఐ టి.గోపి నరేంద్రప్రసాద్

రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలకేంద్రంలో ఆదివారం రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో మైనర్లు వాహనాలను నడపడంపై ప్రత్యేక తనిఖీలను నిర్వహించారు. మైనర్లు వాహనాలను నడిపితే చట్టపరంగా చర్యలను తీసుకోవడం జరుగుతుందని తల్లిదండ్రులకు ఎస్ఐ తెలియజేస్తున్నారు. వేసవి సెలవుల్లో తమ పిల్లలు ఎక్కడకు వెళ్తున్నారనే విషయాన్ని కూడా చూసుకోవాలని ఎస్ఐ అన్నారు. వాహనదారులు ప్రతీ ఒక్కరూ రికార్డులు వెంట ఉండాలని ఎస్ఐ అవగాహన కల్పించారు.

# ఈదురుగాలులతో వడగళ్ళవాన : విద్యుత్ అంతరాయం

రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులుతో వడగళ్ళ వాన పడింది. విద్యుత్ లైన్లపై గాలులు వల్ల చెట్లు పడటంతో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఎండ వేడిమి నుండి ఈవర్షం వల్ల కాస్త చల్లబడింది. కాని మామిడిరైతులకు ఈదురుగాలులు వల్ల మామిడి కాయలు నేలరాలాయి.

# రాజవొమ్మంగిలో పూర్వ విద్యార్థులు సమ్మేళనం



రాజవొమ్మంగి, మే 28, ప్రభాతవార్త

ఆదివారం రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988..89సం.లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు కలయిక కార్యక్రమం జరిగింది. అప్పటి గురువులు అయిన తేజోమూర్తుల వెంకటేశ్వరశర్మ, అంబటి వీరభద్రరావు, సూర్యనారాయణమూర్తిలను పూర్వ విద్యార్థులు సన్మానించి వారి ఆశీర్వచనాలను పొందారు. 50 మంది ఒక్కసారిగా కలుసుకుని వారి బాల్య జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. విందు అనంతరం తిరుగు ప్రయాణమయ్యారు.

# పరవాడలో మరో భారీ అగ్నిప్రమాదం

**- తుక్కు దుకాణంలో ఫార్మా రసాయనాల చెత్త వస్తువుల ఆహుతి**
**- 3 అగ్నిమాపక వాహనాలతో మంటలు ఆర్పివేత**



పరవాడ, మే28, ప్రభాతవార్త

ఫార్మా వ్యర్థ రశాయన డ్రమ్‌లు, రశాయనాలు తో కూడిన ప్యాకింగ్ కవర్లు భారీ ఎత్తున అగ్నికి ఆహుతయ్యి పరవాడ ప్రాంతం తీవ్ర కాలుష్య కోరల్లోకి వెళ్లిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పరవాడ-లంకెలపాలెం ప్రధాన రహదారిలో తహశీల్దార్ కార్యాలయంకు కూత వేటు దూరంలో బ్యాంకు కాలనీలో నిర్వహిస్తున్న అతిపెద్ద తుక్కు దుకాణంలో ఆదివారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో అక్కడ నిల్వచేసిన ఫార్మా రశాయనాలు ఖాలీ చేసిన డ్రమ్‌లు, ఫార్మా ఉత్పత్తులుతో కూడిన వివిధ రశాయనాలు ఖాలీ చేసిన వ్యర్థ ప్లాస్టిక్ కవర్లు వంటి వాటితో పాటు పాత ఇనుపసామగ్రి వంటి వాటికి అఖస్మాత్తుగా మంటలు అంటుకుని అగ్నికి ఆహుతయ్యాయి. భారీగా ఎగిసి పడుతున్న అగ్ని కీలలు, ఒక వైపు అక్కడ ఫార్మా వ్యర్థాలువలన మంటల తీవ్రత పెరిగిపోయి ఆ ప్రాంతమంతటా రశాయన విషవాయువులతో నిండిపోయింది. అగ్ని ప్రమాద వార్త తెల్సిన వెంటనే రాంకీ అగ్నిమాపక వాహణం,ఎన్టీపిసి సింహాద్రి అగ్నిమపక వాహణంతో మంటలు ఆర్పివేయడానికి ప్రయత్నించారు. అయితే భారీగా ఎగిసి పడుతున్న అగ్ని కీలలు వ్యాప్తి చెందకుండా చేయడానికి అనకాపల్లి నుండి కూడా అగ్నిమాపక వాహణంను ప్రమాద స్థలంకు తీసుకువచ్చి సుమారు 8గంటలు పాటు నీళ్ళ, ఫోమ్ జల్లి మంటలను అదుపులోనికి తీసుకువచ్చారు.కాగా ఈప్రమాదంలో భారీగా నిల్వచేసిన తుక్కు, చెత్త సామాన్లు విలువ లక్షల్లో ఉంటుందని తుక్కు షాపు యజమాని దావిద్ , అక్కడ పనిచేస్తున్న వారు తెలిపారు.ప్రమాద వార్త తెల్సిన వెంటనే సిఐ ఈశ్వరరావు సంఘటన స్థలంకు చేరుకుని మంటలు అదుపు చేసే విధంగా చూసారు.

# హోంగార్డు రాజారావుకు ఆర్థికసహాయం

పాయకరావుపేటరూరల్, మే 28 ప్రభాతవార్త



పాయకరావుపేట పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డుగా విదులు నిర్వహిస్తున్న కెరాజారెడ్డి ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకుని చికిత్స అనంతరం ఇంటికి వచ్చిన సంగతి తెలిసిందే. ఈనేపధ్యంలో అనకాపల్లి ఎస్పీ ఉత్తర్వుల మేరకు పాయకరావుపేట సిఐ అప్పలరాజు, ఎస్ఐలు రమేష్, జోగారావు, ఏఎస్ఐ గోవిందరావు సిబ్బంది అందరూ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థికసహాయంగా రూ1లక్ష అందచేసారు. హోంగార్డు రాజారెడ్డి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# శుభకార్యానికి వెళ్ళితే.. అశుభం ఎదురైంది..ప్రమాదంలో ఆశవర్కరు మృతి



కొయ్యూరు, మే 28, ప్రభాతవార్త

శుబకార్యానికి వెళ్ళి వస్తుంటే ఆకుటుంబంలో అశుభం ఎదురైంది. ఆటోకు ఎద్దు అడ్డు రావడంతో ఆటో బోల్తాపడి ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడిన ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి. కొయ్యూరు మండలంలోని బూదరాళ్ళ గ్రామానికి చెందిన కొంతమంది ఆదివారం మధ్యాహ్నం దొడ్డవరం గ్రామంలో వివాహ విందువెళ్ళి ఆటోలో ఎనిమిది మంది తిరుగు ప్రయాణంలో బూదరాళ్ళ వెళ్తుండగా మర్రివాడ గ్రామ సమీపంలో అకస్మాత్తుగా ఎద్దు ఎదురుపడటంతో ఆటో ఎద్దును ఢీకొట్టి పల్టీకొట్టడం జరిగింది. ఆటోలో ఉన్న బూదరాళ్ళకు చెందిన ఆశవర్కరు కూనిశెట్టి నాగమణి (40)రోడ్డుపై పడిపోవడంతో ఆమెపై ఆటో పడింది. బలమైన గాయాలతో అపస్మారక స్థితిలో నాగమణి చేరుకోవడం జరిగింది. మరో మహిళ ఒంగరి చిన్నమ్ములు తీవ్రగాయాలు అయ్యాయి. ఇద్దరినీ రాజేంద్రపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆశవర్కరు నాగమణి మృతి చెందినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. చిన్నమ్ములుకు ప్రాథమిక వైద్యసేవలను అందించి మెరుగైన వైద్యానికి నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేసారు. సమాచారం తెలిసిన వెంటనే యంపిపి బదుగు రమేష్ పిహెచ్‌సి చేరుకుని బాధితులకు అందిస్తున్న వైద్యసేవలను ఆరా తీసారు. ఆశవర్కరు మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం నర్సీపట్నం ఏరియా హాస్పటల్‌కు తరలించారు. కొయ్యూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

గాజువాక, మే28, ప్రభాతవార్త.

విశాఖ ఉక్కు కర్మాగార టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సమతానగర్ యూనియన్ కార్యాలయంలో యూనియన్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బొడ్డు శివరాజేష్‌యాదవ్ టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా కేక్ కట్ చేశారు. ఎన్టీఆర్ అంటే తెలుగు వారి గుండె చప్పుడు అని పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేసిన దేవుడు ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్న నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూర్వపు విశాఖ జిల్లా టీఎన్‌టీయూసీ అధ్యక్షులు బొడ్డు పైడిరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన బీసీల అభివృద్ధికి రాజకీయంగా ప్రోత్సాహం మహిళలకు ఆస్తి హక్కు రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని మొదటి సారి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కి దేనని తెలిపారు. యూనియన్ నాయకులు గొందెశి వేణురెడ్డి, పంచదార్ల పెంటారావు, యు.సింహాద్రి, కె.వేణుగోపాలరెడ్డి, పాల్, జె.జాన్, సత్యవతి, రాము, దుర్గారావు, నూకరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.



# ఈదురు గాలులు బీభత్సం..

గొలుగొండ మే 28, ప్రభాతవార్త

అదివారం కురిసిన గాలి వానకు పలు గ్రామాల ప్రధాన రోడ్డు వెంట ఉన్న చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. విద్యుత్ అంతరాయమే కాకుండా రాకపోకలకు వాహనాలు ఇబ్బందులు పడ్డాయి. అరిల్లోవ అటవీ ప్రాంతంలో ఉన్న రోడ్డు మెత్తం చెట్లు,పెదరు పొదలు అల్లుకొని రాకపోకలకు ఇబ్బంది కలిగింది. కాకుండా 108 వాహనం చిక్కుకొని పలు అవస్థ పడ్డారు. రోడ్డుకు అడుపెట్టులా పడిన పూర్తిగా రోడ్డును ఆక్రమించి కప్పివేయబడ్డాయి. దీంతో ప్రయాణికులు, వాహన దారులు తప్పించుకోని ప్రయాణం సాగించారు. గ్రామాలు మెత్తం అంధకారంలోకి వెళ్ళాయి. విద్యుత్ స్తంభాలపై చెట్లు పడటంతో నేలకు వడిపోయాయి. సుద్దలపాలెం,పప్పుశెట్టిపాలెంలో పాటు కొన్ని గ్రామాల్లో రేకుల షెడ్లు గాలికి ఎగిరిపోయాయి. దీంతో రైతులు అస్తుల వర్షాతీతమని చెప్పవచ్చు. భారీ వర్షానికి అతకంటే వేగంగా గాలి తోడవడంతో మండలం మెత్తం వాతా వారణ గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు ప్రస్తుతం శ్రమిస్తు విరిగిన చెట్ల తొలగించి కరెంట్ స్తంభాలు నిలబెట్టు పనిలో నిమిత్తం అయ్యారు.

# చిత్తడిగా మారిన బస్‌స్టాండ్

గొలుగొండ మే 28, ప్రభాతవార్త



కృష్ణదేవిపేట ఆర్‌టీసీ బస్‌స్టాండ్ చిత్తడిగా మారి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అదివారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి బస్‌స్టాండ్ అవర్ణ మెత్తం నీటితో నిండి పోయింది. దీంతో ప్రయాణికులు కాంప్లెక్స్ లోపలికి వెళ్లలేని నానా అవస్థలు పడుతూ స్పాండ్‌కు చేరుతున్నారు. ఇదే తీరు ప్రతి చిన్నపాటి వర్షానికి ఏమవుతుందని ప్రయాణికులు వెలుబుచ్చారు. ఏజెన్సీకి ముఖ్య ద్వారంగా ఉన్న బస్‌స్టాండ్ రోజుకు వందల సంఖ్యలో ప్రయాణికులు వచ్చి ఇక్కడ నుండి తమ గమ్యాలకు బస్సుల్లో ప్రయాణం సాగిస్తున్నారు. ఏప్పటినుండో ఇదే సమస్యను ఎదుర్కోవలసి వస్తుందని బస్సు ఎక్కాలంటే ఇక్కడ నీటిలో తడవాల్సిన పరిస్థితి ఉండిని,రద్దీ సమయంలో ఈ సమస్యలను ఆధికమించి తమ ప్రయాణం కోసం పీట్లు చేయాల్సిన స్థితి ఉందన్నారు. మరామత్తులు చేపట్టి కాంప్లెక్స్ అవర్ణ సరిచేయాలని కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే చెంగల ఎక్కడ

5వ పేజీ తరువాయి

చెంగలకు ఇక్కడ ఉన్న పరచయాలను ఓటుబ్యాంకుగా మార్చుకోవాలని ఆలోచన కూడా చేసి ఆయన్ని రంగంలోనికి దించినట్లు మరికొంతమంది ద్వారా తెలిసింది. చెంగల ఇక్కడ ఉన్న రెండు మూడునెలలు సుడిగాలిపర్యటన చేసి అన్నిగ్రామాలు తిరిగి అన్నిఫంక్షన్‌లకు వెళుతూ ప్రజల మన్ననలను పొందే ప్రయత్నం చేసారు. అదే సమయంలో తనకు వైసిపి టికెట్ ఇస్తే అందరూ సహకరించాలని వైసిపి నాయకులు ఆయన అభిమానులు కోరినట్లు భోగట్టా. అయితే చెంగల వచ్చిన తర్వాత పాయకరావుపేటలో ఉన్న గ్రూపులు ఒకట్రాటిపైకి రావడం అటుంచి చెలరేగిపోయాయి. ఈ గ్రూపులు కంట్రోల్ చేయడం చెంగలకు ఉన్న పరిస్థితులలో ఆయన మాటవినేవారు లేరు. దీంతో చెంగల మౌనంగా ఉంటూ తనపని తాను చేసుకుంటూ పోయేవారు. ఒకసారి విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి వైసిపి అధిష్టానం తనకు టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా వైసిపి గెలుపుకోసం కృషిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన బాబూజగజ్జీవన్‌రామ్ జయంతికి నక్కపల్లిలో ఒకమీటింగ్ జరగ్గా అస్టేజీమీద ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మాజీఎమ్మెల్యే చెంగల వెంకట్రావు, వీసం రామకృష్ణ ఉన్నారు. ఈ సమయంలో మళ్ళీగొడవ రేగింది. అప్పట్నుంచి చెంగల వెంకట్రావు నియోజకవర్గంలో కనిపించడం మానేశారు. తరువాత కాలక్రమేణా నియోజకవర్గంలో వైసిపిలో ఉన్న గ్రూపులన్నీ సద్దుమణిగి ఎమ్మెల్యే గొల్ల బాబూరావుకు అండగా ఉన్నారు. ఈ నేపథ్యంలో చెంగల మళ్ళీ ఈ నియోజకవర్గానికి వస్తే గొడవలు జరిగే ప్రమాదం ఉందని అధిష్టానం భావించినట్లు తెలిసింది. అందువల్లే చెంగల నియోజకవర్గానికి వెళ్ళవద్దని అధిష్టానం చెప్పడంతో ఆగిపోయినట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల సమయంలో ప్రచారానికి చెంగల అవసరం ఉంటే చెంగలకు అధిష్టానం ఉపయోగించుకునే అవసరం అవ కాశం ఉంది. చెంగల ఎక్కడ ఉన్నారన్న దానిపై ఆరా తీయగా ప్రస్తుతం సినీఫీల్డులో తానుచేసిన సినిమాకు సంబందించిన పనిలో ఉన్నట్లు ఆయన వర్గీయుల ద్వారా తెలిసింది. వాస్థవానికి ఆయన ఆ పనిలో ఉన్నారా లేక నియోజకవర్గానికి దూరంగా ఉన్నారా అన్న సందేహాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం చెంగల ఎక్కడ ఉన్నారు, నియోజకవర్గానికి ఎప్పుడువస్థారని ఆయన అభిమానులు వేచిచూస్తున్నారు. చెంగల ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో వందలాది కుటుంబాలకు జీవం పోశారు. ఈరోజు ఆ కుటుంబాలు చెంగల పుణ్యమా అంటూ ఒకస్థాయిలో ఉన్నారు. కానీ చెంగల మాత్రం రాజకీయ ఒడిదుడుకుల్లో నలిగిపోయి చిరిగిపోయి ప్రస్తుతం తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయనకు పునర్జన్మనిచ్చిన అనేక కుటుంబాలు ముందుకువచ్చి ఆయనకు అన్నిరకాలుగా మనోధైర్యం ప్రసాదించాలని పలువురి అభిప్రాయం. పార్టీ టికెట్ ఇచ్చినా ఇవ్వకపోయినా ప్రస్తుతం ఆయన ఉన్న ఆర్థికపరిస్థితుల్లో పూర్తిగా పార్టీ ఆయనకు సపోర్టుగా నిలవాలని పలువురు అభిమానులు అంటున్నారు.

# శ్రీనూకాంబికా అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



అనకాపల్లి , మే 28, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఇలవేల్పు ప్రముఖ పుణ్యక్షేత్రం అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీనూకాంబిక అమ్మవారి ఆదివారం.అమ్మవారినిఅధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవాదాయశాఖ అధికారులు ఏర్పాట్లు చేసారు. బాలింతలకు ఆలయంవద్ద పిల్లలకు పాలిచే ందుకు ప్రత్యేకంగా ఒక గది తయారుచేసారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ బండారుప్రసాద్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు యువత ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

గాజువాక, మే28, ప్రభాతవార్త.



జీవీఎంసీ 65వ వార్డు తెలుగు యువత ఆధ్వర్యంలో టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ ఎన్టీఆర్ అని సినిమా నటుడుగా రాజకీయ నాయకుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడని అన్నారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బాలు నాయుడు మాట్లాడుతూ యువత సంక్షేమానికి విశేష కృషి చేసిన నాయకుడు ఎన్టీఆర్ అని నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం వార్డు యువత అధ్యక్ష, కార్యదర్శిలు అప్పలరాజు, శుక్ల కామేష్ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో వార్డు క్లస్టరు ఇంచార్జి అంగ కృష్ణ, కార్యదర్శి కర్రి కృష్ణ, స్టీల్ టీఎన్‌టీయూసీ నమ్మి సింహాద్రి, యువత నాయకులు వియ్యపు నరేష్, పోలాకి మహేష్, వియ్యాపు విగ్నేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రాంతంలో నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు

గాజువాక, మే28, ప్రభాతవార్త.



విశ్వవిఖ్యాత, నటసార్వభౌమ, నటరత్న, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డా.నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలు పారిశ్రామిక ప్రాంతం 62వ వార్డు దుర్గానగర్‌లో వార్డు అధ్యక్షులు మజ్జి మాలినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. కార్యక్రమంలో కోరుబిల్లి రాము, డొప్ప సన్యాసిరావు, చంద్రశేఖర్, గంగాధర్, సింగంపల్లి శ్రీను, హరికుమార్, దుర్గ, నర్సింగరావు, పి.శ్రీనివాసరావు, నాని, నాగరాజు, దాడి శ్రీను, లక్ష్మీ పాల్గొన్నారు.

# 8 లక్షల విలువగల 11 మోటార్ సైకిల్స్‌ను స్వాధీనం చేసుకున్న అనకాపల్లి జిల్లా పోలీస్‌లు

**-సిసిఎస్ పోలీసులు,నర్సీపట్నం టౌన్ పోలీస్ సిబ్బందికి ఎస్పీ కెవి.మురళీకృష్ణ అభినందనలు**



అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం డివిజన్‌లోని నర్సీపట్నం టౌన్, నర్సీపట్నం రూరల్, మాకవరపాలెం, కశింకోట పోలీస్‌స్టేషన్లపరిధిలో ఇటీవల జరుగుతున్న ద్విచక్రవాహనాల దొంగతనాల గురించి విచారణ చేపట్టిన జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ వారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ క్రైమ్స్ పి.సత్యనారాయణరావు, అడిషనల్ ఎస్పీ (పరిపాలన) బి.విజయభాస్కర్, నర్సీపట్నం ఇన్చ్ఛార్జి అడిషనల ఎస్పీ కె.ప్రవీవణ్‌కుమార్ ఆధ్వర్యంలో పకడ్బందిగే అనకాపల్లి సిసియస్ పోలీసులు, నర్సీపట్నం టౌన్ పియస్ సిఐ ఎన్ గణేష్ వారి సిబ ంది బృందాలుగా ఏర్పడి ముందస్తు సమాచారంపై ఆదివారం ఉదయం 7.30 గంటల సమయంలో నర్సీపట్నం మున్సిపాలిటి పరిధిలో బైపురెడ్డి పాలెం, ఐటిఐ జంక్షన్ దగ్గర కసిమి రోడ్డువైపు నుండి నర్సీపట్నం వైపు మోటారు సైకిల్స్‌పై వస్తున్న ఆరుగురు వ్యక్తులను అనుమానంపై అదుపులోనికి తీసుకుని విచారించగా వారిలోపైడిపాల గ్రామము, మాకవరపాలెం మండలంకు చెందిన నలుగురుమైనర్ బాలురు నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలో నర్సీపట్నం టౌన్-6 నర్సీపట్నం రూరల్-2, మాకవరపాలెం-1, కశింకోట-1,కాకినాడ జిల్లాపిఠాపురం ఏరియాలలో-1 మొత్తం 11 ద్విచక్రవాహనాలు దొంగిలించి వాటిని పైడిపాల గ్రామం మాకవరపాలెం మండలంకు చెందిన రుత్తల వరమాలబాబు,కాకికాడ జిల్లా, కరప మండలం,నగకుదురు గ్రామమునకు చెందిన చీపురపల్లి రాము అనువాని ద్వారా అమ్ముటకు తీసుకుని వెళ్తున్నట్టు తెలియపరచగా, సదరు ఆరుగురు వ్యక్తుల నుండి కింద పేర్కొన్న వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

# బుద్ధ నాగజగదీష్ ఆధ్వర్యంలో మహానాడుకు తరలివెళ్తున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

అనకాపల్లి , మే 28, ప్రభాతవార్త



రాజమహేంద్రవరంలో జరుగతున్న మహానాడు సమావేశానికి యన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు అనకాపల్లి నియోజకవర్గం నుండి తెలుగుదేశంపార్టీ, సీనియర్ కార్యకర్తలు పార్లమెంట్‌పార్టీ అధ్యక్షులు బుద్ధనాగజగదీశ్వరరావు ఏర్పాటు చేసిన ఆరు బస్సులు 15 కార్లలో మహానాడుకు బయల్దేరారు. ముందుగా నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం కేక్‌కటింగ్‌చేసి మిఠాయిలు పంచిపెట్టి అల్పాహారం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా నాగజగదీశ్వరరావు మాట్లాడుతూఎన్టీఆర్ కారణజన్ముడని చలనచిత్ర రంగంలో కేక్ కటింగ్‌చేసి మిఠాయిలుపంచిపటెట్టి అల్పాహారం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా నాగజగదీశ్వరరావు మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడని చలనచిత్రరంగంలో ఆయన నటించిన ప్రతి పాత్రకు రక్తికట్టించిన మహానటుడు నందమూరి తారకరామారావు అని ఆ రోజుల్లో రాముడు కానీ కృష్ణుడు కానీ పేపర్లలో పుస్తకాలలో ఇలా ఉంటారు.దుర్యోధనుడు ఇలా ఉటాడు.అభిమానులు ఆయన చిత్రాలను చూసి మైమరచిపోయేవారని ఒక నటుడిని దేవుడిగా ఆరాధిస్తుజూజలు అందుకున్న ఏకైక వ్యక్తి పాత్రకు వన్నెతెచ్చిన హీరో యన్టీరామారావు అని అన్నారు. ఎన్నేళ్లయినా అభిమానుల గుండెల్లో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఇనలిచిపోయే వ్యక్తి నందమూరి తారకరామారావు అని కొనియాడారు. సమావేశం అనంతరం జాగజగదీస్ బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కెకెవిఎ నారాయణరావు జిల్లా కార్యాలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు, టిడిపి పార్టీ నాయకులు నడిపల్లి గణేష్ కడిమిశెట్టి నర్సింగరావు, షేక్ బాబర్, కుప్పిలి జగన్మోహనరావు, కోట్ని రామకృష్ణ, బోడి వెంకట్రావు, బొడ్డేడ మురళీ మల్ల గణేష్ మల్లశివన్నారాయణ ,పొలిమేర నాయుడు గుడాల సత్యనారాయణ, దూలం ప్రసాదు, కాయల ప్రసన్నలక్ష్మి, భీశెట్టి హేమ, విల్లూరి రమణబాబు, కర్రి మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ అభిమానులు ,తెలుగుదేశంపార్టీకార్యకర్తలు.

# డొంకరాయి గడ్డ ... అక్రమ మద్యానికి అడ్డా !!

మోతుగూడెం, మే 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా వై.రామవరం మండలం డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిదిలో ఆదివారం అక్రమంగా రవాణా చేస్తున్న మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు చెప్పిన కథనం ప్రకారంగా ఆంధ్రప్రదేశ్ ఒడిస్సా సరిహద్దునున్నా మల్కనగిరి జిల్లా కలిమెల నుండి డొంకరాయి గ్రామానికి చెందిన అడంగి ధర్మారావు 14 మేన్స్ హౌస్ క్వాటర్ బాటిల్లు, 18 రాయల్ ఛాలెంజ్ ఫుల్ బాటిల్స్‌ను నడచుకుంటూ మోసుకుని పట్టుకొస్తున్న సమయంలో పట్టుకున్నట్లు ఇన్‌చార్జ్ ఎస్సై డి.శ్రీనివాసరావు తన సిబ్బంది ఏ ఎస్సై వెంకటేశ్వరరావు, కానిస్టేబుల్ నరేష్ తదితరులు ఆధ్వర్యంలో పట్టుకున్నట్లు తెలిపారు. బాటిల్స్‌ని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగ ఇక్కడ గంజాయి అక్రమ రవాణాకు ఇంతవరకు అడ్డగా కొనసాగుతున్న అక్రమ రవాణా చేసేవార్ని పోలీసులు అనేక మార్లు దాడి చేసి పట్టుకుంటున్న వారి దారి వారిదే!! మా దారి మాదే!! అంటూ ఆ మార్గం లోనే ఇక్కడ ఈ గ్రామంలో సుమారు పది మంది వరకు అక్రమ మద్యం అమ్మకాలను యధేచ్చగా ఇళ్ళల్లోనే కొందరు అమ్మకాలు కొనసాగిస్తున్నట్లు మందుబాబులు వాపోతున్నారని మరికొందరు ఏ.పి.జెన్ కో-సంస్థకు చెందిన రేకుల షెడ్డులాంటి ఇళ్ళల్లోనే భారీగా నిల్వలు వుంచి అక్రమ వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ఆ విధంగా గతంలో ఎస్.ఇ.బి అధికారులు దాడులు చేసి పట్టుకొని కేసులు నమోదు చేసిన సందర్భాలు వున్నాయి. అయినప్పటికీ స్థానికంగా కొందరు అండదండలు పుష్కలంగా ఉండటంతో ఇక్కడ మద్యం అమ్మకాలు వీధికొక బెల్ట్ షాపులా వెలశాయని రహస్యంగా అమ్మకాలు ఏరులై పారేలా కొన సాగిం చేస్తున్నారని ఒడిస్సాలో కొనుగోలు చేసిన మద్యం ఫుల్ బాటిల్ రూ.800 వుంటే ఇక్కడ రూ.1200 వరకు అమ్మకాలు చేస్తున్నారని డొంకరాయి గ్రామాన్ని ఆనుకుని చుట్టుప్రక్కల పది గ్రామాలు ఉన్నా యని మందు బాటిల్ కావాలంటే ఈ అడ్డలో అమ్మకాలు కొనసాగుతున్న వారి ఇళ్లకు వెళ్లి కొనుగోలు చేస్తున్నారని విందులు వినోదాల కోసం మద్యాన్ని భారీగానే కొనుగోలు చేస్తువుంటారని ఇక్కడ నెలకు సుమారుగా అమ్మకాలు నెలకు కోటి రూపాయల వరకు వ్యాపార లావాదేవీలు కొనసాగుతున్నట్లు సమాచారం. చిన్న చిన్న మద్యం షాపులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడం వలన అక్రమంగా మద్యం అమ్మకాలు కొనసాగించటానికి ఇక్కడ అడ్డగా మారింది. కొందరికి కాసుల వర్షం కురిపిస్తుండటంతో చూసి చూడనట్లు కొనసాగుతుందని తెలిపారు. ఈ అక్రమ వ్యాపారాలపై అప్పుడ ప్పుడు దాడులు చేయటం మరలా యధా రాజా.. తథప్రజ అన్నట్లు కొనసాగటం షరా మామూలే!! ఇక నైనా ఎస్ ఈబి అధికారులు ఈ ప్రాంతంపై ప్రత్యేక నిఘాను పెడితే అటు గంజాయి అక్రమ రవాణాతో పాటు ఇటు అక్రమ మద్యం అమ్మకాలకు చెక్ పెట్టవచ్చని పలువురు భావిస్తున్నారు.

# మాడుగులలో సారేల సందడి

మాడుగుల, మే 28, ప్రభాతవార్త

మాడుగుల మోదకొండమ్మ వారి జాతర నేపథ్యంలో నెలరోజుల కొలువు సమయంలో గ్రామస్తులు వివిధ వీధులు వారిగా అమ్మవారికి సారెలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. దానిలో భాగంగానే ఇప్పటికే మాడుగుల వాసవి వనిత క్లబ్ వారు సారే సమర్పించగా, తాజాగా ఆదివారం సాయంత్రం మాడుగుల మోదమాంబ కాలనీవాసులు, తుడుం వీధి నివాసులు, జగన్న చావిడి ప్రాంతం వారు వేరువేరుగా భాజా భజంత్రీలతో గ్రామపరవీధుల్లో భక్తులు తయారుచేసిన వివిధ రకాల పిండివంటలు, పళ్ళు వంటి వాటిని ఊరేగించి కోట ఆవరణలో గల శతకం పట్టు వద్ద అమ్మవారికి నివేదన ఇచ్చారు. అనంతరం వాటిని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు.

# సైబర్ నేరాలపై ఉక్కుపాదం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఇటీవల నగరంలో సైబర్ క్రైమ్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. దీని మీద దృష్టి సారించిన పోలీస్ కమిషనర్ త్రివిక్రమ్ వర్ కేసులును, నేరం చేసే విధానాన్ని బట్టి వివిధ కేటగిరిగా విభజించి ప్రతీ కేసుపై దృష్టి సారించారు. అందులో బాగంగా ఓ.ఎల్.ఎక్స్ ఆన్లైన్ వేదికగా జరుగుతున్న సైబర్ కేసులను నియంత్రించడానికి ప్రత్యేక దృష్టి సారించారు. సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కే.భవానిప్రసాద్ ఆధ్వర్యంలో ఆరుగురు సిబ్బందితో కూడిన ఒక బృందాన్ని ఢిల్లి, హర్యానా, రాజస్థాన్ పంపించారు. ఈ నేపథ్యంలో సైబర్ ముఠాలో ఇద్దరు ముద్దాయిలని అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై తదుపరి విచారణ నిమిత్తం తరలిస్తున్నారు.

**ఓ.ఎల్.ఎక్స్ పేరిట మహిళకు టోకరా**

విశాఖ నగరంలో ఓ వివాహిత తన అవసరం కోసం సెకెండ్ హ్యాండ్ ఫర్నిచర్ కొనుగోలు నిమిత్తం ఓ.ఎల్.ఎక్స్ యాప్‌లో వెతుకుతుండగా ఒక యాడ్‌లో కొన్ని వస్తువులు కనిపించాయి. ఆ యాడ్ లో ఉన్న ఫోన్ నెంబర్‌ని సంప్రదించగా ఒక వ్యక్తి మాట్లాడుతూ తన పేరు ప్రమోద్ కుమార్ అని, తాను సిఐఎస్‌ఎఫ్‌లో ఉద్యోగి అని చెప్పాడు. తన అకౌంటు నెంబర్ ఇస్తూ ముందుగా 20 శాతం అనగా రూ.12,600లు పంపించమని ఆ తరవాత అవి ఆర్మీ స్టోర్ నుంచి రిలీజ్ చేయాలనీ జీఎస్టీ అని, ఇన్స్యూరెన్స్ అని, మొత్తంగా రూ.83వేలు నగదు దోచుకొన్నారు. బాధితరాలు తాను మోసపోయానని గ్రహించి సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసారు.పిర్యాదుని స్వీకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ భవాని ప్రసాద్, బెన్ఫిస్నరి అకౌంట్స్ అన్నీ విశ్లేషించి అవి హర్యానాకి చెందిన వ్యక్తుల పేరులపై ఉన్నట్లు గుర్తించి, డీసీపీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో 6 సభ్యులతో కూడిన టీం హర్యానాకి వెళ్లి నిందితులను అరెస్ట్ చేశారు.

**దర్యాప్తు సాగిందిలా...**

విశాఖ సైబర్ క్రైమ్ పోలీసులు హర్యానాకి వెళ్లిబ్యాంక్ ఖాతాదారుడు కృష్ణన్‌ని అదుపులోకి తీసుకుని విచారించగా ఫరీదాబాద్ ప్రాంతానికి చెందిన సాహిల్ అనే వ్యక్తి అకౌంటు ఓపెన్ చేయమన్నాడని, అందుకుగాను రూ.500లు ఇచ్చినట్లు, తాను లేబర్ పని చేస్తుంటానని చెప్పాడు. వెంటనే స్థానిక సదర్‌బల్లబ్‌గఢ్ పోలీసుల సహాయంతో సాహిల్‌ని అదపులోకి తీసుకుని విచారించగా తాను ఫోన్ పే, పేటిఎమ్ ఏజెంట్‌గా పని చేసేవాడని, వసీం అహ్మద్ అనే వ్యక్తి పరిచయం అయ్యాడని, కొన్ని ఫేక్ సిమ్ కార్డ్స్ ఇచ్చి బ్యాంక్ అకౌంటులు ఓపెన్ చేసి ఇవ్వాలని అందుకుగాను ఒక్కో అక్కౌంట్ కి రూ.10వేలు చొప్పున ఇస్తానని చెప్పగా తాను పేదరికంలో ఉండడంతో ఆశపడి 50 బ్యాంక్ ఖాతాల వరకూ ఓపెన్ చేసి ఇచ్చినట్టు తెలిపాడు. ఆ బ్యాంక్ అక్కౌంట్స్ తీసుకోవడానికి వేరువేరు ప్రాంతాలలో వసీం అహ్మద్ కలిసేవాడు అని చెప్పాడు. తరవాత గధపూరి ప్రాంతంలో సంచరిస్తున్న వసీం అహ్మద్‌ని అదుపులోకి తీసుకోని విచారించగ తాను మేవట్ ప్రాంతానికి చెందిన వాడని, ఐదు నెలల క్రితం సాహిల్ అనే వ్యక్తి స్నేహితుడిగా పరిచయం అయ్యాడని, తను ఫోన్ పే, పేటిఎమ్ లలో ఏజెంట్‌గా ఉన్నందున కొన్ని బ్యాంక్ ఖాతాలు తెరవమని కోరగా తెరిచేవాడని, ఆతరవాత ఆ ఖాతాలు ఒక్కో ఖాతాకు రూ.20వేల చొప్పున సబీర్‌కు అమ్మేవాడని, సబీర్‌కు భారీ నెట్ వర్క్ ఉందని, ఓఎల్ ఎక్స్ మోసం చేస్తున్న వ్యక్తులకు ఖాతాలు ఇస్తాడని చెప్పాడు. సబీర్‌ను సాంకేతిక ఆధారంగా కేహెచ్‌ఓహెచ్ పోలీస్ స్టేషన్ పరిదిలో రుంద్ గ్రామంలో నివసిస్తున్నట్లు కనుగొన్నారు. సబీర్ విచారించగా తాను కేహెచ్‌ఓహెచ్ పీఎస్ పరిధిలోనిలోని రుంద్ గ్రామంలో నివాసముంటున్నానని, తన జీవనోపాధి కోసం చెట్లను నరికి వాటిని విక్రయిస్తూ జీవిస్తున్నానని సబీర్ తెలిపాడు. సుమారు 5 నెలల క్రితం అతనికి రిజ్వాన్, ముబారిక్, సలీమ్, తోఫిక్ అనే కొంతమంది వ్యక్తులను వారి గ్రామాలలో కలిశాడు. ఓఎల్ ఎక్స్ ఫ్రాడ్ గురించి తెలుసుకుని, బ్యాంకు ఖాతాలను సేకరించమని అడిగారు, అందుకు ఒప్పుకొని, నుహ్ జిల్లాలోని గోకల్‌పూర్ నివాసి అయిన వసీం అహమద్‌ను కలుసుకుని అతనితో స్నేహం చేస్తూ నకిలీ బ్యాంకు ఖాతాలను సేకరించి, ప్రతి అకౌంటును రూ.30వేలకు రుంధి, గగర్వాస్, బల్దియోబాస్, కేహెచ్‌ఓహెచ్ పీఎస్ పరిధిలోని, సికిరి, నగర్, గోపాల్‌గఢ్, ఫహడి, కేత్వాడా, కామన్ పీఎస్.డియో పీఎస్ పరిధిలో గ్రామాలలోని రిజ్వాన్, ముబారిక్, సలీమ్, తోఫిక్ ఇవ్వడం జరిగింది. అక్కడ వున్న యువతను బారిగా నియమిస్తూ, కోట్లాది రూపాయలను ఓఎల్ మోసాలు చేస్తూ దోచుకుంటున్నారని వసీం విచారణలో తేలింది. వెంటనే భరత్ పూర్ ఎస్పికి విశాఖ డీసీపీ విద్యా సాగర్ నాయుడు ఫోన్ చేసి విశాఖ సైబర్ పోలీసులకు సహకరించమని చెప్పడంతో ఎస్పి స్పందించడంతో స్థానిక పోలీసుల సహాయంతో భరత్‌పూర్ జిల్లా రుంధి, గగర్వాస్, బల్దియోబాస్, కేహెచ్‌ఓహెచ్ పీఎస్ పరిధిలోని, సికిరి, నగర్, గోపాల్‌గఢ్, ఫహడి, కేత్వాడా, కామన్ పీఎస్.డియో పీఎస్ పరిధి గ్రామాలలోని రిజ్వాన్, ముబారిక్, సలీమ్, తోఫిక్‌ల కోసం వెళ్ళగా నిందితులు పరారీ అయినట్టు గుర్తించారు. తదుపరి విచారణలో బాగంగా సాబీర్ హుస్సేన్, వసీం అహ్మద్ లను హర్యానా, రాజస్థాన్ సమీపం లోఈ నెల 24న అరెస్ట్ చేసి స్థానిక కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్ ద్వారా విశాఖకి తీసుకువస్తునారు. ఈ నెట్వర్క్ వెనుక వున్న ప్రధాన ముద్దాయిలు రాజస్థాన్, మేవట్, హర్యానా ప్రాంతాలకు చెందిన వారిగా గుర్తించారు, ప్రధాన ముద్దాయి కోసం లోతైన దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

**నేరం చేసే విధానం..**

ఓఎల్‌ఎక్స్ నేరాలు చేయడానికి వెబ్‌సైట్‌లో వివిద రకాల వస్తువుల ఫోటోలు ఇంటర్నెట్ నుంచి సేకరించి అవి పెడుతూ, చాలా తక్కువ ధరలకు ఇస్తున్నట్టుగా ఆర్మీ, సిఐఎస్‌ఎఫ్ ఉద్యోగులుగా పరిచయం చేసుకుంటూ మోసం చేస్తున్నారు. మొదటిగా వీరికి ఎవరైతే ఫోన్ చేసి వస్తువులు గురించి ఆరా తీస్తారో వారితో తాము ఆర్మీలో పని చేస్తున్నామని, తమకు ట్రాన్స్‌ఫర్ జరిగిందని అందువల్ల తమ వస్తువులు అమ్మకానికి ఓఎల్‌ఎక్స్‌లో పెట్టినట్లుగా చెబుతూ ముందుగా 20 శాతం అడ్వాన్స్ కట్టినట్లైనా అప్పుడు తమ ఆర్మీ రూల్స్ ప్రకారం వస్తువులు రిలీస్ అవుతాయని చెబుతారు. అది విని డబ్బులు కట్టినట్లైతే మనం మోసపోయినట్లుగా గ్రహించాలి. వీరు ఇలా డబ్బులు వేయుంచుకోవడాని అమాయకుల ఐడెంటీ ప్రూఫ్ లు వాడి ఫేక్ సేవింగ్, కరెంట్ అక్కౌంట్స్ ఓపెన్ చేసి ఆయా అక్కౌంట్స్ ద్వారా మోసపూరిత లావాదేవీలు జరపడం జరుగుతుందని విచారణలో తేలింది. ఈ ఓఎల్‌ఎక్స్ నేరాలు ఒక స్మాల్ స్కెల్ ఇండస్ట్రీగా హర్యానాలో మేవట్, భరత్ పూర్ జిల్లా లోని రుంధి, గగర్వాస్, బల్దియోబాస్, కేహెచ్‌ఓహెచ్ పీఎస్ పరిధిలోని, సికిరి, నగర్, గోపాల్‌గఢ్, ఫహడి, కేత్వాడా, కామన్ పీఎస్ .డియో పీఎస్ పరిధి పరిధిలో గ్రామాలలోని చెందిన ముఠాగా గుర్తించారు. సోషల్ మీడియాలో ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ ఫేస్బుక్ వాట్సప్మరియు స్నాపచాట్, ఓఎల్‌ఎక్స్లలో పోస్టలు , ఫిషింగ్ లింక్వచ్చి న యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అపరిచిత వ్యక్తులుపట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులకు ముందుగా డబ్బులు పంపకూడదు, తెలియని లినక్స్ క్లిక్ చేయవద్దని మనవి.సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ సైబర్ డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. క్రైం.జివోవి.ఇన్ లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్: 9490617917కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ తెలిపారు.

# పిడుగు పాటుకు పాడి గేదె మృతి

గొలుగొండ మే 28, ప్రభాతవార్త

అదివారం మద్యాహ్నం కురిసిన భారీ వర్షానికి పిడుగు పడి రెండు వేరు వేరు గ్రామాల్లో పాడిగేదెలు మృతిచెందాయి. భారీ వర్షానికి చిన్నయ్యపాలెంలో నాతిరెడ్డి రమణమ్మకు చెందిన పాడిగేదె మృతిచెందగా విలువ 70వేలు ఉందని తెలిపారు. అలాగే గొలుగొండ కాలనీకి చెందిన సరమండ ముసిలమ్మ పాడిగేదెపై పిడుగుపడి మృతిచెందినట్లు చెప్పారు. పాడిపైనే అదారపడి జీవనం సాగిస్తున్న రెండు కుంటుబాలపై ప్రకృతి విరుచుకు పడిదని అందోళన వ్యక్తం చేసారు. బారీ వర్షానికి ఈదురు గాలులు తోడవడం అసమయంలో పిడుగుతు పడటంతో తమకు తీవ్రవనష్టం మిగిల్చిదని వాపోయారు. అధికారులు తమకు జరిగిన నష్టాన్ని గురించి తమకు పరిహారం ఇప్పించాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



యలమంచిలి, మే 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలవేసి అనంతరం జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్ఎస్ నాగేశ్వరరావు, ఆడారి రమణబాబు, ఆడారి ఆదిమూర్తి రమణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో సమావేశం



యలమంచిలి, మే 28, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం పట్టణ పార్టీ అధ్యక్షులు బొద్దపు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణ నాయకులతో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ సుందరపు విజయకుమార్ ముఖ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాబోయేటటువంటి ఎన్నికల కోసం పార్టీ బలోపేతం చేసేందుకు, విజయం సాధించే విధంగా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. యలమంచిలి పట్టణంలోని వార్డులకు ఇన్చార్జిలుగా కొఠారి నరేష్, మాటూరి సంతోష్ కుమార్, గుర్రాలశేఖర్, పల్లా సత్యనారాయణ, బొద్దపు శ్రీనివాసరావులను నియమించారు. వీరి ఆధ్వర్యంలో వార్డుల్లోని పార్టీ కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలిపారు. పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి జనవాని కార్యక్రమాలను ఇన్చార్జులు పైలా రాము నాయుడు, చొప్ప శ్రీను ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్లాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.


## ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



కోటవురట్ల, మే 28, ప్రభాతవార్త

మండలంలో తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కైలాసపట్నం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు భీముని మాణిక్యాల రావు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కైలాసపట్నం మర్రిచెట్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కోటవుట్ల గ్రామ కమిటీ కార్యదర్శి బత్తుల రామకృష్ణ, బత్తుల అప్పారావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కి ఘన నివాళులర్పించారు. జల్లూరు, ఎండపల్లి, చౌడువాడ, పాములవాక తదితర గ్రామాలలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు ఆయా గ్రామాల తదేపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రోగులకు పండ్లు రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తదేపా అధ్యక్షులు జానకి శ్రీను, ప్రధాన కార్యదర్శి లింగం నాయుడు, భాస్కరరావు, సుంకర బాబ్జి, కోటేశ్వరరావు, శ్రీను, తిరుమల రావు, మేకల గోవిందు, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిహెచ్ఓ, ఎంఎల్‌హెచ్‌పిలకు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై శిక్షణ



పీఎం పాలెం, మే 28, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు ఆధ్వర్యంలో కేజీహెచ్‌లో గల గవర్నమెంట్ నర్సింగ్ స్కూల్ సమావేశ మందిరం నందు జిల్లాలో గల సిహెచ్ఓ, ఎంఎల్‌హెచ్‌పిలకు హాండ్స్ ఆన్ ట్రైనింగ్ ఈ నెల 22వ తేదీ నుండి నేటి వరకు వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరం దరిని క్షేత్ర స్థాయి సందర్శన, ఆరోగ్య కేంద్రాలు నందు అవ్వా, తాత కార్యక్రమంలు, మొదలగు జాతీయ కార్యక్రమాల నందు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ రోజుతో శిక్షణ ముగించుకున్న వారం దరికి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమం నందు వైద్య ఆరోగ్య సిబ్బంది, నాగభూషణం, ఎంపిహెచ్ఈఓ పాల్గొన్నారు.


## శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం మజ్జిగ పంపిణీ



పీఎం పాలెం, మే 28, ప్రభాతవార్త

పి.ఎం.పాలెం వాస్తవ్యులుమాదాబత్తుల నర్సింగ రావు, లక్ష్మి దంపతులు ఆర్థిక సహాయంతో విశాఖపట్నం మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గత రెండున్నర నెలల క్రిందట ఏర్పాటు చేసిన చలివేంద్రంలో 10వ సారి మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. పి.ఎం.పాలెం పద్మశాలి ఆత్మీయ సేవా సంఘం అధ్యక్షులు కె.వి.నాగేశ్వరరావు, శ్రీ దుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు పద్మశాలి సంఘం సభ్యులు పి.రామస్వామి, పి.నాగేశ్వరరావు, స్వార్ణంపూడి గణేష్, నిమ్మని షణ్ముఖరావు, శ్రీ దుర్గాలమ్మ ఆలయ కమిటీ సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ పీస రమణ సభ్యులు పోతిన పైడిరాజు, గ్రామ పెద్దలు పిళ్లా శ్రీనివాసరావు, పీస రామారావు, పోతిన రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వాతావరణ శాఖ ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రకటించిన నేపథ్యంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వలన ఎండతో ప్రయాణం చేసేవారు వడ దెబ్బకు గురికాకుండా ఉండేందుకు చలివేంద్రంలో 10వ సారి ఆదివారం చలివేంద్రంలో మజ్జిగ పం పిణీ చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ రహదారి, సర్వీస్ రోడ్డుపై ప్రయాణం చేసిన వాహన దారులకు, అమ్మవారి ఆలయానికి విచ్చేసిన భక్తులకు, దారిన పోయే బాటసారులకు పంపిణీ చేశారు.


## అంబేద్కర్ గురుకులాల్లో ఉపాధ్యాయుల బదిలీలు



పీఎం పాలెం, మే 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నడపబడుచున్న జోన్-1 పరిధిలో ఉన్నటువంటి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో గల డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులాలకు చెందిన ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టడమైనది. జూనియర్ లెక్చరర్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు, ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులు, స్పెషల్ టీచర్స్ (వ్యాయామ ఉపాధ్యాయులు, ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్, హెల్త్ సూపర్ వైజర్స్), సూపరింటెండెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, కాంట్రాక్టు ఉపాధ్యాయులకు బదిలీలు 30, 31తేదీలలో డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం, మేఘాద్రి గెడ్డ, విశాఖపట్నం నందు కౌన్సిలింగ్ జరుగును. కాంట్రాక్టు ఉపాధ్యాయులు పీజీకి సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్స్, కౌన్సిలింగ్ సంబంధిత సర్టిఫికెట్స్‌తో కౌన్సిలింగ్‌కి హాజరుకావలెను. అలాగే జూనియర్ అసిస్టెంట్ల నుండి నాలుగవ తరగతి సిబ్బంది వరకు బదిలీలు 29న జిల్లా సమన్వయాధికారి, సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, విశాఖపట్నం నందు కౌన్సిలింగ్ జరుగును అని ఉమ్మడి జిల్లాల సమన్వయాధికారి, ఎస్.రూపవతి తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



పీఎం పాలెం, మే 28, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం మధురవాడ 7వ వార్డు మార్కెట్, గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి కేక్ కటింగ్ చేసి నివాళులర్పించిన ముఖ్య అతిథులు 7వ వార్డు కార్పొరేటర్ పిల్ల మంగమ్మ, 7వ వార్డు అధ్యక్షులు పిల్ల నర్సింగ్ రావు, ఈ కార్యక్రమం విశాఖ పార్లమెంటరీ కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ ఆధ్వర్యంలో జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న వార్డ్ ఉపాధ్యక్షులు పోతిన సోంపాత్రుడు, గూడేల కామేశ్వరరావు, పిల్ల రాము, మహిళా అధ్యక్షురాలు నడగల భవాని, పిల్ల కృష్ణ, పోతిన అప్పారావు, బందయ్య, అప్పారావు, జె.పి.రాజు, శ్రీనివాస్, గణపతి, సురేష్, నాగరాజు, ఉమాశంకర్, లక్ష్మి, జిల్లా నాయకులు, 7వ వార్డు నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



పీఎం పాలెం, మే 28, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమా ల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6గం.కు శైలజ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ పొందిన లిటిల్ స్టెప్స్ స్కూల్ చిన్నారులచే కూచిపూడి నాట్యాలు, భగవద్గీత శ్లోకాలు, శ్రీ ముత్యాలమ్మ కోలాటం, లక్ష్మీచే కర్నాటక సంగీతం ప్రదర్శన తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించ బడినవని పరిపాలనాధికారి టి.విశ్వనాథరెడ్డి తెలిపారు. మాజీ డిప్యూటీ కలెక్టర్ సుబ్బరాజు, విశ్వ ఆర్కియాలజిస్ట్ శ్రీరామశర్మ పాల్గొన్నారు.

### నరేంద్రమోదీ మకీ బూత్(మనసులో మాట) 101వ ఎపిసోడ్ కార్యక్రమంలో

## స్వ.ఎన్టీఆర్ గురించి కొనియాడిన మోదీ

### బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు



పాడేరు, మే 28, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా పాడేరు నియోజకవర్గ పాడేరు కొత్త పాడేరు శక్తి కేంద్రంలో నరేంద్రమోదీ మకీ బూత్ (మనసులో మాట) 101వ ఎపిసోడ్ కార్యక్రమం 280వ బూత్ అధ్యక్షులు పాంగి ఈశ్వరరావు ఆధ్వర్యంలో మోదీ మనసులో మాటలో చెప్పిన విషయాలు ఉత్తరాంధ్ర జోనల్ గిరిజన మోర్చా ఇన్‌చార్జ్ కురుసా రాజారావు సమక్షంలో 20 మంది కార్యకర్తలతో తిలకించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిధిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు పాల్గొని కార్యక్రమం ఉదేశ్యంచి మాట్లాడుతూ మోదీ ఏక భారత్-స్వస్థ భారత్,యువ సమ్మేళనం గురించి మాట్లాడుతూ యువ సంగ్రామంలో వేరే దేశాలు,రాష్ట్ర, గ్రామంలో పర్యటన చేసినప్పుడు విజ్ఞాన వస్తుదాని ప్రస్తావన చేయడం జరిగింది. ఈ రోజు వీర స్కవకర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించానని గుర్తి చేశారు. అలాగే స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి పురస్కరించుకొని శ్రద్ధాంజలి ఘటించి ఆయన తెలుగు జాతికి చేసి సేవను, ఆయన రాజకీయ జీవితాన్ని కొని విషయాలు మోదీ తెలియజయడం జరిగిందన్నారు. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, పాడేరు నియోజకవర్గ 280, 281వ బూత్ అధ్యక్షులు పాంగి ఈశ్వరరావు, దూరు గంగాధర, పాడేరు మాజీ ఉప సర్పంచ్ కురుసా పెద్దమ్మి, పిన్నయ్య, ఆనందు, మోహన్, గణేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాడేరులో చిరు వ్యాపారస్తులకు నష్టపరిహారం చెల్లించాలి

### ఎఐటియుసి, ఎన్ఎఫ్ఐడబ్ల్యు సంఘాల డిమాండ్



పాడేరు, మే 28, ప్రభాతవార్త

పాడేరులో చిరు వ్యాపారస్తులకు న్యాయం చేయాలని అంబేద్కర్ కూడలి వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు బిమలమ్మ పాల్గొని మాట్లాడుతూ పాడేరు అభివృద్ధిలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులను ట్రాఫిక్ అంతరాయాలు తొలగించాలనే కారణంతో చిన్న చిన్న దుకాణాలను తొలగించడం జరిగిందని అయితే చిరు వ్యాపారస్తులకు ఎటువంటి ముందస్తు సమాచారాన్ని ఇవ్వకుండా ఎటువంటి నోటీసులు అందజేయకుండా కనీసం ప్రచారం కూడా లేకుండా అర్థాంతరంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపులను,చిన్న చిన్న దుకాణాలను తొలగించడం దుర్మార్గమన్నారు. రోజు పొద్దున్నుంచి పొద్దుపోయేదాకా వ్యాపారాలు చేస్తే 500 కూడా రాని చిన్న చిన్న వ్యాపురులు ఈరోజున ఎటువంటి ఆధారం లేక రోడ్డున పడ్డారని రోడ్డున పడ్డ చిరు వ్యాపారులకు జరిగిన ఆస్తి నష్టంపై బాధ్యత వహించాలన్నారు. నష్ట పోయిన చిరు వ్యాపారులకు నష్టపరిహారం 1 లక్ష రూపాయలు చెల్లించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటియూసి ఆంధ్రప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ నాయకులు జిల్లా కో కన్వీనర్ అమర్ మాట్లాడుతూ 2022 సంవత్సరం నుండి చిరు వ్యాపారస్తులకు వీధివిక్రయదారులకు తోపుడుబండ్లపై పూలు, పళ్ళు, కూరగాయలు, బట్టలు, ఫ్యాన్సీ, అలానే రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై కూరగాయలు, తదితర చిన్న చిన్న వ్యాపారాలు చేస్తున్నవారికి అందరికీ కలిపి ఒకే చోట మార్కెట్ ఏర్పాటు చేయాలని అది ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని అనేకమార్లు అధికారుల దృష్టికి, పాలకుల దృష్టికి తీసుకెళ్లిన నేటి వరకు నిర్లక్ష్యాన్ని కనబరుస్తూనే వచ్చారని అన్నారు. పాడేరు పట్టణం అభివృద్ధికి చిరు వ్యాపారులు అడ్డంకి కాదని, వ్యతిరేఖులు అసలు కారని ముందుగా పాలకులు తెలుసుకోవాలని అన్నారు.ఈరోజు పాడేరు పట్టణంలో చిరు వ్యాపారులు చెల్లిస్తున్న పన్నుల పట్టణ అభివృద్ధిలో భాగమే అని అన్నారు. పాడేరు పట్టణంకి నిధులు చిరు వ్యాపారస్తులు చెల్లించినవే సగభాగం ఉన్నాయని అన్నారు. పాడేరు అభివృద్ధి అయితే చిరువ్యాపారులకే మరింత లాభం చేకూరుతుందని అన్నారు. కానీ మొన్నటి రోజున చేసిన విధ్వసం చాలా బాదాకారమని అన్నారు. ఈ రోజున చిరు వ్యాపారులు, వీధి విక్రయదారులుకి తీవ్రమైన నష్టం వాటిల్లిందని అన్నారు. వీరికి ప్రత్యామ్నాయం చూపకుండా బతుకులు రోడ్డుపాలు చేయటం,చిరు వ్యాపారులను చిన్నాభిన్నం చేసి ఎటు పోవలో, ఏంచేయాలో తెలియని స్థితికి తీసుకురావడం దుర్మార్గ చర్యగా భావిస్తున్నాం అని అన్నారు. అలాగే వెంటనే చిరు వ్యాపారులకు, వీధి విక్రయదారులకు మార్కెట్ త్వరగా ఏర్పాటు చేసి వీరికి వ్యాపార, బతుకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు హనుమంతు యువజన సమాఖ్య నాయకులు శివ శంకర్ వీధివిక్రయదారుల కార్మిక ప్రదేశం నాయకులు వరలక్ష్మి, వసంత, మచ్చమ్మ, రంభ, లక్ష్మీ పాల్గొన్నారు.

## నక్కపల్లిలో ఎన్టీఆర్ శతజయంతోత్సవాలు



నక్కపల్లి, మే 28, ప్రభాతవార్త

మండల కేంద్రం నక్కపల్లిలో ఎన్టీఆర్ శత జయంతోత్సవాలు ఉత్సవాల్లో భాగంగా 100వ జయంతి పురస్కరించుకొని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఇదిలా ఉండగా మండలంలోని ఉద్దండపురం, వేంపాడు, డిఎల్ పురం, దేవవరం, రాజయ్యపేట, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో జయంతోత్సవాలను నిర్వహించి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ యుగ పురుషుడని తెలుగుజాతి గర్వించదగిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంతో నినాదాలు చేశారు. ముందుగా నక్కపల్లిలో పట్టణ అధ్యక్షుడు అడ్డూరి లోవ రాజు ఆధ్వర్యంలో ఆదివారం జయంతోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె.వి.సత్యనారాయణ ,మీసాల ఉమామహేశ్వరరావు (బాబులు), అడ్డూరు భూషణం, సీనియర్ కార్యకర్త అల్లాడి రాము, కోసూరు శీను, అడ్డూరి రామస్వామి, పచ్చిపులు నాగేశ్వరరావు, అడ్డూరు చిన్న, మునుకోటి అప్పన్న, మొండి నానాజీ, కొత్త శీను, సదురు స్వామి, కొల్లాటి శ్రీను, ఉద్దండ పురం రమణ, పొడగట్ల దివాణం, కే.సూర్య గణేష్, అల్లు చంటి లతోపాటు పలు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## టీటీడీ సన్నిధిలో నక్కపల్లికి చెందిన సేవాదరులు



నక్కపల్లి, మే 28, ప్రభాతవార్త

తిరుమల తిరుపతి దేవస్థానం స్వామివారి సన్నిధిలో నక్కపల్లికి చెందిన అల్లాడ కుటుంబీకులు సేవాదారులుగా పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఆదివారం శ్రీనివాస కళ్యాణం మండపం వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అల్లాడ కొండబాబు సారధ్యంలో వీరలక్ష్మి, రంగ బాబు, లక్ష్మి, మంగ, రత్నం, అప్పారావు, మనీ, లక్ష్మి, మహేష్‌లు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు



నక్కపల్లి, మే 28, ప్రభాతవార్త

రాజమహేంద్రవరంలో జరుగుతున్న తెలుగుదే శం పార్టీ మహానాడుకు సభకు టిడిపి మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో మండల నలుమూలల నుంచి పార్టీ కార్య కర్తలు నాయకులు ఆదివారం తరలి వెళ్లారు. ఈ మేరకు నక్కపల్లి పట్టణం నుంచి అల్లాడ తాతారావు, సన్యాసిరావు, కొప్పిశెట్టి వీరబాబు, పెద్దిరెడ్డి రమేష్, డాక్టర్ గణేష్, సఖి రెడ్డి వెంకటరమణలతోపాటు పలువురు వాహనాల్లో తరలివెళ్లారు.

## అంగన్వాడీ వర్కర్లకు గ్రాడ్యుటీ చెల్లించాలి

### ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - సుబ్బారావమ్మ డిమాండ్



అరకులోయ, మే 28, ప్రభాతవార్త

అంగన్వాడీ వర్కర్లకు గ్రాడ్యుటి చెల్లించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం అరకులోయలో శారదానికేతన్ స్కూల్లో అంగన్వాడీ హెల్పర్ల రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 2022 ఏప్రిల్ 25న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అంగన్వాడీ వర్కర్లకు గ్రాడ్యుటీ చెల్లించాలని, గ్రాడ్యుటి చట్టం 1972 ప్రకారం అమలు చేయాలని, అంగన్వాడీ వర్కర్ల మెరుగైన సేవలు అందించేందుకు గౌరవ వేతనాన్ని వేతనంగా పరిగణించాలన్నారు. అలాగే సుప్రీంకోర్టు భారత ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించి సంవత్సరం గడుస్తున్నా ప్రభుత్వాలు, ఉన్నత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె అన్నారు. సంవత్సరాల తరబడి సేవలందిస్తున్న అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ రిటైర్ అయిన తర్వాత ఎటువంటి ప్రయోజనం ఉండటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బతుకు భారంగా ఉంటుందని అందుకు తక్షణం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాడ్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షులు బేబీ రాణి మాట్లాడుతూ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అంగన్వాడి వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలకు బడ్జెట్లో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. భవిష్యత్తులో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ వారి ఎదుర్కొంటున్న సమస్యలపై పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమ, శ్రీదేవి, దుర్గారాణి, జిల్లా నాయకులు దురియ నాగమ్మ, పి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి చేరిన వైసిపి నాయకులు



ఎస్.రాయవరం, మే 28, ప్రభాతవార్త

మండలంలోని పేటసూదిపురం వైకాపా నాయకుడు,గ్రామ సర్పంచ్ కరణం శివ టిడిపి తీర్థం పుచ్చుకున్నాడు. ఆదివారం ఉదయం రాజమండ్రిలో జరుగుతున్న టిడిపి మహానాడు రెండవరోజున టిడిపి పార్టీ అధ్యక్షుడు అచ్చెంనాయుడు తెదేపా కండువా కప్పి వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈయనతో పాటు ఐదుగురు వార్డు మెంబర్లు, పాల కేంద్రం అధ్యక్షులు బొడ్డు సత్యన్నారాయణ, స్కూల్ చైర్మన్ అవురుగట్టి భూషతో పాటుగా మొత్తం18 మంది, వైయస్సార్ పార్టీ విధి విధానాలు నచ్చకపోవడంతో టిడిపి తీర్థం పుచ్చుకున్నట్టుగా తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు అచ్చెంనాయుడు చేతుల మీదుగా పార్టీలోకి చేరిన అనంతరం కరణం శివ మాట్లాడుతూ ఇప్పటివరకు సైకో పాలనలో పనిచేసి విసిగి వేసారామని, ఇకనుండి సైకో పోవాలి, సైకిల్ రావాలి అనే నినాదంతో పార్టీ బలోపేతం చేయడానికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వజ్రపు శంకర్రావు, వానిశెట్టి రాజు బొడ్డు మల్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిఆర్ స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



వి.ఆర్.పురం, మే 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును స్ఫూర్తిగా తీసుకొని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తేవటమే లక్షంగా పనిచేయాలని, ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్‌రావు కార్యాకర్తలకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఎన్టి రామారావు శత జయంతిని పురస్కరించుకొని, రేఖపల్లిలోని ఎన్టి ఆర్ విగ్రహానికి శ్రీనివాస్ రావు పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడారు. ఎన్టిఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9. నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొనివచ్చి, డిల్లి పీఠాన్నే కుదిపారన్నారు. అధికారంలోకి రాగానే అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, మండల నాయకులు పాయం రామారావు, ముత్యాల రమేష్, గొంది చంద్రయ్య, మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం.... ఐదుగురికి తీవ్ర గాయాలు....



నక్కపల్లి, మే 28, ప్రభాతవార్త

నక్కపల్లి ఉపమాక జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎన్ నర్సాపురంకి చెందిన ఎం.అప్పారావు, ఎం.గంగా ధర్‌లు కలిసి ఉప్మాక జంక్షన్ మీదుగా వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఆ రోడ్డు దాటే సమయంలో తుని నుంచి అడ్డరోడ్ వైపు వస్తున్న లారీ అదుపుతప్పి ఢీకొట్టడంతో ఒకసారిగా ట్రాక్టర్ వెనుక భాగం బోల్తా పడింది. ఆ సమయంలో రహదారిపై ఉన్న బైకుపై పడింది సంఘటన గ్రహించిన బైక్ ప్రయాణికులు వేణు, మురళి అప్రమత్తం కావడంతో స్వల్పకాయలతో బయటపడ్డారు. జంక్షన్ మధ్యలో ఈ సంఘటన జరగడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఎస్ఐ శిరీష హైవే పెట్రోలింగ్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని గాయపడినవారిని ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌ను దగ్గరుండి హైవే పెట్టడానికి సిబ్బంది నివారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యండపల్లివలసలో ఘనంగా శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి మహోత్సవాలు

### అరకులోయ పురవీధుల్లో అమ్మవారి ఘటాల ఊరేగింపు

అరకులోయ, మే 28, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలోకి వచ్చే యండపల్లివలస గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి నవరాత్రి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా ఆదివారం అరకులోయ పుర వీధుల్లో అమ్మవారి ఘటాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో జరిగింది. అమ్మవారి పండగ మహోత్సవాలను విజయవం తంగా నిర్వహించేందుకు ఆలయ, ఉత్సవ కమిటీ విస్తృత ఏర్పాట్లు చేశాయి. అమ్మవారి నవరాత్రి జాతర మహోత్సవంలో భాగంగా నేడు తొలెల్ల సంబరం, అమ్మవారి ఘటాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో జరుగుతుందని, అలాగే చివరి రోజు 30వ తేదీ మంగళవారం సతకం పట్టు వద్ద అమ్మవారి దర్శనం, సాయంత్రం మూడు గంటల నుండి సతకం పట్టు వద్ద నుండి మేళ తాళాలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అమ్మవారి ఊరేగింపు ఉత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందని ఆలయ ఉత్సవ కమిటీ నాయకులు ప్రతినిధులు తెలిపారు. కాగా అమ్మవారి పండుగ మహోత్సవాల సందర్భంగా మూడు రోజులపాటు ప్రత్యేకంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి నవరాత్రి జాతర మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని వారు కోరారు.

## సంక్షేమ పథకాల ప్రధాత ఎన్టీఆర్

### శతజయంతి వేడుకల్లో 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ



భీమునిపట్నం, మే 28, ప్రభాతవార్త

పేదప్రజల ఆశాజ్యోతి, సంక్షేమ పథకాల ప్రధాత విశ్వ విఖ్యాత నందమూరి తారక రామారావు అని భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు సందర్భంగా 3వ వార్డు జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్, తెలుగు యువత అధ్యక్షులు కనకల అప్పల నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి కార్పొరేటర్ గంటా అప్పలకొండ ముఖ్య అతిధిగా విచ్చేశారు. చిన్న బజార్ జంక్షన్లో ఉన్న అన్నగారి నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, కేక్ కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంపిణీ చేయడమైనది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ వందేళ్లు ఎన్టీఆర్ జీవితం ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానాన్ని ఏర్పాటు చేసుకుందని ఆమే అన్నారు. సినీ కథా నాయకుడిగా, రాజకీయ ప్రముఖుడిగా ప్రజలతో మమేకమై యుగపురుషుడిగా నిలిచిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన క్షణం నుండి అనుక్షణం పేదల లబ్ధికోసం, వారి సంక్షేమ పథకాల అమలుకోసం తపించేవారని అన్నారు. అలాంటి మహానటుడు మనం జీవించే ఈ నేలపై పుట్టడం మన అదృష్టమని కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, గుడ్డ నినాదంతో పార్టీని స్థాపించి అధికారం లోకి వచ్చిన తరువాత అనుకున్న విధంగా వాటిని అమలు చేయడంలో అన్నగారు సఫలమయ్యారని అన్నారు. గ్రామాల్లో రాజకీయ చైతన్యానికి నాంది పలికారని చెప్పారు. రాజకీయం కొంతమంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకృతం అయి ఉన్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ స్థాపనతో సామాన్యులకు కూడా రాజకీయాలవైపు చూసి చట్టసభల్లో అడుగుపెట్టే ఘనత ఎన్టీఆర్ సొంతమని అన్నారు. మాజీ కౌన్సిలర్ చురకల రమణ మాట్లాడుతూ తెలుగు వారి గుండెచప్పుడుని ఢిల్లీ నడిబొడ్డున నినదించి తెలుగువారి సత్తా చూపించిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. మహిళలకు సుస్థిరమైన స్థానాన్ని కల్పించిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. సీనియర్ నాయకుడు గండిబోయిన పోలిరాజు మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవితం ఆదర్శాలకు నిలయమని అన్నారు. ఎన్నో సంస్కరణలతో పార్టీని నడిపి దేశ రాజకీయాలను తెలుగు వారివైపు తిప్పుకొనేలా చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, కనకల అప్పల నాయుడు, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, అర్ధపాకల గురునాథ్, నొల్లి రమణ, నెక్కెళ్ళ వెంకటరావు, కంచెర్ల కామేష్, వియ్యపు పోతురాజు, సత్తరవు శివ, దౌలపల్లి హరీష్, మట్టా దాసు, పిల్లా తాతారావు, వాడమొదలు రాంబాబు, శ్రీనివాసరావు, మట్టా కొండ, మూగి రాజు, మహేష్, తాతారావు, వాడమొదలు తవుడయ్య అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## మహానాడు వేదికగా పైలాను సత్కరించిన చంద్రబాబు

### పైలా కోటి విరాళం అందించినట్టు ప్రకటన -దాతలతో చంద్రబాబు ప్రత్యేకంగా విందు సమావేశం



మాడుగుల, మే 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సంక్షేమ నిధికి కోటి రూపాయలను విరాళంగా అందించిన మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావును మహానాడు వేదికగా తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబు సత్కరించారు. మహానాడులో చంద్రబాబు తెలుగుదేశం పార్టీ, కార్యకర్తల సంక్షేమం కోసం విరాళాలు అందించిన వారి పేర్లు చదువుతూ పైలా ప్రసాదరావు కోటి రూపాయల విరాళం అందించడం అభినందనీయమని, పార్టీకి అండగా నిలిచిన వీరి సేవలు స్ఫూర్తిదాయకమని ప్రసం శల జల్లు కురిపించారు. గట్టిగా చప్పట్లు కొట్టి అభినందనలు తెలియజేయాలని కార్యకర్తలను కోరి.. హర్షధ్వానాల మధ్య చంద్రబాబు అభినందనలు తెలియజేశారు. విరాళాలు అందించిన దాతలతో చంద్రబాబు ప్రత్యేకంగా విందు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చంద్రబాబు పైలాను శాలువతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. పార్టీకి అండగా నిలిచేవారికి తప్పనిసరిగా సము చిత ప్రాధాన్యత లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పైలా ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబు, నారా లోకేష్ అడుగుజాడల్లో పయనిస్తూ.. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించ డానికి నావంతుగా కృషి చేస్తానని, నా చేయూతగా తెలుగు దేశం పార్టీ సంక్షేమ నిధికి 1 కోటి రూపాయలు విరాళం ఇచ్చే అదృష్టం కలిగినందుకు సంతోషిస్తున్నానని చెప్పారు.

## ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహిస్తే చర్యలు : తహశీల్దార్



**శృంగవరపుకోట, మే 28 ప్రభాతవార్త :** బ్రిడ్జిలు, బోరుబావులు వద్ద ఇసుక అక్రమ తవ్వకాలను నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో మండలంలోని మామిడి పల్లి, గోపాలపల్లి గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది ఇచ్చిన సమాచారం మేరకు బ్రిడ్జిలు, బోరుబావులు వద్ద అక్రమంగా ఇసుక తవ్వకాలు నిర్వహించి రవాణా చేస్తుండగా ఎస్.ఐ తారకేశ్వరరావుతో కలిసి 12 నాటుబళ్లను పట్టుకున్నామని తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. బ్రిడ్జీలు, బోరుబావులు వద్ద ఇసుక అక్రమ తవ్వకాలు నిషేద మని ఆయన తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. పట్టుకున్న 12 నాటు బళ్లను ఎస్.కోట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి మహిళ వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

### – నగర పంచాయితీ చైర్‌పర్సన్ సరోజిని



**నెల్లిమర్ల, మే 28 ప్రభాతవార్త :** ప్రతి మహిళ వ్యక్తిగత పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని సూచించారు. ప్రపంచ నెలసరి పరిశుభ్రత అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లిమర్ల నగర పంచాయితీలో ఆదివారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ర్యాలీ అనంతరం స్థానిక కార్యాలయం వద్ద నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. మహిళలకు ప్రతి నెలా వచ్చే రుతుక్రమ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోతే దీర్ఘకాలిక, ప్రాణాంతక వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆమె అన్నారు. ఈ విషయంపై ప్రధానంగా కిషోర బాలికల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో వైద్య సిబ్బంది బాలికలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు,మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు,శానిటరీ ఇనస్పెక్టర్ బి.శ్రీనివాసరావు, సిఓ పోలినాయుడు,వైద్య సిబ్బంది, ఆర్‌పిలు పాల్గొన్నారు.

## అంగన్వావాడీ పోస్టు తమ పార్టీ వారికేనా!



**బొబ్బిలి, మే28 (ప్రభాత వార్త) :** వైఎస్‌ఆర్ పార్టీ మాకు అన్ని పార్టీలు అన్నివర్గాలు సమానం చెప్పడం మాటల వరకేనా అని జనసేపార్టీ రాష్ట్రకార్యదర్శి పాలూరు బాబురావు అన్నారు. ఆదివారం స్థానిక పార్టీకార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల తెర్లాం మండం నందిగామ గ్రామంలో ఇంటింటి వైఎస్‌ఆర్ కార్యాక్రమంలో వచ్చిన ఎమ్మెల్యేను జనసేనకు చెందిన కొంతమంది నాయకులు అంగన్‌వాడీ పోష్టు మాకు ఇవ్వాలి అన్ని అర్హతలు ఉన్నవారమని అన్నారు.మే మాపార్టీ కార్య కర్తలకు ఇవ్వాలి అని చెప్పారు. అంతే కాకుండా ఊరులేని వ్యక్తి అంగన్‌వాడీ పోష్టు ఇచ్చారని అన్నారు. కుల మతాలకు, అతీతంగా ,పార్టీలకు అతీతంగా అర్హలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలు పార్టీకార్యకర్తలకేఇవ్వడం ఏమిటని ఆరోపించారు.ఎమ్మెల్యే అంటే ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూన్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెర్లాం మండలం ఇన్‌చార్జి మరడాన రవి,రామ కృష్ణ, రాజు స్వామినాయుడు, రాజేస్ తదిరులు పాల్గొన్నారు.

## అగ్నిబాదితులకు ఆర్ధికసాయం



**మెరకముడిదాం, మే 28 ప్రభాతవార్త :** మండలంలోని చినపుతికవలస గ్రామంలో ఇటీవల పూరిళ్ల కాలి పోయిన వారికి ధీర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ బొత్స సందీప్‌కుమార్ వారికి ఆర్ధిక సాయంతో నిత్యావసర సరుకులను మండల పెద్దలు పెదబాబు, కోట్ల వెంకట్రావు చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బూర్లె నరేష్‌కుమార్, గరుగుబిల్లి ఎంపిటిసి, పుతికవలస సచివాలయ కన్వీనర్ చినప్పలనాయుడు, పుతికవలస వైస్ ప్రెసిడెంట్ దండాసి, రాచపేట, యాడిక సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా

## సమర యోధుడు దామోదర వినాయక వీర సావర్కర్ జయంతి



**విజయనగరం టౌన్, మే 28 ప్రభాతవార్త :** తమన్నా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలోని పట్టణ నిరాశ్రయుల వసతి గృహం నందు స్వాతంత్ర్య సమర యోధుడు దామోదర వినాయక వీర సావర్కర్ 140వ జయంతి నిర్వహించడమైంది. హిందుత్వ సమాజం కోసం, భరతమాత విశ్రుంఖలాలకు అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడు, రచయితగా ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను తన రచనలతో రేకెత్తించిన విప్లవ రచయత అని కొనియాడారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డేపల్లి రామకృష్ణారావు కొనియాడారు. కార్యక్రమంలో వసతి గృహం నిర్వాహకులు శ్రీ రాజేష్, ఉపాధ్యాయులు కృష్ణ నిర్వాసితులు పాల్గొన్నారు. ముందుగా చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు.

## అసంపూర్తిగా నిలిచిపోయిన కేసలి లిఫ్ట్ ఇరిగేషన్

### – లక్షల వ్యయము లక్ష్యానికి దూరం – ఎండమావులుగా మారిన రైతులు ఆశలు



**పాచిపెంట, మే 28 ప్రభాతవార్త :** మండలంలో పెద్దగెడ్డ రిజర్వాయర్ ఆనుకొని ఉన్న కేసలి గ్రామం వద్ద మంజూరైన లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు మధ్యలో నిలిచిపోవడంతో కేసలి, కోటికి పెంట రైతులు ఆశలు అడియాశలుగా మారాయి. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం పనులు సుమారు 7 సంవత్సరాలక్రితం కేసలి ఆనుకొని ఉన్న వేగావతి నదిలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించి పైపులైన్లను వేసి అదేవిధంగా విద్యుత్ లైన్లు ఏర్పాటు మధ్యస్థంలో నిలిపి వేయడంతో దిష్టిబొమ్మల దర్శనమిస్తోందని పలువురు రైతులు వాపోయారు. సంవత్సరాలు తరబడి లిఫ్టు ఇరిగేషన్ పథకం ద్వారా, సాగునీరు అందిస్తోందని రైతులు ఎదురుచూసినప్పటికీ రైతులకు నిరాశ మిగిల్చిందని కేసలి, కోటికిపెంట రైతులు వాపోయారు. ఈ లిఫ్ట్ టిఎస్‌ను పథకం నిర్మాణం వల్ల లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నిర్మాణం పనులు పూర్తయినట్లయితే సుమారుగా 200 ఎకరాలకు సాగుకు దోహదపడుతుందని రైతులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి కేసలి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నిర్మాణం పనులు పూర్తిచేసి రైతులు ఆదుకోవాల రైతు కోరుతున్నారు.

## గంగాడ దళితవాడలో దాహం కేకలు



**బలిజిపేట, మే 28 ప్రభాతవార్త :** మండలంలోని గంగాడ గ్రామంలో దళితవాడ ప్రజలు నేటికీ నెల రోజుల నుండి త్రాగడానికి మంచినీరు లేక నానా అవస్థలు పడుతున్నారు.మండు వేసవిలో తాగడానికి మంచినీరు లేక పొలాల్లో గల బావులను కూడా ఆశ్రయించాల్సి వస్తోందని వాపోయారు.మంచినీటి కొరత సమస్యను తీర్చవలసిందని గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు ఎంత మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయిందని సంబంధిత అధికారులు మంచినీటి సమస్యను తీర్చవలసిందిగా సిపిఎం నాయకులు యామ్మల మన్మధరావు ఆధ్వర్యంలో దళితవాడ ప్రజలు ఆదివారం ఆందోళన చేశారు.

## కోలగట్ల పుట్టినరోజు సందర్భంగా అన్నదానం



**విజయనగరం టౌన్, మే 28 ప్రభాతవార్త :** డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పుట్టినరోజు సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం వద్ద పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 మందికి అన్నదానం చేసినట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వేత్సా సత్యన్నారాయణ మూర్తి తెలిపారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు కందుల సంతోష్ మాట్లాడుతూ స్వామి పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుంటారని, వారి పుట్టినరోజున మేము కూడా సమాజసేవ చేయాలనే సంకల్పంతో మజ్జిగ పంపిణీ,అన్నదానం, బియ్యం పంపిణీ మొదలగునవి చేస్తున్నట్లు చెప్పారు.ముఖ్య అతిధి బలభద్రుని నానాజీ మాట్లాడుతూ 27 వ తేదీన రక్తదాన శిబిరం నిర్వహించామని, ఈరోజు అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రోజెక్టు ఛైర్మన్ గుంపిన నారాయణరావు, కట్టమూరి రత్నారావు,ఉపేంద్ర,వజ్రపు కృష్ణారావు, జనార్ధనరావు, మామిడిపాక జగన్మోహన్ రావు,నాగరాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


## మహిళలకు పరిశుభ్రతే వారి ఆరోగ్యానికి రక్షణ



**సాలూరు, మే 28 ప్రభాతవార్త :** సాలూరు పట్టణ పురపాలక సంఘం పరిధిలో మెప్మా సిఎంఎం పుష్ప ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా గాడివీధి రామమందిరం వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంపై ప్రతి నెల మహిళా గృహంలో ఎదుర్కొనే రుతు స్రావ పరిస్థితులపై తీసుకోవాల్సిన జాగ్రతలు, సూచనలు చేశారు. అంతేకాకుండా ప్రస్తుతం ఉన్న హైజీన్ పాడ్స్‌ను చక్కగా వినియోగించాలని, క్లాత్ వాడకం లేకుండా చూడాలని, పీరియడ్స్ సమయంలో ప్రతి మహిళలకు పరిశుభ్రత చాలా అవసరరం సరైన విధానంలో చేయకపోతే చర్మవ్యాధులు వచ్చే ఆస్కారం ఉందన్నారు. ఏదైనా విపరీత కడుపు నొప్పి సమస్య ఉన్నప్పుడు ఖచ్చితంగా డాక్టర్‌ని సంప్రదించాలని అవగాహన కల్పించారు. వైసిపి పట్టణ మహిళ అధ్యక్షురాలు రాంబాయి, కౌన్సిలర్ కొండమ్మ, సరోజనమ్మ, హిమ, గిరి, శ్రీదేవి, గణపతి, ఆర్పీలు, సిఒలు తదితరులు పాల్గొన్నారు.

### జింధాల్ రైతుల సమస్యలను

## మంత్రి దృష్టికి తీసుకువెలతాను : ఎమ్మెల్సీ రఘురాజు



**శృంగవరపుకోట, మే 28 ప్రభాతవార్త :** మండలంలోని బొడ్డవర ప్రాంతంలో జింధాల్ పరిశ్రమ ఏర్పాటు విషయమై భూములు కోల్పోయిన రైతుల సమస్యలను మంత్రి బొత్స సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారిస్తానని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. ఆదివారం బొడ్డవర ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులు బొడ్డవరలోని ఎమ్మెల్సీ రఘురాజు నివాసంలో ఆయనను కలుసుకుని సమస్యలు విన్నవించారు.కంపెనీలో షేర్లు,60సంవత్సరాలు దాటిన వారికి జీతం ఇవ్వలేని ఎడల పరిహారం,ఎంఎస్ఎంఈ పార్కులో తమ పిల్లలకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని కోరుతూ తదితర సమస్యలను రైతులు ఎమ్మెల్సీ రఘురాజు దృష్టికి తీసుకువెళ్ళారు. అలాగే జింధాల్ కంపెనీ నుంచి గత ఆరునెలలుగా జీతాలు రాకపోవడంతో కంపెనీ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపి జీతాలను మంజూరు చేసినందుకు ఈసందర్భంగా రైతులు ఎమ్మెల్సీ రఘురాజు దంపతులకు సాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు బుద్దరాజు మురళీ మోహన్ రాజు,పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఋతుక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



**విజయనగరం టౌన్, మే 28 ప్రభాతవార్త :** మహిళలు, అమ్మాయిలు నెలసరి ఋతుక్రమాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని లంకపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పల్లవి అన్నారు. ఆదివారం ఋతుక్రమ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, నాప్కిన్స్ వాడకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలకు నగరంలో ఉన్న నాలుగు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. లంకాపట్నం, రాజీవ్ నగర్ కాలనీ,పూల్ బాగ్ కాలనీ, బీసీ కాలనీలలో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో ఈ మేరకు డ్వాక్రా మహిళలకు, అమ్మాయిలకు ఋతుక్రమాలపై చైతన్య పరిచారు. లంకపట్నం ఆరోగ్య కేంద్రం పరిధిలో మహిళలతో ర్యాలీని, రాజీవ్ నగర్ కాలనీ ఆరోగ్య కేంద్రం పరిధిలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పల్లవి మాట్లాడుతూ ప్రకృతి సిద్ధమైన ఋతుక్రమాల పట్ల బిడియాన్ని, అపోహలను విడనాడాలని అన్నారు. ముఖ్యంగా న్యాప్కిన్స్ కొనుగోలు చేసి తెచ్చే బాధ్యత పురుషులే స్వీకరించాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ విషయంలో పరస్పర భావాలను పంచుకోవడం మంచిదన్న విషయాన్ని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు, ఆరోగ్య కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## వణికిస్తున్న విష జ్వరాలు


**మెంటాడ, మే 28 ప్రభాతవార్త :** మండలంలో పలు గ్రామ పంచాయతీలో విష జ్వరాలు అల్లుకుంటున్నాయి. జ్వరాలకు విజయనగరం, గజపతినగరం, మెంటాడ పలు ప్రైవేట్ ఆసుపత్రిల్లో మండల వాసులు చికిత్స పొందుతున్నారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుతున్నారు. ఆంద్ర, జగన్నాధపురం పలు గ్రామాలలో మెడికల్ క్యాంపు ఆరోగ్య సూత్రాలు మంచి భోజనం, పరిసరాల శుభ్రత మొదలగు వంటివి గ్రామాలలో ప్రజలకు తెలియజేసినట్లయితే మంచి వాతావరణం ఏర్పడి ఆరోగ్యకరంగా ఉంటారని పలు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## మహానాడులో కురుపాం నియోజకవర్గ నాయకులు



**కురుపాం, మే 28 ప్రభాతవార్త :** రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి కురుపాం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గున్నారు. శనివారం, ఆదివారం జరిగిన మహానాడు కార్యక్రమంలో కురుపాం నియోజకవర్గం నుంచి నియోజవర్గ ఇన్‌ఛార్జితో ఇక జగదీశ్వరి ఆధ్వర్యంలో గుమ్మ లక్ష్మంపురం, జిఎంవలస,కురుపాం, కొమరాడ, గరుగుబిల్లి మండలాల నుండి అధిక సంఖ్యలో వెళ్లారు. ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు, లోకేష్‌లను కలిశారు.

## మండల కార్యవర్గ సమావేశం



**వంగర, మే 28 ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ వంగర మండల శాఖ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం శివ్వం గ్రామంలో నిర్వహించడం జరిగింది. సమావేశానికి విజయనగరం జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉత్తరావిల్లీ మోహనరావు, విజయనగరం జిల్లా కిసాన్ మోర్చ్ జిల్లా అధ్యక్షులు పాలవలస సింహాచలం, జిల్లా ఉపాధ్యక్షులు ఉదయాన చిన్నంనాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన్‌రావు మాట్లాడుతూ పోలింగ్ బూత్ స్థాయి నుండి పార్టీనీ పటిష్టపరచి రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలను కోరారు. అలాగే మోడీ ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉదయాన తవిటి నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
సోమవారం, 29 మే 2023


## రామవరం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### – ముగ్గురు మృతి ఒకరు పరిస్థితి విషమం



**గంట్యాడ, మే 28 ప్రభాతవార్త :** మండలంలోని కరకవలస పప్పుల మిల్లు వద్ద ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లోకవరపు గ్రీష్మ (10), దుర్గాసి నాగరాజు (45), లోకవరపు సత్యారావు (40) మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గంట్యాడ ఎస్.ఐ కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాల ప్రకారం విజయనగరం నుంచి గంట్యాడ వైపు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు పరస్పరం ఢీ కొనడటంతో గ్రీష్మ, దుర్గాసి నాగరాజు అక్కడికక్కడే మృతి చెందగా స్థానికులు అందించిన సమాచారం మేరకు 108 వాహనంలో లోకవరపు సత్యారావు, సూరమ్మలను చికిత్స నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ లోకవరపు సత్యరావు మృతి చెందాడు. కేసు నమోదు చేసి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో స్వగ్రామమైన వసాది గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.

## మన్యంలో పర్యాటకులు సందడి





**సీతంపేట, మే28, ప్రభాత వార్త :** సీతంపేట మన్యంలో ప్రాంతంలోని పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల సందడి నెలకొంది.వీకెండు ఆదివారం కావడంతో మన్యంలోని సున్నపుగెడ్డ,మెట్టుగూడ జలపాతాలతో పాటు స్థానిక ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌లో పర్యాటకులు ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.వేసవితాపం అధికంగా ఉండడంతో మహిళలు,చిన్నారులు జలపాతాల్లో జలకాలాడారు.ఎన్‌టిఆర్ అడ్వంచర్ పార్క్‌లో బోటింగ్,డ్రిజడి దియేటర్,క్లంబింగ్ వాల్,హ్యాంగింగ్ బ్రిడ్జ్ వంటి సాహసోపేతమైన క్రీడల్లో పాల్గొని ఆనందంగా గడిపారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**గరివిడి, మే 28 ప్రభాతవార్త :** శ్రీరాంనగర్ ఎస్‌డిఎస్ స్వయం ప్రతిపత్తి కళాశాల 1990–93 పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం కళాశాలలో ఘనంగా జరిగింది. విద్యార్థుల కలయికతో ప్రేమానుభూతులకు విద్యార్థులు లోనయ్యారు. అప్పటి విద్యాభ్యాస స్మృతులను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని కొత్త అనుభూతికి లోనయ్యారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. కాగా కళాశాల గత వైభవం సంతరించుకునేందుకు తమవంతు సహకారం అందిస్తామన్నారు. గురువులు డిఎస్ఎన్ కుప్పిలి చంద్రమౌళిపట్నాయక్, గొట్టి ముక్కల అప్పలనరిసంహరాజు, తదితరులకు సత్కరించి గురుభక్తిని చాటుకున్నారు. తొలుత కళాశాల వ్యవస్థాపకులు శ్రీమాన్ దుర్గాప్రసాద్ షరాఫ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎస్.ఆర్.జె.ఎస్.డి.ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాస్కరరావు, డాక్టర్ జి.ప్రసన్నలక్ష్మి పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్న రిషివర్ధన్



**మక్కువ, మే 26 ప్రభాతవార్త :** మార్కొండపుట్టి పంచాయతీ పెదగాసీలలో బోరుబావి తీయించి అందులో మోటారు కూడా అమర్చడం జరిగింది. బోరు నుంచి నీళ్ల బటయకు రావడం చూసిన గ్రామస్తులు ఆనందానికి గురయ్యారు. నీళ్ల సమస్య తీరుతుందన్న ఆనందనం అందరి ముఖాలలో కనబడింది. వెంటనే పైప్‌లైన్ పని కూడా పూర్తి చేస్తామని ఆయన గ్రామస్తులతో అన్నారు. దేవుని దయవల్ల గ్రామస్తులకు మంచినీటి సదుపాయం కల్పించుకునే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని రిషివర్ధన్ అన్నారు.

## మహానాడులో రాజాం నియోజకవర్గ నాయకులు



**వంగర, మే 28 ప్రభాతవార్త :** రాజమండ్రి మహానాడు కార్యక్రమంలో రాజాం నియోజకవర్గానికి చెందిన మాజీ ఉమ్మడి స్పీకర్, తెలుగు దేశం జాతీయ పార్టీ ఉపాధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి, మాజీ మంత్రి కోండ్రు మురళీ మోహన్, అధికార ప్రతినిధి కావాలి గ్రీస్మా, రాజం నియోజకవర్గ నాయకులు మాజీ ఎ.ఎంసి మాజీ చైర్మన్ పైల వెంకటరమణ, మాజీ జడ్పీటీసీ బొత్స వాసుదేవరావునాయుడు, బి.త్రినాథులు, గంట పద్మ, ఎస్.కేశవనాయుడు, ఎస్సీ నాయకుడు మజ్జి గణపతి, మాజీ ఎంపిపి ప్రతినిధి ఎలకల రమేష్, రాజాం నియోజకవర్గంలో గల వంగర రేగడి, రాజాం, సంతకవిటి మండలాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. రాజాం నియోజకవర్గం నుంచి రాజమహేంద్రవరం మహానాడుకు తరలి వెళ్ళి నాయకులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించారు.

## మహానాడులో కరణం శివరామకృష్ణ వర్గం



**గజపతినగరం, మే 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ రాజమహేంద్రవరంలో నిర్వహించిన మహానాడులో రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి నియోజకవర్గ టీడీపీ నేత కరణం శివరామకృష్ణ వర్గం ఉత్సాహంగా పాల్గొంది. తన వర్గాన్ని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల నుంచి భారీ సంఖ్యలో తీసుకెళ్ళిన శివరామకృష్ణ, మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు అశోక్‌గజపతిరాజుతో పాటు పలువురు ముఖ్య టీడీపీ నాయకులను కలుసుకున్నారు. నియోజకవర్గ పరిస్థితులను అక్కడ నాయకులకు వివరించినట్లు శివరామకృష్ణ తెలిపారు.

## వాల్ పోస్టర్ విడుదల చేసిన గిరిజన సంఘం




పాచిపెంట, మే 28 ప్రభాతవార్త : పాచిపెంట మండలం కర్రివలస పంచాయతీ మూలవలస గ్రామంలో గిరిజన సంఘం నాయకులు కొర్ర జోగులు, కొర్ర హరి, చౌడిపల్లి బేస్ ఆధ్వర్యంలో గిరిజన సంఘం ఏడవ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల కార్యదర్శి మంచాల శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ నెల 16, 17 తేదీలు రెండు రోజులపాటు గిరిజన సంఘం మహాసభలు కురుపాంలో జరుగుతున్నాయని ఈ మహా సభలకు గిరిజనులంతా తరలిరావాలని కోరారు. ఇప్పటికే స్వతంత్రం వచ్చి 75 ఏళ్ల పూర్తయిన గిరిజనులకు రహదారులు మంచినీరు అంటే సమస్యలు పరిష్కారం కాలేదని నాన్ షెడ్యూల్ గ్రామాలను షెడ్యూల్ గ్రామాల్లో చేర్చలేదని వీటి మీద పోరాటం చేస్తే ప్రభుత్వాలు పట్టించుకోలేదని అన్నారు ఈ మహాసభల్లో బోయ,వాల్మీకిని ఎస్టిలో చేర్చే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రద్దుచేసి విధంగా మహాసభల్లో చర్చించడం జరుగుతుందని ఈసా చట్టం గిరిజన చట్టాలు ఉల్లంఘనపై మహాసభల్లో చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించుకోవడం జరుగుతుందని గిరిజనులంతా తరలిరావాలని మహాసభలు విజయవంతం చేయాలని కోరారు.

### మౌళిక సదుపాయల కల్పనలో

## మన్యం జిల్లా మంచి ర్యాంకు

పార్వతీపురం, మే 28 ప్రభాతవార్త :

పార్వతీపురం మన్యం జిల్లా మరో మైలు రాయిని చేరుకుంది. జాతీయ స్థాయి సంస్థ నీతిఅయోగ్ వివిధ రంగాలలో అభివృద్ధి సాధించుటకు ఆశావహ జిల్లాలను ఎంపిక చేయడం అందులో 2022 అక్టోబర్ నెలలో జిల్లాను చేర్చడం జరిగింది. అప్పటి నుంచి నీతి అయోగ్ పొందుపరిచిన శీర్షికలు (థీమ్) వైద్య ఆరోగ్యము, విద్య, వ్యవసాయం, నైపుణ్య, అభివృద్ధి ప్రాథమిక మౌళిక సదుపాయలు కల్పనా రంగంలో అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అనేక చర్యలు చేపట్టింది. జిల్లాలో ప్రాథమిక మౌళిక సదుపాయల కల్పనా రంగంలో భాగంగా మొబైల్ టవర్ల కల్పన, మారుమూల ఆవాసాలకు పిఎంజిఎస్‌వై కింద రహదారులు నిర్మాణం, గ్రామాల్లో ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తేవడం, గృహ నిర్మాణాలు వేగవంతం చేయడం తదితర పనులను చేపట్టడం జరుగుతోంది. అనతి కాలంలోనే నీతి అయోగ్ ప్రశంసలు అందుకుంది. ఆశావహ జిల్లాల్లో ప్రాథమిక మౌళిక సదుపాయాలు కల్పనా రంగంలో జాతీయ స్థాయిలో మంచి స్థానాన్ని సాధించి రూ.మూడు కోట్ల అదనపు నిధులు కేటాయింపు పొందింది. ఈ మేరకు నీతిఅయోగ్ అదనపు కార్యదర్శి వి.రాధ రాష్ట్ర ప్రభుత్వం ప్రదాన కార్యదర్శికి సమాచారం అందించారు. ఆశావహ జిల్లాల పనితీరును ఆయా రంగాల్లో నీతి అయోగ్ నిర్దేశించిన సూచికల ఆధారంగా ర్యాకులను నిర్ణయిస్తారు. 2022 డిసెంబర్ నాటికి ఉన్న ప్రగతిని ఆధారంగా చేసుకుని ర్యాంకులను నిర్ణయించారు. ఇందులో ప్రాథమిక మౌళిక సదుపాయాల రగంలో మంచి ర్యాంకును సాధించిందని అదనపు కార్యదర్శి తెలిపారు. ఆశావహ జిల్లాగా పార్వతీపురం మన్యం జిల్లాను చేర్చడం, నిర్దేశించిన అంశాల్లో ప్రగతి సాదించడం అందులో మంచి ర్యాంకు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ సంతోషం వ్యక్తం చేశారు. ఇందులో బాగస్వామ్యమైన ప్రతీ ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రతీ ఒక్కరు కష్టపడి పనిచేస్తున్నారని తద్వారా పార్వతీపురం మన్యం జిల్లాను వేలెత్తి చూపి పరిస్థితి లేకుండా చేస్తున్నారన్నారు. ఈ గౌరవం దక్కడంలో ఇంజనీరింగ్ సహాయకులు నుంచి ఎఇ తదితరుల పాత్ర మరువలేనిదన్నారు. అలాగే ఎమ్మెల్యే అలజంగిజోగరావు, జడ్పీటీసీ, ఎంపిటిసిల సహకారానిక అబినందనలు తెలిపారు. విద్యాశాఖ, పోలీస్‌శాఖ తదితర శాఖల తోడ్పాటు ఎంతగానో ఉపకరించిందన్నారు. ఒక్కమాటలో ఈ గౌవరం కార్మికలదన్నారు.

## స్వచ్ఛంద రక్తదానానికి యువత ముందుకు రావాలి



విజయనగరం టౌన్, మే 28 ప్రభాతవార్త : స్వచ్ఛంద రక్తదానంతో వ్యక్తుల ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు రావాలని రోటరీ పూర్వపు గవర్నర్ ఆర్కే జైన్ పిలుపుని ఇచ్చారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని పార్వతీదేవి అంచాలయ్య రోటరీ బ్లడ్ బ్యాంకులో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని ప్రారంభించిన రోటరీ పూర్వపు గవర్నర్ ఆర్కే జైన్ మాట్లాడుతూ సమాజంలో వ్యక్తుల ప్రాణాలను కాపాడే అవకాశం కేవలం రక్తదాతలకే దక్కుతుందన్నారు. శాసనసభ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల సేవలను స్ఫూర్తిగా తీసుకొని రోటరీ ఆధ్వర్యంలో ఈ రక్తదానం శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 50 యూనిట్లు రక్తాన్ని రోటరీ బ్లడ్ బ్యాంకుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షురాలు ఉమా బాలాజీ, కార్యదర్శి సూర్యలక్ష్మి, ప్రతినిధులు ప్రవీణ్ కుమార్ అంచాలియ, డాక్టర్ బి.రాధికరాణి, మండా రవి, డి.నారాయణ మూర్తి, ఆడిటర్ బాలాజీ పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



శృంగవరపుకోట, మే 28 ప్రభాతవార్త : టీడీపీపార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, కీర్తి శేషులు నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలను మాజీ ఎమ్మెల్యే కోళ్లలలితకుమారి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అప్పల బాలాజీ రాంప్రసాద్ సూచనల మేరకు ఎస్.కోటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎస్.కోట టీడీపీపార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ఎంపీపీ రమణాజీ, సీనియర్ నేత మల్లేశ్వరరావు, ఇందుకూరి శ్రీనురాజు, బీశెట్టి అరుణ, సుబ్బారావు, అప్పలరాజు, బంగారమ్మ, నాగమణి, శేఖర్ తదితరులు ముందుగా ఎస్.కోటలోని ఆటోస్టాండ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆశుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిపిఎల్ విజేత పెందుర్తి



గజపతినగరం, మే 28 ప్రభాతవార్త : గజపతినగరం ప్రీమియర్ లీగ్ (బిజిఎల్) పేరిట స్థానిక క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన టర్నోమెంట్‌లో విశాఖ జిల్లా పెందుర్తి జట్టు విజేతగా నిలిచింది. గత ఇరవైరోజులుగా జరుగుతున్న టీటెన్ క్రికెట్ పోటీల్లో ఫైనల్స్, అతిథ్య జట్టు గజపతినగరం, పెందుర్తి జట్లు చేరుకున్నాయి. ఆదివారం ఇరుజట్లు మధ్య జరిగిన ఫైనల్ పోరులో 77 పరుగులు తేడాతో అతిథ్య గజపతినగరం జట్టు ఘోర పరాజయం చవిచూసింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన పెందుర్తి జట్టు 12 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 109 పరుగులు చేసింది. 110 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన గజపతినగరం జట్టు 8.3 ఓవర్లలో 32 పరుగులు మాత్రమే చేసి అలౌట్ అయింది. దీంతో పెందుర్తి జట్టు విజయం సొంతం చేసుకుంది. విజేతగా నిలిచిన గజపతినగరం జట్టుకు 25 వేలు నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. అలాగే మూడో స్థానంలో నిలిచి గరివిడి జట్టుకు ఆరువేలు నగుదు అందజేశారు.

## పెద్దపెంకిలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



బలిజిపేట, మే 28 ప్రభాతవార్త : మండలంలోని ప్రగతి గ్రామంలో నట సార్వభౌముడు, దివంగత మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవం ఘనంగా జరిగింది. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద నేతాజీ గ్రంథాలయం వ్యవస్థాపకులు ఈర్ల సంజీవ నాయుడు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ అభి మానులు, తెలుదేశం పార్టీ కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండి తవిటిరాజు, గౌతు అప్పలనాయుడు, దాలినాయుడు, ప్రసాద్ తదితర కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాలల హక్కులపై అవగాహన



రామభద్రపురం, మే 28 ప్రభాతవార్త : మండలంలోని వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం శాఖాగ్రంథాలయంలో విద్యార్థినీ విద్యార్థులకు బాలల హక్కులపై రీసోర్స్ పర్సన్ జి.తిరుపతి రావు అవగాహన కల్పించారు. అనంతరం కాసేపు క్యారెమ్స్, వైకుంఠపాలి ఆడటం జరిగింది. వేసవి విజ్ఞాన శిబిరంలో 26 మది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడు ఆత్మహత్య



శృంగవరపుకోట, మే 28 ప్రభాతవార్త : మండలంలోని కొట్టాం గ్రామానికి చెందిన నున్నగొప్పల శ్రీహరి (27) యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు. శ్రీహరి తండ్రి ముత్యాల సీతం నాయుడు ఇచ్చిన పిర్యాదు మేరకు శనివారం రాత్రి శ్రీహరి తన స్వగృహంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని,ఆర్థిక ఇబ్బందులు వలన శ్రీహరి మృతి చెందాడని ఫిర్యాదులో పేర్కొన్నాడని ఎస్ఐ తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తారకేశ్వరరావు తెలిపారు.

## తల్లిదండ్రుల చేతుల్లోనే చిన్నారుల భవిష్యత్తు

### – మనస్తత్వ వేత్త ఇమంది బైరాగి మాస్టారు



నెల్లిమర్ల, మే 28 ప్రభాతవార్త : పిల్లల బంగారు భవిష్యత్తు తల్లి దండ్రుల చేతుల్లోనే ఉందని ప్రముఖ మనస్తత్వ వేత్త, రిటైర్డు ప్రిన్సిపాల్, రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు గ్రహీత ఇమంది బైరాగి అన్నారు.నెల్లిమర్లలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తెల్ల కాగితం లాంటి పసి హృదయాలను విజయం వైపు నడిపించే బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. ప్రతి విద్యార్థి విజయానికి తల్లిదండ్రుల ప్రోత్సాహం, సహకారం ఉండాలని,ప్రతిభ,అభిరుచి ఆధారంగా వర్గీకరణ చేసి బోధన అందించాలన్నారు. పిల్లలు విద్యలో రాణించాలంటే మంచి ఆహ్లాదకరమైన వాతావరణం, స్నేహితుల ఎంపిక,ఆర్థిక అనుకూలత, దృఢవిశ్వాసం,సాధించాలనే కోరిక, స్ఫూర్తిదాయక సహకారం, నిరంతర సాధన, గ్రూపుగా చదవడంలో విశిష్టత, తప్పులను వెంటనే సవరించాలనే ఆలోచన,సమాజంలో గౌరవ స్థానం కోసం ప్రయత్నం తదితర అంశాలు కీలకమని బైరాగి వివరించారు.ఇటీవల సివిల్స్‌కు ఎంపికైన గంట్యాడ మండలం పెదవేమలికి చెందిన పొడిపిరెడ్డి భార్గవ్‌ను విద్యార్దులు, తల్లిదండ్రులు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు.

## మహానాడుకి తరలి వెళ్ళిన దేశీయులు



గరివిడి, మే 28 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ మహానాడు ఎన్టీఆర్ శతజయంత్యుత్సవాలకు చీపురుపల్లి నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు రాజమహేంద్రవరానికి తరలి వెళ్ళారు. మహానాడులో చీపురుపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కిమిడి నాగార్జున తనవాణి వినిపించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో దేశం నాయకులు పైలబలరాం, యజిజపురపు సత్యం, సారేపాక సురేష్‌కుమార్, మహంతి రమణమూర్తి, కుమిలి నాగేశ్వరరావు, శీరపు తదితరులు ఉన్నారు.

### తూర్పు కాపుల ఆధ్వర్యంలో

## నిరుపేదలకు చీరలు పంపిణీ




విజయనగరం టౌన్, మే 28 ప్రభాతవార్త : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నగరంలోని రింగురోడ్డు సాయిబాబా ఆలయం వద్ద తూర్పుకాపు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మాట్లాడుతూ కోలగట్ల వీరభద్రస్వామిని ఆదర్శంగా తీసుకుని అనేక చోట్ల సేవా కార్యక్రమాలు చేపట్టడం స్ఫూర్తి దాయకమన్నారు. నిరంతరం సేవా తత్పరుడు కోలగట్ల జన్మదినోత్సవం వేళ తమవంతుగా తూర్పు కాపు సంఘం ఆధ్వర్యంలో పేద మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంఘం నాయకులు సంఘం రెడ్డి బంగారునాయుడు, నడిపేన శ్రీనివాసరావు, మజ్జి అప్పారావు, యవర్న కుమారస్వామి మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలోనే నిజమైన మాదవ సేవ ఉంటుందన్నారు. ఆ రకంగా కోలగట్లను స్ఫూర్తిగా తీసుకుని తాము కూడా అనేక సందర్భాలలో సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. పేదలకు, ప్రజలకు నిత్యం అండదండలుగా ఉంటున్న కోలగట్ల మరిన్ని పుట్టినరోజు వేడుకలను మరింత ఘనంగా భవిష్యత్‌లో జరుపుకోవాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తూర్పు కాపు సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## సక్రమంగా సరఫరా కాని ఇంటింటికి చెత్త బుట్టలు

రాజాం, మే 28 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి చెత్త సేకరణ కోసం పంపిణీ చేసిన తడిచెత్త, పొడిచెత్త బుట్టలు కోసం మంజూరు కాబడిన నిధులు సుమారుగా 14.22 లక్షలు రూపాయలు ఈ చెత్త బుట్టలు పంపిణీ చేయుటకు వందన మోహనరావు అనే గుత్తేదారుడుకు అప్పగించడం జరిగింది. కానీ ఈ చెత్త బుట్టలు సక్రమంగా ఏ ఇంటికి సరఫరా చేయలేదు. ఒకవేళ చెత్త బుట్టలు ఇంటికి పంపిణీ చేస్తే ప్రతినెల 60 రూపాయలు చెల్లించాలంటూ అధికారులు వినియోగదారులకు హుకుం జారీ చేశారు. ఏంటి ఖర్మ అంటూ కొందరు స్థానికులు మున్సిపాలిటీ సిబ్బందిపై విరుచుకు పడుతున్నారు. ప్రభుత్వం ఇంత ఖర్చు చేసి పంపిణీ చేస్తున్నప్పుడు కూడా మున్సిపాలిటీ అధికారులు చెత్త పన్ను చెల్లించాలంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నాంటూ స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



గంట్యాడ, మే 28 ప్రభాతవార్త : మండలంలోని పెదమజ్జి పాలెం గ్రామానికి చెందిన మహంతి ముసలి నాయుడు (65) పురుగుల మందు తాగి మృతి చెందాడు. గంట్యా ఎస్.ఐ కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాలు ప్రకారం మృతుడు ఆస్మతో బాధపడుతున్నాడని ఈ బాధతోనే శనివారం రాత్రి ఎవరు లేని సమయంలో చూసి పురుగులు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని అపస్మారక స్థితిలో ఉన్న మృతుడు ముసలినాయుడును విజయనగరం కేంద్రాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోస్టుమార్టం నిమిత్తం పంచనామా అనంతరం విజయనగరం కేంద్రాసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

## మత్స్యకార ఆత్మీయసభ



భోగాపురం, మే 28 ప్రభాతవార్త : మండలంలోని ముక్కాం గ్రామంలో ఆదివారం మత్స్యకార ఆత్మీయ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన అభ్యర్థి లోకం మాధవి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు లోకం ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వెంకటక్ష్మి, రాష్ట్ర మత్స్యకార ప్రదాన కార్యదర్శి మూగ శ్రీనివాస్, పాలవలస యశస్విని పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరంలో ఇంగ్లీషుపై శిక్షణ



లక్కవరపుకోట, మే 28 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు ఉపాధ్యాయులు పతివాడ సతీష్‌కుమార్ శిక్షణ ఇచ్చారు. స్పోకెన్ ఇంగ్లీషు నేర్చుకునే మేళకువలను నేర్పించారు. అలాగే ఇంగ్లీషు నేర్చుకోవడం ద్వారా విద్య ఉపాది అవకాశాలను ఏ విధంగా అందిపుచ్చుకోవచ్చో వివరించారు. నేటి ఆధునిక ప్రపంచంలో మాతృభాషతో పాటు ఇంగ్లీషు నేర్చుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఇంగ్లీష్ భాషకి చెందిన ముఖ్య విషయాలను విద్యార్థులకు నేర్పించారు. అనంతరం విశ్వనాథు యోగవల్లికి పేపర్ క్రాఫ్ట్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి డి.శ్రీదర్ విద్యార్థులు పాల్గొన్నారు.

### ప్రజల హృదయాలను గెలిచిన వ్యక్తి

## స్వర్గీయ తారక రామారావు



గజపతినగరం, మే 28 ప్రభాతవార్త : తన పాలనతో ప్రజల హృదయాలను దివంగత నేత తారకరామారావు గెలుచుకున్నారని మాజీ మంత్రి పడాల అరుణ అన్నారు. ఆదివారం టీడీపీ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగా మాజీ ముఖ్యమంత్రి నందమూరి శత జయంతి పురస్కరించుకుని మాజీ మంత్రి పడాల అరుణ తన స్వగృహం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అన్నార్తులను ఆదుకోవడం అందరి బాధ్యత



విజయనగరం టౌన్, మే 28 ప్రభాతవార్త : అన్నార్తులను ఆదుకోవడం ప్రతీ ఒక్కరీ బాధ్యత అని ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి.రాజేష్ అన్నారు. ఆదివారం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట నీళ్ల ట్యాంకు వద్ద నగరంలోని ఆరో ఫుడ్‌బ్యాంకు డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్ కౌశిక్‌లు లాంఛనంగా ప్రారంభించారు. పేదలకు ఆహారాన్ని అందించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే ఐదు చోట్ల ఫుడ్ బ్యాంకులు నెలకొల్పామన్నారు. అరవ ఫుడ్ బ్యాంకును నీళ్ల ట్యాంకు వద్ద ఏర్పాటు చేశామన్నారు. ఆకలితో ఉన్న పేదలకు నిత్యం ఆహారాన్ని అందించే ఏర్పాట్లు చేపట్టామన్నారు. స్ఫూర్తిప్రదాతగా, ప్రజాసేవే ధ్యేయంగా సాగుతున్న కోలగట్ల ఆశయ సిద్ది కోసం తామంతా కృషి చేస్తున్నామన్నారు. జోనల్ ఇన్‌చార్జి ముద్దాడ మధు, ముచ్చు శ్రీనివాసరావు, బండారు ఆనందరావు మాట్లాడుతూ తమ ప్రాంత పరిధిలో రాధాకృష్ణ ఫుడ్ బ్యాంకులు ఏర్పాటు చేసి పేదలకు నిత్యం ఆహారాన్ని అందించనున్నామని చెప్పారు. వివిధ పనుల నిమిత్తం నగరానికి వచ్చిన వారికి ఆకలితో అలమటించే వారికి ఫుడ్ బ్యాంకులు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఈసరపు రేవతిదేవి, పలు డివిజన్ల కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డుకు జోగుంపేట పంచాయతీ

పార్వతీపురం, మే28 (ప్రభాత వార్త) :

జాతీయ అవార్డుకు పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలంకు చెందిన జోగుంపేట పంచాయతీ ఎంపిక అయ్యింది. ఈ మేరకు పర్యావరణ, అటవీ శాఖ మంత్రిత్వ శాఖ నుండి వర్తమానం అందింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా జూన్ 5వ తేదీన న్యూ ఢిల్లీలో విజ్ఞాన్ భవన్‌లో జరిగే వేడుకల్లో పంచాయతీలకు అవార్డులు ఇవ్వనున్నారు. పచ్చదనం, పరిశుభ్రత (క్లీన్ అండ్ గ్రీన్) విభాగంలో జోగుంపేట పంచాయతీ ఎంపిక అయ్యింది. రాష్ట్రంలో మూడు పంచాయతీలు పచ్చదనం, పరిశుభ్రత (క్లీన్ అండ్ గ్రీన్) విభాగంలో ఎంపిక కాగా వాటిలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బిల్లనందూరు, నెల్లూరు జిల్లా కడలూరు ఉన్నాయి. జోగుంపేట పంచాయతీ సర్పంచ్ కల్యంపూడి సింహాచలం నేతృత్వంలో శత శాతం బహిరంగ మలవిసర్జన లేని పంచాయతీగా, తాగు నీటి సరఫరా, పచ్చదన గ్రామం, మురుగునీరు పారుదల పారిశుధ్యం, పౌష్టికాహారం విధానాలు పాటించడం, సుపరిపాలన, వీధి దీపాలు ఏర్పాటు వంటి చర్యలు చేపట్టారు. జోగుంపేట గ్రామ పరిధిలో 540 మొక్కలు నాటి పచ్చదనం కల్పించడంతో పాటు, ఆహ్లాదకర వాతావరణం తీసుకురావడంలో సఫలీకృతులయ్యారు. జాతీయ అవార్డుకు ఎంపిక పట్ల జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పంచాయతీలు అవార్డులు సొంతం చేసుకోవాలని ఆయన కోరారు. అన్ని రంగాల్లో ప్రగతి సాధించి ఆయా రంగాల్లో అందించే అవార్డులు పొందుటకు పోటీ పడాలని ఆయన స్ఫూర్తిని ఇచ్చారు. జిల్లా గ్రామ పంచాయితీ అధికారి బలివాడ సత్యనారాయణ మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో అనేక గ్రామ పంచాయితీలు పచ్చదనం, పరిశుభ్రత దిశగా ముందున్నాయన్నారు.

## కట్టారంటే..కట్టారంతే

### – సామాజిక భవనంలో కనీససౌకర్యాల లేమి – పిచ్చి మొక్కలతో నిండిన పరిసరాలు
### – శుభకార్యలకు తప్పని ఇబ్బందులు – పట్టించుకోని అధికారులు





సీతంపేట, మే 28 ప్రభాతవార్త :

మండల కేంద్రం సీతంపేటలో అప్పటి ప్రభుత్వ హయాంలో ఐటిడిఎ ఆధ్వర్యంలో నిర్మించిన సామాజిక భవణం ఉందంటే ఉంది అనే చందంగా తయారైంది.గిరిజనులతో పాటు గిరిజనేతరులు సైతం ఐటిడిఎకు డబ్బు చెల్లించి ఈ సామాజిక భవనాన్ని వినియోగించుకుంటున్నారు.అయితే ఈ భవణంలోనే మండలంలోని పలు గ్రామాలకు చెందిన గిరిజనులు,గిరిజనేతరులు శుభకార్యాలకు వినియోగించుకోని వారి అవసరాలను తీర్చుకుంటున్నారు.ఇంత వరకు బాగానే ఉన్నా ఈ సామాజిక భవణంలో కనీస సౌకర్యాలు లేకపోవడం మూలంగా శుభకార్యాలు చేసుకొనే వారు తీవ్ర అసహనం వ్యక్తంచేస్తున్నారు.అప్పట్లో సుమారు రూ.40లక్షలు వెచ్చించి నిర్మించిన ఈ భవణంలో రన్నింగ్ వాటర్,బాత్‌రూమ్స్,పార్కింగ్,ఫ్లోరింగ్,వంటశాల,గేటు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఎన్నిసార్లు అధికారులకు విన్నవించుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని గిరిజన సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**నిలిచిన పనులు :**

గత ఏడాదిలో ఈ భవనంలో చిన్నపాటి పనులు చేసేందుకు ఐటిడిఎ అధికారులు చర్యలు తీసుకున్నారు.అయితే ఆ పనులు కాస్తా నిధుల లేమి కారణంగా సగంలోనే నిలిచిపోయాయి.ప్రహరిగోడ,భవణం లోపలి భాగంలో సీలింగ్ వంటి పనులు అసంతృప్తిగానే మిగిలిపోయాయి.నిధులు లేమి,అధికారుల తాత్సారం మూలంగా పనులు పూర్తికాకుండా అలానే ఉన్నాయి.ఈ సామాజిక భవనంలో కనీస సౌకర్యాలు అన్ని కల్పించి ఏసిలు వంటివి ఏర్పాటు చేస్తే ఐటిడిఎకు మరింత ఆదాయం చేకూరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

**ఆదాయం ఎక్కువే :**

ఐటిడిఎ పరిధిలో నిర్వహిస్తున్న ఈ సామాజిక భవనానికి ఏటా అద్దె రూపంలో వచ్చే ఆదాయం ఎక్కువగానే ఉంది.ప్రతీ ఏటా పెళ్లిల్లు,బారసాలలు,ఓని ఫంక్షన్‌లు, సన్మానాలు, సమావేశాలతో సామాజిక భవణం నిత్యం రద్దీగానే ఉంటుంది.ఏడాదికి ఈ సామాజి క భవణానికి రూ.2.5లక్షల వరకు ఆదాయం చేకూరుతుంది.ఇంత ఆదాయాన్ని చేకూరుస్తున్న ఈ భవణంలో కనీస సౌకర్యాలు కల్పించకపోవడం ఏంటని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు.సామాజిక భవణంలో కనీస సౌకర్యాలు కోసం గత ఐటిడిఎ పీవోలకు పలు మార్లు విన్నవించిన పట్టించుకోలేదని,ఐటిడిఎ పీవోగా ఇటీవలే భాద్యతలు చేపట్టిన పీవో కల్పనకుమారి ఈ సమస్య పై స్పందించి సామాజిక భవణంలో సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

## శిష్టకరణాలను ఓబీసి జాబితాలో చేర్చేందుకు కమిషన్ దృష్టికి...

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



ఓబీసీ సాధన శిష్టకరణాల దీర్ఘకాలిక పెండింగ్ సమస్య అని ఆ విషయాన్ని తాను ఎప్పుడో గుర్తించినట్టు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు పేర్కొన్నారు. త్వరలో ఓబీసీ చైర్మన్ రాష్ట్రాన్ని సందర్శించిన సందర్భంలో విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని, ఈమేరకు రాష్ట్ర శిష్టకరణ సంఘం నాయకులకు హామీఇచ్చారు. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడ్డ శిష్టకరణ కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతిపత్రాన్ని ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సోమవీర్రాజు పేర్కొన్నారు. త్వరలో ఓబీసీ చైర్మన్ రాష్ట్రాన్ని సందర్శించిన సందర్భంలో ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఈమేరకు రాష్ట్ర శిష్టకరణ కులస్తులను ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతిపత్రాన్ని ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేదుల వెంకటరావు యువజన సంఘం రాష్ట్ర నాయకులు సన్నీమూర్తి మహిళా నాయకురాలు కె పావని తదితరులు ఈ వినతిపత్రాన్ని విశాఖలో రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి అందించారు. సాధ్యమైనంత తొందరలో తమ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గంగల శ్రీనివాస్ పలువురు బిజెపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 43వ వార్డులో ఉద్యానవనం (పార్కు) ప్రారంభించిన కె కె రాజు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 43వ వార్డు శ్రీనివాసనగర్ నందు వార్డు డెవలప్మెంట్ ప్లాన్ నిధులలో ఏడు లక్షల రూపాయల వ్యయంతో పిల్లలు ఉద్యానవనం (పార్కు) ఆధునీకరణ చేసి ప్రారంభోత్సవం కార్యక్రమం 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి రిబ్బను కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం దాడి రమణమూర్తి కళ్యాణ మండపం వద్ద మహాత్మాగాంధీ విగ్రహాను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈతల శ్రీనివాస్, ఏతు రమణమ్మ, జక్కంపూడి సత్యనారాయణ, బైర వెంకట్, పారుపల్లి రవి, యన్ కుమార్, రమణ, నరేష్, రమణబాబు సచివాలయం కన్వీనర్లు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు రెసిడెన్షియల్ అసోసియేషన్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌ను కలిసిన బుడుమూరి

ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



టీడీపీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకల్లో యువత నేత నారా లోకేష్‌ను విశాఖ పార్లమెంటరీ ఎస్.సి.సెల్ అధ్యక్షులు బుడుమూరి గోవింద్ మర్యాదపూర్వకంగా కలిశారు.

## కంటి క్యాన్సర్‌పై అవగాహన విటథాన్ రన్

ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి యాజమాన్యం ఆదివారం ఆర్కే బీచ్ రోడ్డులో కాళీమాత టెంపుల్ నుంచి 10 కి.మీ, 5 కి.మీ, అండ్ 3 కి.మీ క్యాటగిరిలో విటథాన్ రన్ నిర్వహించారు. క్యాన్సర్‌ను జయించిన బేబి జెండా ఊపి విటథాన్ రన్‌ను ప్రారంభించారు. రెటినోబ్లాస్టోమా కంటి క్యాన్సర్ గురించి అవగాహన కల్పించుటకు మరియు వ్యాధి సోకిన అవసరమైన వారికి ఉచితంగా చికిత్స అందించుటకు నిధులు సేకరణకు విటథాన్ రన్ రెండవ ఎడిషన్ నిర్వహించారు. ఈ రన్ కు 200 మందికి పైగా రన్నర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు డా॥ భవిశ్ పంచాల్, కంటి క్యాన్సర్ స్పెషలిస్టు డా॥ సేపో మోహన్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రజలకు కంటి క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించుటకు విటథాన్ రన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స అందించగలిగితే పిల్లల జీవితాన్ని మరియు కంటిని కాపాడవచ్చునని తెలిపారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు


ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక 10వ వార్డులో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, లింగం సత్యనారాయణ, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు అండగా కంచర్ల

ఆరిలోవ, మే 28, ప్రభాతవార్త



దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ అనుబంధ సంస్థ విశాఖ రత్న అధ్యక్షులు బిఎ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రజా బంధువు ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుతరావు పాల్గొన్నారు. అనంతరం విశాఖ కళాకారులు అచ్యుతరావుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకార్ ట్రస్ట్ తరుపున సినీ కార్మికులకు, విశాఖ కళాకారులకు, పేద ప్రజలకు ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందిస్తున్నామన్నారు. తన కుమారుడు హీరోగా నటిస్తున్న కంచర్ల సినిమాపై వచ్చిన ఆదాయాన్ని మొత్తంలో 15 లక్షల రూపాయులు విశాఖ పేద కళాకారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, కంచర్ల మూవీ డైరెక్టర్ యాదకుమార్, విశాఖ కళాకారుల సంఘం అధ్యక్షులు జనార్ధన్, ధనాల అమరేశ్వర్, ఉపకార్ ట్రస్ట్ సభ్యులు సుధీర్, నాగరాజు, భాస్కర్ ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు డా.ఈతలపాక సుజాత ఘన నివాళులు

జగదాంబ, మే 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాల సందర్భంగా టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత రాజమండ్రిలో ఎన్టీఆర్‌విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



నూతన పార్లమెంట్ భవనం ప్రారంభం సందర్భంగా ప్రత్యేక అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితో వైఎస్సార్సీపీ పార్‌మెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ (విశాఖపట్నం -ప్రభాతవార్త)

## 30 నుంచి అంబికాబాగ్‌లో శ్రీసీతారామచంద్రస్వామి వార్షిక బ్రహోత్సవాలు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయం అంబికాబాగ్‌లోని శ్రీసీతారామచంద్ర స్వామి వారి దేవాలయం అంబికా బాగ్‌లోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఈనెల 30 నుంచి జూన్ 4 వరకు శ్రీస్వామివారి వార్షిక బ్రహోత్సవాలు అత్యంత వైభవంగా జరుపబడుతాయని దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.శిరీష తెలిపారు. శ్రీస్వామివారి వార్షిక బ్రహోత్సవాల సందర్భంగా జరుగు విశేష కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం 6.30 గంటలకు ఉత్సవ సంకల్పం ద్వాజారోహణము 31వ తేదీ ఉదయం 10.30 గంటలకు శ్రీస్వామి వారికళ్యాణోత్సవాలు సాయంత్రం విశేష హోమాలు జరుపుబడుతాయి జూన్ 1వ తేదీ సాయంత్రం మహాశాంతి హోమం 2వ తేదీ సాయంత్రం వైదికసదస్యం, తిరువీధి ఉత్సవం 3వ తేదీ ఉదయం చూర్ణోత్సవం అవభృందోత్సవం, చక్రస్నానం మధ్యాహ్నం పూర్ణాహుతి సాయంత్ర ధ్వజా అవరోహణం జరుగుతుంది. 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు ద్వాదశ ప్రదక్షిణలు శ్రీ పుష్పయాగం పవళింపు సేవ జరుపబడును స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు దేవస్థానంలో 300 రూపాయలు చెల్లించి రశీదు పొంది కళ్యాణంలో పాల్గొనవలసిందిగా ఇఓ కోరారు. కావున భక్తులు శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దత్తత దేవాలయమగు శ్రీసీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహోత్సవాములలో పాల్గొని శ్రీ స్వామి వారి తీర్థప్రసాదాలు పొందవలసిందిగా ఈఓ కె శిరీష కోరారు.

## తూర్పు కాపుల ఆశయ సాధనకు ఏపీ తూర్పుకాపు జేఏసీ నూతన కమిటీ ఆవిర్భావం

### ఎఐటికేఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్



విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు జాయింట్ యాక్షన్ కమిటీ ఆవిర్భావ సమావేశం ఆదివారం ఆశీల్మెట్ట కూడలి మహారాష్ట్ర మండలి సమవేశ మందిరంగలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సమావేశానికి ఆలిండియా తూర్పుకాపు సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల అప్పలసూరినాయుడు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎఐటికేఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ తూర్పుకాపు కులాన్ని చిన్నచూపు చూస్తున్న రాజకీయ పార్టీలకి వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కొన్నేళ్లుగా తూర్పుకాపు రిజర్వేషన్ల సమస్యల సాధన కోసం అనేక దఫాలు ప్రభుత్వాలకు మొరపెట్టుకున్నా నేటికి పరిష్కరించకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తూర్పు కాపులను బీసీ డి నుంచి బీసీఏలోకి మారుస్తామని మ్యానిఫ్యాస్టోలో ప్రకటించే పార్టీకే రానునన ఎన్నికల్లో మద్దతు తెలియజేస్తామని ప్రకటించారు.ఈసందర్భంగా ఏపి తూర్పుకాపు జేఏసీ నూతన కమిటీ 36మందితో ఏర్పాటు చేశారు. ఈ జేఏసీలో రాష్ట్ర చైర్మన్‌గా గిరడా అప్పాలస్వామి, రాష్ట్ర కో చైర్మన్ అనేపు రామకృష్ణ నాయుడు, రాష్ట్ర గౌరవ చైర్మన్‌గా ఫైలా శ్రీనివాసరావు, రాష్ట్ర వర్కింగ్ చైర్మన్‌లుగా బబ్బాది ఫకీర్ నాయుడు, పతివాడ క్రిష్ణవేణిని, రాష్ట్ర చీఫ్ సెక్రటరీలుగా రాయి శ్రీనుబాబు, ఇజ్జవరపు శ్రీనివాసరావు కలిశెట్టి అచ్చంనాయుడు, రాష్ట్రకార్యదర్శిగా గొట్టిపల్లి రేణునాగ ఉమామహేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా కొండపల్లి తేజా,రాష్ట్ర కోశాధికారి చెల్లాన సంతోషకుమార్, జేపీసీ సభ్యులుగా పాండ్రంకి అప్పారావు, జమ్ము గణేష్, ఆదిత్యలను ఏకగ్రీవంగా ఎన్నుకునానరు. ఈ కార్యక్రమంలో జెఎస్‌పి రాష్టట ప్రధాన కార్యదర్శి పాలవలస ఎశ్వ ఇ్వని, ఎపిటికేఎస్ఎస్ యువజన విభాగ రాష్ట్ర సహాధ్యక్షులు సేపాన శ్రీనిబాబు, జాతీయ కార్యదర్శి పున్నాని పున్నాని కనకరావు, మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు భూపతి జయలక్ష్మీ, మహిళా రాష్ట్ర కార్యదర్శి విజయలక్ష్మీ, విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దింటి శ్రీనివాసరావు, కోశాధికారి కడగల చిన్నారావు, కిల్లారి సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష ఔన్నత్యాన్ని నలుదిశలా వ్యాపింపచేసిన పద్మశ్రీ ఎన్టీఆర్

జగదాంబ, మే 28, ప్రభాతవార్త



తెలుగు భాష ఔన్నత్యాన్ని నలుదిశలా వ్యాపింపచేసిన మహోన్నత వ్యక్తి పద్మశ్రీ నందమూరి ఎన్టీరామారావు అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి.రాజశేఖర్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం డాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో రాగమయి సంగీత సంస్థ అధ్యక్షురాలు కందర్పరాధ ఆద్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగ్గా 'నూటికో కోటికో ఒక్కరు' పేరిట నిర్వహించిన సినీ సంగీత విభావరిలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గాయకుడు మహమ్మద్‌ఖాన్ మాట్లాడుతూ ఆంధ్రుల ఆరాధ్యదైవంగా సినీ పరిశ్రమలోనే కాకుండా రాజకీయాల్లో కూడా ఆయన తనకంటు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెఎంఆర్ నెహ్రూ షోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, సిహెచ్.వి.సత్యనారాయణ, పుండరీకుమార్,అభినయ్, రాధారాణి, సూర్యప్రభ, వి.ప్రభాకర్, ఎంఎస్ మాధవ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన పలువురు గాయనీ గాయకులు ఎన్టీఆర్ నటించిన తెలుగు చలన చిత్రాల్లోని పాటలను మధురంగా ఆలపించి అందరిమన్ననలు పొందారు.

## పేదవాడికి అండగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం

### రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్‌నాథ్

అనకాపల్లి, మే 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో పేదవాడికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. స్థానిక 82వ వార్డులోని పాత కరెంట్ ఆఫీస్‌వీధి, టెలిఫోన్ ఎక్స్చేంజ్ వీధి, జివి కోటేశ్వరరావు వీధి, శ్రీధర్‌లాడ్జి తదితర ప్రాంతాలలో ఆదివారం వైసిపి పట్టణశాఖ అధ్యక్షుడు జనకీరామరాజు, ఆ వార్డు కార్పొరేటర్ మండపాటి సునీత నేతృత్వంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అడుగడుగునా ప్రజలు స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు పట్టారు. వైసిపిశ్రేణులు పూలవర్షం కురిపించారు. తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి గడప గడపకు వెళ్ళి ప్రభుత్వ లబ్దిపత్రాలు పంపిణీ చేశారు. ప్రజా సమస్యలు అడిగి తెల్సుకున్నారు. ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని కాలువలపై పలకలు వేయాలని స్థానికులు కోరారు. బర్మాకాలనీలోని విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని అక్కడ ప్రజలు మంత్రి అమర్నాథ్ దృష్టికి తీసుకురాగా, సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. నిరంతరం రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికోసం పాటుపడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరు అండగా నిలవాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చినప్రతి హామీని నెరవేర్చిన వ్యక్తిగా సిఎం జగన్ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారన్నారు. అంతకుముందు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న విద్యాకానుక కిట్స్‌ను ఆదివారం మంత్రి అమర్నాథ్ పరిశీలించారు. ప్రభుత్వం అందచేయనున్న ఈ విద్యాకానుక కిట్స్‌ను అనకాపల్లి మండల విద్యాశాఖ అధికారి దివాకర్ మంత్రికి చూపించారు. వాటిని పరిశీలించిన ఆయననాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. వాటిని పరిశీలించిన ఆయన విద్యతోనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమనితెలిపారు. వైసిపి ప్రభుత్వం విద్యాభివృద్దికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. జగనన్న విద్యాదీవెన పథకంద్వారా మూడు నెలలకు ఒకసారి క్రమం తప్పకుండా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందన్నారు. ఈ విద్యాకానుక పథకం ద్వారా ప్రతి విద్యార్థికి మూడు జతల ఏకరూప దుస్తులు, జతబూట్లు, రెండుజతల సాక్సు, బెల్టు, స్కూల్‌బ్యాగ్, డిక్షనరీ, తెలుగు ఇంగ్లీష్ నోట్‌బుక్స్, వర్క్‌బుక్స్ అందిస్తున్నామన్నారు. ఎనిమిదో తరగతికి వచ్చే ప్రతి విద్యార్థికి ట్యాబ్‌కూడా ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసకుని భవిష్యత్‌లో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



జగదాంబ, మే 28, ప్రభాతవార్త

విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి పూర్తిచేసుకున్న సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి మహమ్మద్‌జీర్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.



రాజమహేంద్రవరంలో జరుగుతున్న మహానాడు సమావేశంనకు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు మహానాడులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును,



యువనాయకులు నారా లోకేష్‌ని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీష్ కలిశారు. (అనకాపల్లి-ప్రభాతవార్త)

## 107 ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించిన బ్రాండిక్స్ ఇండియా

### ఈ ఆరోగ్య కార్యక్రమం కింద 430 మందికిపైగా కంటి పరీక్షలు



విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త

అచ్చుతాపురం బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ (బీఐఏసీ) తన ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా నేడిక్కడ నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి 450 మందికి కంటిచూపు పరీక్షించారు. ఉచిత కంటి వైద్యశిబిరంలో 322కి ఉచిత అద్దాలను అందించి మిగతా 70మందికి మందులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా 46 మందికి కేటరాక్ట్ సర్జరీ చేయించుకోవాల్సిందిగా వైద్యులు సూచించారు మిగిలినవారికి 108వ శిభిరానికి టోకెన్లు ఇవ్వడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్యశిబిరం శంకర్ ఫౌండేషన్ విశాఖపట్నం వారితో కలిసి నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వచ్చిన వారికి మజ్జిక, పలహారాలు, భోజనం సదుపాయం కల్పించడం జరిగింది. ఈ సందర్భం



బ్రాండిక్స్ ఇండియా అపెరల్ సిటీ ఇండియా పార్ట్‌నర్ దొరస్వామి ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ బ్రాండిక్స్ ఇండియా ముఖ్యమైన సామాజిక ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం ద్వారా స్థానిక ప్రజల ఆరోగ్య సంరక్షణకు అండగా నిలాలన్నదే ఈ కార్యక్రమం లక్ష్యం.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు



విశాఖపట్నం మే 28, ప్రభాతవార్త

ఎన్టీఆర్ శత జయంతి వేడుకలను 32వ వార్డు టీడీపీ కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లిపురం నేరెళ్ల కోనేరు జంక్షన్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎన్టీఆర్ నట విశ్వరూపం పుస్తకాన్ని ఆవిష్కరించారు ఎన్టీఆర్ సినిమాల్లోనే కాకుండా రాజకీయాలల్లో కూడా తెలుగు ప్రజల రుణం తీర్చుందుకు ఎన్టీఆర్ టీడీపీ నిస్థాపించి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. జాతీయ రాజకీయాల్లో ఎన్టీఆర్ కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మంగశంకర్రావు పంపాన రాజ్యలక్ష్మి, కనకమహాలక్ష్మి, ఎన్ఎస్వి ప్రసాద్:, ధరే ్మష్, తిలక్, సత్యనారాయణ, అప్పలరాజు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వాలంటరీ వ్యవస్థ కె కె రాజు

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త



ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వాలంటరీ వ్యవస్థ అని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు అన్నారు. ఈమేరకు జీవీఎంసీ 54వ వార్డు జ్యోతినగర్ సచివాలయం వద్ద జోన్ 5 ఆధ్వర్యంలో 53, 54 వార్డుకు సంబంధించిన వాలంటరీలకు సేవా మిత్ర సేవారత్న, సేవా వజ్ర పురస్కారాల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా సేవా మిత్ర సేవారత్న, సేవా వజ్ర ఎంపికైన వాలంటీర్లును శాలువాతో సత్కరించి వారికి అవార్డు ప్రధానం చేసి సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ నిరుపేదలకు తక్షణ



సహాయం అందేవిధంగా ప్రభుత్వ పథకాలు ప్రజలు ముంగిట చేరేవిధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వార్డు వాలంటీరీ వ్యవస్థను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ వార్డు వాలంటీరీ వ్యవస్థ ద్వారా రోజుల వ్యవధిలోనే పలు దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బర్కత్ అలి, 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజిని, ఈశ్వరరావు, వార్డు అధ్యక్షులు గుజ్జు వెంకటరెడ్డి, కె పి రత్నాకర్, మాజీ కార్పొరేటర్ కె వెంగళరావు, జెసిఎస్ కన్వీనర్ అమర్‌రెడ్డి, జోన్-5, ఏపీడీ శైలజ, 53, 54 వార్డు నాయకులు చిరంజీవి, షేఖ్ బాబ్జి, హనుమంతు రమణమ్మ, నబి, షోమేష్, శ్రీను, దిలీప్, సుజాత, భాను, నాగరాజు, రమేష్, సంపత్, అచ్చుతరావు, జగదీష్, రిజ్వాన, సచివాలయం కన్వీనర్లు సచివాలయం సిబ్బంది, ఆర్‌పిలు, వాలంటరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనగణనపై కమిటీ వేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డికి కోలాగురువులు హర్షం

జగదాంబ, మే 28, ప్రభాతవార్త



రాష్ట్రంలో ఉన్న బిసి కులాల జన గణన అధ్యయన కోసం రాష్ట్రప్రభుత్వం వివిధ శాఖల ఉన్నతాధికారులతో కమిటీని ఏర్పాటుచేస్తూ జిఓ విడుదల చేసిన శుభసందర్భంను పురస్కరిం చుకుని రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలాగురువులు ఫిషింగ్ హార్బర్‌లో జరిగినకార్యక్రమంలో రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసి జనగణన జరగడం ద్వాఆ బిసి కులాల వారికి జనాభా ప్రాతిపదికన హక్కుగా రావాలిసన ఉద్యోగాలు, రాజకీయ ప్రాధాన్యత అలాగే సంక్షేమ పథకాలు వారి జనాభా ప్రాతిపదికన దక్కుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా మత్స్యకార సంఘాల నాయకులు మూగి శ్రీరాములు, మోసా పాల్గుణ రాజు,చీకటి శ్రీరాములు, విశాఖ జిల్లా మత్స్యకార సంఘాల నాయకులు కొమర అప్పలరాజు,తోటనూకరాజు, తాతబాబు, డి.అప్పారావు, కోలా స్వామి, బోటు యాజమానులు, వ్యాపారస్తులు, స్థానికనాయకులు, అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.

## మండల కార్యవర్గ సమావేశం



భీమునిపట్నం, మే 28, ప్రభాతవార్త

భారతీయ జనతాపార్టీ భీమిలి అర్జున్ మండల కార్యవర్గ సమావేశం జరిగిందని మండల అధ్యక్షులు కంటుభుక్త సునీత తెలియజేశారు. ఈ సమావేశంలో భీమిలి నియోజకవర్గం కన్వీనర్ కంటుభుక్త రామా నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని సాంప్రదాయంగా ప్రతి మూడు నెలలకు జరిగే ఈ సమావేశం మనలోని ఐక్యతకు నిదర్శనమని, పార్టీని పోలింగ్ బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని, అందుకు పార్టీలో ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తిన వెంకటరమణ, నాయకులు, పోలుబోతు విజయ, తీగల ప్రభాకర్ రావు, పాసి అప్పలనాయుడు, చెన్నా, రాము, గరికిన రామారావు, భవానీ, పోలిశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాండ్రంగిలో జిల్లా స్థాయి రైతు భరోసా కార్యక్రమం



పద్మనాభం, మే 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీలో జిల్లా స్థాయిలో రైతు భరోసా కార్యక్రమం మంగళవారం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి ఎంవిఎస్ చరణ్ తెలిపారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల చేతుల మీదుగా కర్నూలులో ప్రారంభమవుతుందని జిల్లాస్థాయిలో స్థాయిలో రైతు భరోసా ఇన్‌స్టాల్‌మెంట్ కార్యక్రమం పాండ్రంగి పంచాయితీలో జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ హాజరవుతారని ఈ కార్యక్రమం భీమిలి ఎమ్మెల్యే ముత్యం శెట్టి శ్రీనివాసరావు చేతుల మీదుగా ప్రారంభిస్తారని ఇది రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం అని తెలిపారు. కావున రైతు భరోసా లబ్ధిదారు లందరూ తప్పక హాజరు అవ్వాలని పద్మనాభ మండలంలో రైతు భరోసా కింద 8459 రైతులకు గాను రూ.11.42 కోట్ల వారి ఖాతాలో జమవుతుందని పద్మనాభం మండలంలో ఉన్న ప్రతి వాలంటీర్ విలేజ్ అసిస్టెంట్లు రైతు భరోసా తప్పకుండా లబ్ధిదారులను తీసుకురావాలని ఈ సందర్భంగా తెలిపారు.

## దుర్గాలమ్మ పండుగ సందర్భంగా షటిల్ టోర్నమెంట్



చోడవరం, మే 28, ప్రభాతవార్త

చోడవరం చీడికాడ రోడ్‌లో గల శ్రీ దుర్గాల అమ్మవారి సందర్భంగా షటిల్ గవర్నమెంట్ నిర్వహించినట్టు దుర్గ కాలనీ యూత్ సభ్యులు ఆదివారం తెలిపారు. జూన్ 6న ఈ పండగ జరుగనున్న నేపథ్యంలో ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు ఈ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. పోటీలు పాల్గొన్న జట్లు తమ పేరు నమోదు చేసుకొని రెండు వందల రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించాలని సూచించారు. గెలుపొందిన జట్లకు రూ.8, 6, 4, 2 వేల చొప్పున వరుసగా నాలుగు బహుమతులు అందజేయబడినని చెప్పారు. మరిన్ని వివరాలకు దుర్గా కాలనీ యూత్ సభ్యులైన ఎస్ శివ, కిల్లి ప్రసాద్‌లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

## ఎన్‌టిఆర్ స్ఫూర్తితో వచ్చే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



వి.ఆర్.పురం, మే 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును స్ఫూర్తిగా తీసుకొని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తేవటమే లక్ష్యంగా పనిచేయాలని, ఆ పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్ రావు కార్యాకర్తలకు పిలుపు నిచ్చారు. ఆదివారం ఎన్‌టి రామారావు శత జయంతిని పురస్కరించుకొని, రేఖపల్లిలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి శ్రీనివాస్ రావు పూలమాలలు వేసి, ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రావు మాట్లాడారు. ఎన్‌టిఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించిన 9నెలల్లోనే పార్టీని అధికారంలోకి తీసుకొనివచ్చి, ఢిల్లి పీఠాన్నే కుదిపారన్నారు. అధికారంలోకి రాగానే అనేక ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ముత్యాల రామారావు, మండల నాయకులు పాయం రామారావు, ముత్యాల రమేష్, గొంది చంద్రయ్య, మల్లికార్జున్ రావు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం



మాధవధార, మే 28, ప్రభాతవార్త

మిషన్ లైఫ్ కార్యక్రమంలో కార్యాచరణ ప్రణాళిక ప్రకారం రవాణా కమీషనర్, ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు వాహనాలను వినియోగించే సమయంలో పర్యావరణాన్ని కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా వాహనాలను సిగ్నల్ పాయింట్ల వద్ద నిలిపినప్పుడు వాహనం ఇంజిన్‌ను ఆపడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలి. ఇంధనం అనవసర మైన దహనం ఆపడం వలన పర్యావరణాన్ని కాపాడవచ్చునని డి.టి.సి రాజ రత్నం తెలియజేశారు. ఆర్‌కే బీచ్ వద్ద మోటారు వాహన తనిఖీ అధికారులు ప్లకార్డులతో వాహనదారులకు ప్రత్యేకంగా సిగ్నల్ పాయింట్ల వద్ద నిలిపినప్పుడు వాహనం ఇంజిన్‌ను ఆపాలని ప్రచార కార్యక్రమం చేపట్టడం జరిగింది. అలాగే రోడ్డు మీద ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని, మద్యం త్రాగి వాహనాన్ని నడుపరాదని, తప్పుడు మార్గంలో వాహనాన్ని నడపకూడదని, రహదారి భద్రత నిబంధనల పై కూడా ప్లకార్డులతో వాహనదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.టి.ఓ ఐ.వేణుగోపాలరావు, మోటారు. వాహన తనిఖీ అధికారులు ఎం.బుచ్చి రాజు, బి బాలాజీ రావు, ప్రవీణ్ కుమార్, మోటారు వాహన తనిఖీదారులు శ్రీనివాస్ యాదవ్, పి శిరీష, మాధవీ, శిరీష దేవి, లలితా పాల్గొన్నారు. మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా తేదీ 27 నుండి 28న అవగాహన కార్యక్రమాలు, 30 నుండి 31 వరకు పొల్యూషన్ లేని వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## ఆల్ ఇండియా యోగాసన పోటీలకు చోడవరం క్రీడాకారులు ఎంపిక



చోడవరం, మే 28, ప్రభాతవార్త

ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో జూన్ 2, 3,4 తేదీల్లో నిర్వహించనున్న నేషనల్ యోగ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ 2023 పోటీలకు చోడవరం పతంజలి యోగ శిక్షణా కేంద్రం విద్యార్థులు ఎంపికయ్యారు. యోగ గురువు పుల్లేటి సతీష్ వద్ద యోగ విద్యను అభ్యసిస్తున్న 9 నుండి 12 సంవత్సరాల బాలురు విభాగంలో వి.హరి దుర్గ 13 నుండి 15 సంవత్సరాల బాలురు విభాగంలో జి.లయ వర్ధన్ పి.పవన్ కుమార్ బాలికల విభాగంలో పి.వెన్నెలశ్రీ, 21 నుండి 25సం.ల విభాగంలో కే హరి కిరణ్ ఆంధ్రప్రదేశ్ నుండి అయిదురు క్రీడాకారులు చోడవరం నుండి ఎంపికైనట్లు సతీష్ తెలిపారు. అలాగే నేషనల్ యోగ పోటీల్లో కూడా విజయం సాధించి చోడవరంనికి జాతి స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయి యోగ పోటీలుకు వెళ్ళుటకు ఆర్థిక సహాయం అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మాడుగులలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



మాడుగుల, మే 28, ప్రభాతవార్త

తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్‌టి రామారావు శత జయంతోత్సవాలు ఆదివారం మాడుగులలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బస్టాండ్‌ల గల ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ ఉప్పల అప్పలరాజు పూలమాలలు వేసి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రాష్ట్రంలో రానున్న రోజులు తెలుగుదేశం పార్టీవేనని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని కార్యకర్తలందరూ అంకితభావంతో పనిచేయాలని అప్పలరాజు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు వి.రంజిత్ వర్మ, ఆ పార్టీ నాయకులు పివిఎస్ఎన్ రాజు, వై.రాంబాబు, ఎల్.కాశిబాబు, ఎస్‌వీ.కొండారావు, కే.నానాజీ, పి.రాము, పి.అప్పారావు, సురిబాబు, టి.నూకరాజు పాల్గొన్నారు.



కంచరపాలెం మెట్టు నుండి ఊర్వశి జంక్షన్ వరకు బిఆర్టీఎస్ సర్వీస్ రోడ్డు కంచరపాలెం ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో సిబ్బంది ట్రాఫిక్‌కీ అంతరాయం కల్గిస్తున్న వారిపై కేసులు నమోదు చేసి ఆక్రమణలు తొలగించారు. (మాధవధార, ప్రభాతవార్త)

## అమ్మవారి జాతర గోడపత్రిక విడుదల




మాడుగుల, మే 28, ప్రభాతవార్త

శ్రీ మోదకొండమ్మ వారి జాతర సందర్భంగా ఆదివారం సాయంత్రం శతకం పట్టు వద్ద ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. జూన్ ఆరో తేదీన అమ్మవారి జాతర జరుగునున్న నేపథ్యంలో ఆదివారం నుంచి ఏడో తేదీ వరకు వివిధ సంస్కృతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పల అప్పలరాజు తెలిపారు. ఈ జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ భక్తులకు ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పుప్పాల అప్పల రాజు, సభ్యులు ఎస్ శ్రీనివాస రావు, డి సూర్యారావు, బి హెచ్, పైడయ్య నాయుడు, మిగిలిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ సీజ్



చోడవరం, మే 28, ప్రభాతవార్త

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆదివారం చోడవరం పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ మేరకు ఎస్సై అందించిన వివరాలు ప్రకారం జన్నవరం గ్రామ శివారు బెన్నవోలు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బెన్నవోలు వైపు నుండి జన్నవరం వైపుకు వస్తున్నా ఒక ట్రాక్టర్ ఇసుక లోడుతో ఉండగా ఎస్సై బి అప్పలనాయుడు ఆపి ట్రాక్టర్ డ్రైవర్ గౌరీపట్నం చెందిన బొబ్బిలి సంతోష్ కుమార్, అనే ట్రాక్టర్ డ్రైవర్ ఇటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ని సీజ్ చేసి స్టేషన్ కి తరలించడం జరిగిందనీ చెప్పారు.

## రైతులకు అండగా వైఎస్సార్ పశు బీమా

నర్సీపట్నం, మే28, ప్రభాతవార్త

పాడి పశువులు కొనుగోలు చేయాలంటే భారీ ఎత్తున పెట్టుబడి పెట్టాలి కొనుగోలు చేసిన పాడిపశువును పెంచే క్రమంలో విపత్తులు, రోడ్డు ప్రమాదాలు, వ్యాధులు, విద్యుద్ఘాతాలు వంటి ప్రమాదాలు జరిగి చనిపోయినట్లయితే పాడి రైతు భారీ ఎత్తున నష్టపోయే అవకాశం ఉంది. ఈ నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని భీమా తో ప్రభుత్వం రైతుకు అండగా నిలిచింది. రైతులు వ్యవసాయం మరియు పాడిపరిశ్రమ పై ఆధార పడి జీవిస్తున్నారు. ఈక్రమంలో జీవాలు మరణిస్తే మరింత నష్టపోయే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ఆర్థిక ప్రయోజనం చేకూర్చేందుకు ప్రభుత్వం బీమా పథకాన్ని రూపొందించింది. వైఎస్సార్ బీమా పథకం ద్వారా రైతులకు అండగా ఉంటుందని నర్సీపట్నం పశుసంవర్ధక శాఖ సహాయక సంచాలకులు రాంబాబు తెలిపారు. నర్సీ పట్నం వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఈ పథకానికి శ్రీకారం చుట్టింది. పశువులు, మేకలు, గొర్రెలాంటి సన్నజీవాలకు బీమాను వర్తింప జేయనుంది. 21 రోజుల్లో బీమా పరిహారం చెల్లిం చడం జరుగుతుంది. లబ్ధిదారులు బ్యాంకు ఖాతా ల్లోకి పరిహారం జమ అవుతుంది. భీమా వర్తింపు.. దేశీయ జాతి పశువులకు రూ.15,000, మేకలు, గొర్రెలు ఒక్కొక్క దానికి 6వేల రూపాయల చొప్పున బీమా వర్తిస్తుంది. ఒక్కొక్క మందలో ఐదు పశువుల వరకు, 50 గొర్రెల వరకు ఈ బీమా వర్తిస్తుంది. ఆసక్తిఉన్నవారు వచ్చే నెల నుండి భీమ నమోదు చేయబడును. ఆసక్తి కల రైతులు ప్రతి ఒక్కరూ తమ పాడి పశువులకు భీమా నమోదు చేయించుకోవాలి పాడి రైతు నష్టపోకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది అని వివరించారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి



నర్సీపట్నం, మే 28, ప్రభాతవార్త

నర్సీపట్నం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రముఖ తెలుగుదేశం పార్టీ నాయకులు రాజమండ్రి మహానాడుకు తరలి వెళ్ళగా మిగిలిన నాయకులు స్టేడియంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడు కలను ఘనంగా నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రిగా ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన మహా వ్యక్తి నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జలుమూరి బంగారురాజు, రమణ తాతయ్య మాస్టారు రిటైర్డ్ హెచ్‌డబ్ల్యుఓ కన్నయ్య నాయుడు రిటైర్డ్ ఎస్సై ఈశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చోరీ కేసులు ఛేదించిన పోలీసులకు ఎస్పీ మురళీకృష్ణ అభినందన

నర్సీపట్నం, మే 28, ప్రభాతవార్త

నర్సీపట్నం సబ్ డివిజన్లోని నర్సీపట్నం టౌన్, నర్సీపట్నం రూరల్, మాకవరపాలెం, కశింకోట పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీకి గురైన రూ. 8లక్షల విలువైన 11బైక్లను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ కేవీ.మురళీకృష్ణ వెల్లడించారు. ఆదివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో వివ రాలను వెల్లడించారు. జిల్లాలో బైక్‌లో చోరీలపై జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పి (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు, అడిషనల్ ఎస్పీ(పరిపాలన) బి. విజయ భాస్కర్, నర్సీపట్నం ఇన్‌చార్జి అడిషనల్ ఎస్పీ కె.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అనకాపల్లి సీసీఎస్, నర్సీపట్నం టౌన్ సిఐ ఎన్. గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు బృందాలుగా ఏర్పడి చోరీలపై నిఘా పెట్టి, ఛేధించారు. ఎస్పీ వెల్లడించిన వివరాలివి. ఈనెల 28న నర్సీపట్నం మున్సిపాలిటి పరిధిలో బైపురెడ్డిపాలెం, ఐ.టి.ఐ జంక్షన్ దగ్గర కసిమి రోడ్డు నుంచి నర్సీపట్నం వైపుబైక్‌పై వస్తున్న ఆరుగురు వ్యక్తులను అనుమానంపై అదుపులోనికి తీసుకొని విచారించగా వారిలో మాకవరపాలెం మండలం, పైడిపాలకు చెందిన నలుగురు మైనర్లు, నర్సీపట్నం సబ్ డివిజన్ పరిధిలో నర్సీపట్నం టౌన్ పరిధిలో ఆరు, నర్సీపట్నం రూరల్లో రెండు, మాకవరపాలెం, కశింకోట, కాకినాడ జిల్లా పిఠాపురంలో ఒక్కొక్కటి చొప్పున 11 బైక్‌లను చోరీ చేశారు. వాటిని పైడిపాలకు చెందిన రుత్తల వరహాలబాబు, కాకినాడ జిల్లా, కరప మండలం, నడకుదురు గ్రామానికి చెందిన చీపురుపల్లి రాము అనే వ్యక్తులకు అమ్మేందుకు వెళుతుండగా పట్టుకున్నామన్నారు. ఈ కేసులో చోరీకి పాల్పడిన నలుగురు నిందితులతోపాటు వాహనాలను కొన్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. చోరీ కేసును ఛేధించిన అనకాపల్లి సీసీఎస్ సీఐ నీలయ్య, ఎస్సై పి.రమేష్, ఇతర సిబ్బందితో పాటు నర్సీపట్నం టౌన్ సిఐ ఎన్. గణేష్ ఇతర సిబ్బందిని ఎస్పీ కె.వి. మురళీకృష్ణ, ఇతర అధికారులు అభినందించారు. వీరికి రివార్డులను ప్రకటించారు.

## ప్రధాని మనసులోని మాట నూట ఒకటవ (101) భాగంను వీక్షించిన పద్మనాభం బిజెపి నాయకులు

పద్మనాభం,మే 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం, మండల భారతీయ జనతా పార్టీ పద్మనాభ మండల కార్యాలయ ఆవరణలో ప్రధాని మనసులో మాట101 భాగంను వీక్షించడం జరిగింది. ప్రధాని ప్రసంగిస్తూ ప్రియ సోదరి సోదరులారా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ యువ సమ్మేళనము ద్వారా దేశం ఎంతో చైతన్యవంతవంగా ఎదుగుతున్నదని కొనియాడారు ముఖ్యముగా పూర్వ ప్రధానులు లాల్ బహుదూర్ శాస్త్రి జై జవాన్ జై కిసాన్,అటల్ జై విజ్ఞానం అనుసంధానం ద్వారా అభివృద్ధి చేయవచ్చని అన్నారు జల సంరక్షణ ద్వారా నీటిని పొదుపు చేసి మానవ జీవన ప్రగతికి ఉపయోగించుకోవాలని కోరారు. ఆజాద్ కా అమృత్ మహోత్సవ సందర్భంగా 75 అమృత సరోవరాలను 50 వేలకు పైగా అమృత సరోవరాలను జల సంరక్షణ కోసం నిర్మించామని అన్నారు ఏక్ భారత్ శ్రేష్ఠ బాత్ ద్వారా యువ సర్వే యువ సమ్మేళనాన్ని సంధించి దేశ కీర్తి ప్రతిష్టలను దేశ అభివృద్ధిని పెంచుతున్నామని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న గిరిజన పుత్రుల మ్యూజియమును దివ్యాంగుల మ్యూజియంను త్వరలో ప్రారంభిస్తామని తెలియజేశారు దండియాత్ర స్టాట్యూ ఆఫ్ యూనిటీ మీజ్యములు కూడా ప్రజలలో చైతన్యం కలిగిస్తాయని అన్నారు. స్టార్ ట్రోప్‌లో భాగంగా యువత నాచు ద్వారా కాగితం తయారు చేస్తున్నారని వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. విశ్రాంత మిలటరీ అధికారి శివాజీ శ్యామ్ రావు నిరుపేద వారు శ్రీ వెంకటేశ్వర కో-ఆపరేటివ్ సొసైటీని స్థాపించి పక్క రాష్ట్రాలకు విస్తరించి నేడు 18 వేల మందికి పైగా సభ్యులను చేర్చారు. జూన్ 21 ప్రపంచ యోగ దినాన్ని మనం జరుపుకుంటున్నాము. న్యూజిలాండ్ 100 సంవత్సరాలు వయసు ఉన్న తల్లి నాకు ఆశీస్సులు ఇచ్చారు ఈ సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్ బీహార్ రాష్ట్రాలకు చెందిన ఇద్దరు యువతతో ప్రధాని మోడీ ముచ్చటించారు. యువ సమ్మేళనం గురించి వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. మనసులోని మాట ప్రతినెల మీరు రేడియో ద్వారా వింటూ మీ ఆశీస్సులు మీ బలము నాకు అందిస్తున్నారని నేడు తెలుగువారి ఆరాధ్య దైవం రాజకీయ ప్రజ్ఞావంతుడు సినీ రంగా కళాకారుడు ప్రపంచానికి ఆదర్శవంతంగా నిలిచిన ఆంధ్రుడు శ్రీ నందమూరి తారక రామారావు 100వ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుందాం జైహింద్ అని సందేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ వైద్య విభాగం కన్వీనర్ రూపాకుల రవికుమార్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు కిసాన్ మోర్చా అధ్యక్షులు పివివి ప్రసాద్ రావు పట్నాయక్ పద్మనాభం మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో అట్టహాసంగా స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు



పద్మనాభం, మే 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లాపద్మనాభం మండలంలో ఉన్న స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆ మహనీయుని శతజయంతి ఉత్సవాలను కనులు మిరుమిట్లు గొలిపే విధంగా అట్టహాసంగా పద్మనాభం మండల తెలుగు యువత అధ్యక్షులు కేవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగాయి. పద్మనాభ మండలంలోని అన్ని పంచాయతీల నుండి భారీగా కార్యకర్తలు నాయకులు చేరుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు ఎన్టీఆర్ అమరహే ఎన్టీఆర్ అమరహే అనే నినాదాలతో మండల కార్యాలయం ప్రాంగణం మార్మోగిపోయినది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిధి బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిన మహనీయుని సేవలను జీవితాంతం స్మరించుకోవాలి అని తెలిపారు బాణాసంచా కాల్చి ఎన్టీఆర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు మిఠాయిలను ప్రతి ఒక్కరికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ మండల తెలుగు యువత అధ్యక్షులు కేవీ సత్యనారాయణ కృష్ణాపురం ఎంపీటీసీ కే లక్ష్మీ నాయుడు తుని వలస మాజీ సర్పంచ్ ఆర్ఏఎన్ మూర్తి మాజీ ఎంపీపీ కే లీలావతి పద్మనాభ మండల సీనియర్ నాయకులు మజ్జి నందీసు పుప్పాల రమణ విలాస్ ఖాన్ పాలెం టిడిపి సీనియర్ నాయకులు శ్రీను తుని వలస సీనియర్ మహిళా కార్యకర్త నందిని సంగు శ్రీను నల్లి గణేష్ రేవిడి శ్రీను మహిళలు కార్యకర్తలు నాయకులు శతజయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు.

## పాండ్రంగి వేణుగోపాలస్వామి ఆలయంలో మంచినీటి బోరు ఏర్పాటు



పద్మనాభం, మే 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం పాండ్రంగి పంచాయతీలో ఉన్న శ్రీ వేణు గోపాల స్వామి ఆలయంలో ఆదివారం ఈఓ నానాజీ, పాలక వర్గం అనుమతితో తండ్రి కుచ్చెర్లపాటి లక్ష్మీ గణపతి మాస్టారు జ్ఞాపకార్థం తమ స్వంత నిధులతో మంచినీటి బోరు, మోటారు రూ.80వేలతో ఏర్పాటు చేశామనితన క్రీ.శే.కుచ్చెర్లపాటి కుమార్లు శంకరబాబు, శివకుమార్ (బుజ్జి) రామరాజు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జట్లమ్మ తల్లి ఆలయ వ్యవస్థాపకులు చైర్మన్ గ్రామ పెద్దలు ఆర్.ఎస్.దేముడు బాబు పాల్గొని ఆలయ పూజారితో ప్రత్యేక పూజలు చేసి మంచినీటి బోరును ప్రారంభోత్సవం చేశారు. ఈకార్యక్రమంలో భక్తులు మహంతి అప్పలరమణ, అలుగోలు బ్రహ్మం, పి రామకృష్ణ పాండ్రంగి ప్రజలు పాల్గొన్నారు.

## నేడు అనంతవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం



పద్మనాభం, మే 28, ప్రభాతవార్త

పద్మనాభం మండలం అనంతవరం గ్రామపంచాయితీలో సాయంత్రం 5గం.లకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని పద్మనాభం ఎంపీపీ కే.రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో భీమిలి శాసన సభ్యులు అవంతి శ్రీనివాసరావు పాల్గొంటారని తెలిపారు.

## పిడుగుపాటుకు ఐదు మేకలు, ఒక దూడ మృతి

### పశువులు మేపేందుకు వెళ్లిన వ్యక్తులకు తప్పిన ముప్పు



చింతపల్లి, మే 28, ప్రభాతవార్త

పిడుగుపాటుకు మూగజీవాలు మృతి చెందిన సంఘటన అల్లూరి జిల్లా చింతపల్లి మండలం తాజంగి గ్రామ పంచాయతీకి చెందిన రేగుబయలు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ప్రాథమికంగా అందిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పాంగి రామకృష్ణకు సంబంధించిన పశువులు మేతకు వెళ్ళగా ఆదివారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడమే గాక పిడుగులు పడడంతో ఐదు మేకలు, ఒక లేగ దూడ మృత్యువాత పడ్డాయి. ఐదు మేకలు, లేగదూడ మృతి చెందడం వలన రూ.40వేల నష్టం జరిగిందని, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయామని యజమాని రామకృష్ణ తెలిపారు. తమను ప్రభుత్వమే ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా రామకృష్ణ కోరారు.

## స్వర్గీయ ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి...

### రాజీవ్ గాంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత... రూపాకుల రవికుమార్...



పద్మనాభం, మే 28, ప్రభాతవార్త

శఖ పురుషుడి శతజయంతి వేడుకల్లో భాగంగా, పేదలకు వరి అన్నము పెట్టిన నాయకుడుకి ఘన నివాళులర్పించిన రాజీవ్ గాంధీ మానవ సేవ జాతీయ అవార్డు గ్రహీత, రూపాకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పద్మనాభం మండలం ఆంధ్రుల ఆరాధ్య దైవము రాముడు కృష్ణుడు మొదలగు వేషధారణలతో పదికోట్ల ప్రజల హృద యాలలో నిలిచిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. రవికుమార్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 300 చిత్రాలకు పైగా నటించి ప్రపంచంలోనే అత్యధిక ప్రేక్షకు ఆదరణ కలిగిన సినీ నటుడిగా ఎన్టీఆర్ పేరు ప్రఖ్యాతులుగారించారని రాజకీయ నాయకుడిగా ముఖ్యమంత్రిగా పేదల కష్టాలు తెలిసినవాడిగా కూడు, గూడు, గుడ్డ సమాజమే దేవాలయముగా పేదవారే దేవుళ్ళుగా నమ్మి వీరికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పించిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ వరి అన్నం తెలియని పేదలకు కేజీ రెండు రూపాయల బియ్యం అందించి ఆదుకున్నారు ముఖ్య మంత్రిగా పేదలకు పక్కా గృహ నిర్మాణం చేపట్టి ఎనిమిది లక్షలకు పైగా గృహములు అందజేశారు. తెలంగాణలోని పటేల్ పట్వారి వ్యవస్థనురద్దుచేసి పేద ప్రజలను బానిస బంధాల నుంచిస్వేచ్ఛగా తిరిగే టట్లు చేశారు. మండల వ్యవస్థను ప్రారంభించి 1040 మండలాలను రూపుదిద్యారు ఆడపడుచులకు ఆస్తిలో హక్కు కల్పించారు మహిళల కోసం పద్మావతి విశ్వవిద్యాలయం స్థాపించారు. వైద్యుల కోసం ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ స్థాపించారు మహనీయుల సేవలను గుర్తు ఉండే విధంగా ట్యాంక్బండ్ మీద వారి కాంస్య విగ్రహాలను ప్రతిష్ఠించారు దివ్యాంగుల కోసం ఐటిఐని స్థాపించారు. రాజకీయాలలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అన్ని పార్టీల వారిని కలిపి వారికి సారధ్యము వహించారు. తిరుపతి అభివృద్ధి చేసి నిత్య అన్న దానమునకు ప్రారంభించారు. రైతులకు రూ.50లకే కరెంటు అందజేశారు సారా, మద్యంనిషేధించి ఆడపడుచులకు అన్నగా కానుక ఇచ్చారు. బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి 1983 సంవత్సరం జరిగిన ఎలక్షన్స్‌లో 110 పైగా సీట్లను ఇచ్చారు చదువుకున్న యువతకు రాజకీయాలలో ప్రాధాన్యత ఇచ్చారు. కులమత బేధం లేకుండా అన్ని కులాల వారికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు. ప్రజా సంక్షేమమే దృష్టిలో ఉంచుకొని పనిచేసిన ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కేంద్ర ప్రభుత్వం వీరికి భారతరత్న గౌరవ పురస్కారముఇచ్చి గౌరవించాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## పాండ్రంగిలో స్వర్గీయ ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్ డిపి అప్పల నరసింహరాజు



పద్మనాభం, మే 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలంలో ఉన్న పాండ్రంగి గ్రామపంచాయితీలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆదివారం నాడు శత జయంతి ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్ డిపి అప్పల నరసింహరాజు పాల్గొని పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1983 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నన్ను టిడిపి భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి అఖండ విజయంతో గెలిపించి, ఆయన మంత్రివర్గంలో మంత్రిగా స్థానం కల్పించారని ఆజన్మాంతం స్వర్గీయ ఎన్టీఆర్‌కు రుణపడి ఉంటానని తెలిపారు భారతదేశ చరిత్రలోనే సంక్షేమ పథకాలను ఏర్పాటు చేయుటలో ఆ మహానుభావుడికి ఎవరూ సాటిదారని రూ.70 పెన్షన్ పెట్టి కిలో రెండు రూపాయలకే బియ్యం ఇచ్చి పేద ప్రజల ఆర్థిక ఇబ్బందులను తెలుసుకొని న్యాయం చేసిన మహనీయుడని మండల వ్యవస్థను పెట్టి ప్రజల వద్దకే పరిపాలన తెచ్చిన యుగపురుషుడని కొనియాడారు. ఈ కార్యక్రమానికి పాండ్రంగి గ్రామంలో ఉన్న ప్రజలందరూ విచ్చేసి స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.

## పైపులైన్ పగిలి రోడ్డు పగిలి ఏర్పడిన గొయ్యి



భీమునిపట్నం, మే 28, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం చిట్టివలస ప్రాంతం కొండపేటలో భీమిలి ప్రాంతానికి త్రాగు నీరు అందించే పంపు హౌస్ నుండి వచ్చే పైపులైన్ పగిలి రోడ్డు పగిలి గొయ్యి ఏర్పడింది. ఈ గొయ్యిలో మురుగు నీరు చేరి దుర్గంధం రావడం మాత్రమే కాకుండా అందులో పాములు, విషపురుగులు రావడంతో ప్రమాదకరమైన పరిస్థితికి చేరింది. పైపులైన్ నుండి త్రాగు నీరు బయటికి రవడంమే కాకుండా, మరుగుదొడ్లు నుండి గొయ్యిలో చేరిన మురుగు నీరు కూడా ఆ పైపులైన్ లోకి వెళ్లి భీమిలి ప్రాంత ప్రజలకు త్రాగు నీరుతో కలిసి చేరుతుంది. దీని వల్ల భీమిలి ప్రాంత ప్రజలు తీవ్ర అస్వస్థత పాలయ్యే అవకాశం ఉందని భీమిలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి డా.సందీప్ పంచకర్ల హెచ్చరించారు. దీనిపై ఆరు నెలల క్రితం గడప గడపకు ప్రభతం కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతానికి వచ్చిన ఎమ్మెల్యే అవంతికి ప్రజలు తెలిపిన ఇప్పటికీ ప్రయోజనం శూన్యం. ఆదివారం జనసేన పార్టీ తరుపున ఆ ప్రాంతంలో స్థానికులతో కలిసి డా.సందీప్ పంచకం, జనసేన పార్టీ నాయకులు నిరసన తెలిపి, ఆ గొయ్యిను శ్రమదానం చేసి మట్టితో పూడ్చే ప్రక్రియ చేపట్టారు. సమస్య వస్తే తాత్కాలిక పనులు కాకుండా కొత్త పిపులైన్ వెయ్యాలని జనసేన పార్టీ తరపున సందీప్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ నాయకులు చంద్రరావు, శ్రీను బాబు, తగరపువలస ప్రాంత నాయకులు భువనేశ్వరీ, సతీష్, లక్ష్మి, రాజు, దివాకర్, శంకర్ రెడ్డి, ప్రీతం, వెంకట్, స్వరాజ్, వాసు, సురేష్, నానాజీ, శివా, జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వ.ఎన్టీఆర్ జయంతి వేడుకలు

భీమునిపట్నం, మే 28, ప్రభాతవార్త

స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి సందర్భంగా నివాలులు ఘటిస్తూ ఆదివారం ప్రసారమయిన ప్రధాని మోదీ మనసులో మాట (మన్ కి బాత్)లో తెలుగు వారి ఖ్యాతిని దశ దిశలా వ్యాపింపజేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగు సినీ రంగానికి చేసిన సేవలను, ఆయన పోషించిన పౌరాణిక చిత్రాలలోని రాముడు, కృష్ణుడి పాత్రలలో జీవించిన తీరును, ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చేసిన సేవలను కొనియాడుతూ దేశ ప్రజలందరికీ గుర్తుకు తెచ్చేలా శ్రద్ధాంజలి ఘటించడం అభినందనీయమని బిజేపి భీమిలి నియోజకవర్గ కన్వీనర్ కంటుభుక్త రామానాయుడు అన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



ఆనందపురం, మే 28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామా రావు శతజయంతి వేడుకలు లోడ గలవానిపాలెం గ్రామంలో మాజీ జడ్పిటిసి బమ్మిడి ఉమాదేవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పళ్ళు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బమ్మిడి సూర్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు చిరకాన సూరి నాయుడు, కర్రోతు సత్యనారాయణ, ఇల్లిపిల్లి సన్యాసిరావు, నాగోతి రమణ, బంక సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ ఆసనం వద్ద రాజదండం

న్యూఢిల్లీ, మే 28: సెంట్రల్ విస్టాప్రాజెక్ట్‌లో భాగంగా సుమారు 20వేల కోట్ల వ్యయంతోనిర్మించిన నూతన పార్లమెంటుభవనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలు ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఉదయం ఏడు గంటలకు పాత పార్లమెంటు ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహం వద్ద పూజలతోప్రారంభోత్సవం మొదలయింది. 7.30 గంటలకు తొలుత గణపతి హోం నిర్వహించారు. అనంతరం తమిళనాడు మఠాధిశులనుంచి స్వీకరించిన చరిత్రాత్మక రాజదండానికి సాష్టాంగ ప్రమాణంచేసారు. స్పీకర్ ఆసీనులతో కలిసి పార్లమెంటుభవనంలోకి ప్రవేశించిన నరేంద్రమోడీ లోక్‌సభలో సభాపతి ఆసనం పక్కనే ఆ రాజదండాన్ని ప్రతిష్టాపన చేసారు. భవన నిర్మాణంలో పాల్గొన్న కార్మికులను, సిబ్బందిని మోడీ ఘనంగా సత్కరించారు. వారికి శాలువలు కప్పి జ్ఞాపికలు అందచేసారు. ఆతర్వాత అక్కడ నిర్వహించిన సర్వ మత ప్రార్థనల్లోప్రధానిపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులుముఖ్యమంత్రులుఎంపిలు పాల్గొన్నారు. మధ్యాహ్నం 12గంటల తర్వాత జాతీయ గీతం ఆలపించడంతో మరో కార్యక్రమం ఉంటుంది. పూజాకార్యక్రమాలు పూర్తయిన తర్వాత అందరూ లోక్‌సభ,రాజ్యసభ ఛాంబర్లను సందర్శించారు.

## ఈ మాయాఫెస్టోలో ఎవరు పడతారు?

### ట్విట్టర్ వేదికగా ఎంపి విజయసాయి

విశాఖపట్నం, మే 28, ప్రభాతవార్త: ట్విట్టర్ వేదికగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తరతమ బేధాలు లేకుండా ఎన్నో రకాల సంక్షేమ పథకాలు అమలు చేశారు. భవిష్యత్‌లో మరిన్ని సంక్షేమ పథకాలతో ముందుకువెళ్లేందుకు కృతనిశ్చయంతో ఉన్నారు. ప్రజల ముందుకు నవరత్న పథకాలు, మేనిఫెస్టోతో వెళ్లడమే కాకుండా వాటిని తూచ తప్పకుండా అమలు చేసి ప్రజల మన్ననలు పొందారు. అమలు చేయమంటారేమోనని అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో మేనిఫెస్టోనే మాయం చేసిన వారు.. ఇప్పుడు అల్ ఫ్రీ హామీలతో మేనిఫెస్టో ప్రకటించారు. ఈ మాయాఫెస్టోలో ఎవరు పడతారు అని ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి అన్నారు.

## డిఎంహెచ్ఒ పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలి

### వైద్య, ఆరోగ్య సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి హరీశ్‌రావుకు వైద్య, ఆరోగ్య సంఘాల జెఏసి

హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త: రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన డీఎం హెచ్‌వో పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్, వైద్య, ఆరోగ్య సంఘాల జెఏసి నేతలు వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ మరియు వైద్య, ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక ప్రతినిధులు ఆదివారం మంత్రి హరీష్ రావును కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కోసం 38 డీఎంహెచ్‌వో పోస్టుల ఏర్పాటు, నూతనంగా 40 మండలాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పిహెచ్‌సి)ను, యుపీ హెచ్‌సీలను చేసినందుకు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని వైద్యులు, వైద్య సిబ్బందికి సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సివిల్ సర్జన్ ప్రమోషన్స్ ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేసిన డీఎంహెచ్‌వో పోస్టులను సీనియారిటీ ఆధారంగా కేటాయించాలని కోరారు. పబ్లిక్‌హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌లో పనిచేస్తున్న వైద్యులందరికీ సీఏఎస్ క్యాడర్‌తో పాటుగా డీసీఏఎస్, సీఏ క్యాడర్‌లకు కూడా మంజూరు చేయాలన్నారు. పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ కెరియర్ అడ్వాన్స్‌మెంట్ కొరకు టైమ్ అండ్ ప్రమోషన్లను కల్పించాలని కోరారు. పబ్లిక్‌హెల్త్ మేనేజ్‌మెంట్ క్యాడర్ను అమలు చేయాలని, డాక్టర్లకు మొబిలిటీ సపోర్ట్‌ను ఇవ్వాలన్నారు. పల్లె దవాఖానాల్లో పనిచేస్తున్న ఎంబీబీఎస్ డాక్టర్లకు రూ. 52,000 వేతనం మంజూరు చేయాలన్నారు. కాంట్రాక్ట్‌లో పనిచేస్తున్న రెగ్యులర్ కాని వైద్య సిబ్బందికి రెగ్యులర్ రిక్రూట్‌మెంట్‌లో డాక్టర్ల నియామకాల తరహాలో ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రిని కోరారు. సెకండ్ ఏఎన్ఎంలకు పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల ఏరియర్స్ బకాయిలను విడుదల చేయాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న వైద్య సిబ్బందికి రెగ్యులర్ ఎంప్లాయీస్ లాగా ఉద్యోగ భద్రత కల్పించాలని పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కత్తి జనార్ధన్ మంత్రికి విజ్ఞప్తి చేశారు.

## ప్రయోగం నేడే

ఈ రాకెట్ ద్వారా భారతీయ నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్ 01ని అంతరిక్షంలోకి జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. 2021 ఆగస్టు 12న జీఎస్‌ఎల్‌వి ఎఫ్10 రాకెట్ వైఫల్యం చెందింది. అనంతరం ఇస్రో శాస్త్రవేత్తలు వివిధ రకాల రాకెట్లను తయారు చేసి శ్రీహరికోట నుంచి విజయవంతంగా ప్రయోగించారు. అయితే జియో సింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను మాత్రం 22 మాసాల అనంతరం ప్రయోగిస్తుండటం విశేషం. ఇస్రో శాస్త్రవేత్తలకు మొదటి నుంచి జీఎస్‌ఎల్‌వి తరహా రాకెట్లు కొంత ఇబ్బంది పెడుతూనే ఉన్నాయి. 2001లో మొదలైన ఈ సిరీస్ గత 22 ఏళ్లుగా కేవలం 15 రాకెట్లను మాత్రమే తయారు చేశారంటే ఇవి ఎంత క్లిష్టమైనవో ఊహించుకోవచ్చు. దీనికితోడు గత ప్రయోగం సక్సెస్ కాకపోవడంతో శాస్త్రవేత్తలు పూర్తి దృష్టిని కేంద్రీకరించారు. ప్రత్యేకించి మూడవ దశ అయిన క్రయో ఇంజన్‌ను అత్యంత భద్రంగా తయారు చేశారు. అతి శీతల ఇంధనం కలిగిన ఈ దశ పలుమార్లు శాస్త్రవేత్తలకు తలనొప్పి తెచ్చిపెట్టింది. మూడు దశల నిర్మాణం కలిగిన జీఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్‌లో మొదటి దశతో పాటు దాన్ని అంటిపెట్టుకున్న నాలుగు స్ట్రాపాన్లు ఘన ఇంధనంతో నిర్మితమయ్యాయి. రెండవ దశలో ద్రవ ఇంధనం కూరుస్తున్నారు.

**నిర్ణీత సమయానికి మొదలైన కౌంట్‌డౌన్**

శ్రీహరికోటలో ఆదివారం ఉదయం సరిగ్గా 7.12 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించినట్లు శాస్త్రవేత్తలు తెలిపారు. 27 గంటల 30 నిమిషాల కౌంట్‌డౌన్ అనంతరం రాకెట్ అంతరిక్ష ప్రయాణం చేయనుంది. ఈ కౌంట్‌డౌన్‌లో రాకెట్‌లోని రెండవ దశలో ద్రవ ఇంధనం నింపడంతో పాటు అన్ని సాంకేతిక వ్యవస్థలను సరిచూసుకుంటున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్‌తో పాటు దేశంలోని ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు షార్‌లోనే ఉన్నారు.

**నావిగేషన్ ఉపగ్రహం ఎంతో అవసరం**

మన దేశానికి స్వదేశీ నావిగేషన్ సేవలు అత్యంత అవసరంగా ఉన్నాయి. అంతరిక్షంలోకి నావిక్ ఉపగ్రహాల శ్రేణిని ఉపయోగించి వాటి ద్వారా భూ, జల మార్గాలలో వాహనాలు మార్గం చూసుకునే సౌకర్యం ఈ ఉపగ్రహాలకు ఉంది. మనం నిత్యం చెప్పుకునే జీపిఎస్, గూగుల్ వంటి సేవలే ఈ స్వదేశీ నావిగేషన్ సేవలు. మన దేశంతో పాటు చుట్టూ విస్తరించిన ఎటు చూసినా మరో 1500 కిలోమీటర్ల దూరం ఈ నావిక్ పసిగడుతుంది. అందుచేతనే శత్రువుల నుంచి రక్షణకుకూడా నావిక్ ఉపగ్రహాలు ఉపయోగపడతాయని స్పష్టమవు తోంది. పైగా ఈసారి ప్రయోగిస్తున్న 2232 కిలోల బరువు ఉన్న ఎన్‌విఎస్ 01 ఉపగ్రహంలో అత్యాధునిక సాంకేతిక వ్యవస్థలను అమర్చినందున భూమిమీద వాతావరణం, సముద్రంలోని మత్స్యసం పద ఉనికి వంటివి కూడా పసిగట్టడానికి అవకాశం ఉంటుంది.

**రాకెట్ ప్రయోగం తర్వాత ఏమి జరుగుతుంది?**

సోమవారం ఉదయం 10.42 గంటలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి అంతరిక్షంలోకి జీఎస్‌ఎల్‌వి ఎఫ్12 రాకెట్ దూసుకెళ్లిన తర్వాత భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు అత్యంత సమర్థంగా వ్యవహరించాల్సి ఉంది. ఈ రాకెట్ ప్రయోగ సమయాన 51.7 మీటర్ల పొడవు, 420 టన్నుల బరువు కలిగి ఉంటుంది. మొదట నాలుగు స్ట్రాపాన్లు అంటుకుంటాయి. ఎల్ పార్టీలుగా పిలిచే ఈ స్ట్రాపాన్లు ఒక్కొక్కటి 40 టన్నుల ఘన ఇంధనంతో నింపి ఉన్నారు. వీటికి మధ్యలో ఉన్న ఎస్ 139 మొదటి దశలో ఏకంగా 139 టన్నుల ఘన ఇంధనాన్ని కూర్చి ఉన్నారు. అనంతరం కీలకమైన అతి శీతల ఇంధనం కలిగిన క్రయో దశ మొదలవుతుంది. ఈ దశ ప్రయాణం అత్యంత వేగంగా ఎక్కువ సమయం నడుస్తుంది. రాకెట్ ప్రయోగం తర్వాత 1120 సెకన్ల వ్యవధిలో భూమికి 170 కిలోమీటర్ల దగ్గర దూరం, 36,528 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో ఉపగ్రహాన్ని రాకెట్ విడిచిపెడుతుంది. అది క్షేమంగా కక్ష్యలో చేరినట్లు భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు గుర్తిస్తారు. ఆ వెంటనే బెంగళూరు సమీపంలోని హసన్‌తో పాటు మరి కొన్ని ఇస్రో కేంద్రాలు ఈ ఉపగ్రహాన్ని నియంత్రిస్తాయి. దేశానికి 12 సంవత్సరాల పాటు అంతరిక్షం నుంచి ఎన్‌విఎస్ 01 నావిగేషన్ సేవలను అందిస్తుంది. ఇప్పటికే మనం ప్రయోగించిన కొన్ని నావిగేషన్ ఉపగ్రహాలు కాలంతీరిన కారణంగా వాటి స్థానంలో ప్రతి ఆరు నెలలకు ఒక నావిగేషన్ ఉపగ్రహాన్ని ప్రయోగించి భర్తీ చేయాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయోగం విజయవంతం కావాలని దేశ ప్రజలు, ముఖ్యంగా వాహనదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## ఇది మోడీకి పట్టాభిషేకమా?

### ఏదో సింహాసనం అధిష్టిస్తున్నట్లు ఆసంబరమేమిటి?: రాహుల్ ఎద్దేవా

న్యూఢిల్లీ, మే 28: కొత్తపార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని ప్రధాని మోడీ తనకు పట్టాభిషేక మహోత్సవంగా భావిస్తున్నారని ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఎద్దేవాచేసారు. ప్రారంభోత్సవం కార్యక్రమాన్ని ఏదో సింహాసనం అధిష్టిస్తున్నంతగా మోడీ హడావిడి చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంటుభవనం అంటేనే ప్రజల వాణి కేంద్రం అని అర్థమన్నారు. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్‌రమష్ తన తాజా ట్వీట్‌లో నియంతవైఖరిని సొంతంచేసుకున్న ప్రధానమంత్రి పార్లమెంటరీ వ్యవస్థ విధానాలనే ద్వేషించే నాయకుడు తానుమాత్రమే ఉండాలని భావిస్తున్నారని, రాజ్యాంగంలోనే అత్యున్నత స్థానంలో ఉన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతులమీదుగా ప్రారంభోత్సవాన్ని అడ్డుకుని తానే స్వయంగా ప్రారంభించాలనుకోవడం తన నియంతృత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇక రాహుల్‌తోపాటే అనేక మంది ప్రతిపక్ష పార్టీల నాయకులు కూడా మోడీ వైఖరిని దుయ్యబట్టారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంబోత్సవంపై మోడీ వైఖరిని విమర్శించారు. రాష్ట్రీయ జనతాదళ్ అధినేతలు మాట్లాడుతూ కొత్తపార్లమెంటుభశనం మొత్తం ఒక శవపేటికలా రూపొందించారని ఆరోపించారు. దీనిపై బిజెపి తీవ్రంగా ప్రతి ఘటిస్తూ 2024లో ప్రజలు ఆపార్టీని పూర్తిగా శవపేటికలోనికే మార్చేసారని దుయ్యబట్టింది. ఈ ట్విట్టర్‌పోస్టుచేసిన వారిని దేశద్రోహంనేరం కింద అరెస్టుచేయాలని డిమాండ్‌చేసారు. సమాజ్‌వాదిపార్టీ నేత స్వామిప్రసాద్‌మౌర్య మాట్లాడుతూ కేవలం మతఛాందసవాదంతో ఉన్న బ్రాహ్మణ గురువులను మాత్రమే ఈ రాజదండం ప్రతిష్టాపనకు ఆహ్వానించారని దుయ్యబట్టారు. అధికార బదలీకింద ఈ రాజదండాన్ని చివరి గవర్నర్‌జనరల్ లార్డ్ మౌంట్ బాటన్ నాటిప్రధానికి ఇచ్చారన్న లిఖితపూర్వక సాక్ష్యం ఏదైనా ఉందా అని పట్టుబట్టారు. సిరాజగోపాలాచారి, జవహర్‌లాల్‌నెహ్రూ, సిరాజగోపాలా చారిలమధ్య జరిగిన అధికారబదలీ రాజదండం ఇవ్వడంద్వారానే జరిగింద నడానికి ఆధారాలు ఏమీలేవన్నారు.

## ధర రాక ధాన్యాన్ని తగులబెడుతోన్న రైతన్న

### కెసిఆర్ సర్కార్ సిగ్గుతో తలదించుకోవాలి

### వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యానికి విలువ కరువై, చేతులారా ఆ ధాన్యాన్ని తగలబెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీసుకుని వచ్చారంటూ కెసిఆర్ సర్కార్ సిగ్గుతో తలదించుకుని, ఉరివేసుకోవాలి కదా అంటూ వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. ఈమేరకు ఆమె ట్వీట్ చేశారు. మిల్లర్లు 10,12 కిలోల కోతలు పెట్టి దోపిడి చేస్తుంటే, ఈ దొంగ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వడ్లు కొనడం లేదని ఆవేదనతో రైతన్న గుండె చెరువై వడ్లు తగులబెడుతుంటే కనీసం కనికరం కూడా లేదన్నారు. నెల రోజులుగా అన్నదాతలు కొనుగోలు కేంద్రాల్లోనే ఉండి ప్రాణాలు పోతుంటే ఈ నియంత సర్కారుకు సోయి రావడం లేదన్నారు.

పక్క రాష్ట్రాల్లో మీటింగ్‌లు పెట్టి, కిసాన్ సర్కారు అని దిక్కుమాలిన ప్రచారం చేసుకునే కెసిఆర్ దొరకు, మన రాష్ట్రంలో రైతుల కోసం కనీసం సమీక్ష పెట్టే తీరిక కూడా లేదన్నారు. రైతులు రోడ్డెక్కినా, ఆత్మహత్యలు చేసుకుంటున్నా, కెసిఆర్‌కి దున్నపోతు మీద వానపడ్డటే యాసంగిలో 80లోల మెట్రిక్ టన్నులు కొంటామని టార్గెట్ పెట్టుకుంటే ఇప్పటి వరకు మీరు కొనుగోలు చేసింది 38.50లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే అన్నారు. మీ దిక్కులమాలిన పాలనలో రైతు రుణమాఫీ నుంచి పంట కొనుగోలు చేసే వరకు అన్ని మోసాలే అన్నారు.

## కృష్ణపై మూడు ఆనకట్టలు

దిగువన బ్యారేజిలను నిర్మించడం వల్ల పులిచింతల నుంచి హంసలదీవి వరకు నదిలో నీరు నిల్వ ఉంటుందని.. ఇది జలరవాణాకు ఊతమిస్తుందన్నారు. పారిశ్రామీ కరణ దిశలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు వీలుగా ప్రభుత్వం ప్రైవేటు భాగస్వామ్యాన్ని అధికంగా తీసుకుంటుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ వెల్లడించారు. రాష్ట్రంలో పరిశ్రమల పరంగా ముందుకు వచ్చే సంస్థలకు ప్రభుత్వం అనేక రాయితీలను అందిస్తోందన్నారు. రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, కీలకంగా రవాణా వ్యవస్థపట్ల ఆకర్షితమై అనేక విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నట్లు సీఎం జగన్ చెప్పారు. ఆయా పరిశ్రమలో ఉద్యోగ అవకాశాల్లో 75శాతం స్థానికులకే కల్పించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. విశాలమైప కోస్టల్ తీరం ఉన్న మన రాష్ట్రంలో జలరవాణా వ్యవస్థతో పాటు రోడ్డు రవాణా వ్యవస్థతను, విమానరంగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకుకొత్తగా పలు మెగా ప్రాజెక్టులకు సంబంధించిన ప్రతిపాదనలన సీఎం జగన్ ఇప్పటికే ఆమోదించారు. పరి శ్రమల స్థాపనకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో ప్రాధాన్యతను ఇస్తోంది, ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి మండలం ఇనగలూరులో ఇంటలిజెంట్ సెజ్ లిమిటెడ్ (ఫుట్‌వేర్ మ్యానుఫ్యాక్చరింగ్) రెండు దశల్లో రూ.700 కోట్ల పెట్టుబడికి సిద్ధమైన ఆ కంపెనీ ద్వారా 10వేల మందికి ఉపాధి లభించనుంది. రాష్ట్రంలో మెగా ప్రాజెక్టులపై రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపిబి) ప్రతిపాదనలు చేసిందన్నారు.. విశాఖ జిల్లా అచ్యుతాపురం సెజ్‌లె ఎటిసి ఎపి ప్రైవేట్ లిమిటెడ్ (ఆఫ్–హైవే టైర్స్) మొత్తం ర.980 కోట్లు పెట్టుబడి పెట్టనున్న ఆ సంస్థ ద్వారా మొత్తం 2వేల మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడుతుందన్నారు.. రాయలసీమ ప్రాం తంలో నిర్మించతలపెట్టిన ప్రాజెక్టులన్ని నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేస్తామన్నారు. ఇందులో భాగంగానే పేరూరు డ్యాంకు కృష్ణా జలాలను అందించామన్నారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నేరుగా పేరూరు డ్యాంకు నీరు మళ్లించేలా రూ.264.54 కోట్లతో 53.45 కిలోమీటర్ల మేర కాలువ పనులు చేపట్టినట్లు తెలిపారు. పేరూరు డ్యాం దిగువన ఉన్న 10వేలఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. డ్యాంకు సమీపం లో ఉన్న రామగిరి, కనగానపల్లి, చెన్నే కొత్తపల్లి మండలాల్లో భూగర్భ జలాలు పెరిగి పరోక్షంగా మరో 25వేల ఎకరాలు సాగులోకి రానున్నాయన్నారు.. 'హంద్రీనీవా' నుంచి ప్రత్యేక కాలువ ద్వారా పేరూరు డ్యాంకు నీరు తరలించే మార్గంలోనే మరో నాలుగుసాగునీటి రిజర్వాయర్ల నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి నట్లు వివరించారు. ఈ పథకం కెపాసిటీ కుడా పెంచి అదనంగా మరో రెండు రిజర్వాయర్లు అదనంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దీనివలన అదనంగా మరో3.3టీఎంసీల కెపాసిటీని యాడ్ అవుతుందనా న్నరు. ఈ ప్రాజెక్టుకు రూ.830కోట్లుతోనే నిర్మిస్తున్నామన్నారు. హ ంద్రీనీవా జీడీపలి జలాశయం నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా 5.40 టీఎంసీల సామర్ధ్యంతో ఎగువపెన్నా జలశయానికి సంబంధించిన ప్రధాన కాల్వ, ముట్టాల, తోపుదుర్తి, దేవరకొండ, సోమరాండ్లపల్లి జల శయాలు నిర్మించడం జరుగుతుందన్నారు. తద్వారా 75వేల ఎకరాలకు సాగునీటితో పాటుగా, పలు ప్రాంతాలకు మంచినీరు అందుతుందనా న్నరు. రూ.803.96కోట్లు వ్యయంతో పనులు చేపట్టే విధంగా గత ప్రభుత్వం హయంలో 2018 జనవరి24న జీవో జారీ చేసినా పనులు కాలేదన్నారు. మన ప్రభుత్వం అదే సొమ్ముతోనే అదనంగా రెండు రిజర్వాయర్లు పెంచి అదనంగా నిల్వ సామర్ధ్యం పెంచుతున్నామన్నారు. ఈ పథకం ద్వారా 90రోజుల్లో అయిదు జలశయాలల్లో 7.216 టీఎంసీల నీరు నింపి బెలుగుప్ప, కూడేరు, ఆత్మకూరు, కంబదూరు, కనగాన పల్లి, చెన్నే కొత్తపల్లి, రాప్తాడు, రామగిరి మండలాల్లో 75వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు ప్రాజెక్టు కోసం 5,171 ఎకరాల భూమి సేకరించాల్సి వుందన్నారు. ప్రాజెక్టు పనుల్లో భాగంగా జీడిపల్లి జలాశయం నుంచి పెన్నా జలాశయం వరకు 53.45కిలోమీటర్లు ప్రధాన కాలువ, అందులో భాగంగా నాలుగు ఎత్తిపోతల పథకాలు 110 కాం క్రీట్ కట్టడాల నిర్మాణం జరుగుతుందన్నారు. కొత్తపల్లి, ఆత్మకూరు, బాలవెంకటాపురం, మద్దల చెరువు వద్ద నాలుగు ఎత్తిపోతల పథకాలు రాబోతున్నాయన్నారు, ప్రస్తుతం ఉన్న 181 టీఎంసీ ఎగువ పెన్నా జలాశయానికి అదనంగా ముట్టాల జలాశయాన్ని 2.024 టీఎంసీలు, తోపుదుర్తి జలాశయాన్ని 0.992 టీఎంసీలు, దేవరకొండ జలశయాన్ని 0.89 టీఎంసీలు, సోమరవాండ్లపల్లి జలాశయాన్ని 1.50 టీఎంసీల సామర్ధ్యంతో నిర్మిస్తున్నారన్నారు. ఎగువ పెన్నా జలశయం ద్వారా 10వేల ఎకరాలు, ముట్టాల జలశయం ద్వార 18,700ఎకరాలు, తోపుదుర్తి జలాశయం ద్వారా 18వేల ఎకరాలు, దేవరకొండ జలశయం ద్వారా 19,500 ఎకరాలకు ప్రయోజనం లభిస్తుందన్నారు. సోమరివాండ్లపల్లిజలశయం ద్వారా 8,800 ఎకరాలకు ప్రయోజనం కలుగుతుం దన్నారు. కృష్ణాడెల్టాకు అదనపు సాగునీరు అందించేందుకు వీలుగా ఆయకట్టు పరిధి లోని 13.08 లక్షల ఎకరాలకు తగినరీతిలో నీరందించేందుకు చర్యలు చేపట్టినట్లు ముఖ్యమంత్రి జగన్‌స్పష్టం చేసారు. మొదట రెండు ఆనకట్టులు నిర్మించాలని భావిం చినా డెల్టా అవసరాలరీత్యా మరో ఆనకట్ట నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధమైం దన్నారు. అందుకు వీలుగా మూడు ఆనకట్టలకు సంబంధించిన ప్రణాళికను రూపొం దించినట్లు సీఎం జగన్ తెలిపారు. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజిపై ఎగువన ఒకటి, దిగువన రెండు బ్యారేజీలను నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. కృష్ణాడెల్టాలో సకాలంలో ఖరీఫ్ పంటల సాగుకు నీరందించేందుకు దివంగత సిఎం వైఎస్సార్ 45.77టిఎంసిల సామర్ధ్యంతో పులిచింతల ప్రాజెక్టును నిర్మించిన సంగతిని గుర్తుపె ట్టుకోవాలన్నారు. డెల్టాకు మరింత సమర్ధంగా నీరందించేందుకు ప్రకాశం బ్యారేజ్‌కి ఎగువన. పులిచింతలకు దిగువన పదిటిఎంసిల సామర్ధ్యంతో మరో బ్యారేజీ నిర్మిం చాలని నిర్ణయించినట్లు సిఎం చెప్పారు. ప్రకాశం బ్యారేజ్ నుంచి ఈ ఏడాది ఇప్పటి వరకు 1,235.27 టిఎంసిల కృష్ణాజలాలు సముద్రంలో కలిశాయి.

## పార్లమెంటు చరిత్రలో నవశకం

భవనం నిలుస్తుందన్నారు. భారత్ చిత్తశుద్ధి, అంకితభావం ఎలాంటిదో ప్రపంచానికి శక్తివంతమైన సందేశం ఇచ్చామని అన్నారు. భారత్ అభివృద్ధితోనే ప్రపంచ ప్రగతి ముడిపడి ఉంటుందన్నారు. రాజదండం అంశాన్ని ప్రస్తావించినమోడీ బ్రిటిషర్లనుంచి అధికారాలను బదలీకి ప్రతీకగా రాజదండం నిలిచిందని, ఇపుడు ఈ పవిత్ర దండానికి సముచిత గౌరవం లభించిందన్నారు. చోళుల పాలనలో రాజదండాన్ని కర్తవ్యబోధన మార్గదర్శిగా భావించేవారని, సేవా మార్గానికి ప్రతీకగాను, జాతీయతాభావానికి చిహ్నంగాను భావించేవారని మోడీ పేర్కొన్నారు. మన ప్రజాస్వామ్యం మనకు స్ఫూర్తినిస్తుందని, మన రాజ్యాంగం మనకు పరిష్కారవేదికగా నిలుస్తుందని, పార్లమెంటు ఈ పరిష్కార వేదికగా నిలుస్తుందని మోడీ అన్నారు. పాతకొత్తల మేలుకలియకకు చిహ్నంగా ఈ కొత్త భవనం కాంప్లెక్స్ నిలుస్తుందన్నారు. పార్లమెంటుభవనంలో నిర్మాణం పరంగా సుమారు 60 వేలమందికి ఉపాధికలిగిందని, కాంప్లెక్స్‌లో నిర్మించిన డిజిటల్ గ్యాలరీని ఆ కార్మికులకే అంకితంచేస్తున్నట్లుప్రకటించారు. 1250 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో ఈభవనం రెండున్నరేళ్ల రికార్డు వ్యవధిలోనిర్మించడం జరిగిందని మోడీ ప్రకటించారు. పంచాయత్ భవనాలనుంచి పార్లమెంటు కాంప్లెక్స్ వరకూ మా అంకితభావం చిత్తశుద్ధిలో అదే తీరు ప్రస్ఫుటం అవుతుం దనిమోడీ పేర్కొన్నారు. మనకు రాబోయే 25 ఏళ్లఅమృతకాలమని ఈ కాలం లోనే భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. ఈ భవనంలో తీసుకునే ప్రతి నిర్ణయం భారత్ ప్రకాశవంతమైన భవిష్యత్తుకు మార్గం వేస్తుందని, నిరుపేదలు, దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులు, దివ్యాంగుల సాధికారతకు మార్గం వేస్తుందని మోడీ అన్నారు. ఈ భవనంలోని ప్రతి గోడ, ప్రతి ఇటు కూడా నిరుపేదల సంక్షేమానికి గుర్తుగా నిలుస్తాయన్నారు. ఆత్మనిర్భర్‌భారత్‌కు నిదర్శనంగా నిలుస్తుందని మోడీ పేర్కొన్నారు.

**ముందుగా గణపతి హోమం:** అంతకుముందు ఉదయం ఏడు గంటలకే ప్రధానిమోడీ సాంప్రదాయ దుస్తుల్లో ఒకటవ నంబరు గేట్‌నుంచి లోపలికి రాగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్వాగతం పలికారు. వేదమంత్రోచ్ఛారణలమధ్య కర్ణాటక శృంగేరి మఠం ఆచార్యులు వెంటరాగా ప్రధాని గణపతి హోమం నిర్వహించారు. తమిళనాడులోని వివిధ మఠాధీశులనుంచి ఆశీస్సులుపొందిన తర్వాత రాజదండం వారినుంచి స్వీకరించారు ఆతర్వాతనే రాజదండాన్ని వెంటతీసుకుని ప్రదర్శనగా నాదస్వరం మేళతాళాలతో వేద మంత్రోచ్ఛారణల మధ్య కొత్త పార్లమెంటు భవనంలోనికి వెళ్లి స్పీకర్ ఛాంబర్‌కు కుడివైపున ఈ రాజదండాన్ని అమర్చారు. ఈ కొత్తభవనం సాధికారత, కలలకు సాధికారత లభించే దిశగా నిర్మాణం జరిగిందని, ఈ భవనంలో తీసుకున్న నిర్ణయాలన్నీ కూడా భవిష్యత్ భారత్ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. ఈ నిర్మాణంలో పాలుపంచుకున్న కొందరు కార్మికులు ప్రధానిని శాలువలతో సత్కరించారు. టాటాప్రాజెక్టు ఈ భవనాన్ని నిర్మించింది. పార్లమెంటులో నిర్మాణం అయిన రాజ్యాంగహాలు భారత ప్రజాస్వామ్య వారసత్వానికి ప్రతీకగా నిలుస్తుంది. ఎంపిలాంజ్, లైబ్రరీ, వివిధ కమిటీల చాంబర్లు, భోజనశాలలు, విశాలమైన పార్కింగ్ ప్రాంతం అన్నింటినీ కట్టుదిట్టంగానిర్మించారు. ఈ భవనాన్ని 64, 500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించారు. మూడుప్రధాన గేట్లు, జ్ఞానద్వార్, శక్తిద్వార్, కర్మద్వార్‌లుగా నిర్మించారు.

## కొత్త పార్లమెంటులో జగన్

ఓ చారిత్రక అవసరమన్నారు. పార్లమెంటు భవన కార్యక్రమంలో పాల్గొన్న సీఎం జగన్ పలువురు మంత్రులు, అధికారులతో పలు అంశాలపై మాట్లాడారు. ప్రారంభోత్సవానికి హజరైన సీఎం జగన్‌కు ప్రధాని నరేంద్రమోడీ అభినందనలు తెలిపినట్లు సమాచారం. ఢిల్లీ పర్యటనల్లో భాగంగా ఇప్పటికే సీఎం జగన్ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర జలశక్తి శాఖ కేంద్ర మంత్రి గజేంద్రసింగ్‌షేకావత్‌లో బేటీ అయ్యారు. పలు అంశాలపై ఆయన వారితో మాట్లాడారు. లభించిన సమాచారం ప్రకారం హోంమంత్రి అమిత్‌షాతో సీఎం జగన్ బేటీ అయ్యే అవకాశాలున్నాయి. తన ఢిల్లీ పర్యటనల్లో భాగంగానే రాష్ట్రానికి చెందిన అధికార పార్టీ ఎంపీలతో సిఎం జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పలు అంశాలపై వారి చర్చించారు. పోలవరం విషయంలో కేంద్రంతో సమన్వయంతో వ్యవహరించి నిధులు రాబట్టాలని సీఎం జగన్ వారికి మార్గదర్శనం చేసారు. రాష్ట్రానికి రెవెన్యూలోటు నిధులను విడుదల చేయించడంలో ఎంపీలు చేసిన కృషి ఉందని సిఎం వారితో వ్యాఖ్యానించి అభినందించారు. నూతన పార్లమెంటు భవన ప్రారంభ కార్యక్రమానికి వారంతా హాజరయ్యారు.

## బండి సంజయ్.. నోరు అదుపులో పెట్టుకో!

### చేతనైతే ఢిల్లీలో నిరుద్యోగ మార్చ్ చెయ్

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ(బీజేపీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తన నోరు అదుపులో పెట్టుకోవాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హెచ్చరించారు. ఆయన నోటిని యాసిడ్‌తో కాకుండా నిప్పులతో కడిగినా బాగుపడదని అన్నారు. బీజేపీ వంటి పార్టీలు సమాజానికి పట్టిన చీడ అయితే దానికి పట్టిన పీడ బండి సంజయ్ అని ఎద్దేవా చేశారు.

రాజకీయ సంస్కారం లేకుండా సంజయ్ మాట్లా డుతున్నారని కూనంనేని విమర్శించారు. ఖమ్మం జిల్లాకు రాగానే పూనకం వచ్చినట్టు మాట్లాడటం తగదని హెచ్చరించారు. కమ్యూనిస్టు పార్టీలు ఓట్లు, సీట్ల కోసం ఏనాడు తహతహలాడదని స్పష్టం చేశారు. సీట్లకు కోసం బీజేపీ లాగా అడ్డమైన పనులకు పాల్పడమని స్పష్టం చేశారు. ఉద్యోగాల కోసం ఖమ్మంకు వచ్చి నిరుద్యోగ మార్చ్ చేయడం కాదని.. చేతనైతే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని .. ఇవ్వకుండా విఫలమైనందుకు ఢిల్లీలోని ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద నిరుద్యోగ మార్చ్ చేయాలని సూచించారు. తెలంగాణ ప్రజలు, ప్రత్యేకించి ఖమ్మం ప్రజలు బీజేపీకి అధికారమేమోగాని కనీస స్థానాలను కూడా గెలవనివ్వరని అన్నారు.

## ఆరు గంటలు ఇంట్లోనే ఉండి రూ.10లక్షలతో ఉడాయించాడు

### వీడిన దోపిడీ గుట్టు

హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త : జూబ్లీహిల్స్ లోని ఈ నెల 11న చోటు చేసుకున్న దోపిడి కేసులో నిందితుడిని జూబ్లీహిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్–52లో నివసించే వ్యాపారి ఎన్ఎస్ఎన్ రాజు ఇంట్లోకి ఆగంతకుడు ప్రవేశించి గర్భిణి అయిన ఆయన కుమార్తె నవ్య మెడపై కత్తిపెట్టి నగదు దోచుకెళ్లిన సంగతి తెలిసిందే. అర్థరాత్రి దాటాక ఇంట్లోకి ప్రవేశించి ఆరు గంటలకుపైగా అక్కడే ఉండి మద్యం తాగి, నగదు తీసుకొని జారుకున్నాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు 15రోజులుగా నిందితుడి కోసం వెతుకు న్నారు. సీసీ ఫుటేజీని పరిశీలించడంతోపాటు వేలిముద్రలు సేకరించారు. వేలి ముద్రలు లభ్యం కాకపోవడంతో సాంకేతికత ఆధారంగా నిందితుడు సికిందరాబాద్ ప్రాంతానికి చెందిన మోతీరాం రాజేష్‌యాదవ్‌గా గుర్తించారు. శామీర్‌పేట సమీపం లోని ఒక రిసార్ట్‌లో స్నేహితులకు విందు ఇస్తున్న సమయంలో పోలీసులు పట్టుకు న్నట్లు సమాచారం. నిందితుడు రూ.2.50లక్షలతో రాయల్ ఎన్‌ఫీల్డ్ వాహనాన్ని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. వాహనంతోపాటు కొంత నగదును స్వాధీనం చేస్తున్నట్లు సమాచారం.

**అప్పుల బాధ ఎక్కువై..**

రాజేష్‌యాదవ్‌కు అప్పులబాధ ఎక్కువ కావడంతో దొంగతనం చేసి తీర్చాల నుకున్నాడు. జూబ్లీహిల్స్‌లోని పలు ఇళ్లను పరిశీలించాడు. అన్నింటికి గోడలు ఎత్తుగా ఉండి కాపలాదారులు సైతం ఉండటాన్ని గుర్తించాడు. ఈ క్రమంలో ఎన్ఎస్ఎన్ రాజు ఇంటి గోడలు ఎత్తు తక్కువగా ఉండటంతో లక్ష్యంగా చేసుకున్నాడు. నిచ్చెన సాయంతో లోపలికి ప్రవేశించాడు. రాజు కుమార్తె మెడపై కత్తి పెట్టి నగదు కావాలంటూ డిమాండ్ చేశాడు. ఆభరణాలు ఇచ్చినా తిరస్కరించాడు. తొలుత పాతిక లక్షలు డిమాండ్ చేసి..చివరకు ఇంట్లో ఉన్న రూ.2లక్షలతోపాటు బయటి నుంచి అల్లుడు పంపించిన రూ.8లక్షలు కలిపి మొత్తం రూ.10లక్షలతో ఉడా యించాడు.

**ముందే ప్రణాళిక..**

చోరీ చేయడం తొలిసారి కావడంతో ముందుగా దానిపై అవగాహన పెంచుకు న్నాడు. తన సెల్‌ఫోన్ నుంచి ఫోన్‌చేస్తే తెలుస్తుందని.. నవ్య సెల్‌ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసుకొని షాద్‌నగర్ వెళ్లాడు. అక్కడ షాపింగ్ చేస్తూ సీసీ కెమెరాల్లో చిక్కి.. తాను వేరే ప్రాంతానికి వెళ్లడానికి అవసరమైన సామాగ్రి కొనుగోలు చేసిన ట్లుగా పోలీసులకు పక్కదారి పట్టించే ప్రయత్నం చేశాడు. అక్కడి నుంచి మరో క్యాబ్‌లో రాంగోపాల్‌పేట్‌లోని తన నివాసానికి వెళ్లాడు. నిందితుడి కదలికల ఆధా రంగా వేరే రాష్ట్రానికి పారిపోయి ఉంటాడని భావించి అటువైపు దృష్టి సారిం చాడు. ఈ కేసులో దాదాపు 30 మంది పోలీసు అధికారులు నిందితుడిని గుర్తించేందుకు శ్రమించారు.




ప్రసంగిస్తున్న డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య హిమాగ్నరాజ్ భట్టాచార్య

## మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు

### డివైఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.ఎ.రహీం,

హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 28, ప్రభాతవార్త: దేశంలో అన్ని రాష్ట్రాల్లో మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) ఆధ్వర్యంలో 'దేశవ్యాప్త జాతాలు' నిర్వహించబోతున్నట్లు సమాఖ్య జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఎ.ఎ.రహీం, ప్రధాన కార్యదర్శి హిమాగ్నరాజ్ భట్టాచార్య తెలిపారు. డివైఎఫ్ఐ కేంద్ర కమిటీ రెండు రోజుల పాటు జాతీయకమిటీ సమావేశాలు ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ప్రారంభమయ్యాయి. ఈ సమావేశాలకు సంబంధించిన వివరాలను మీడియా ప్రతినిధుల సమావేశంలో ఎ.ఎ.రహీం, హిమాగ్నరాజ్ భట్టాచార్య వివరించారు.

ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లర్ల సమాఖ్య అధ్యక్షుడు, ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లు ఏప్రిల్ 17నుంచి నిరసనలు చేస్తున్నారని, బిజెపి ఎంపిలు బ్రిజ్‌భూషణ్ సింగ్, సందీప్‌సింగ్‌లను తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆందోళనలు చేస్తున్నారని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రెజ్లర్లపై పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని, ఈ రోజు బ్లాక్‌డే అని అన్నారు. పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి మోదీ రాష్ట్రపతి లేకుండా చేయడం దారుణమని, మూఢత్వాన్ని పెంపొందించే విధంగా పార్లమెంట్ భవనాన్ని ప్రారంభించారని అన్నారు. నేడు దేశంలో 30లక్షల ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆ పోస్టులను నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని సమాచార హక్కుచట్టం ద్వారా అందిన సమాచారం అని అన్నారు. సమావేశంలో డివైఎఫ్ఐ అఖిలభారత కార్యదర్శివర్గసభ్యుడు జెక్ థామస్, అనగంటి వెంకటేశ్, సంజీవ్‌కుమార్, కేంద్ర కమిటీ సభ్యులు ఇర్ఫాన్ గుల్, కోట రమేశ్, అనీల్, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి జావెద్ తదితరులు పాల్గొన్నారు.

# కీటకాలకు దూరంగా..



పెరట్లో ఎంతో ఆసక్తిగా పెంచుకొన్న. టొమాటో,. వంకాయ మొక్కలకు పూత మొదలైతే చాలు. కాయలెప్పుడు కాస్తాయో అని ఆశగా ఎదురుచూస్తాం. అదే సమయానికి పురుగుపట్టిందంటే చాలు. మనసంతా ఆందోళనతో నిండిపోతుంది. రసాయనాలతో కాకుండా, ఇంట్లోని సేంద్రియ పదార్థాలతోనే ఈ కీటకాలను పోగొట్టొచ్చు. సహజపద్ధతిలో పోషకాలను అందించి కాయలెక్కువగా కాసేలానూ చేయొచ్చు. టొమాటో ఆకులకు కింది భాగాన ఎక్కువగా తామర పురుగు పడుతుంది. దీన్ని వెంటనే దూరం చేయకపతే మొక్క మొత్తం మీద పట్టినట్లు మారుతుంది. ముందుగా టొమాటో ఆకులను కొన్నింటిని తీసుకొని రెండు కప్పులొచ్చేలా చిన్నముక్కలుగా తరగాలి వీటిని రెండు కప్పుల నీటిలో రాత్రంతా నానబెట్టి, వడకట్టి, కప్పు నీటినికలిపి స్ప్రే సీసాలో నింపాలి. దీన్ని పురుగున్న చోటంతా స్ప్రే చేస్తే చాలు. టొమాటో ఆకుల్లో పుష్కలంగా ఉండే ఆల్కలాయిడ్స్ ఈ కీటకాన్ని నశింపజేస్తాయి. అలాగే నాలుగు వెల్లుల్లి రేకలను చిన్న చిన్న ముక్కలుగా కట్‌చేసి గురుకుగా ఉండేలా చితక్కొట్టాలి. వీటికి ఒక టేబుల్‌స్పూన్ మినరల్ ఆయిల్ కలిపి రోజంతా నాననిచ్చి వడకట్టాలి. ఈ మిశ్రమంలోని సల్ఫర్ పురుగులు దూరం చేస్తుంది.

**పోషకాలను...** టొమాటో, వంకాయ మొక్క ఆకులు పసుపుగా కావడం లేదా వడలినట్లు చుట్టుకుపోవడం జరుగుతుంటుంది. పోషకాలు అందనప్పుడు ఈ సమస్య ఎదురవుతుంది. రెండు కప్పుల క్యారెట్ ముక్కలు లేదా అరటి పండు తొక్కలను లీటన్నర నీళ్లలో 24 గంటలు నాన నిచ్చి వడకట్టాలి. ఇలా ఈ నీటిని రెండు వారాల కొకసారి మొక్కలకు అందించాలి. దీంతో ఐరన్ నైట్రోజన్, పొటాషియం సహ విటమిన్లు సేంద్రియ ఎరువు కూడా మంచి ఫలితాన్నిస్తుంది. అలాగే రెండు కప్పుల కాఫీ పొడిని కలిపిన నీటిని మొక్కలకు చెంచా చొప్పున పోయడం మంచిది. ఎరువులా పనిచేసి పిందెలు ఆరోగ్యంగా వస్తాయి. ❑

# వ్యాపారాభివృద్ధికి సలహాలు కావాలా..



'ఓటమి గెలుపుకి నాంది' అన్నారు పెద్దలు. కొచ్చికి చెందిన అనూజా బషీర్ కూడా అదే సూత్రాన్ని నమ్మింది. కార్పొరేట్ ఉద్యోగాన్ని వదులుకొని.. వ్యాపారంలోకి అడుగుపెట్టిన ఆమె వరుసగా రెండు సార్లు విఫలమైంది. అయినా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా.. ఓటమి నుంచి పాఠాలు నేర్చుకొని.. ముచ్చటగా మూడోసారి విజయం చవిచూసింది. ప్రస్తుతం వ్యాపారాలు/ స్టార్టప్‌లు ప్రారంభించానుకునే వారికి.. వారి వ్యాపారాభివృద్ధికి సంబంధించి అన్ని కోణాల్లో సలహా లిస్తోందామె. 'అసలు వ్యాపారంలోకి రావాలన్న ఆశ, ఆశయం.. రెండూ లేకపోయినా.. అనుకోకుండా ఇదే నా పూర్తి స్థాయి కెరీర్‌గా మారిపోయిందం' టోన్న బషీర్ వ్యాపార ప్రయాణం గురించి తెలుసుకుందాం..

బషీర్ కుటుంబంలో అందరూ ప్రభుత్వాధికారులే. దీంతో ఒక రకమైన క్రమశిక్షణతో కూడిన కుటుంబ వాతావరణంలో పెరిగిన ఆమె కూడా ప్రభుత్వ అధికారి కావాలనుకుంది. ఈ ఆశయంతోనే సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేసింది. అయితే పెళ్లయ్యాక దుబాయ్ వెళ్లిపోయిన ఆమె.. దశాబ్దం పాటు అక్కడే సివిల్ ఇంజినీర్‌గా పనిచేసింది. ఆపై భారత్‌కు తిరిగొచ్చిన ఆమె.. కొచ్చిలోని ఓ ఇంజినీరింగ్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరింది.

**వరుస వైఫల్యాలు....** టీచింగ్ నా ప్రవృత్తి. అందుకే దుబాయ్ నుంచి తిరిగి రాగానే అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగంలో చేరాను. ఓవైపు ఉద్యోగాన్ని ఆస్వాదిస్తూనే.. మరోవైపు బోలెడన్ని విషయాలు నేర్చుకున్నా. విద్యార్థులకు పాఠాలు బోధించడంతోనే సరిపెట్టుకోకుండా. కెరీర్ పరంగానూ వారికి మార్గనిర్దేశనం చేయాలన్న ఆలోచన వచ్చింది. ఈ క్రమంలోనే విద్యార్థుల్లో కెరీర్ నైపుణ్యాల్ని పెంచే ఓ వేదికను ప్రారంభించాలను కున్నా. ఈ ఆసక్తే నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ప్రారంభిం చేందుకు దోహదం చేసింది. ఉద్యోగం వదులుకొని, రూ.10 లక్షల పెట్టుబడితో ప్రారంభించిన ఈ వ్యాపారం లో సక్సెస్ కాలేకపోయా. దాంతో కొన్నాళ్ల పాటు కెరీర్‌కు విరామమిచ్చి ఇంటి బాధ్యతలు నిర్వర్తించా. ఇక 2017లో ఓ మార్కెటింగ్ కంపెనీని ప్రారంభించా. ఈ వేదికగా పలు సంస్థలకు మార్కెటింగ్ వ్యూహాలకు సంబంధించిన సలహాలిచ్చాను. అయితే దురదృష్టవశాత్తూ ఇందులోనూ విఫలమయ్యా. అయినా నిరాశపడ లేదు. ఎలాగైనా వ్యాపారంలో నిలదొక్కుకోవాలని సంకల్పించుకున్నా. అంటూ తన వరుస వైఫల్యాల గురించి చెప్పుకొచ్చింది బషీర్.

**వ్యాపారాభివృద్ధి పాఠాలు......** వరుసగా తన ప్రణాళికలు విఫలమవుతున్నా నిరాశ చెందని బషీర్.. 2019లో మరో సంస్థను ప్రారంభించింది. ఇన్నాళ్లూ తాను ఏ వ్యాపారాభివృద్ధికి సంబంధించిన నైపుణ్యాలపై పట్టు లేక విఫలమవుతూ వచ్చిందో. ఆ మెలకువలనే ఔత్సాహిక వ్యాపారవేత్తలకు/స్టార్టప్‌లు ప్రారంభించే వారికి, కార్పొరేట్ సంస్థలకు అందించాలనుకుంది. 300 డిగ్రీల బిజినెస్ మోడల్‌గా ప్రారంభించిన తన కంపెనీని మరింత అభివృద్ధి చేయడానికి ఏటికేడు కొత్త లక్ష్యాల్ని నిర్దేశించుకొని దాన్ని చేరుకునే ప్రయత్నం చేస్తోందామె.

ourea ఎలాగైతే సవాళ్లను దాటుతుంతూ పర్వతారోహణ చేస్తామో. అదే విధంగా వైఫల్యాలను ఎదుర్కొని, దృఢ సంకల్పంతో వ్యాపారంలో సక్సెస్ కావాలన్న ఆకాంక్షతోనే నా సంస్థకు ఈ పేరు పెట్టుకున్నా. కొత్తగా వ్యాపారాలు/ స్టార్టప్‌లు ప్రారంభించాలనుకునే ఔత్సాహికులకు, కార్పొరేట్ సంస్థలకు.. వారి వ్యాపారాభివృద్ధికి కావాల్సిన నైపుణ్యాలు నేర్పించడమే మా సంస్థ ముఖ్యోద్దేశం. ప్రస్తుతం ఆయా సంస్థల అవసరాల్ని బట్టి.. బ్రాండింగ్, డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, స్ట్రాటజిక్ మార్కెటింగ్, ఎస్ఇఒ సేవలు, వెబ్ డిజైన్ డెవలప్‌మెంట్, అప్లికేషన్ డెవలప్‌మెంట్, వెబ్ మెయింటెనెన్స్, హెచ్ఆర్ మేనేజ్‌మెంట్.. వంటి సేవలంది స్తున్నాం' అంటూ చెప్పుకొచ్చింది బషీర్.

ఆ పట్టుదల కావాలి! .ఇలా మూడేళ్లలో వెయ్యికి పైగా స్టార్టప్‌లు/కార్పొరేట్ సంస్థలకు తమ వ్యాపారభివృద్ధిలో మార్గనిర్దేశనం చేసిన బషీర్.. 'ప్లెక్సీ క్లౌడ్' అనే మరో సంస్థకు సిఎంవోగా కొనసాగుతోంది. ఒకప్పుడు వ్యాపారంలో వరుస వైఫల్యాలు చవి చూసిన ఆమె.. ఇప్పుడు అదే వ్యాపారంలో నలుగురికీ సలహాలిస్తూ.. వారి అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోన్న బషీర్..'40 అండర్ 40 ఇండియన్ అఛీవర్స్ క్లబ్‌లో చోటు దక్కించుకుంది. మరోవైపు ఫోర్బ్స్, ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసిన జాబితాల్లోనూ స్థానం సంపాదించింది. బషీర్ మంచి వక్త కూడా! ఫార్చ్యూన్.. వంటి పత్రికలు విడుదల చేసిన జాబితాల్లోనూ స్థానం సంపాదించింది. బషీర్ మంచి వక్త కూడా ! టెడెక్స్ వంటి వేదికలపై స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేయడంతో పాటు.. వ్యాపార మెలకువలకు సంబంధించిన అంశాలపై మాట్లాడుతూ ఎంతోమంది మహిళల్లో ప్రేరణ కలిగిస్తుంటారామె. ఎట్టి పరిస్థితుల్లోనూ మహిళలు తమ ఆశయాల్ని విడిచిపెట్టకూడదం'టూ స్వీయానుభవంతోనే తనను తాను నిరూపించుకున్నారామె. ❑

## చెలి చిట్కా



నల్లగా ఉన్న వెండి వస్తువులని కొద్ది శానిటైజర్ వేసి తుడవండి. కొత్తవాటిలా మెరుస్తాయి.

# మామిడి పిందెల పచ్చడి



**తెలుగువాళ్లు అవకాయ అంటే ప్రాణం పెడతారు. మరి తమిళ ప్రజలు? వాళ్లకి మామిడి పిందెలతో పెట్టే వడు మాంగాయ్ అంటే మహా ఇష్టం.**

కాయలతో కాకుండా లేత పిందెలతో పెట్టే వడుమాంగాయ్‌కి లేదా పిందెల ఊరగాయకి అక్కడ చాలా డిమాండ్ ఉంది. అందుకే వేసవి రాగానే మైలాపూర్, మాదవరం కూరగాయల మార్కెట్లు ఈ మామిడి పిందెలతో నిండిపోతాయి. ఈ పిందెల్లో కూడా రెండు రకాలుంటాయి. 'కాంబు వడు' ఇది మొదటిరకం. కాడలతో జాగ్రత్తగా కోసి దెబ్బ తగలకుండా సేకరించిన కాయలు. రెండో రకం ఏదైనా గాలివాన వస్తే రాలిపోతాయి. వాటిని ఏరుకొచ్చిన కాయలన్నమాట. వడుమాగాయ్ రుచి తెలిసిన వాల్లు మొదటిరకాన్నే తింటారు. చాలా ఇళ్లలో ఈ ఊరగాయ పెట్టడం ఓ పెద్ద యజ్ఞంలా చేస్తారు. ఆడపిల్లకు సారెలో ఇవ్వడం. కొత్త అల్లుడికి వడ్డించడం చేస్తారు కాబట్టి మనం ఆవకాయ పెట్టినంత నిష్ఠగా పెడతారు. ఈ కాయల్ని మళ్లీ కొయ్యరు. అలానే కాయపళంగా పెట్టేస్తారు. రుచి చాలా బాగుంటుంది. పెట్టుకోవడం కష్టం అనుకొనేవారికి మార్కెట్లో ఈ పచ్చడి రెడీమేడ్‌గా దొరుకు తోంది. పెరగన్నంలోకి చాలా బాగుం టుందట. ❑



# జుట్టు ఒత్తుగా పెరిగేందుకు..

పోషకాహార లోపం, కాలుష్యం, ఒత్తిడి.. వీటన్నింటి ప్రభావం జుట్టుపై పడుతుంది. ఫలితంగా చుండ్రు, జుట్టు పొడిబారడం, రాలడం, నెరవడం, లాంటి సమస్యలు వస్తాయి. వీటిని నియంత్రించాలంటే ఈ ప్రత్యేక మైన పూతలను ప్రయత్నించండి.



**ఒత్తుగా పెరిగేందుకు..** గోరింటాకు పొడి (హెన్నా) లో కొద్దిగా ఆలవ్‌నూనె కలిపి రాత్రంతా నానబె ట్టాలి. మర్నాడు కాస్తంత చక్కెరవేసి తలకు పట్టించాలి. రెండు గంటల తర్వాత కడిగేయాలి. చుండ్రు పోయేందుకు హెన్నాలో కాస్తంత టీపొడి, నీళ్లు పోసి ఏడెనిమిది గంటల పాటు ఉంచాలి. ఆ తర్వాత తలకు రాయాలి. ఇలా చేసే ముందు కొబ్బరినూనె రాసుకుంటే మంచిది.

**నెరపు తగ్గేందుకు..** ఈ సమస్య తగ్గాలంటే.. కాస్తంత గోరింటాకు పొడిలో కొద్దిగా మెంతిపొడి వేసి, కొన్ని నీళ్లు పోసి బాగా కలిపి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత జుట్టుకు పట్టించి గోరింటాకు కడిగేయాల. దీన్ని క్రమం తప్పకుండా వేసుకోవడం వల్ల నెరుపు క్రమంగా తగ్గుతుంది. ❑

# చిన్నారికి వేసవిలో అందమైన టోపీ






ఎండలకు బయట అడుగు పెట్టాలంటే భయమేస్తుంది. కానీ సెలవులు కదా.. ఇంట్లోనే ఉండటం పిల్లలకు నచ్చదు. అలాంటప్పుడు తప్పనిసరిగా ఎక్కడికైనా వెళ్లాల్సి వస్తే.. తల, కళ్లు, ముఖంలో చాలా భాగాన్ని కప్పి ఉంచే టోపీలను పెడితే సరి. రకరకాల రంగుల్లో.. వివిధ ఆకారాల్లో చూడచక్కగా ఉన్న ఈ నయాతరం టోపీలు.. చిన్నారులకు ఎండ నుంచి రక్షణతోపాటు చక్కటి లుక్‌నూ ఇస్తాయి.







# ముందు మనమే మారాలి..

దేశంలో ప్రతి 100 మంది వ్యాపారవేత్తల్లో ఏడుగురే మహిళలు. యూనికార్న్ క్లబ్‌కి చేరిన 136 మందిలో అయిదుగురే ఆడవాళ్లు ఎంత వ్యత్యాసం? ఉద్యోగినులుగా ఎంతోమంది రాణిస్తున్నా.. వ్యాపార



రంగంలోకి రావడానికి భయపడే వారే ఎక్కువ ఓడిపోతే అన్న భయంతోనే సగం ఆలోచన చేయం. మహిళలు.. ఏం చేయగలుగుతారు అన్న సందేహంతో పెట్టుబడిదారులూ ముందురారు. ఏదైనా సాధిద్దామని ఎవరైనా కాస్త ఉత్సాహంగా ఉన్నా అమ్మాయివి. అంత దూకుడొద్దు అంటూ సలహాలు, అలాగని ఆగిపోదామా? ప్రోత్సాహం ఇంటి నుంచి మొదలై తర్వాత టీచర్లు, మెంటార్లు, సమాజం ఇలా కొనసాగాలన్నది నిజమే. అఇతే మన వంతు ప్రయత్నమూ కావాలి. డిజిటల్ కంటెంట్.. ఇప్పుడీ మాట సాధారణమే! దాదాపు దశాబ్దం క్రితం దీన్నే వ్యాపార సూత్రంగా మార్చుకొని రైట్ నాలెడ్జ్ ల్యాబ్స్ ప్రారంభించాం. కొత్త, ఎవరూ ప్రారంభించని దారిలో పయనమంటే ఒడుదొడుకులు సాధారణమే. అయినానిలదొక్కుకున్నానంటే ఆత్మవిశ్వాసమే కారణం. ముందు మనపై మనకి, ఎంచుకున్న మార్గంపై నమ్మకం ఉండాలి. దానికి కష్టపడేతత్వం, అంకితభావం తోడైతే ఎవరైనా సాధించగలరు. ముందు చేయగలనా అంటూ కూర్చోనక మీరు మారండి. నెట్‌వర్క్‌ని పెంచు కోండి. నేరుగానే కలవాలనేముంది? ఆన్‌లైన్ సాయం తీసుకోండి. అవకాశాలు తెలుస్తాయి. వాటిని ఉపయోగించుకోవడమిక మీ వంతు. ❑

# గౌతమ బుద్ధుడు



**భారతదేశాన అలుముకొన్న** అజ్ఞానాంధకార పొరలను తొలగించుటకు అవతరించిన దివ్య పురుషుడు గౌతమబుద్ధుడు. గొప్ప హేతువాదియైన కపిలుని పేర వెలసిన కపిలవస్తులో క్రీ.పూ 563వ ఏట వైశాఖ పౌర్ణమి రోజున శుద్ధోధన, మహామాయల పుత్ర రత్నంగా జన్మించాడు గౌతముడు. ఇరవై తొమ్మిదేండ్ల వయస్సులో పరివ్రాజం స్వీకరించి సత్యాన్ని అన్వేషించాడు. నాలుగు వారాల ధ్యానానంతరం గౌతమునికి జ్ఞానోదయమైంది. ఎన్నో కష్టాల నెదొర్కొని, కుల, మత, ప్రాంత, లింగ భేదాలను ఏ మాత్రం పాటించక అందరికీ ప్రేమనుపంచి, జ్ఞాన బోధ చేసి, 40 సంవత్సరాలు శ్రమించి తన 80వ ఏట కుసీనగర ప్రాంతంలో తనువుచాలించాడు. నాలుగు పరమసత్యాలు, అష్టాంగమార్గం ఆయన బోధనలో అత్యంత ముఖ్యమనవి. వాటిని అవగతం చేసుకొని, ఆచరించిన వారికి నిర్వాణం సిద్ధిస్తుంది. ఖడ్గాన్ని చూపి బెదిరింపక, ప్రలోభాతో లొంగదీసుకోక ప్రపంచ ప్రజలను ఆకర్షించిన వ్యక్తి గౌతమబుద్ధుడు, ఆయన బోధ, ఆయన ప్రేమ.

భరద్వాజుడు ఒక పండితుడు. ధనంజాని అతని భార్య. ఆమెకు గౌతముడంటే ఎనలేని గౌరవం భక్తి ఉండేవి. ఒకరోజు భరద్వాజుని ఆహ్వానంపై వారి ఇంటికి ఎందరో బంధు, మిత్రులు వచ్చారు. భోజన సమయంలో ధనంజాని బుద్ధునిగూర్చి పొగడుతూ నాలుగు మాటలు చెప్పింది. అందరికీ కోపంచ్చి భోజనాన్ని ఉమ్మేసి, పీటలపై నుంచి లేచి వెళ్లిపోయారు. భరద్వాజునికి ఆమెపై కోపం వచ్చింది. అంతకు మించిన కోపం బుద్ధునిపై కలిగింది. అతని అంతుతేలుస్తానని సరాసరి ఆయన వద్దకు వెళ్ళి తిట్ల వర్షం, ప్రశ్నల వర్షం కురిపించాడు. గౌతమ బుద్ధుడు ప్రేమ దృక్కులతో, కరుణాపూరిత సమాధానాలతో అతన్ని ఎదుర్కొని అతని హృదయాన్ని గెలుచుకున్నాడు. భరద్వాజుడు, ధనంజాని పరోపకారమే పరమార్థమై వారి శేషజీవితాన్ని జీవించి తరించారు, ప్రేమసుంధాన్ని వ్యాపింపచేశారు. దుర్మార్గులను సహృదయులుగా, రాతిని రత్నంగా మార్చగల్గినది, మూఢులను జ్ఞానులుగా చేయగల్గినది గౌతమబుద్ధునిబోధ, దాన్ని మించిన ప్రేమ. ఆయన ప్రేమామృతాన్ని, జ్ఞానామృతాన్ని సేవించిన మహాకస్యపుడు, అశ్వఘోషుడు, నాగార్జునుడు, అసంగుడు, వసుబంధుడు, బుద్ధఘోషుడు, ధర్మకీర్తి ఈ జాతికి చేసిన మహోపకారం మరువలేనిది మరువరానిది.

శ్రీ రామకృష్ణపరమహంస,న వివికానందస్వామి, గాంధీమహాత్ముడు, జిడ్డు కృష్ణమూర్తి, ఓషో, సద్గురు జగ్గీవాసుదేవ్ లాంటి మహనీయులందరూ గౌతమ బుద్ధుని గొప్ప తనాన్ని గూర్చి చెప్పేవారే. ఆది శంకరును ప్రచ్ఛన్న బౌద్ధుడు అని అన్నారంటే బుద్ధుని ప్రభావం ఆయనపై ఎంత ఉందో ఊహించవచ్చు. గౌతమబుద్ధుడు దశావతారాల్లో ఒకరై ప్రజల స్మృతి పథంలో శాశ్వతంగానిలచిపోయాడు.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# వంట గట్టు మెరిసేలా..

ఇంట్లో అన్ని ప్రాంతాల్లాగే వంటగట్టు కూడా అతి ముఖ్యమైన ప్రదేశమే. అది శుభ్రంగా లేకపోతే పని కూడా చేయాలనిపించదు. దానికి తోడు చీమలు, ఈగలు వచ్చి చేరతాయి. దీనిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి శుభ్రం చేసుకోవాలి కదా.. దాని కోసం కొన్ని చిట్కాలు తెలుసుకుందాం..

◆ వంట పూర్తవగానే పొయ్యి గట్టుని శుభ్రం చేస్తే చూడటానికి చక్కగా ఉంటుంది. చిందుర్లు, నూనె మరకలు పడితే వంట అవ్వగానే తుడిచేయాలి. దానికోసం వెనిగర్ కలిపిన నీళ్లతే మంచిది వెంటనే అయితే పనీ తేలిక అవుతుంది. దాంట్లో న్యాప్‌కిన్ ముంచి తుడిస్తే చీమలు దోమలను కూడా దరి చేరనివ్వదు.

◆ కూరగాయలు తరిగిన తర్వాత వాటి చెత్త అంతా గట్టుపైన పేరుకుంటుంది. ఇప్పుడు కాదు వంట అంతా అయ్యాక పడేద్దామని అలాగే పెట్టఊడదు. వాటి తేమ, మరకలు క్యాబినెట్‌ని పాడుచేస్తాయి. తరిగేటప్పుడే వాటికోసం పక్కన ఓ డబ్బా పెట్టుకొని దాంట్లో వేసి తర్వాత చెత్తడబ్బాలో పడేస్తే పని సులువవుతుంది.

2. బాగా మరకలు పేరుకుపోయిన గట్టు పైన బేకింగ్ సోడా చేసిన నీళ్లతో తుడిస్తే ఫలితం ఉంటుంది. దుర్వాసనా ఉండదు. దీన్ని శుభ్రం



చేసేందుకు బ్లీచింగ్ అమోనియా లాంటివి అస్సలు వాడకూడదు. ఇవి ఉపయోగిస్తే క్యాబినెట్‌కున్న రంగులు, టైల్స్ దెబ్బతింటాయి.

◆ కిచెన్ గట్టుని తేమగా ఉంచకూడదు. వీలైతే చిమ్నీ లేదా వేడి బయటకు వెళ్లేందుకు తడి ఆరిపోయేందుకు కిటికీకి ఎగ్జాస్ట్‌ఫ్యాన్‌ను బిగిస్తే మంచిది. ❑

# కంటి నిండా నిద్ర పట్టాలంటే..

**నిద్ర లేకపోతే రకరకాల అనారోగ్య సమస్యలు వచ్చిపడతాయి. అందుకే కంటినిండా నిద్రపోవాలని నిపుణులు సూచిస్తుంటారు.**

● ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం అలవాటు చేసుకోవాలి. ● పగటిపూట నిద్రపోకూడదు. ఒకవేళ ఆ అలవాటు ఉంటే మానుకోవడం మంచింది. ఎందుకంటే మధ్యాహ్నం నిద్రపోవడం వల్ల రాత్రినిద్ర ఆలస్యంగా పడుతుంది. దాంతో రోజువారీ టైమ్ టేబుల్ తప్పినిద్రలేమితో రకరకాల ఇబ్బందులు తలెత్తు తాయి. ●రాత్రి సమయంలో కాఫీ, టీలు మానే యాలి. ఇవి తాగితే తొందరగా నిద్ర పట్టదు. పడుకోబో యేముందు గోరు వెచ్చటి పాలు తాగితే త్వరగా నిద్రవస్తుంది. ● పడుకునేముందు ఇతర పనులు గురించి ఆలోచించకూడదు. దానవ్ల నిద్ర పట్టక ఉదయాన సమయానికి లేవలేరు. పనులు కూడా ఓపిగ్గా, హుషారుగా చేసుకో లేరు. ●పడుకునే ముందు మనసుకు నచ్చిన విషయాలు ఆలోచించుకుంటే పీడకలలు రావు. నిద్రాభంగం కాదు. నిచ్చన పాటలు వినడం, నచ్చిన పుస్తకాలు చదవడం వల్ల రాత్రి ప్రశాంతంగా నిద్ర పడుతుంది. ❑

# వంతెనల నిర్మాణం వేగవంతం చేయండి

ఇచ్ఛాపురం, మే 28, ప్రభాతవార్త



ఇచ్ఛాపురం, సోంపేట మండలాల్లో పిఎంజిఎస్‌వై పథకం కింద అనుమతి పొందిన ఐదు వంతెనల నిర్మాణం వేగవంతం చేయాలని సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి కోరారు. ఈ మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖామంత్రి బూడి ముత్యాలనాయుడుకు వినతిపత్రం అందజేశారు. బూర్జపాడు నుంచి డొంకూరు రెండు చోట్ల, బారువ నుంచి రట్టి కండ్రేవు వంతెన, బారువ వద్ద మహేంద్రతనయపై వంతెన, బారువ నుంచి రట్టి రహదారిలో వంతెన నిర్మాణానికి పాలనాపర ఆమోదం, ఆర్థికపరమైన అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అరకభద్ర వంతెన వద్ద అప్రోచ్‌రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని కోరారు. విశ్వసముద్ర ఇంజనీర్ చేపడుతున్న పనులు వేగవంతం చేయాలని కోరారు.

# ఘనంగా ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, మే 28, ప్రభాతవార్త



దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్‌లోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాళ్ల ధర్మా రావు, 11వ వార్డు కౌన్సిలర్ ఆశి లీలారాణి, తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్ యాదవ్, కౌన్సిలర్ నారాయణ బెహరా, నంది గాం కోటి, రంగాల శ్రీను, సదానంద పండా, గిలాయి కృష్ణ, ఎం. వైకుంఠ రావు, కాళ్ల గోపి, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండపోలమ్మ తల్లి సంబరాలు

ఇచ్ఛాపురం, మే 28, ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 20వ వార్డు రత్తకన్న కొండపోలమ్మకాలనీలో కొండపోలమ్మ తల్లి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పీర్లకొండ సమీపంలో గల కొండపోలమ్మ అమ్మవారికి ఊరేగింపుగా వెళ్లి మొక్కుబడులు చెల్లించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. 20వ వార్డు కౌన్సిలర్, జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు తాడి ఆదిరెడ్డి అమ్మవారి గజముద్దను మోసుకుని వెళ్లి మొక్కుబడి చెల్లించి పూజలు నిర్వహించారు.

# మహిళలు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

ఇచ్ఛాపురం, మే 28, ప్రభాతవార్త



మహిళలు ఆరోగ్యసూత్రాలు పాటించాలని అర్బన్‌హెల్త్ సెంటర్ వైద్యులు సుకన్య అన్నారు. అంతర్జాతీయ రుతు క్రమం మరియు పౌష్టికాహారం దినం సందర్భంగా పట్టణ మెప్మా ఆధ్వర్యంలో స్వయంశక్తి సంఘ మహిళలకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. 15 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలు ఇంటిలో ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలో అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు పాల్గొన్నారు.

# పాతపట్నం అమ్మవారి ఆలయంలో పూజలు

ఇచ్ఛాపురం, మే 28, ప్రభాతవార్త



పాతపట్నం గ్రామదేవత నీలమణి దుర్గ అమ్మవారి సంబరాల్లో భాగంగా ఇచ్ఛాపురం జెడ్పీటిసి ప్రతినిధి ఉప్పాడ రాజారెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటవైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఆర్. చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

# ఆలిండియా బ్యాడ్మింటన్ పోటీల అంపైర్‌గా శరత్

కవిటి, మే 28, ప్రభాతవార్త



స్థానిక కవిటి ఉషోదయ బాడ్మింటన్ అసోసియేషన్‌కు చెందిన తుంగాన శరత్ ఈనెల 29 నుంచి జూన్ 3 వరకు ఉత్తరప్రదేశ్ లక్నోలో జరగనున్న ఆలిండియా ఖేలో ఇండియా బ్యాడ్మింటన్ పోటీలకు అంపైర్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ అంకమ్మ చౌదరి ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ఎంపిక పట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు తమరాల జయరాం, లోళ్ల రాజేష్, బెందాళం రమేష్, పాండవ శేఖర్ తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ఐఆర్‌డిఎఐ, టాటా ఏఐఏ మిజోరంలో జీవిత బీమా సదస్సు

ఎచ్చెర్ల, మే 28, ప్రభాతవార్త

2047 నాటికి అందరికీ బీమా అనే ఇన్సురెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎఐ) లక్ష్యంలో భాగంగా మిజోరాంలో బీమా చొచ్చుకుపోవడానికి భారతీయ బీమా పరిశ్రమ సమిష్టిగా కలిసి వచ్చింది. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సురెన్స్, ఇఫ్కో టోక్యో జనరల్ ఇన్సురెన్స్ ఈ కార్యక్రమంకు నాయకత్వం వహిస్తున్నాయి. భారతదేశంలోని ప్రైవేట్ మరియు పబ్లిక్ సెక్టార్‌ల నుంచి జీవిత బీమా సంస్థలు మరియు సాధారణ బీమా సంస్థల మద్దతు దీనికి ఉంది. కార్యక్రమాల పురోగతి, ముందుకు వెళ్లే మార్గాల గురించి చర్చించే ప్రక్రియలో భాగంగా మిజోరాం ప్రభుత్వ కార్యదర్శి లాల్‌రాం సంగసాయిలో, ఐఆర్‌డిఏఐ డిప్యూటీ జనరల్‌మేనేజర్ గౌతమ్‌కుమార్ నేతృత్వంలో మిజోరాంలో సమావేశం జరిగింది.

# రాజకీయాల్లో గుణాత్మక మార్పులకు నాంది పలికింది ఎన్టీఆర్

కోటబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త



రాష్ట్ర, దేశ రాజకీయాల్లో గుణాత్మక మా ర్పులకు నాంది పలికింది స్వర్గీయ నంద మూరి తారక రామారావు అని మాజీ మండల ఉపాధ్యక్షుడు కల్లినాగయ్యరెడ్డి అన్నారు. ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్స వాలు పురస్కరించుకుని స్థానిక పాత బస్టాండ్ వద్ద నున్న ఎన్‌టిఆర్ ఎర్రన్నా యుడు పార్కులో ఉన్న ఆయన విగ్రహా నికిపూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఔన్న త్యాన్ని ఆత్మ గౌరవాన్ని యావత్ ప్రపంచానికి చాటి చెప్పింది ఎన్‌టిఆర్ అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో కృషిచేశారన్నారు. సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, రోణంకి లీలామో హన్, గంగు సుదర్శనరావు, ముద్ద రామదాసు, వాన లక్ష్మి, తంగుడు చక్రధరరావు, లాడి శ్రీనివాసరావు, ధర్మాన నాగరాజు, తంగుడు సునీల్, సనపల కూర్మనాయకులు, గంగులు తదితరులు ఉన్నారు.

# మహానాడులో పాల్గొన్న కురుడు పంచాయితీ కార్యకర్తలు

కోటబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త



ఈ నెల 27, 28 తేదీల్లో రాజమహేంద్రవరం రూరల్ వేమగిరిలో ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని నిర్వహించిన మహానాడులో కురుడు పంచాయతీకి చెందిన పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ మేరకు సీనియర్ కార్యకర్త నాళ్ల ఆదినారాయణ (చిన్ని) టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షులు జి.నర్సింగరావు, బోర నాగభూషణరావు, బోర అప్పారావు, చింతల సింహాచలం, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్

ఆముదాలవలస, మే 28, ప్రభాతవార్త



తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని టీడీపీ పట్టణ అధ్యక్షుడు సంపదరావు మురళీధర్ అన్నారు. పారిశ్రామికవాడలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం టీడీపీ నాయకులు, కార్యకర్తలు విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మురళీధర్ మాట్లాడుతూ తొమ్మిది నెలల్లో అధికారంలోకి వచ్చి బడుగు, బలహీన, ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనార్టీ వర్గాల వారికి రాజకీయంగా వారి ఎదుగుదలకు పునాది వేశారన్నారు. సినీరంగంలో ఏ దేవుడి పాత్ర వేసినాఆ దేవుని మరిపించే విధంగా అన్న ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. భారతదేశంలోనే అన్నా అని పిలిపించుకునే ఏకైక వ్యక్తి ఎన్‌టిఆర్ అన్నారు. తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచ దేశాల్లో చాటి చెప్పిన ధీరుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి పూర్వ వైభవం తీసుకు రావడానికి కార్యకర్తలందరూ సైనికుల్లా పని చేయాలని అన్నారు. తమ్మినేని అమర్‌నాథ్, వందాన ఉదయ్‌కుమార్, బగాది భాస్కరరావు, బొడ్డేపల్లి విజయ్‌కుమార్, ఇంజరాపు విశ్వనాథం, రుప్ప రామచంద్రరావు, గురుగుబెల్లి నాగేశ్వరరావు, బరాటం వైకుంఠరావు, మామిడి చిన్నారావు, జి.పి.ప్రసాద్, కూన అప్పలనాయుడు, గొల్లపల్లి సింహాద్రి, పాల్గొన్నారు.

# కవి పొన్నాడకు ఎన్టీఆర్ పురస్కారంతో సత్కారం

ఆముదాలవలస, మే 28, ప్రభాతవార్త



ప్రముఖ కవి, సాహితీవేత్త, సామాజిక సేవా కార్యకర్త, విశ్వ సాహితి అధ్యక్షులు పొన్నాడ అప్పల నరసమ్మ, చిన్నవాడు సేవా సంస్థ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం ఉపాధ్య క్షులు పొన్నాడ వరహ నరసింహులుకు బెంగుళూ రుకు చెందిన సిసి బ్రౌన్ సేవాసమితి, స్వతంత్ర సమరయోధులు ఇడమకంటి బ్రహ్మారెడ్డి ధార్మిక మం డలి లక్ష్మిరెడ్డి కమిటీ అంతర్జాతీయంగా నిర్వహించిన తెలుగు శతక రచన పోటీలలో పీవీఎన్ మాస్టారు రచిం చిన నందమూరి శతకం ఎంపిక అయినందుకు సదరు శతకాన్ని ఆవిష్కరించి సత్కరించారు. నందమూరి తార కరామారావు శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని రాధాకృష్ణ రాజు, వేటూరి ఆనంద్, బండి ఆదినా రాయణరెడ్డి, విశ్వసాహితి ఉపాధ్యక్షులు కర్నేన జనార్ధనరావు మాస్టారు కవులు, సాహితివేత్తలు పాల్గొన్నారు

# విద్యుత్ ట్రాన్స్‌ఫారం ప్రారంభం

పలాస, మే 28, ప్రభాతవార్త



కాశీబుగ్గ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 19వ వార్డు సూదికొండ జంగాలవీధి వైపు లోవోల్టేజీ సమస్య ఉందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుకు స్థానిక కౌన్సిలర్ శిష్టు బృందావతి గోపి తెలిపారు. సదరు విద్యుత్ లోవోల్టేజీ సమస్య పరిష్కరించాలని స్థానిక విద్యుత్ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. అందుకు స్పందించిన విద్యుత్ అధికారులు సమస్య పరిష్కారం కోసం కాశీబుగ్గ విద్యుత్ సబ్‌స్టేషన్ నుంచి అదనపు లైన్ వేసి 40కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ లైన్ పనులు పూర్తి చేయడంతో 19వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధికార ప్రతినిధి శిష్టు గోపి చేతుల మీదుగా ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించడం జరిగింది. స్థానిక ప్రజలు మంత్రి అప్పలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారి ఎఇ నాగభూషణరావు, స్థానిక నాయకులు సీపాన లోకేష్, తంగుడు కామరాజు, మార్పు చిన్న, వాలంటీర్ కొనారి ఆది, ప్రభావతి, ప్రసన్న పాల్గొన్నారు.

# సేవాతత్పరుడు భాస్కరరావు

కంచిలి, మే 28, ప్రభాతవార్త

సేవా తత్పరుడు పలికల భాస్కరరావు అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ పేర్కొన్నారు. ఆదివారం జాడుపూడి గ్రామం దగ్గర పలికల భాస్కరరావు విగ్రహాన్ని ఆయన కుటుంబీకులు భాస్కరరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు. ఈ విగ్రహాన్ని చైర్‌పర్సన్ విజయసాయిరాజ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పలికల భాస్కరరావు రాజకీయాలకు అతీతంగా అందరికీ సేవలందించి పేరు నిలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవదాసురెడ్డి, ఎంపీటీసీ పలికల జయ, సర్పంచ్ పలికల ద్రాక్షాయణి, పలికల జయరాం, దుర్గాశి ధర్మారావు, బెందాళం శోభన్, లడ్డుకేశ్వరపాత్రో, పిలక చినబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న పాలన సంక్షేమ పాలన

కంచిలి, మే 28, ప్రభాతవార్త

జగనన్న పాలన సంక్షేమ పాలన అని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ పేర్కొన్నారు. కంచిలిలో బర్మాకాలనీ, మెయిన్‌రోడ్డులో గడపగడపకు వైకాపా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పలు గృహాల్లో గృహ యజమానులకు జగనన్న పరిపాలన, సంక్షేమ పథకాలపై వివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దేవదాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రుతుస్రావంపై మెప్మా అవగాహన

ఆముదాలవలస, మే 28, ప్రభాతవార్త



రుతుస్రావంపై స్థిరమైన అవగాహనతోనే మహిళా ఆరోగ్యం మెరుగుపడుతుందని మెప్మా అధికారిణి పి.విజ యకుమారి తెలిపారు. మే 28 అంతర్జాతీయ రుతుస్రావ దినోత్సవం సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో స్థానిక స్వయంసహాయక సంఘాల సభ్యులకు క్షేత్రస్థాయిలో విరివిగా అవగాహన కల్పించారు. ఆధునిక జీవనశైలీలో ఇప్పటికీ రుతుస్రావ సమస్యలపై అపోహలు, మూఢనమ్మకాలు సరి కాదన్నారు. ఈ విషయమై యవ్వన దశలోనే మహిళలకు ఆరోగ్య అవగాహన అవసరమన్నారు. రుతుస్రావ సమస్యలపై మహిళలు మేల్కొంటేనే ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందగలరని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదల ఆశాజ్యోతి ఎన్టీఆర్

నరసన్నపేట, మే 28, ప్రభాతవార్త



పేదల పెన్నిధి, నిరుపేదల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఆదివారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ఎన్టీరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ ఆనాడు స్వర్గీయ ఎన్టీరామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికి ఎన్ని పార్టీలు మారినా ఎంత మంది ముఖ్యమంత్రులు మారిన పేరు మార్పిడి తప్ప ఆయన అందించిన పథకాలు నేటికీ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బెవర రాము, సదాశివుని రాంబాబు, లబ్బ ధనలక్ష్మి, చలపాక మల్లేశ్వరరావు, కోరాడ రామచంద్రరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో బాబూరావుకు సత్కారం

పలాస, మే 28, ప్రభాతవార్త



ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా నందమూరి వీరాభిమానిగా పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొని తన శక్తి మేరకు సేవలందించి అందరి మన్ననలు పొందిన పలాస కుర్రోడు తాళభద్ర బాబూరావును ఉత్తరాంధ్ర నందమూరి అభిమానులు ఘనంగా సత్కరించారు. విశ్వవిఖ్యాత నట సార్వభౌమ కీర్తిశేషులు డాక్టర్ ఎన్‌టి రామారావు శత జయంతి వేడుకలు విజయనగరంలో ఆదివారం ఘనంగా జరిగాయి. నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘానికి పలాస టౌన్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న బాబూరావును నందమూరి మెగా అభిమానిగా సెలెక్ట్ చేసి ఉత్తరాంధ్ర అభిమానుల సమక్షంలో సన్మానం చేశారు. పలాసకు చెందిన శివయ్యకు కూడా చిరు సత్కారం చేశారు. బాబూరావుకు ఉత్తరాంధ్ర జిల్లాల నలుమూలల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి.

శ్రీకాకుళం వార్త 25



# పాత జ్ఞాపకాలు నెమరు వేసుకున్న పూర్వవిద్యార్థులు

కంచిలి, మే 28, ప్రభాతవార్త

కంచిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వవిద్యార్థుల కలయిక అపూర్వంగా జరిగింది. 2002-2003 సంవత్సరానికి సంబంధించి 10వ తరగతి చదివి పాసైన విద్యార్థులు ఆత్మీయ కలయిక ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కంచిలి స్టేట్‌బ్యాంక్ నుంచి మార్కెట్‌యార్డు వరకు 2002-2003 సంవత్సరానికి సంబంధించిన ఉపాధ్యాయులను ఊరేగింపుగా తీసుకు వెళ్లి మార్కెట్‌యార్డులో సన్మానించారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాల చదివే సమయంలో స్నేహంగా ఎంతో కలిసిమెలిసి చదువులు కొనసాగించామని, అందరూ తమ తమ పనుల్లో నిమగ్నమైనప్పటికి ఇలా కలిసి పాతజ్ఞాపకాలు నెమరువేసుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులకు పూర్వవిద్యార్థులంతా సత్కరించి చిరు బహుమతులు అందజేశారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

కోటబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త



మండలంలోని కురుడు పంచాయతీ ఎరకయ్యపేట గ్రామానికి చెందిన మట్ట తులసమ్మ (46) అనుమానస్థితిలో మృతి చెందింది. వివరాల్లోకి వెళితే తులసమ్మ శనివారం సాయంకాలం నుంచి కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుప్రక్కల పరిసరాల్లో గాలించారు. అయితే ఆదివారం గ్రామానికి కొంత దూరంలో ఉన్న ఎర్రబంద చెరువు గట్టుపై ఉన్న టేకు తోటలో తులసమ్మ ఉరి వేసుకుని వేలాడుతుంది. గుర్తించిన గ్రామస్తులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులు తోటకు చేరుకుని వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. టెక్కలి ఇన్‌చార్జ్ సిఐ డి.రాము తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని చెట్టుకు వేలాడుతున్న మృతదేహాన్ని క్రిందికి దించి పంచనామా నిర్వహించారు. అయితే తులసమ్మది ఆత్మహత్య కాదని హత్యేనని అక్రమ సంబంధమే ఇందుకు కారణమని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. తులసమ్మ భర్త గంగులు కొద్దికాలం క్రితమే మృతి చెందగా వివాహం జరిగిన కుమార్తె కళ్యాణి, కొడుకు నవీన్‌లు ఉన్నారు.

# కాలం చెల్లిన వంతెన... పొంచి ఉన్న ప్రమాదం



సంతబొమ్మాళి, మే 28, ప్రభాతవార్త

మండలంలో నౌపడ పూండి రోడ్డులో సీతానగరం గ్రామం వద్ద ముసలి గడ్డపై నిర్మించిన పురాతన వంతెనకు కాలం చెల్లి ఏ క్షణమైనా కూలిపోయే పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారుల కంట పడకపోవడం విశేషం. ఈ వంతెనను మొసలిగడ్డ వంతెన అంటారు. బ్రిటిష్ కాలంలో ఈ వంతెనను నిర్మించారు. సుమారు వందేళ్లకు పూర్వం ఈ వంతెన నిర్మాణం జరిగి ఉండవచ్చని ఒక అంచనా. సుమారు 12 దశాబ్దాలు పూర్తి చేసుకున్న ఈవంతెన ప్రస్తుతం శిధిలావస్థకు చేరుకుంది. వంతెన కింద భాగం చూస్తే ముక్కలు ఊడుతూ ఎప్పుడు కూలుతుందో తెలియని స్థితిలో భయం పుట్టిస్తోంది. పూండి, పలాస, టెక్కలి,సంతబొమ్మాళి, శ్రీకాకుళం నిత్యం రవాణా సాగుతోంది. బస్సులు లారీలు, ద్విచక్ర వాహనాలు ఆటోలతో పాటు భారీ వాహనాలు బరువైన లోడ్‌తో ఈ వంతెనపై తిరుగుతున్నప్పటికీ భారాన్ని మోస్తూ ఇప్పటికీ ప్రజలకి సేవ చేస్తూనే ఉంది. శిధిలావస్థకు చేరుకున్న ఈ వంతెనపై అధికారులు, ప్రజా ప్రతినిధులు నిత్యం ప్రయాణిస్తున్నప్పటికీ ఈ కాలం చెల్లిన వంతెన వారి కంట పడకపోవడం విచారకరం. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోలేదు. ఎప్పుడు ఎలాంటి ప్రమాదం ఎదురవుతుందని వాహనదారులు స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఏళ్ల గడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని చేతులు కాలాక ఆకులు పట్టుకునే కన్నా భవిష్యత్తులో ఘోర ప్రమాదం జరగక ముందే ఈ వంతెన నిర్మాణంపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందిస్తే మంచిది.

# ఆశ్రమానికి రూ.25వేలు వితరణ

హిరమండలం, మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రమైన హిరమండలం పెద్ద కోరాడ సచివాలయం2 సమీపంలో ఉన్న ప్రేమసాయి వృద్ధాశ్రమానికి 25వేల రూపాయలను నరసన్నపేట వాస్తవ్యులు డాక్టర్ యు.సన్యాసిరావు ఆశ్రమ కోఆర్డినేటర్ ఎస్.సాయిబాబాకు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమం సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయని, ఆశ్రమంలో ఉన్న మందిరంల వలన మానసిక ప్రశాంతత కలుగుతుందని, తనవంతుగా కార్పస్‌ఫండ్ నిమిత్తం ఈ 25వేల రూపాయలను వినియోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ అందవరపు వెంకట బుచ్చిబాబు, కమిటీ సభ్యులు బి.సురేష్, కె.నరసింహమూర్తి, పి.పోతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీకొనడంతో వ్యక్తి మృతి

పాతపట్నం, మే 28, ప్రభాతవార్త



పాతపట్నం మండలం బూరగాం గ్రామం చంద్రయ్య కాలనీ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హిరమండలం మండలం కల్లట గ్రామానికి చెందిన కర్ణం కేశవరావు (44) మృతి చెందగా మరో వ్యక్తికి గాయాల య్యాయి. పాతపట్నం అమ్మవారి పండగలకు బంధువుల ఇంటికి విందు భోజనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుందని పాతపట్నం ఎస్సై ఎస్.కామేశ్వరరావు తెలిపారు.

# అమ్మవారిని దర్శించుకున్న జిల్లా ఎస్పీ జి.రాధిక

పాతపట్నం, మే 28, ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న శ్రీనీలమణి దుర్గ అమ్మవారి ఉత్స వాలు (పెద్ద పండగలు) సందర్భంగా ఆదివారం జిల్లా ఎస్‌పి జి.రాధిక అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన, పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఆమెకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు సవిరిగాన కృష్ణారావు, అర్చకులు తోనంగి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కమ్యాచ్‌లోనూ ఆడని ఆటగాళ్లు

## కోట్లుపెట్టి కొన్నా బెంచ్‌కే పరిమితం



న్యూఢిల్లీ: ఐపిఎల్ 2023 సీజన్‌లో కొందరు ఆటగాళ్లు బెంచ్‌కేపరిమితం అయ్యారు. ఫ్రాంచైజీలు జూనియర్ ప్లేయర్లను బేస్‌ధరకే కొనుగోలుచేసి బెంచ్‌కేపరిమితంచేయడం సహజం. కానీ కోట్లాది రూపాయలు కొనుగోలుచేసి ఫ్రాంచైజీలు ఈసీజన్‌లో కొందరిని ఒక్కమ్యాచ్‌లో కూడా ఆడే ఛాన్స్ ఇవ్వలేదు. టీమ్ కాంబినేషన్లతో పాటు నలుగురికంటే ఎక్కువమంది విదేశీ ప్లేయర్లను ఆడించలేక పోవడం లాంటి నిబంధనలవల్ల కొందరు ఆటగాళ్లు ఈ సీజన్‌లో ఒక్కమ్యాచ్‌లోనూ ఆడలేకపోయారు. తోటి ఆటగాళ్లు మైదానంలో సత్తా చాటుతుంటే వీళ్ల వెనుకనుంచి ఉత్తేజపరచడానికే పరిమితం అయ్యారు. ఒక్క మ్యాచ్ ఆడకపోయినా ఫ్రాంచైజీలు వీరికి వేలం ధరలప్రకారం చెల్లించాల్సి ఉంటుంది. కానీ వచ్చే సీజన్‌లో వీరిని రిటైన్‌చేసుకోవడం మిగతా ఫ్రాంచైజీలు కొనుగోలుచేయడం కష్టం అవుతుంది. ఈ సీజన్‌లో ఒక్కమ్యాచ్‌కూడా ఆడని ముఖ్య ఆటగాళ్లలో శివమ్‌మావి ఒకడు. గుజరాత్ టైటాన్స్ ఆరుకోట్లతోకొనుగోలుచేసింది ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడించలేదు. ఆస్ట్రేలియా క్రికెటర్ మాథ్యూవేడ్‌ను కూడా టైటాన్స్ 2.40 కోట్లకు కొనుగోలుచేసింది. గతసీజన్‌లో పది మ్యాచ్‌లు ఆడిన వేడ్ ఈసీజన్‌లో కేవలం బెంచ్‌కేపరిమితంచేసింది. డేవిడ్ మిల్లర్‌కే పాండ్యా ఛాన్స్‌ఇచ్చాడు. ఇక గుజరాత్‌ఖ జట్టు సాయికిషోర్‌ను మూడుకోట్లకు కొనుగోలుచేసినా ఒక్కమ్యాచ్‌లోనూ ఆడించలేదు. గత ఏడాది ఐదు మ్యాచ్‌లు ఆడి ఆరువికెట్లు తీసాడు. తుదిజట్టులో సాయికిశోర్‌కు చోటు ఇవ్వలేదు. ఎలిమినేటర్‌మ్యాచ్‌లో ఆడిస్తారని భావించినా పాండ్యా ఛాన్స్ ఇవ్వలేదు. డెవాల్డ్‌బ్రేవిస్‌ను ముంబయి ఇండియన్స్ గత ఏడాది మూడు కోట్లకు కొనుగోలుచేసింది. గత ఏడాది ఏడుమ్యాచ్‌లు ఆడినబ్రేవిస్ 161 పరుగులుమాత్రమేచేసాడు. ముంబయి ఇండియన్స్ ఈసారి అతడిని రిటైన్‌చేసుకుంది. కానీ తిలక్‌వర్మ వధేరా రాణించడం కామెరాన్‌గ్రీన్ టిమ్‌డేవిడ్‌రూపంలో హిట్టర్లు జట్టులో ఉండటంతో బ్రేవిస్‌కు ముంబయి ఒక్కమ్యాచ్ ఛాన్స్‌కూడా ఇవ్వలేదు. అలాగే 1.2 కోట్లకు వేలంలో కెఎస్‌భరత్‌ను కొనుగోలుచేసిన గుజరాత్ ఫ్రాంచైజీ భరత్‌ను ఆడించలేదు. గతసీజన్‌లో ఆర్సీబీ తరపున 8 మ్యాచ్‌లు ఆడినభరత్ తర్వాత ఢిల్లీకేపిటల్స్‌లో ఆడాడు. కానీ ఆసీజన్‌లో రెండుమ్యాచ్‌లుమాత్రమే ఆడాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌కోసం జట్టులో భరత్ వికెట్‌కీపర్‌గా ఉన్నాడు. అలాగే న్యూజిలాండ్ పవర్ హిట్టర్ ఫిన్ అలెన్ ఐపిఎల్ 2021నుంచి ఆర్సీబీలోనే ఉన్నాడు. కానీ ఆతడికి ఒక్కమ్యాచ్‌లో కూడా ఛాన్స్‌రాలేదు. జట్టులో డుప్లెసిస్, మ్యాక్స్‌వెల్‌రూపంలో ఇద్దరు విదేశీ బ్యాటర్లు ఉండటంతో అలెన్‌కు తుదిజట్టులో చోటుదక్కలేదు. మిగిలిన రెండుస్థానాల్లో బౌలర్లకే ఆర్సీబీ మొగ్గు చూపించింది. దీనితో న్యూజిలాండ్ బ్యాటర్ ఫిన్ అలెన్ ఒక్కమ్యాచ్‌కూడా ఆడలేకపోయాడు.



ఆట

## గైక్వాడ్‌స్థానంలో యశస్విజైస్వాల్

న్యూఢిల్లీ: ఐపిఎల్ ముగిసిన కొద్దిరోజులకే డబ్ల్యుటిసి ఫైనల్‌ప్రారంభం అవుతోంది. వరుసగా రెండోసారి డబ్ల్యుటిసి ఫైనల్‌చేరిన భారత్ ఈసారి ఎలాగైనా గెలిచే పట్టుదలతో ఉంది. ఇప్పటికే కోహ్లీసహా ఐపిఎల్ ప్లేఆఫ్స్ చేరని జట్లకు చెందిన ఆటగాళ్లకు లండన్‌చేరుకుని ప్రాక్టీస్‌ప్రారంభించారు. ఐపిఎల్‌ముగిసాక మిగిలినవారు కూడా లండన్ బయలుదేరి వెళుతున్నారు. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌కోసం చెన్నై సూపర్‌కింగ్స్ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌ను స్టాండ్‌బై ఓపెనర్‌గాప్రకటించిన సెలక్టర్లు ఇపుడు ఆతని స్థానంలో రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్విజైస్వాల్‌ను ఎంపికచేసారు. 26 ఏళ్ల గైక్వాడ్ వచ్చేనెల మూడునాలుగు తేదీల్లో వివాహంచేసుకుంటున్నాడు. అందుకే ఫైనల్‌కు ఐదో తేదీలోగా హాజరుకాలేడు. జూన్ ఏడోతేదీనే ఆసీస్‌తో ఫైనల్‌మ్యాచ్‌మొదలవుతుంది. ఆతడిస్థానంలో రాయల్స్ బ్యాటర్ జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా ఎంపికచేసారు. పెళ్లికారణంగా రాలేకపోవచ్చన అంశాన్ని బిసిసిఐకి గైక్వాడ్ తెలిపాడు. దీనితో హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ ప్రత్యామ్నాయం కోరాడు. జైస్వాల్‌ను బ్యాకప్ ఓపెనర్‌గా జట్టులోకి తీసుకున్నారు. ఐపిఎల్ 2023లో జైస్వాల్ బ్యాటింగ్‌తో చెలరేగాడు. 14 మ్యాచ్‌ల్లో 625 పరుగులుచేసాడు. ఐదు అర్ధసెంచరీలు, ఒక సెంచరీ చేసాడు. రంజీట్రోఫీలో ఐదు మ్యాచ్‌లు ఆడిన జైస్వాల్ 45 సగటుతో 404 పరుగులుచేసాడు. వీటిలో ఒక అర్ధసెంచరీకూడా ఉంది. జైస్వాల్‌కు ఇప్పటికే యుకే వీసా ఉంది. లండన్‌కు ముందే రెడ్‌బాల్‌తో ప్రాక్టీస్‌చేసాడు. ఆదివారం ముంబైలోని జింఖానామైదానంలో రాయల్స్ డైరెక్టర్ జుబిన్ బరూచాతో కలిసి జైస్వాల్ రెండ్‌బాల్‌తోప్రాక్టీస్‌చేసాడు. ఆదివారం రాత్రికే లండన్ వెళతాడని సమాచారం.

## మలేసియా మాస్టర్స్ టోర్నీ విజేత ప్రణయ్!

కౌలాలంపూర్: మలేసియా మాస్టర్స్ 2023 టోర్నీలో భారతస్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ విజేతగా నిలిచాడు. ఆదివారం జరిగినపురుషుల సింగిల్స్ ఫైనల్‌లో ప్రణయ్ 21:19, 13:21, 21:18తేడాతో చైనా షట్లర్ వెంగ్‌హాంగ్ యాంగ్‌ను ఓడించాడు. గంటా 31 నిమిషాలపాటు హోరాహోరీగాసాగిన ఈమ్యాచ్‌లో విజయం కోసం ప్రణయ్ తీవ్రంగా శ్రమించాడు. డ్రాప్‌షాట్లు, సుదీర్ఘర్యాలీలు, స్మాష్‌లతో తొలిగేమ్‌నుంచే ప్రతి పాయింట్‌కోసం ఇద్దరూ షట్లర్లు పోటాపోటీగా ఆడారు. ప్రణయ్ అసాధారణ ఆటతో ఆధిపత్యంచెలాయించి తొలతి గేమ్‌లో గెలుపొందాడు. రెండోగేమ్‌లో చైనా షట్లర్ ధీటుగా బదులివ్వడమేకాకుండాప్రణయ్‌పై పూర్తి ఆధిపత్యంచెలాయించాడు. భారత్ షట్లర్ తప్పిదాలను యాంగ్ తనకు అనుకూలంగా మలుచుకుని గేమ్‌సొంతంచేసుకున్నాడు. ఇపుడు డిసైడర్ మ్యాచ్‌పై ఆధారపడింది. ప్రణయ్ తప్పులు సరిచేసుకుంటూ చెలరేగిపోయాడు. ప్రత్యర్థిజోరు చూపించినా చాకచక్యంగా ఆడిగేమ్ సొంతంచేసుకున్నాడు.



## చెన్నైటీమ్‌ను కలిసిన సురేష్‌రైనా

అహ్మదాబాద్: ఐపిఎల్ 2023 సీజన్ ఫైనల్‌మ్యాచ్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్‌మధ్య జరుగుతోంది. మరికొద్దిసేపట్లోనే ఈమ్యాచ్‌ముగిసి సీజన్‌కు ముగింపు పలకనున్నారు. ఈఫైనల్‌మ్యాచ్‌కి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న సురేష్‌రైనా చెన్నైసూపర్‌కింగ్స్ ఆటగాళ్లను కలిసికాసేపు మాట్లాడాడు. ఐపిఎల్ తొలిసీజన్‌నుంచి రిటైర్మెంట్ వరకూ చెన్నై టీమ్‌కే రైనా ఆడినసంగతి తెలిసిందే. మధ్యలో రెండేళ్లపాటు చెన్నై టీమ్‌పై నిషేధం పడటంతో గుజరాత్ లయన్స్‌జట్టుకి రైనా ఆడాడు. ఐపిఎల్ ఫైనల్ మ్యాచ్ కోసం మైదానంలో చెన్నైటీమ్‌లోని పాతమిత్రలతో కాసేపు ముచ్చటించినరైనా ఫైనలిస్టు గుజరాత్‌టైటాన్స్ హెడ్‌కోచ్ ఆశిష్‌నెహ్రాతోనూ జోక్‌లు వేస్తూ కనిపించాడు. ఈ మేరకు చెన్నై సూపర్‌కింగ్స్ ఓ విడియోను సోషల్‌మీడియాలోషేర్‌చేసింది. సురేష్‌రైనా రాకని నమ్మలేనట్లు కళ్లుతుడుచుకని మరీచూస్తూ దీపక్‌చాహర్ ఆటపట్టించాడు. కానీ ఆటైమ్‌లో ధోనీ ప్రాక్టీస్‌సెషన్‌లో లేడు. దాంతో ఇద్దరూ కలవలేకపోయారు.

## ఐపిఎల్‌కు అంబటిరాయుడు గుడ్‌బై



చెన్నై: చెన్నైసూపర్‌కింగ్స్ ఆటగాడు అంబటిరాయుడు ఐపిఎల్‌కు రిటైర్మెంట్‌ప్రకటించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగే ఐపిఎల్ ఫైనల్‌మ్యాచ్ తన కెరీర్‌లో చివరిదని వివరించాడు. ఈమేరకు ట్వీట్‌చేసాడు. 2010లో ఐపిఎల్‌లో అరంగేట్రంచేసిన రాయుడు ముంబయి ఇండియన్స్ చెన్నై సూపర్‌కింగ్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ఇప్పటివరకూ 203 మ్యాచ్‌లు ఆడి 28.29 సగటుతో 4329 పరుగులుచేసాడు. ఆతడి ఖాతాలో ఒక సెంచరీకూడా ఉంది. 2010:2017వరకూ ముంబయి ఇండియనన్స్‌కుప్రాతినిధ్యం వహించిన రాయుడు నిలకడగా ఆడుతూ జట్టులో కీలక ఆటగాడిగా మారాడు. ఎన్నో మ్యాచ్‌ల్లో ముంబయిని ఇంటిచేత్తో గెలిపించాడు. ఇప్పటివరకూ ఐదు టైటిల్స్ గెలిచిన అంబటిరాయుడు గుజరాత్‌పై చెన్నై గెలిస్తే ఆరోటైటిల్ గెలిచిన జట్టులో కూడా గెలిచిన ఆటగాడిగా నిలుస్తాడు. ముంబయి ఇండియన్స్ తరపున 2013, 2015, 2017, చెన్నై సూపర్‌కింగ్స్ తరపున 2018, 2021లో టైటిల్‌ను అందుకున్నాడు. 2018లతో సిఎస్కే ఛాంపియన్‌గా రావడంలో రాయుడితే కీలకపాత్ర. ఆసీజన్లట 16 మ్యాచ్లఉ ఆడి 43 సగటుతో 602 పరుగులుచేసాడు. అదేసీజన్‌లో ఐపిఎల్‌లో శతకం కూడా నమోదుచేసాడు.

## పృథ్వీషా ఒక సూపర్‌స్టార్ అనుకుంటాడు!

### గిల్ చిన్ననాటికోచ్ కార్సాన్ గర్వి



ముంబయి: ఫామ్‌కోల్పోయి తిరిగి ఫామ్‌కోసం తాపత్రయ పడుతున్న పృథ్వీషాపై శుభ్‌మన్‌గిల్ చిననాటికోచ్ కార్సాన్‌గర్వి సంచలన వ్యాఖ్యలుచేసాడు. పృథ్వీషా వైఖరి సక్రమంగా ఉండదని, తానొక సూపర్‌స్టార్ అని ఊహించుకుంటూ ఉంటాడని అన్నాడు. ఎవరూ తనను టచ్‌చేయలేరని భావించేవాడని ఆయన అన్నాడు. ఐసిసి అండర్19 జట్టులో ఆడుతూ ప్రపంచకప్ గెలిచిన జట్టులో శుభ్‌మన్‌గిల్‌తోపాటు పృథ్వీషా ఇద్దరూ ఆడాడు. ఇద్దరు ఆటగాళ్లు ఒకరు ఢిల్లీకేపిటల్స్ మరొకరు గుజరాత్ టైటాన్స్‌లోను ఉన్నారు. ఓపెనర్‌గా గిల్‌మూడు ఫార్మాట్లలోనూ రాణిస్తున్నాడు. పృథ్వీషా మాత్రం జట్టులోస్థానంకోసం తీవ్రప్రయత్నాలుచేస్తున్నాడు. ఈక్రమంలో గిల్‌చిన్ననాటికోచ్ షాపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 2018 అండర్19 ప్రపంచకప్‌ను గెలిచిన జట్టులో ఇద్దరూ ఉన్నారు. ఇపుడు పృథ్వీషాపరిస్థితి ఏమిటి?శుభ్‌మన్‌గిల్ ఎక్కడ ఉన్నాడు. ఇద్దరు వేర్వేరు కేటగిరీ ప్లేయర్లుగా మారిపోయారు. పృథ్వీషా ఎప్పుడూ స్టార్‌గా ఫీలవుతూ ఉంటాడు. ఎవరూ తనని అందుకోలేరని భావిస్తాడు. అయితే ఆతడు అర్థంచేసుకోవాల్సిన కీలక విషయం ఒకటుంది. అంతర్జాతీయ క్రికెట్‌లోకానీ రంజీట్రోఫీలోనైనా సరే బ్యాటర్ ఔట్‌కావడానికి ఒకే ఒక్కబంతి చాలు. దూకుడుగా ఆడితే సరిపోదు. క్రమశిక్షణ చాలాముఖ్యం. బ్యాటింగ్‌పై నిరంతరసాధనచేస్తూ ఉండాలి. క్రీజులో పాతుకుపోతే పరుగులు ఆటోమేటిక్‌గా వచ్చేస్తాయి. ఇప్పటికైనా సమయం మించిపోలేదు. పృథ్వీషా కష్టపడితే మళ్లీఫామ్ అందుకోవచ్చు గిల్, పృథ్వీషా ఒకే వయసు కలిగినవాళ్లు. గిల్‌కష్టపడ్డాడు.ఇపుడు ఫలితం ఆస్వాదిస్తున్నాడు. షా మాత్రం చేయలేకపోయాడు. ఇప్పటికీ జట్టులోస్థానం కోసం పోరాడాల్సిన పరిస్థితిలో ఉన్నాడని గర్వి అన్నాడు.

# ఎస్‌బిఐ కార్డ్స్‌కు రూ.2లక్షల పెనాల్టీ

ముంబై, మే 28: ఎస్‌బిఐకి షాకిచ్చిన వినియోగదారుల ఫోరమ్. తప్పుడు క్రెడిట్‌కార్డు బిల్లు పంపినందుకు కస్టమర్‌కు రూ.2 లక్షల పెనాల్టీ చెల్లించాలని ఆదేశం మీరు క్రెడిట్‌కార్డును ఉపయోగిస్తే, మీరు కొన్ని ముఖ్యమైన విషయాలను




జాగ్రత్తగా చూసుకోవాలి. లేదంటే ఇబ్బందుల్లో పడవచ్చు. మీ అవగాహనలో కొంత భాగం మిమ్మల్ని ఈ ఇబ్బందుల నుంచి బయట పడేయగలదు. ఎందుకంటే క్రెడిట్ కార్డు చెల్లుబాటు గడువు ముగిసిన తర్వాత బిల్లును కస్టమర్‌కు పంపినందుకు ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్ రూ.2 లక్షల జరిమానా విధించినటువంటి ఉదంతం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఢిల్లీ వినియోగదారుల ఫోరమ్, విచారణ తర్వాత సేవలో లోపం కారణంగా కస్టమర్‌కు రూ.2 లక్షలు చెల్లించాలని కంపెనీని ఆదేశించింది. కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి వ్యతిరేకంగా కస్టమర్ తన క్రెడిట్ కార్డు గడువు ముగిసిందని, నా వద్ద ఎలాంటి బిల్లు బకాయి లేదని వినియోగదారు ఫోరమ్‌కు ఫిర్యాదు చేశాడు. అయినప్పటికీ కంపెనీ నాకు బిల్లును పంపింది. బిల్లు డిపాజిట్ చేయాలని పదే పదే వేధించారు. ఆ తర్వాత బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. అయితే ఉద్దేశపూర్వక ఎగవేతదారుల కోసం సిబిల్ సిస్టమ్‌లోని కస్టమర్‌ను కంపెనీ బ్లాక్‌లిస్ట్ చేసిందని ఫోరమ్ తన దర్యాప్తులో గుర్తించింది. దీని కారణంగా క్రెడిట్ కార్డు కోసం అతని దరఖాస్తు తిరస్కరించబడింది. అక్కడ అతను దాదాపు రెండు దశాబ్దాలుగా ఉన్నారు. రెగ్యులర్ ఖాతా నిర్వహించాడు. ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫిర్యాదు దారుకు సేవలను అందించడంలో విఫలమైందని, క్రెడిట్ రేటింగ్ పరంగా ఫిర్యాదు దారుకు జరిగిన నష్టాన్ని ఇంకా ద్రవ్యపరంగా కొలవలేదని కమిషన్ అభిప్రాయపడింది. కంపెనీకి వ్యతిరేకంగా శిక్షార్హమైన నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించాలని, అందువల్ల రెండు నెలల్లోగా కంపెనీకి 2 లక్షల రూపాయల మొత్తాన్ని పరిహారంగా చెల్లించడం ద్వారా ఫిర్యాదుదారుడికి పరిహారం ఇవ్వాలని, లేని పక్షంలో 3 లక్షల రూపాయల వరకు జరిమానా విధించాలని పేర్కొంది. ఏప్రిల్ 2016లో గడువు ముగిసేలోపు తన కార్డును రద్దుచేయమని, పునరుద్ధరించవద్దని కంపెనీని అభ్యర్థించామని, పరిహారం కోరుతూ ఒక కస్టమర్ చేసిన ఫిర్యాదుపై ఫోరమ్ మే 20న ఆర్డర్ ఇచ్చింది.

# గడువు ముగుస్తున్న పాన్-ఆధార్ లింక్!

న్యూఢిల్లీ, మే 28: కొన్ని ఆర్థిక సాధనాలు, గుర్తింపు పత్రాలకు సంబంధించి ఇచ్చిన గడువు జూన్ 30తో ముగిసిపోనుంది. ఇందులో పాన్ ఆధార్ లింక్ కూడా ఒకటి. ఇలాంటి ముఖ్యమైన వాటిని వెంటనే పూర్తి చేసుకోవడం వల్ల తర్వాత కంగారు పడాల్సిన అవసరం ఏర్పడదు. పాన్‌ను ఆధార్‌తో అనుసంధానించుకోవడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. పాన్ తీసుకున్న ప్రతి ఒక్కరూ ఆదాయ పన్ను శాఖ వెబ్‌సైట్‌కు వెళ్లి ఆధార్ నంబర్‌తో అనుసంధానించుకోవాలి. ఇప్పటికే పలు విడతలుగా ఈ గడువును పొడిగిస్తూ వచ్చారు. మరో విడత గడువు ఇస్తారన్నది ఇప్పుడే చెప్పలేం. గడువు కోసం చూడకుండా లింక్ చేసుకోవడమే బెటర్. ఒకవేళ లింక్ చేసుకోకపోతే, గడువు పొడిగించకపోతే, జూన్30 తర్వాత పాన్ పనిచేయదు. పాన్ పని చేయకపోతే పెట్టుబడి సాధనాలతో లింక్ తెగిపోతుందని అనుకోవాలి. బ్యాంకు ఖాతాల్లో డిపాజిట్ల పరంగా కూడా సమస్య ఎదురుకావచ్చు. ఉద్యోగుల భవిష్యనిధి సంస్థలో సభ్యులైన వారు తమకు అధిక పింఛను కోరుకుంటే జూన్ 26వరకు ఆప్షన్



నమోదు చేసుకోవచ్చు. మే 3 వరకు ఉన్న గడువును పొడిగించారు. ఆధార్‌కార్డు దారులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్‌చేసుకునే అవకాశాన్నియుఐడిఎఐ ఆఫర్ చేస్తోంది. మార్చి 15 నుంచి జూన్ 14 వరకు ఈ అవకాశం కల్పించింది. ఆధార్‌లో చిరునామా మార్చుకోవాలంటే ఉచితంగా చేసుకోవచ్చు. మైఆధార్ పోర్టల్ నుంచి ఉచితంగా చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్‌లో ఆధార్ కేంద్రానికి వెళ్లి చేసుకుంటే రూ.50 ఫీజు చెల్లించాల్సిందే. గుర్తింపు ధృవీకరణ, చిరునామా ధ్రువీకరణ పత్రాలను అప్‌లోడ్ చేయడం ద్వారాతమ డెమోగ్రాఫిక్ సమాచారాన్ని తిరిగి చెల్లుబాటు అయ్యేలా చేసుకోవచ్చని యుఐడిఎఐ సూచించింది. లాకర్ ఒప్పందాల విషయంలో కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. కనుక లాకర్ కలిగిన ఖాతాదారులతో తిరిగి తాజా ఒప్పందాలు చేసుకోవాలని బ్యాంకులకు ఆదేశాలు వెళ్లాయి. 2023 డిసెంబరు 31నాటికి దశలవారీగా దీన్ని పూర్తి చేయాలని కోరింది. ముఖ్యంగా 50శాతం లాకర్ల ఒప్పందాలను జూన్ 30 నాటికి తాజాగా కుదుర్చుకోవాలని ఆదేశించింది. కనుక లాకర్ ఉన్న వారు కొత్త ఒప్పందంపై సంతకం చేయాల్సి ఉంటుంది.

# కొత్త బిజినెస్‌లోకి రిలయన్స్

న్యూఢిల్లీ, మే 28: ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ గత కొన్ని త్రైమాసికాలుగా విస్తరణపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా అనేక కంపెనీల్లో వాటాల కొనుగోళ్లు, కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టడం, సొంత బ్రాండ్ ఉత్పత్తులను దేశీయ మార్కెట్లోకి తీసుకొస్తోంది. ఈ క్రమంలో రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌కు చెందిన ఎఫ్‌ఎంసిజి విభాగం, దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ దేశంలోకి ప్రసిద్ధ కార్న్ చిప్స్ స్నాక్స్ అలన్స్ బగ్ల్స్‌ను తీసుకొస్తున్నట్లు ప్రకటించింది. ఈ స్నాక్స్ ఇప్పటికే యుకే, మిడిల్ ఈస్ట్ దేశాల్లో మంచి ఆదరణ కలిగి ఉంది. తాజా నిర్ణయంతో రిలయన్స్ ఇండస్ట్రీస్ విదేశీ స్నాక్స్ విభాగంలోకి ప్రవేశిస్తోంది. అలన్స్ బగ్ల్స్ బ్రాండ్ మార్కెట్లో 50యేళ్లకుపైగా గొప్ప వారసత్వాన్ని కలిగి ఉంది. జనరల్ మిల్స్ యాజమాన్యంలో పోర్ట్‌ఫోలియోలో ఈ కంపెనీతో పాటు పిల్స్‌బరీ, బెట్టీ క్రోకర్, నేచర్ వ్యాలీ, హాగెన్-డాజ్, చీరియోస్, ఓల్డ్ పాల్ పాసో, అన్నీస్, వాంచై ఫెర్రీ వంటి మరిన్ని ప్రముఖ బ్రాండ్లు ఉన్నాయి. ఆకాంక్షగల భారతీయులు ప్రీమియం ఆఫర్‌లను రుచి చూడాలని, ఆస్వాదించాలని కోరుకుంటున్నట్లు రిలయన్స్ యాజమాన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. తమ ఎఫ్‌ఎమ్‌సిజి పాదముద్రను విస్తరించాలని అంబానీ కంపెనీ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది. భారత వినియోగదారుల కోసం ఈ చిప్స్ కేవలం రూ.10 ప్యాకేజీ నుంచి అందుబాటులో ఉంటాయని కంపెనీ వెల్లడించింది. ఒరిజినల్, టొమాటో అండ్ చీజ్ వంటి ఫ్లేవర్స్ అందుబాటులో ఉంటాయని తెలిపింది. జనరల్ మిల్స్ భారత దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన బ్రాండ్లలో ఒకటైన బగ్ల్స్‌ను కలిగి ఉన్నందుకు థ్రిల్‌గా ఉందని ఫైనాన్స్ డైరెక్టర్ అభిప్రాయ పడ్డారు. ఈ చిప్‌ల విడుదల ముందుగా కేరళ నుంచి మొదలై క్రమంగా దేశమంతటా విస్తరించనుంది.




## వాణిజ్యం

# ప్రజ్ ఇండస్ట్రీస్ షేర్లకు భారీ రిటర్నులు

ముంబై, మే 28: పెన్నీ స్టాక్స్ చాలా రిస్క్‌తో కూడుకున్నవి. అయితే కొన్ని సార్లు ఇవి లక్షలను లక్షలు, కోట్లుగా మార్చి ఇన్వెస్టర్ల తలరాతను మార్చేస్తుంటాయి. అదేవిధంగా ప్రజ్ ఇండస్ట్రీస్ షేరు కూడా ఒకప్పుడు కేవలం 20 పైసల ధర కలిగిన ఈ కంపెనీ స్టాక్ ప్రస్తుతం తన ఇన్వెస్టర్ల తలరాతలు మార్చి మల్టీబ్యాగర్ రాబడులను అందించింది. దాదాపు 22యేళ్ల కిందట ఈ కంపెనీ స్టాక్ ధర 20 పైసలు మాత్రమే ఉన్నప్పటికీ ప్రస్తుతం దాని ధర రూ.386కి చేరుకుంది. జులై 14, 1995లో ఈ స్టాక్ ధర రూ.10.10 వద్ద ఉండగా, ఆ తర్వాత 2001 సెప్టెంబరు 17 నాటికి 20 పైసలకు తగ్గింది. తాజాగా మార్చి త్రైమాసికంలో బలమైన రాబడులను అందించడంతో స్టాక్ ధర 4.90 శాతానికిపైగా పెరిగింది. దీంతో స్టాక్ శుక్రవారం మార్కెట్లో తన ప్రయాణాన్ని రూ.374.40 వద్ద కొనసాగించింది. అక్టోబరు 11, 2022న స్టాక్ తన యేడాది గరిష్ఠ ధర రూ.461.60కి చేరింది. నాలుగోత్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.88.12 కోట్లుగా ఉంది. అలాగే కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.1003.98 కోట్లుగా నమోదైంది. కంపెనీ డైరెక్టర్ల బోర్డు 2023 ఆర్థిక సంవత్సరానికి ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.4.50 తుది డివిడెండ్ ప్రకటించింది. తాము స్థిరంగా ముందుకు సాగుతున్నామని, వాటాదారుల అంచనాలను అందుకోగలమని విశ్వసిస్తున్నట్లు ప్రజ్ ఇండస్ట్రీస్ సిఇఒ అండ్ ఎండి శిశిర్ జోషిపురా అన్నారు. వివిధ రకాల జీవ ఇంధనాల ఉత్పత్తి కోసం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌తో కంపెనీ జాయింట్ వెంచర్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకున్నారు.




# ఇకపై అన్ని అవసరాలకూ ఒకే బీమా!

ముంబై, మే 28: దేశంలో ఇన్సూరెన్స్ వ్యాపారం ఇప్పుడిప్పుడే వేగంగా ముందుకెళుతోంది. అయితే ఒక్కో అవసరానికి ప్రత్యేకంగా పాలసీలను తీసుకోవాల్సి ఉంది. కానీ త్వరలో వీటికి చెక్‌పడే అవకాశం కనిపిస్తోంది. ఆల్ ఇన్ వన్ పాలసీని ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రస్తుతం దేశంలో ఇన్సూరెన్స్‌వ్యాప్తి చాలా పేలవంగా ఉంది. అయితే దీన్ని విస్తృతం చేసేందుకు ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలపర్‌మెంట్ ఆథారిటీ పౌరులకు బహుళ ప్రమాదాల నుంచి రక్షణ కల్పించడానికి కొత్త సరసమైన ఉత్పత్తిని రూపొందిస్తోంది. ఈ ప్రణాళికలు ఫలవంతమైన దేశవ్యాప్తంగా ఉన్న కుటుంబాలు హెల్త్, లైఫ్, ప్రాపర్టీ, యాక్సిడెంట్స్ కవరేజ్ వంటి అవసరాలను కవర్ చేసే సరసమైన ఒకే పాలసీని పొందుతారు. పైగా పాలసీ క్లెయిమ్‌లను గంటల వ్యవధిలోనే పరిష్కరించవచ్చు. గ్రామ స్థాయికి బీమాను అందుబాటులోకి తీసుకెళ్లాలని దృష్టిపెట్టింది. ఈ రంగం ద్వారా రానున్న కాలంలో ఉద్యోగాల సంఖ్య 1.2 కోట్లకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఇందుకోసం కొత్త బీమా సుగమ్ ప్లాట్‌ఫారమ్ బీమా సంస్థలు, పంపిణీదారులను ఒక ప్లాట్‌ఫారమ్‌లో ఏకీకృతం చేస్తుంది. ఇది కస్టమర్‌ల కోసం ఒక స్టాప్ షాప్‌గా చేస్తుంది. రెగ్యులేటర్ ఏకకాలంలో సాధ్యమయ్యే లించ్‌పిన్ ఉత్పత్తి బీమా విస్తార్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇది ప్రాణం, ఆరోగ్యం, ఆస్తి, ప్రాణనష్టం లేదా ప్రమాదాల కోసం ఒక బండిల్ రిస్క్ కవర్ అందిస్తోంది. నష్టాన్ని అంచనా వేయడానికి సర్వేయర్ అవసరం లేని పారామెట్రిక్ ట్రిగ్గర్‌లు ఉండేలా మేము దీన్ని ఒక పద్ధతిలో రూపొందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2047 నాటికి అందరికీ బీమా సదుపాయం కల్పించే లక్ష్యాన్ని చేరుకోవడానికి, రాష్ట్రస్థాయి బీమా కమిటీలను ఏర్పాటు చేయాలని, జిల్లా స్థాయి ప్రణాళికలను రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలను కలుపుకోవాలని ఐఆర్‌డిఎ చూస్తోంది.

# బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీ రేట్ల పెంపు

న్యూఢిల్లీ, మే 28: ప్రభుత్వరంగ బ్యాంకు ఆఫ్ ఇండియా యేడాది కాల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై రేట్లను పెంచింది. రూ.2 కోట్ల వరకు డిపాజిట్లు చేసే రిటైల్ ఇన్వెస్టర్లకు యేడాది కాల డిపాజిట్‌పై 7శాతం వడ్డీని ఆఫర్ చేస్తోంది. ఇది ఇంతకుముందు 6శాతం ఉండేది. అంటే 100 బేసిస్ పాయింట్లను బ్యాంకు ఆఫ్ ఇండియా పెంచింది. అదే 60 యేళ్లు నిండిన వృద్ధులకు యేడాది కల ఎఫ్‌డిపై 7.50శాతం, 80యేళ్లు నిండిన వారికి 7.65శాతం ఇస్తున్నట్లు బ్యాంకు ప్రకటించింది. తాజా రేట్ల సవరణ తర్వాత ఏడు రోజుల నుంచి పదేళ్ల కాలం వరకు డిపాజిట్లపై రేట్లు 3-7శాతం మధ్య ఉన్నాయి. కొత్త వడ్డీరేట్లు దేశీయ, ఎన్‌ఆర్‌ఒ, ఎన్‌ఆర్‌ఇ డిపాజిట్లకు వర్తిస్తాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.